శ్రీః
శ్రీమతే రామానుజాయనమః
భగవద్యామునాచార్యులవారు ప్రసాదించిన

# గీతార్థసంగ్రహమ్

**(10వ అధ్యాయం)**

**స్వకల్యాణగుణానన్త్యకృత్స్నస్వాధీనతామతిః।**
**భక్త్యుత్పత్తివివృద్ధ్యర్థా విస్తీర్ణా దశమోదితా॥ 14**

శ్రీభగవద్యామునమునివిరచితగీతార్థసంగ్రహవ్యాఖ్యా
కవితార్కికసింహసర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా శ్రీమద్గీతార్థసంగ్రహరక్షా॥
॥దశమాధ్యాయవిషయా॥

శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ। వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥
మానత్వం భగవన్మతస్య మహతః పుంసస్తథా నిర్ణయస్త్రిసిద్ధయ ఆత్మసంవిదఖిలాధీశానతత్త్వాశ్రయాః।
గీతార్థస్య చ సంగ్రహః స్తుతియుగం శ్రీశ్రీశయోరిత్యమూన్యర్థన్థానసన్దధే యతిపతిస్తం యామునేయం నుమః॥ 1 ॥
శ్రీమద్వేఙ్కటనాథేన యథా భాష్యం విధీయతే । భగవద్యామునమునేయోక్తగీతాసంగ్రహరక్షణమ్॥ 2 ॥
॥శ్రీ గీతార్థసంగ్రహః॥

11.తా॥చం॥ తత్ర **భాష్యమ్**- *సప్తమే తాదుపాస్యభూతపరమపురుషస్వరూపయాథాత్మ్యమ్, ప్రకృత్యా తత్తిరోధానమ్, తన్నివృత్తయే భగవత్ప్రపత్తిః, ఉపాసకవిధాభేదో జ్ఞానినశ్శ్రైష్ఠ్యం చోచ్యత ఇతి । తత్ర ప్రకృతిశబ్దేన, *మమ మాయా దురత్యయా(7.13), ఇతి మాయాశబ్దో వ్యాఖ్యాతః। గుణమయీతి విశేషణాత్ సైవ హి వివక్షితేతి

**యామునమునులు(ఆళవందార్) సాయించిన**

## గీతార్థసంగ్రహం

11.ప్రతిపదార్థం:-**భక్త్యుత్పత్తివివృద్ధ్యర్థా** = సాధనభక్తి కలుగుటకును, వృద్ధిపొందుటకును, **స్వకల్యాణగుణానన్త్యకృత్స్నస్వాధీనతామతిః** = తన కల్యాణగుణముల ఆనన్త్యమును గురించియు సమస్తమును తనకు అధీనమైయుండుటగురించియును గల జ్ఞానము, **విస్తీర్ణా** = వివరముగా **దశమోదితా** = పదవ అధ్యాయములో చెప్పబడినది.

స్వామియైన కృష్ణపరమాత్మ నిశ్చయముగా యుద్ధభూమిలో ప్రీతితో(ప్రేమతో)లోకమంతటను వ్యాపించునట్లు ప్రసాదించిన గీత-పదియవ అధ్యాయం లోకంలోనున్న సమస్తవస్తుజాతమూ తనకు అధీనమైయున్న ప్రకారాన్ని వివరంగాచెప్పిన ఔదార్యాన్ని, (అందరూ) ఆనందాన్ని పొందటానికి సులభంగా తెలిసికొనటానికి చెప్పును.

శ్రీః

# అథ దశమోఽధ్యాయః ॥

భా॥ భక్తియోగస్సపరికర ఉక్తః ఇదానీం భక్త్యుత్పత్తయే తద్వివృద్ధయే చ భగవతో నిరఙ్కుశైశ్వర్యాదికల్యాణగుణగణానన్త్యమ్, కృత్స్నస్య జగతస్తచ్ఛరీరతయా తదాత్మకత్వేన తత్ప్రవర్త్యత్వం చ ప్రపఞ్చ్యతే-

శ్రీ భగవానువాచ

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః ।
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥ 1 ॥

భా॥ మమ మాహాత్మ్యం శ్రుత్వా ప్రీయమాణాయ తే మద్భక్త్యుత్పత్తివివృద్ధిరూపహిత-

1.తా.చం.॥ దశమసఙ్గతిం వక్తుం నవమార్థం సప్తమప్రభృత్యధ్యాయత్రయార్థం వా సంగృహ్ణాహ- **భక్తియోగ** ఇతి। *స్వకల్యాణగుణానన్త్యం కృత్స్నస్వాధీనతామతిః। భక్త్యుత్పత్తివివృద్ధ్యర్థా విస్తీర్ణా దశమోదితా (14) ఇతి సంగ్రహశ్లోకం వ్యాకుర్వన్ సఙ్గతిమాహ- **ఇదానీ**మితి। పూర్వత్ర సపరికరభక్తియోగస్వరూపప్రపఞ్చన పరతయా స్వకల్యాణగుణాదేస్సంగ్రహేణ కథనమ్; ఇహ తు తత్ప్రపఞ్చనమిత్యవసరప్రాప్తిరపౌనరుక్త్యం చ విస్తీర్ణేత్యనేన వివక్షితమితి దర్శయితుమ్ ఇదానీం ప్రపఞ్చ్యత ఇతి పదద్వయమ్। అర్జునస్య వక్ష్యమాణార్థ-శ్రవణయోగ్యత్వం తస్యార్థస్య చ పరమహితసాధనత్వాదికం చ వదన్ సోపచ్ఛన్దనం సావధానయతి- *భూయ ఏవేతి శ్లోకేన। ప్రశ్నమన్తరేణాపి స్వయమేవ ప్రతిపాదనే హేతుః *ప్రీయమాణాయేత్యనేనోచ్యత ఇత్యభిప్రయం-

## శ్రీకృష్ణస్వామిదాసుడు రచించిన గీతార్థవివరణము- పదవ అధ్యాయము వెనుకటి అధ్యాయముతో సంగతియు, ఈ అధ్యాయపు సంగ్రహమును.

1.ప్రతిపదార్థం:**మహాబాహో** = పొడవైన బాహువులు గలవాడా! **ప్రీయమాణాయ తే** = (నా మహత్త్వమును విని)ఆనందించు నీకు, **హితకామ్యయా** = (నావిషయమైన(నాపై) భక్తి కలుగుట, వృద్ధిచెందుట అనెడి) హితముకొఱకు, **భూయః** = మరల **యత్ పరమం వచః ఏవ** = (నా మహత్త్వమును వివరముగా చెప్పుటకు) మంచిమాటలేవియున్నవో, వాటిని **అహం వక్ష్యామి** =నేను చెప్పుచున్నాను, **(తత్) మే (పరమం వచః)** = ఆ నా హితవచనాలను **శృణు** = (శ్రద్ధగా) వినుము.

రెండవషట్కములో ఏడు, ఎనిమిది, తొమ్మిది అధ్యాయములలో భక్తియోగము, దానికి అంగమైన అనేకములైన అర్థములతో చెప్పబడినది. ఈ పదవ అధ్యాయములో ఆ భక్తి అనునది కలుగుటకు, వృద్ధిచెందుటకు - సమస్తములైన కల్యాణగుణములును సంపూర్ణముగా, హేయరహితమైనవిగా ప్రకాశించుటచేత భగవానుడు అనబడు తనయొక్క నిరంకుశమైన ఐశ్వర్యాది కల్యాణగుణములు అనన్తములనియు, సమస్తలోకమును తనకు శరీరముగానున్నందున తనను అంతర్యామిగాగలిగి, తనకు అధీనమైన స్వరూపస్థితిప్రవృత్తులు గలదిగానున్నదని కృష్ణపరమాత్మ విస్తారముగా నిరూపించుచున్నాడు. వెనుకటి అధ్యాయములలోకూడ భక్తియోగమునకు ఉపకరించు ఈ విషయములు సంగ్రహముగా చెప్పబడినవి. ఇప్పుడు భక్తి కలిగి వృద్ధిచెందుటకు వివరించబడుటచేత పునరుక్తిదోషము లేదు.

వ్యా. ఈ అధ్యాయంలో చెప్పబడబోయే అర్థాన్ని వినటానికి అర్జునుడికున్న అర్హతను, ఆ అర్థం పరమ హితాలను కలిగిస్తుందనిన్నీ చెప్పి, అర్జునుడిని ప్రశంసించి, చెప్పబోయే అర్థాన్ని శ్రద్ధగా వినవయ్యా అంటున్నాడు కృష్ణపరమాత్మ. (**ప్రీయమాణాయ తే**) ఆనందించిన నీకు. నా మహత్వాన్ని చెప్పితే నీకు

**కామనయా భూయో మన్మాహాత్మ్యప్రపఞ్చవిషయమేవ పరమం వచో యద్వక్ష్యామి; తదవహితమనాః శృణు ॥ 1 ॥**

## న మే విదుస్సురగణాః ప్రభవం న మహర్షయః ।

స్తాదృశప్రీతేర్విషయం దర్శయతి-**మమ మాహాత్మ్యం** శ్రుత్వేతి। బాహుశాలినాం హి పరోత్కర్షకథనమసూయావహమ్; భవతస్తు శిశుపాలాదివ్యాకులే జగతి భాగ్యవశాదీదృశీ ప్రీతిస్సఞ్జాతేతి *మహాబాహో, *ప్రీయమాణాయ ఇత్యనయోర్భావః। యద్వా బాహుబలాద్యథా తే బాహ్యశత్రువిజయః, తథా మద్విషయప్రీతిబలాదాన్తరశత్రవోఽపి త్వయా జితా ఇతి భావః। ప్రకరణాదర్థస్వభావాచ్చ హితం విశినష్టి-**మద్భక్త్యుత్పత్తివివృద్ధిరూపే**తి । సర్వపాపైః ప్రముచ్యతే(3), సోఽవికమ్పేన యోగేన యుజ్యతే (7) ఇతి హి వక్ష్యత ఇతి భావః। ఉక్తమాత్రస్య పునరభిధానే ప్రయోజనాభావాత్ భూయ ఏవేత్యనేన ప్రక్రాన్తగుహ్యతమానుబన్ధ్యర్థప్రపఞ్చనరూపత్వం వివక్షితమిత్యభిప్రాయేణ **భూయోమన్మాహాత్మ్యప్రపఞ్చవిషయమేవే**త్యుక్తమ్। ఏతేనైవ వచసః పరమత్వే హేతురపి దర్శితః। శృణ్వత ఏవార్జునస్య పునః *శృణ్వితి విధానం విశిష్టశ్రవణార్థమిత్యభిప్రాయేణాహ-**తదవహితమనా** ఇతి। పూర్వమనసూయవే దోషనివృత్త్యా గహనమాత్రముక్తమ్; ఇదానీముచ్యమానే ప్రీయమాణాయ గుణసంపత్త్యాతిగహనముచ్యతే; అతస్త్వయాత్యన్తావహితేన భవితవ్యమితి భావః॥ 1 ॥

సహించలేకపోవటంతో ముఖం ఎఱ్ఱగా చేసుకొనేవారితో నిండిపోయిన ఈ లోకంలో, అలాగ కాకుండా సంతోషించే నిన్ను శ్రోతగా పొందటంవలననే నువ్వు అడగకనే నీకు ఈ శ్రేష్ఠమైన అర్థాన్ని చెప్పుతున్నాను అని భావం. (**మహాబాహో!**)విశాలమైన బాహువులుగలవాడా! భుజబలమున్నవారు సామాన్యంగా ఇతరుల గొప్పతనాన్ని వినటాన్ని సహించలేరు.వినేవారి చెవులు తూట్లుపడేటట్లు తిట్లతో నింపటం ప్రారంభిస్తారు. శిశుపాలుడువంటి వారితో నిండిపోయిన ఈ లోకంలో శ్లాఘ్యమైన భుజబలంగలిగినా, నా మహత్తును విని ఆనందించే లాభాన్ని పొందినవాడవుగనుక నీకు నా మనస్సులోని భావాన్ని చెప్పుతున్నాను అని భావం. లేదా, "**మహాబాహూ! ప్రీయమాణాయ**" అనే రెండుపదములచేతా భుజబలంచేత బాహ్యశత్రువులను జయించినట్లే నామీది ప్రీత్యాధిక్యత చేత అసహిష్ణత మొదలైన నీ అంతశ్శత్రువులుకూడా జయించబడినవి అని తెలపటానికి అనికూడా చెప్పవచ్చును. (**హితకామ్యయా**) నీకు హితమునే కోరి. వెనుకటి అధ్యాయంలో చెప్పబడిన భక్తియోగం ఆరంబించి వృద్ధిపొందట మనే లక్షణంకొఱకు అని భావం. ముమ్ముందు రాబోయే మూడవశ్లోకంలో "**సర్వపాపైః ప్రముచ్యతే**" అని భక్తి కలగటానికి ఆటంకాలైన పాపాలు పోవటమూ, ఏడవ శ్లోకంలో '**సోఽవికంప్యేన యోగేన యుజ్యతే**" [అతడు అవిచాల్యమైన భక్తియోగాన్ని గలవాడైనాడు] అని భక్తి వృద్ధిచెంది కదల్చటానికి కూడా సాధ్యంకానంత దృఢంగా అవుతుందనికూడా ప్రసాదించేదుకదా! (**భూయ ఏవ పరమం వచః**) మరొకసారి శ్లాఘ్యమైన వచనాన్ని. వెనుకటి అధ్యాయాల్లోకూడా చెప్పబడిన నా మహత్తు ఇక్కడ మరల భక్తి కలిగి వృద్ధిచెందటానికి వివరంగా చెప్పబడుతున్నది. అందుచేతనే అది మంచిమాటగాకూడా అవుతున్నది అని భావం. (**పరమం వచః యత్ అహం వక్ష్యామి (తత్) శృణు**) మంచిదైన మాటను దేనిని చెప్పుతున్నానో, దానిని శ్రద్ధగా విను. ఇదివరకే వినినవాడిని "**శృణు**" అని అనటం – చెప్పబోయే అర్థం చాలా శ్రేష్ఠమైనది గనుక, మనస్సును ఇతరవిషయాలమీదికి వెళ్ళకుండా చేసుకొని శ్రద్ధగా వినాలిసుమా అనే అర్థం గలది. వెనుకటి అధ్యాయారంభంలో "**ప్రవక్ష్యా- మ్యనసూయవే**" అని అసూయ అనే దోషంలేని నీకు విశేషమైన అర్థాన్ని చెప్తున్నాను అని ఉన్నది. ఇక్కడ "**ప్రీయమాణాయ తే పరమం వచః**" అని అసూయకంటే కూడా ఎక్కువదానిని నేను చెప్పే విషయాన్ని విని ఆనందాన్నీ పొందే మహత్త్వంగల నీకు వెనుక చెప్పినదానికంటే గొప్పదైన విషయాన్ని చెప్పబోతున్నాను. కనుక నువ్వు చాలా శ్రద్ధగా వినవలెను– అన్నది శ్లోకతాత్పర్యం. 1

2. ప్రతిపదార్థం:*సురగణాః* = దేవగణాలు, *మే ప్రభావం* = నా మహత్త్వమును *న విదుః* = తెలిసికొనలేదు, *మహర్షయః* = మహర్షులును *న విదుః* = (దానిని) తెలిసికొనలేదు *హి* = ఎందుకనగా, *దేవానాం* = దేవతలకును

**అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః ॥ 2**

**భా॥ సురగణా మహర్షయశ్చాతీన్ద్రియార్థదర్శినోధికతరజ్ఞానా అపి మే ప్రభవం- ప్రభావం న విదుః - మమ నామకర్మస్వరూపస్వభావాదికం న జానన్తి; యతస్తేషాం దేవానాం మహర్షీణాం చ సర్వశోహమాదిః- తేషాం స్వరూపస్య జ్ఞానశక్త్యాదేశ్చాహమాదిః; తేషాం**

2తా.చం.॥ వక్ష్యమాణస్య జ్ఞానస్య అతిదుర్లభత్వమాదరణీయతరత్వాయోచ్యతే-*న మే విదురితి శ్లోకేన। *సురగణాః *మహర్షయః ఇత్యాభ్యాం ప్రతిషేధౌపయికప్రతిషేధ్యసంభావనాస్థలప్రదర్శనమిత్యభిప్రాయేణోక్తమ్- **అతీన్ద్రియార్థదర్శనోఽధికతరజ్ఞానా అపీ**తి। ప్రభవగోచరవేదనమత్ర నిషిధ్యతే; న తు ప్రభవః, విశిష్టనిషేధే గౌరవాత్, కర్మాధీనోత్పత్తేరభావాదేవ తద్వేదనస్య నిషేద్ధుమయుక్తత్వాత్, అనన్తరం చ *యో మామ్(3) *ఇతి ప్రభావజ్ఞానమేవోచ్యతే, న తు జన్మజ్ఞానమ్, *అజమిత్యేవ వచనాత్। అత్ర ఏవావతారరహస్యవిషయత్వమపి నాత్రాన్వితమ్, ప్రపఞ్చితం చ తత్ప్రాగేవ; ఇహ త్వన్యత్ప్రపఞ్చ్యతే; తతశ్చాత్ర దేవర్షిభిరప్యవేద్యః ఈశ్వరే విద్యమానశ్చ ప్రభవః- ప్రకర్షేణ సత్తాప్రభావ ఏవ భవితుమర్హతీత్యభిప్రాయేణ- **ప్రభావమి**త్యుక్తమ్। ప్రభావం వివిచ్యాహ-**మమ నామే**తి। జన్మవిషయత్వే హేతురనన్విత ఇత్యభిప్రాయేణ **యత** ఇత్యనేన హిశబ్దస్య హేతుపరతా దర్శితా। *సర్వశః ఇతి న దేవాదీనాం కార్త్స్న్యమాత్రం వివక్షితమ్,

మహర్షీణాం చ= మహర్షులకును, అహం= నేను సర్వశః= అన్నివిధములుగను ఆదిః = కారణమైయున్నవాడను గదా!

వ్యా. ఈ అధ్యాయంలో తాను చెప్పబోయే జ్ఞానంమీద అత్యధికమైనప్రీతి కలగటానికి అది దుర్లభమైనదని చెప్తున్నాడు. (సురగణాః మహర్షయఃశ్చ) దేవసమూహాలూ, మహర్షులున్నూ. "యారుమోర్ నిలైమైయన్ ఎన అఱివరియ ఎమ్బెరుమాన్ - ఎంతగొప్పజ్ఞానం మొదలైనవాటిచేత గొప్పవారైనా, వారు అనాశ్రితులైతే, ఇట్టివిధంగా ఉంటాడు అని తెలిసికొనుటకు సాధ్యంకానివాడుగా చూపి నన్ను తనదాసుడిగా చేసికొనిన స్వామి" (తి.వా.1.3.4) అనే విధంగా ఇంద్రియాలకు అందని విషయాలనుకూడా తెలిసికొనగలిగిన జ్ఞానమూ, శక్తీ గల బ్రహ్మ, రుద్రుడు మొదలైన దేవతలను, సనకసనందనాది ఋషులను ఇక్కడ చెప్పటం ఇంద్రియాలకు అందనివిషయాలను దర్శించగల అందరికినీ ఉపలక్షణం. (మే ప్రభవం న విదుః) తలమానికమైన జ్ఞానంగలవారు కూడా నా ప్రభావాన్ని(మహత్త్వమును) తెలిసికొనలేరు. నా తిరునామాలు, కార్యాలు, స్వరూపం, స్వభావం మొదలైనవాటిని తెలిసికొనలేరన్నమాట. "ప్రభవ"శబ్దం ఉత్పత్తి అనే అర్థంలోనే ప్రసిద్ధి గలది. అలా ఉన్నప్పటికీ, ఇక్కడ అప్రసిద్ధమైన ప్రభావాన్ని(మహత్త్వాన్ని) చెప్పే అర్థంలో తీసికొనటం కుదరదుగనుక, "కర్మకారణమైన జన్మ తనకు లేదని చెప్తున్నాడ"నిగాని, "అవతారరూపమైన జన్మరహస్యాన్ని ఎవరూ తెలిసికొనలేరని చెప్తున్నాడు" అనిగాని భావించవచ్చునుగదా" అనే ఆక్షేపం ఇక్కడ వస్తున్నది. దానికి సమాధానం- "కర్మాధీనమైన జన్మయే లేకపోయినప్పుడు దానిని తెలిసికొనలేరని నిషేధించటం కుదరదు. జన్మలేదని చెప్పవలసినప్పుడు 'నా జన్మరహస్యాన్ని తెలిసికొనలేరు' అని చెప్పటం గౌరవమూ(అనావశ్యకమైన అధికప్రసంగమూ) అవుతుంది. తరువాతి శ్లోకంలో " యో మాం అజం" అని తన మహత్త్వాన్నే చెప్తున్నాడు. "అజం" అని పుట్టుకలేకపోవటాన్ని చెప్తున్నాడే తప్ప తన జన్మ గురించిన జ్ఞానాన్ని చెప్పటం లేదు. కనుక ఈ అర్థం ప్రకరణానికి తగినది కాదు. శ్లోకం ఉత్తరార్థంలో తాను అందరికీ కారణమైనవాడని పూర్వార్థంలో చెప్పిన అర్థానికి హేతువుగా చెప్పటంకూడా ఈ అర్థం కుదరదు. ఇదే కారణంచేతనే- నాలుగవ అధ్యాయంలో చెప్పబడినదీ, ఈ ప్రకరణంలో లేనిదీ అయిన అవతారరహస్యాన్ని గురించి ఇక్కడ చెప్పటమూ కుదరనిదే. కనుక, "భవ"శబ్దం సత్తని చెప్పేదిగా తీసికొని, "ప్రకర్షేణ భవః ప్రభవః" అన్న వ్యుత్పత్తిచేత **శ్లాఘ్యమైన సత్త** అనే ప్రభావాన్ని ప్రభవశబ్దం చెప్పుతున్నదని చెప్పటమే ఉచితం. ఇక శ్లోకం ఉత్తరార్థంలో పూర్వార్థంలో చెప్పినఅర్థానికి కారణాన్ని చూపుతున్నాడు (హి) ఎందువలన అనగా. (అహం

**దేవత్వదేవర్షిత్వాది హేతుభూతపుణ్యానుగుణం మయా దత్తం జ్ఞానం పరిమితమ్; అతస్తే పరిమితజ్ఞానా మత్స్వరూపాదికం యథావన్న జానన్తి ॥2 ॥**

**భా॥ తదేతద్దేవాద్యచిన్త్యస్వయాథాత్మ్యవిషయజ్ఞానం భక్త్యుత్పత్తివిరోధిపాప-విమోచనోపాయమాహ-**

**యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్।**

తస్య బహువచనాసఙ్కోచాదపి సిద్ధేః; అతస్తదభిప్రేతం వ్యఞ్జయతి **తేషాం స్వరూపస్యే**త్యాదినా । కథమసౌ ప్రభావాపరిజ్ఞానహేతురితి శఙ్కాయామభిప్రేతం హేతుత్వప్రకారం విశదయతి-**తేషాం దేవత్వే**తి। వైషమ్య-నైర్ఘృణ్యపరిహారాయ పరిమితత్వాసిద్ధయే చ పుణ్యానుగుణత్వకథనమ్ । *కో అద్ధా వేద క ఇహ ప్రవోచత్। కుత ఆజాతా కుత ఇయం విసృష్టిః। అర్వాగ్దేవా అస్య విసర్జనాయ। అథా కో వద యత ఆబభూవ। ఇయం విసృష్టిర్యత ఆబభూవ। యది వా దధే యది వా న। యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్। సో అఙ్గ వేద యది వా న వేద (అష్ట.2.8.9.76)ఇత్యాది(శ్రుత్యభిప్రాయేణాహ-అత ఇతి। *యన్న దేవా న మునయో న చాహం న చ శఙ్కరః। జానన్తి పరమేశస్య తద్విష్ణోః పరమం పదమ్॥(వి.1.9.55) ఇత్యాది స్మృతిశ్చ ద్రష్టవ్యా॥ 2 ॥

**దేవానాం, మహర్షీణాం చ సర్వశః ఆదిః**) దేవతలు, మహర్షులు మొదలైన అందరి స్వరూపానికీ, జ్ఞానం శక్తి మొదలైన గుణాలకీ నేనే కారణమైనవాడను. **దేవానాం మహర్షీణాం** అనే బహువచనంచేతనే దేవతలు, మహర్షులు అనే అందరికీ కారణమని సిద్ధిస్తున్నది గనుక "**సర్వశః**" అనే పదం స్వరూపానికీ, జ్ఞానం, శక్తి మొదలైన అన్ని స్వభావాలకీ కారణమని చూపుతున్నది. ఈ విధంగా ఇతడు అందరికీ స్వరూపం, స్వభావం మొదలైన సమస్తవిధాలు గానూ కారణమైనవాడవటం వారు ఇతడిమహత్త్వాన్ని తెలిసికొనలేకపోవటానికి కారణమగునా? అంటే, వారి దేవత్వం, మహర్షిత్వం మొదలైనవాటికి కారణమైన పుణ్యాలకు అనుగుణంగా నాచేత వారికియ్యబడిన జ్ఞానం పరిమితమౌతుంది. ఇట్లు ఈ విధంగా పరిమితమైన జ్ఞానంగలవారైయున్నందున, వారు నా స్వరూపం, స్వభావం మొదలైనవాటిని యథావస్థితంగా తెలిసికొనలేరు అన్నమాట. "**కో అద్ధా వేద క ఇహ ప్రవోచత్। కుత ఆజాతా కుత ఇయం విసృష్టిః। అర్వాగ్దేవా అస్య విసర్జనాయ। అథా కో వేదయత ఆబభూవ। ఇయం విసృష్టిర్యత ఆ బభూవ। యది వా దధే యదివా న। యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్। సో అఙ్గ వేద యదివా న వేద॥**"[యజు.అష్ట.2.8.9.76] [(జగత్కారణవస్తువును) ఎవడు (యథావస్థితముగా) తెలిసికొన్నవాడు? ఎవడు దానిని యథావస్థితముగా చెప్పును? "సృష్టించబడి దర్శనాన్నిచ్చే ఈ వస్తువులన్నీ దేనిని ఉపాదానంగానూ, దేనిని నిమిత్తంగానూ కలిగియున్నవి?' అనుదానిని సృష్టికి తరువాత వచ్చిన దేవతలలోనే ఎవరును తెలిసికొనలేకపోయినప్పుడు మరియెవరు జగత్కారణవస్తువును తెలిసికొనసాధ్యం? ఈ వస్తువులన్నింటినీ ఆ పరమాత్మవస్తువు ధరించి నిలచినదా? కాదా అను విషయాన్ని ఎవడు తెలిసికొనువాడు? ఈ వస్తువులన్నింటికిని నాయకుడుగా పరమపదంలో వేంచేసియుండే పరమాత్మయే (తన అపరిమితమైన మహత్త్వాన్ని) తెలిసికొనగలడా లేదా?] అని వేదాల్లోనూ, "**యన్న దేవా న మునయో న చాహం న చ శఙ్కరః। జానన్తి పరమేశస్య తద్విష్ణోః పరమం పదమ్**"(వి.పు.1.9.55) [దేవతలు, మునులు, (బ్రహ్మనైన) నేనును, శంకరుడును దేనిని తెలిసికొనలేమో, అదే పరమేశ్వరుడైన విష్ణువుయొక్క పరమప్రాప్యమైన స్వరూపం] మొదలైన ఉపబృంహణాలలోకూడా ఈ అర్థం చెప్పబడుతున్నది గదా! ఇట్లు చెప్పబోయే జ్ఞానం చాలా ఆశించదగినది అని చూపటానికి అది చాలా ఎక్కువ జ్ఞానశక్తులు గలవారిచేతనూ పొందటానికి చాలా అరుదైనది, దుర్లభమైనది అని నిరూపించబడింది. 2

3 ప్రతిపదార్థం:**మర్త్యేషు అసంమూఢః యః** = మనుష్యులలో నన్ను ఇతరులతో సాటియైనవాడని భావించే భ్రాంతిలేనివాడెవడో **మాం** = నన్ను **అజం** = పుట్టుకలేనివాడుగను, (దానికంటెను) **అనాదిం** = అనాదికాలముగా పుట్టుకలు లేనివాడిగను, **లోకమహేశ్వరం చ** = లోకేశ్వరులకును ఈశ్వరుడనుగా **వేత్తి** =

**అసంమూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే ॥ 3**

**భా॥ న జాయత ఇత్యజః; అనేన వికారిద్రవ్యాదచేతనాత్తత్సంసృష్టసంసారిచేతనాచ్చ విసజాతీయత్వముక్తమ్; సంసారిచేతనస్య హి కర్మకృతాచిత్సంసర్గో జన్మ। *అనాదిమిత్యనేన పదేనాదిమోఽజాత్ ముక్తాత్మనో విసజాతీయత్వముక్తమ్। ముక్తాత్మనో హ్యజత్వమాదిమత్, తస్య హేయ-సంబంధస్య పూర్వవృత్తత్వాదర్హతాస్తి; అతోనాదిమిత్యనేన తదనర్హతయా తత్ప్రత్యనీకతా ఉచ్యతే;**

3.తా.చం॥ దేవాదిభిరప్యవేదనీయత్వకథనస్య వక్ష్యమాణోపయోగం వ్యఞ్జయన్ *యో మామితి శ్లోకాభిప్రేతమాహ- **తదేతది**తి। యో వేత్త్యనువాదరూపత్వప్రతీతావప్యర్థతః ఫలానువాదేనోపాయవిధానే తాత్పర్యమిత్యభిప్రాయేణ **ఉపాయమాహే**త్యుక్తమ్। అజశబ్దస్య వ్యవచ్ఛేదప్రదర్శనాయ వ్యుత్పత్తిం తావదాహ- **న జాయత ఇత్యజ** ఇతి। విశేషణసామర్థ్యఫలితాత్తదుచితాద్వ్యవచ్ఛేదాద్వ్యావృత్తిమాహ-**అనేనే**తి। **వికారిద్రవ్యా-త్తత్సంసృష్టా**దిత్యుభాభ్యాం వ్యవచ్ఛేదయోగ్యత్వం దర్శితమ్। *అజో నిత్యశ్శాశ్వతః(శ్వే.6.19) ఇత్యాదిభిర్నిత్యస్య జీవస్య కథమచిత్సంసర్గమాత్రేణాజశబ్దవ్యవచ్ఛేద్యత్వమిత్యత్రాహ-**సంసారిచేతనస్యే**తి। ఈశ్వరస్యాపి సర్వశరీరతయా తత్తదచిత్సంసర్గస్య విద్యమానత్వాత్తద్వ్యుదాసాయ **కర్మకృతే**త్యుక్తమ్। ముక్తస్యాపి స్వరూపా-నాదిత్వమస్తి; తతః కథం వ్యవచ్ఛేద్యత్వమిత్యత్రాహ-**ముక్తాత్మనో హ్యజత్వమాదిమ**దితి । అజత్వవిశేషవేషేణా-నాదిత్వమిహ వివక్షితమ్। స్వరూపానాదిత్వవిక్షాయాం తు పౌనరుక్త్యమితి భావః। ముక్తదశాయాం అచిత్సంసర్గో నాస్తి, ప్రాచీనసంసర్గవిక్షాయాం బద్ధాదేర్వ్యవచ్ఛేదస్స్యాత్; అతస్తదానీంతనస్వరూపాద్వ్యావృత్తిః కథముక్తా

తెలుసుకొంటున్నాడో, **సః** = అతడు **సర్వపాపైః** = (భక్తి కలుగుటకు ఆటంకమైన) అన్ని పాపములనుండియు **ప్రముచ్యతే** = విడిపడుతున్నాడు.

వ్యా. దేవతలు, మునులు మొదలైనవారిచేతకూడా తెలిసికొనటానికి అరుదైన తననుగురించిన యథావస్థితజ్ఞానం, భక్తియోగం కలగటానికి ఆటంకంగా ఉన్న పాపాలను తొలగించే ఉపాయమవుతుందని చూపుతున్నాడు. (**అజం**) పుట్టుకలేనివాడు. '**న జాయతే ఇత్యజః**"(పుట్టుకలేనివాడుగనుక అజుడు అనబడుతున్నాడు) అని వ్యుత్పత్తి. దీనివలన స్వరూపవికారాన్ని పొందే అచేతనం కంటెను, దానితో చేరినవాడు కర్మకారణంగా హీనస్వభావ వికారాలు పొందే సంసారి(బద్ధ)చేతనుడికంటెను తాను చాలా భిన్నమైనవాడు అని చూపించటం చేసేదన్నమాట. "**అజోనిత్యశ్శాశ్వతః**"(కఠ1. 2. 18) (పుట్టుకలేనివాడు, మరణము లేనివాడు, తనను సృష్టించేవాడు లేనివాడుగానున్నవాడు జీవుడు) అని చెప్పినట్లు సంసారిచేతనుడి స్వరూపం నిత్యమైనా, కర్మచేత కలిగిన శరీరసంబంధమనే పుట్టుక అతడికి ఉంటుందిగదా! సర్వేశ్వరుడికి చేతనాచేతనాలు శరీరమైనా, ఆ శరీరం కర్మచేత కలిగినది కాదుగనుక జీవుడి శరీరసంబంధంవలె హీనత్వాన్ని కలిగించదు. ముక్తాత్మకికూడా పుట్టుక లేకపోయినా, అతడికి ఒకప్పుడు పుట్టుక ఉండేది గనుక, అతడికంటే తనకున్న శ్రేష్ఠతని చూపుతున్నాడు- (**అనాదిం అజం**) అనాదికాలంగా పుట్టుకలు లేనివాడు. దీనివలన చాలకాలం పుట్టుకగలవాడిగా ఉంటూ ఒకనాటికి ముక్తిపొందిన తరువాతనే పుట్టుకలేనివాడయిన ముక్తాత్మకంటే శ్రేష్ఠత చూపబడుతున్నది. అనాది శబ్దంచేత భగవత్స్వరూపం అనాదియైనది అని తీసుకొంటే "**అజ**"శబ్దంతో పునరుక్తి వస్తుంది గనుక, అనాదిశబ్దం అజశబ్దానికి విశేషణంగా తీసుకొనబడింది. ముక్తుడికి ఒకప్పుడు ఉన్న శరీరసంబంధం తొలగిపోవటం బద్ధుడికంటెను అతడికి భేదాన్ని చూపుతుందేతప్ప, అచిత్సంబంధం తొలగిపోయినముక్తస్వరూపంకంటే భగవత్స్వరూపానికి భేదం ఎలా సిద్ధిస్తుంది అంటే, ముక్తుడికి ఇదివరకే శరీరసంబంధం ఉండటంచేత ఆ శరీరసంబంధం కలగటానికి అర్హత ఉన్నది. ఆ విధంగా కలుగకూడదు అని భగవానుడు సంకల్పించియుండటంవలన కలగటంలేదు. అంతే. సర్వేశ్వరుడికి కర్మకారణంగా శరీరసంబంధం కలగటానికి అవకాశమే లేదుగనుక అనాదిశబ్దం ముక్తస్వరూపంకంటే భగవత్స్వరూపానికి శ్రేష్ఠతను చూపటానికి ఆటంకం లేదు. "**నిరవద్యం**"(శ్వే. 6. 19) (త్రికాలాల్లోనూ శరీరసంబంధం మొదలైన దోషాలు లేనివాడు) అని శ్రుతిలో

**నిరవద్యమ్ (శ్వే.6.19) ఇత్యాదిశ్రుత్యా చ । ఏవం హేయసంబంధప్రత్యనీకస్వరూపతయా తదనర్హం మాం లోకమహేశ్వరం- లోకేశ్వరాణామపి ఈశ్వరం మర్త్యేష్వసంమూఢో యో వేత్తి; ఇతరసజాతీయత-యైకీకృత్య మోహస్సంమోహః, తద్రహితోఽసంమూఢః, స మద్భక్త్యుత్పత్తివిరోధిభిస్సర్వైః పాపైః ప్రముచ్యతే। ఏతదుక్తం భవతి- లోకే మనుష్యాణాం రాజా ఇతరమనుష్యసజాతీయః. కేనచిత్కర్మణా తదాధిపత్యం**

స్యాదిత్యత్రాహ-**తస్యేతి**। సహకారిసన్నిధౌ కుర్వత్స్వభావత్వం, సహకార్యభావప్రయుక్తకార్యాభావవత్త్వమపి హి యోగ్యతేత్యభిప్రాయః। కాలవిశేషావచ్ఛేదరహితనిరవద్యత్వవిధాయకశ్రుత్యా చ అయమర్థస్సిద్ధ ఇత్యాహ-**నిరవద్యమితి**। అన్వయార్థమాహ-**ఏవమితి**। దేవైర్మహర్షిభిశ్చ దుర్లభం జ్ఞానం మన్దప్రజ్ఞేషు మర్త్యేషు భాగ్యవశా-త్కస్యచిజ్జాయత ఇతి నిర్ధారణార్థత్వముచితమ్ । ఉత్తరార్ధే చ ఫలనిర్దేశేనాసంమూఢమర్త్యశబ్దయోస్సముచితా-న్వయో నాస్తి; *యో మామేవమసంమూఢో జానాతి పురుషోత్తమమ్ (15.19) ఇతి చ వక్ష్యమాణచ్ఛాయాఽత్ర యుక్తేత్యభిప్రాయేణ **మర్త్యేష్వసంమూఢో యో వేత్తీ**త్యుక్తమ్। అసంమూఢశబ్దార్థం వక్తుముపసర్గాభిప్రేతమర్థం వ్యఞ్జయతి- **ఇతరేతి**। *ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః। సోఽవికమ్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః॥(7) ఇత్యనన్తరమేవ వక్ష్యమాణత్వాదత్రాపి తదుపయుక్తపాపవిమోక్ష ఏవాభిప్రేత ఇత్యభిప్రాయేణ **మద్భక్త్యుత్పత్తివిరోధిభిరి**త్యుక్తమ్ । లోకమహేశ్వరే పరస్మిన్ ప్రతిపన్నే చ న సంమోహప్రసఙ్గః; యేన తన్నిషేధస్స్యాత్ । కథం చ బ్రహ్మరుద్రసనకాదిషు జీవత్సు పరమపురుషస్యైవ లోకమహేశ్వరత్వమ్;

---

కూడా ఈ అర్థం ఘోషించబడుతున్నది. (**మాం లోకమహేశ్వరం మర్త్యేషు అసంమూఢః యః వేత్తి**) వెనుక చెప్పినట్లుగా, హీనమైన శరీరసంబంధానికి వ్యతిరేకమైనందున దానికి అర్హతే లేని నన్ను లోకేశ్వరులకుకూడా ఈశ్వరుడిగా మనుష్యులలో తత్త్వవేత్తఅయినవాడు ఎవడు తెలిసికొంటాడో. నాలుగవ పాదంలో పాపాలు తొలగటమనే ఫలాన్ని చెప్పినందున, మూడవపాదంలోనున్న అసంమూఢమర్త్యశబ్దాలను దాంతో చేర్చటం కుదరదు. దేవతలకు, మహర్షులకు దుర్లభమైన ఈ జ్ఞానం మనుష్యులో భాగ్యశాలియైనవాడెవడో ఒకడికి కలుగుతుంది. కనుక, "**మర్త్యేషు అసంమూఢః యో వేత్తి**" అని పూర్వార్ధంతో చేర్చటమే తగినది. "**యో మామేవమసంమూఢః జానాతి పురుషోత్తమమ్**"(15.19) అని మున్ముందు చెప్పబోయేదానికి తగినట్లుగా ఉంటుంది. (**అసంమూఢః**)బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు మొదలైన మిగతా దేవతలతోను, మనుష్యులతోను సమమైనవాడిగా కృష్ణుడిని భావించి భ్రమించటం సంమోహం. ఆ భ్రమలేనివాడు అసంమూఢుడు. ఇటువంటి భ్రమలేనివాడు బద్ధులు ముక్తులు లోకేశ్వరులు అనే అందరికంటెను భిన్నమైన వాడినిగా తనను తెలిసికొనినందుకు ఫలాన్ని చెప్తున్నాడు –(**సః సర్వపాపైః ప్రముచ్యతే**) అతడు నావిషయమైన భక్తియోగం కలుగటానికి ఆటంకాలుగానున్న అన్నిపాపములనుండి విడిపించబడినవాడౌతున్నాడు. ఇది భక్తియోగానికి చెందిన ప్రకరణంగనుకనూ, తరువాతి 7వ శ్లోకంలో "నా ఐశ్వర్యమును, గుణములను యథావస్థితంగా తెలిసినవాడు అవిచాల్యమైన భక్తియోగం గలవాడు" అని చెప్పటంచేతనూ ఇక్కడ భక్తియోగానికి అడ్డుగానున్న పాపాలు తొలగటమే చెప్పబడుతున్నదని గ్రహించవలెను.

ఇక్కడ కొన్ని సందేహాలు వస్తున్నవి. 1. లోకమహేశ్వరుడిగా పరమాత్మను తెలిసికొన్నవాడికి సంమోహానికి అవకాశమే లేదు. కనుక మనుష్యుల్లో సంమోహంలేనివాడు అని నిషేధించవలసిన ఆవశ్యకతే లేదు. 2. బ్రహ్మ, రుద్రుడు సనకాదులనే వీరందరికీ లోకమహేశ్వరుడుగా కీర్తించబడినప్పుడు పరమపురుషుడు ఒక్కడే లోకమహేశ్వరుడు అన్నది ఎలాగ కుదురుతుంది? 3. **అజం అనాదిం** అనే శబ్దాలచేత బద్ధముక్తులకంటే విశేషం చెప్పబడినట్లే లోకమహేశ్వరశబ్దంచేత నిత్యులకంటే విశేషం చెప్పబడుతున్నదని చెప్పవచ్చుగదా అని ఈ సందేహాలు. చేతనులు పరమపురుషుడిని ఇతరులతో సమానమైనవాడిగా భావించటాన్నీ, ఆ భ్రమ తొలగే మార్గాన్నీ ఆలోచిస్తే ఈ సందేహాలకు పరిహారం లభిస్తుంది. లోకంలో మనుష్యులకు రాజుగానున్నవాడు ఇతరమనుష్యులతో ఒకే జాతికి చెందినవాడయినా, ఒక కర్మచేత వారికి రాజుగానున్నాడు. అదేవిధంగా దేవతలకి నాయకుడైన ఇంద్రుడుకూడా దేవజాతికి చెందినవాడే

**ప్రాప్తః; తథా దేవానామధిపతిరపి; తథా అణ్డాధిపతిరపి ఇతరసంసారి- సజాతీయః, తస్యాపి భావనాత్రయాన్తర్గతత్వాత్, యో బ్రహ్మాణం విదధాతి (శ్వే.6.8) ఇతి శ్రుతేశ్చ। తథాన్యేపి యే కేచన అణిమాద్యైశ్వర్యం ప్రాప్తాః। అయం తు లోకమహేశ్వరః-కార్యకారణావస్థా- దచేతనాత్ బద్ధాన్ముక్తాచ్చ**

కథం వా బద్ధముక్తవిలక్షణత్వేఽపి నిత్యసూరివర్గాద్వ్యవచ్ఛేద ఇత్యాదిశఙ్కాయాం సంమోహోదయతదభావ-ప్రకారౌ వివృణోతి **ఏతదుక్తమి**తి। తత్తదధిపతీనామపి లోకే తత్తత్సజాతిదర్శనాదత్రాపి సామాన్యతోఽవగతే శఙ్కావకాశః। మనుష్యదేవాధిపతిప్రభృతివదణ్డాధిపతిప్రభృతేరపి కర్మవిశేషమూలపరిమితదేశకాలవిషయభగవ-త్సఙ్కల్పాధీనైశ్వర్యయోగితయా భగవత ఏవోత్తరావధి-రహితమైశ్వర్యమ్। లోకమహేశ్వరశబ్దేన సర్వగోచరైశ్వర్యస్య వివక్షితత్వాదేవ నిత్యానామపి వ్యవచ్ఛేదసిద్ధిరితి భావః। సజాతీయస్య కథమధికత్వసిద్ధిరి-త్యత్రోక్తం-**కేనచిత్కర్మణే**తి। కథమణ్డాధిపతేస్తదధీనస్వరూపస్థితిప్రవృత్తిభిరితరసంసారిభిస్సాజాత్యమిత్య-త్రాహ- **తస్యాపీ**తి। కర్మభావనా బ్రహ్మభావనోభయభావనేతి భావనాత్రయమ్। తేషామపి భావనాత్రయ-యోగాదికం భగవత్పరాశరశౌనకాదిభిః ప్రపఞ్చితమ్। యథా హిరణ్యగర్భాదీనుపక్రమ్య *అశుద్ధాస్తే సమస్తాస్తు దేవాద్యాః కర్మయోనయః (వి.పు.6.7.77)ఇతి; *ఆబ్రహ్మస్తమ్బపర్యన్తా జగదన్తర్వ్యవస్థితాః। ప్రాణినః కర్మజనిత-సంసారవశవర్తినః। యతస్తతో న తే ధ్యానే ధ్యానినాముపకారకాః।(వి.ధ.104.22) ఇతి । ప్రతిబుద్ధైరనుస్యత్వం

అయినా, నూరు అశ్వమేధయాగాలు చేయటమనే కర్మవలన వారికి నాయకుడైనాడు. అలాగనే ఈ అండానికి అధిపతి అయిన బ్రహ్మకూడా బ్రహ్మభావన, కర్మభావన అనే ఉభయభావనలను గలవాడుగనుక మిగతా సంసారిచేతనులతో సమానమైనవాడైనా, విశేషమైన ఒక సాధనానుష్ఠానంవలన అండాధిపతియైనాడు. "యో బ్రహ్మాణం విదధాతి పూర్వమ్" (శ్వే. 6. 8)(ఎవడు బ్రహ్మను మొదట సృష్టించేడో) అనే శ్రుతిచేతనుకూడా బ్రహ్మ సృష్టించబడినవాడే అని తెలుస్తున్నది. "**అణిమా మహిమాచైవ గరిమా లఘిమా తథా। ప్రాప్తిః ప్రాకామ్యం ఈశిత్వం వశిత్వం చాష్టసిద్ధయః॥**", "**అణిమా మహిమా చ తథా లఘిమా గరిమా వశిత్వమైశ్వర్యమ్। ప్రాప్తిః ప్రకామ్యం చేత్యష్టైశ్వర్యాణి యోగయుక్తస్య॥**" (1.అణిమా (చాల చిన్నది) 2. మహిమా(చాల పెద్దది) 3.లఘిమా (చాల తేలికగా అవటం) 4.గరిమా (చాల బరువుగా అవటం)5. ప్రాప్తిః (దేనినైనా పొందటం), 6.ప్రాకామ్యం (అడ్డులేని కోరిక) 7. ఈశిత్వం (అందరినీ నియమించటం) 8. వశిత్వం (అందరినీ వశపరుచుకొనటం) అనేవి అష్టైశ్వర్యాలు) అనే అష్టమహాసిద్ధులుగల రుద్రుడు సనకాదులు మొదలైనవారుకూడా వెనుక చెప్పినట్లు ఎన్నో విషయాలలో సంసారిజీవులతో సమానమైనవారే అయినా, కర్మవిశేషంవలన ఆ సిద్ధులను పొందినవారు. అదేవిధంగా, లోకమహేశ్వరుడైన పరమపురుషుడుకూడా ఒక కర్మవిశేషంచేత లోకమహేశ్వరుడైనా, ఎన్నో విషయాలలో సంసారిజీవులతో సమానమైనవాడుకావచ్చును అనే సంమోహం కలిగే అవకాశమున్నది. ఇది మొదటి సందేహానికి సమాధానం. ఇక రెండవ సందేహానికి సమాధానం- బ్రహ్మ మొదలైనవారిని నారాయణుడిచేత సృష్టించబడి సంహరించబడేవారుగా ఎన్నో ప్రమాణాలు చాటుతున్నాయి. బ్రహ్మమును ఉపాసించటమనే **బ్రహ్మభావన**, పరమాత్మచేత నియమించబడి లోకసృష్టి మొదలైనవాటిని చేయటమనే **కర్మభావన**, రెండూ కలసియుండటమనే **ఉభయభావన** అనే భావనాత్రయంలో ఏదో ఒకదాన్ని కలవారుగాకూడా ఘోషిస్తున్నవి. ఈ హేయత్వములు నారాయణుడికి ఉన్నవని చెప్పకపోవటంతోబాటు లేవనికూడా అవి చెప్తున్నవి. "నారాయణాత్ బ్రహ్మ జాయతే, నారాయణాత్ రుద్రో జాయతే", "బ్రహ్మ నారాయణః శివశ్చ నారాయణః" (నారాయణోపనిషత్) "స బ్రహ్మ స శివః" (త్రై.నా. 11) "ఏకో హవై నారాయణ ఆసీత్ న బ్రహ్మ నేశానః" (మహోపనిషత్) అని ఉపనిషత్తులు నారాయణుడే బ్రహ్మనీ, రుద్రుడినీ సృష్టించినట్లును, రక్షించినట్లును, సంహరించి- నట్లును ఘోషిస్తున్నవి. ఈ విధంగా బ్రహ్మరుద్రులు నారాయణుడిని సృష్టించి నశింపచేసినట్లు ఏ ఉపనిషద్వాక్యమూ చెప్పలేదు. బ్రహ్మ రుద్రుడు మొదలైన దేవతలను ప్రస్థాపించి "**అశుద్ధా స్తే సమస్తాస్తు దేవాద్యాః కర్మయోనయః**" (వి.పు. 6. 7. 7)[దేవతలు, మనుష్యులు, తిర్యక్కులు స్థావరములు అనే నాలుగు వర్గముల జన్మములును కర్మకారణంగా

**చేతనాత్ ఈశితవ్యాత్ సర్వస్మాన్నిఖిలహేయప్రత్యనీకానవధికాతిశయా- సంఖ్యేయకల్యాణగుణైకతానతయా నియమనైకస్వభావతయా చ విసజాతీయ ఇతి ఇతరసజాతీయతా- మోహరహితో యో మాం వేత్తి, స సర్వైః పాపైః ప్రముచ్యతే ఇతి ॥ 3 ॥**

**భా॥ ఏవం స్వస్వభావానుసన్ధానేన భక్త్యుత్పత్తివిరోధిపాపనిరసనమ్, విరోధినిరసనా-**

భగవదధీనత్వం చ పఞ్చమ ఏవ వేదే సువ్యక్తం- *బ్రహ్మాణం శితికణ్ఠం చ యాశ్చాన్యా దేవతాః స్మృతాః। ప్రతిబుద్ధా న సేవన్తే యస్మాత్పరిమితం ఫలమ్ (భార.మోక్ష.350.36), ఏతౌ ద్వౌ విబుధశ్రేష్ఠౌ ప్రసాదక్రోధజౌ స్మృతౌ। తదాదర్శితపన్థానౌ సృష్టిసంహారకారకౌ (భార.మోక్ష.169.19) ఇత్యాదిభిః । భావనాత్రయాన్వయేన సహ హిరణ్యగర్భస్య కార్యత్వాదిసముచ్చయార్థః చశబ్దః। సనకసనత్కుమారరుద్రాదిబ్రహ్మకుమారవర్గమభి- ప్రేత్యాహ-**తథాన్యేఽపీ**తి। అణిమాదీతి-అణిమా మహిమా చ తథాలఘిమా గరిమా వశిత్వమైశ్వర్యమ్। ప్రాప్తిః ప్రాకామ్యం చేత్యష్టైశ్వర్యాణి యోగయుక్తస్య। తాని చ కర్మాధీనభగవత్సఙ్కల్పాధీనాన్యేవ । రౌద్రస్యాణిమా- ద్యైశ్వర్యస్య క్వచిదకృత్రిమత్వోక్తిరపి జన్మప్రభృతిసిద్ధతామాహ; అన్యథా మహాదేవస్సర్వమేధే మహాత్మా హుత్వాత్మానం దేవదేవో బభూవ (భా.రా.10.12) ఇత్యాదిభిర్విరోధాత్। లోకశబ్దో లోకయత ఇతి వ్యుత్పత్త్యా సర్వసంగ్రాహక ఇత్యభిప్రాయేణాహ-**కార్యే**తి। **నిఖిలే**త్యాదికం మహచ్ఛబ్దస్యాభిప్రేతవివరణమ్; **నియమనైక- స్వభావతయే**తి ఈశ్వరశబ్దస్య ॥ 3 ॥

పుట్టినవారేగనుక అశుద్ధులు.] అని పరాశరులు అన్నారు. "ఆబ్రహ్మస్తమ్బపర్యంతా జగదన్తర్వ్యవస్థితాః। ప్రాణినః కర్మజనిత సంసారవశవర్తినః॥"(వి.ధ. 104. 22) [బ్రహ్మమొదలు గడ్డిపరకవరకూ ఉన్న లోకంలోనున్న జీవరాశులు అన్నీ కర్మచేతనే సృష్టించబడిన సంసారజీవితం నడుస్తున్నవియే.] అన్నారు శౌనకులు. "బ్రహ్మాణం శితికణ్ఠం చ యాశ్చాన్యాదేవతాః స్మృతాః। ప్రతిబుద్ధా న సేవన్తే యస్మాత్ పరిమితం ఫలమ్॥" (భార.మో.ధ. 350. 36) [బ్రహ్మ, శివుడు, ఇంద్రుడుమొదలైన ఇతరదేవతలు, వారినుండి లభించు ఫలములు పరిమితములుగానున్నందున జ్ఞానులు వారిని సేవించరు.], "ఏతౌ ద్వౌ విబుధశ్రేష్ఠౌ ప్రసాదక్రోధజౌ స్మృతౌ। తదాదర్శిత పన్థానౌ సృష్టిసంహారకారకౌ॥" (భార.మోక్ష. 169. 19)[బ్రహ్మయు, రుద్రుడును అను ఈ ఇద్దరు దేవతాశ్రేష్ఠులును క్రమంగా నారాయణుని కృపచేతను, కోపముచేతను సృష్టింపబడినవారుగా, ఆయనచేత దారి చూపబడినవారై క్రమంగా సృష్టియు, సంహారమును చేయువారుగా చెప్పబడుచున్నారు] అని భారతంలో వ్యాసులవారు చెప్పేరు. "రుద్ర! యత్తే జనిమ చారు చిత్రమ్" [ఋక్.అష్టక. 3. 8. 26] అని ఋగ్వేదం రుద్రుడి అందమైన సంపద అతడికి భగవత్సంబంధంవలన జన్మనుండి వచ్చినదని ఘోషిస్తున్నది. "మహాదేవః సర్వమేధే మహాత్మా హుత్వాత్మానం దేవదేవో బభూవ"[భార.రాజధర్మ. 20. 12] [మహాదేవుడనే శివుడు సర్వమేధయాగంలో తనను హెూమంచేసికొని దేవదేవుడైనాడు] అన్నారు వ్యాసులవారును. కనుక బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారు తమకు క్రిందివారికి ఈశ్వరులయినను, లోకమహేశ్వరులు కారు. నారాయణుడొక్కడే లోకమహేశ్వరుడు అన్నదే సకలప్రమాణసిద్ధం. ఇది రెండవ సందేహానికి సమాధానం. లోకమహేశ్వరశబ్దంలో లోకశబ్దం బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారినీ, వారికంటె శ్రేష్ఠమైన ఈశ్వరత్వమున్న నిత్యులను చూపుతున్నది గనుక ఈ శబ్దముచేత నిత్యులకంటెను భిన్నత్వము చూపబడుతున్నది ఇది మూడవసందేహమునకు పరిహారము. ఈవిధంగా తనచేత నియమించబడేవై, కార్యావస్థలోనూ, కారణావస్థలోనూ ఉన్న సమస్తమైన అచేతనము, బద్ధ,ముక్త,నిత్యులనబడే సమస్తచేతనవర్గము– వీటన్నిటికంటెను– సమస్తహేయములకు ప్రత్యనీకుడుగానున్నవాడును, అనంతమహత్త్వముగల అసంఖ్యేయములైన కల్యాణగుణములకు ఏకైకస్థానమైనవాడునుగనుక సమస్తమును నియమించుటయే సహజముగా గలవాడుగనుకనూ శ్రేష్ఠతగలవాడును లోకమహేశ్వరశబ్దమునకు ముఖ్యార్థమైన నారాయణుని ఇతరులతో సమానమైనవానినిగా భ్రమించనివారికే భక్తి కలుగుటకు ఆటంకములైన సమస్తపాపములును తొలగును అని చెప్పినట్లైనది. 3

దేవార్థతో భక్త్యుత్పత్తిం చ ప్రతిపాద్య స్వైశ్వర్యస్వకల్యాణగుణగణప్రపఞ్చానుసన్ధానేన భక్తివివృద్ధిప్రకార-మాహ-

బుద్ధిర్జ్ఞానమసంమోహః క్షమా సత్యం దమశ్శమః ।
సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవ చ ॥ 4

అహింసా సమతా తుష్టిస్తపో దానం యశోఽయశః ।
భవన్తి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః ॥ 5

భా॥ బుద్ధిః-మనసో నిరూపణసామర్థ్యం, జ్ఞానం-చిదచిద్వస్తువిశేషవిషయో నిశ్చయః,

---

4,5.తా.చం.॥ *భక్త్యుత్పత్తివివృద్ధ్యర్థేత్యత్ర వివక్షితం వివృణ్వన్నుక్తేన తత్ఫలితేన చ వక్ష్యమాణ-ప్రకరణస్య చ సఙ్గతిమాహ-ఏవమితి। బుద్ధిజ్ఞానశబ్దయోః పౌనరుక్త్యపరిహారాయ *బుద్ధిమత్త్వాజ్ఞానాతీతి ప్రయోగానుసారేణ శక్తిలక్షణయా బుద్ధ్యతేఽనయేతి వ్యుత్పత్త్యా వా హేతుకార్యపరతయా వ్యాఖ్యాత-

ప్రతిపదార్థం: **బుద్ధిః** = మనసుయొక్క పరిశీలించు శక్తి, **జ్ఞానం** = (చిత్, అచిత్ అనువాటి భేదములను గురించిన) నిశ్చయజ్ఞానము **అసంమోహః** = (ఒకదానిని వేరొకదానిగా భావించు) భ్రమతొలగుట, **క్షమా** = (కోపమునకు కారణమున్నప్పుడుకూడ) ఓర్పుతోనుండుట, **సత్యం** = యథార్థమును చెప్పు మనోస్థితి **దమః** = బాహ్యేంద్రియములను(అల్పవిషయములమీదకు పోకుండ) నియమించుట, **శమః** = మనసును ఆవిధముగ (అల్పములైన విషయముమీదకు పోకుండ) కట్టడి చేయుట, **సుఖం** = ఆత్మకు అనుకూలమైన అనుభవము, **దుఃఖం** = ఆత్మకు ప్రతికూలమైన అనుభవము, **భవః** = (అనుకూలానుభవముచే కలుగు మనసుయొక్క) ప్రీతికరమైన స్థితి, **అభావః** = (ప్రతికూలానుభవముచే కలుగు మనసుయొక్క) ఇష్టములేని స్థితి, **భయం** = (రాబోవు దుఃఖమునకు కారణమును చూచుటచే కలుగు) దుఃఖము, **అభయం** = (వెనుక చెప్పిన)దుఃఖము తొలగిపోవుట, **ఏవ చ** = అనునవియు, **అహింసా** = ఇతరుల దుఃఖమునకు కారణము కాకపోవుట, **సమతా** = (వస్తువుల రాకపోకలగురించి తన విషయములో, ఇతరులవిషయమునను) సమమైన బుద్ధిని కలిగియున్నవాడుగా నుండుట. **తుష్టిః** = (ఏ ఆత్మను చూచినను) ప్రీతికలిగియుండుట అనుస్వభావమును కలిగియుండుట, **తపః** = (శాస్త్రములో విధించబడినట్లు) భోగమును తగ్గించుకొని శరీరమును ఎండగట్టుట **దానం** =తన భోగ్యపదార్థములను ఇతరులకు ఇచ్చుట. **యశః** = గుణముగలవాడు అను కీర్తి **అయశః** = దోషములు గలవాడు అను ప్రసిద్ధి (అనునవియు, వీటివంటివియును) **భూతానాం పృథగ్విధాః భావాః** = అన్ని జీవరాసుల వివిధములగు మనస్స్థితులు **మత్తః ఏవ భవన్తి** = నా సంకల్పము చేతనే కలుగుచున్నవి.

వ్యా. "**భక్త్యుత్పత్తివివృద్ధ్యర్థా**" (భక్తి కలుగుటకును వృద్ధిచెందుటకును చెప్పబడినవి) అని ఈ అధ్యాయపు గీతార్థసంగ్రహంలో చెప్పబడిన రెండు విషయాల్లో తనను దేవాదిదేవుడుగా అనుసంధించటంవలన భక్తి కలగటానికి ఆటంకాలైన పాపాలు తొలగుతాయి అని వెనకటి శ్లోకంవరకూ నిరూపించి, ఈ విధంగా అడ్డు తొలగటంవలన భక్తి కలుగుతుందని అర్థాత్తు తెలిపి, తరువాత వివరించబడే తన ఐశ్వర్యం, కల్యాణగుణాలు అనేవాటిని అనుసంధించటంవలన భక్తి వృద్ధిచెందేవిధాన్ని నాలుగు నుండి పదకొండవ శ్లోకం వరకూ, ఇతడు బ్రహ్మ, శివుడు మొదలైన దేవతలందరికంటే మీదివాడని తెలియక వారిని ఇతడికంటె గొప్పవారనిగాని, సమమైనవారనిగాని ఇతడితోచేరినవారనిగాని భావిస్తే ఇతడిమీద ఏకాంతమైన అనన్యభక్తి కలుగదు అనిన్నీ, ఇతడి సాటిలేని ఐశ్వర్యాన్నీ, కల్యాణగుణాలనూ అనుసంధించటంవలననే కలిగిన ఆ భక్తి, వృద్ధి చెందుతుందనిన్నీ చెప్పకుండానే తెలుస్తుందిగదా! (**బుద్ధిః**) మనసుయొక్క పరిశీలించే శక్తి. దీనికి "తెలివి" అని అర్థం చెప్పవచ్చుగదా అంటే, అలా చెప్పితే, తరువాతనున్న **జ్ఞాన**శబ్దంతో పునరుక్తి అనే దోషం వస్తుంది. కనుక, ఆ జ్ఞానానికి కారణమైన (మనసుయొక్క) పరిశీలించే-వివేచనం చేసే శక్తిని ఇక్కడ బుద్ధిశబ్దానికి అర్థంగా చెప్పటం తగియుంటుంది. "బుద్ధిశాలిగనుక తెలుసుకొంటున్నాడు"

**అసంమోహః- పూర్వగృహీతాద్రజతాదేర్విసజాతీయే శుక్తికాదివస్తుని సజాతీయతాబుద్ధినివృత్తిః; క్షమా- మనోవికాసహేతౌ సత్యప్యవికృతమనస్త్వమ్; సత్యం-యథాదృష్టవిషయం భూతహితరూపం వచనమ్;**

---

**బుద్ధిర్మనసో నిరూపణసామర్థ్యమి**తి । అసంమోహాసత్త్యా తద్ధేతుభూతం జ్ఞానమిహావివక్షిత మిత్యభిప్రాయేణాహ-**జ్ఞానం చిదచిద్వస్తువిశేషవిషయో నిశ్చయ** ఇతి । బుద్ధిజ్ఞానశబ్దయోరధ్యవసాయ-మోక్షధీవిషయత్వేన వ్యాఖ్యానం శబ్దద్వయసఙ్కోచాదిప్రసఙ్గాదనాదృతమ్। విజాతీయే సజాతీయతాబుద్ధి-స్సంమోహః; తదుదాహరతి **పూర్వే**తి । **పూర్వగృహీతాత్**-ఆపణాదినిష్ఠతయానుభూతాదిత్యర్థః। ఇదం చ స్మర్యమాణాధ్యాసోదాహరణమ్। న కోపాఖ్యవికారాభావమాత్రేణ సుషుప్త్యాదిషు క్షమాశబ్దః, అపితు కోపహేతుషు సత్సు తదభావే తత్ప్రయోగ ఇత్యభిప్రాయేణాహ-**మనోవికారే**తి। క్రోధహేతావాక్రోశతాడనాదౌ సత్యపీత్యర్థః। నను కథం హేతౌ సతి తత్కార్యనివృత్తిః; తథాత్వే తస్య హేతుత్వమేవ హీయేత। ఉచ్యతే-న హ్యావశ్యం హేతౌ సతి కార్యేణ భవితవ్యమితి నియమః; అపితు ప్రతిబన్ధకరహితాయాం సామగ్ర్యాం సత్యామ్; అన్యథా ప్రత్యేకం హేతూనాం ప్రతిబద్ధానాం చ తత్తత్కార్యజనకత్వేకార్యస్య సదాతనత్వసార్వత్రికత్వప్రసఙ్గాత్; నిత్యవిభోశ్చ కారణస్య సద్భావాత్; తర్హి కః క్షమాయాం విస్మయ ఇతి చేద్యథా మణిమన్త్రాదిభిః స్ఫోటసామగ్రీ స్తభ్యతే, తథా ప్రబలవివేకాఖ్య ప్రతిబన్ధకేన కోపసామగ్ర్యా దుర్నివారాయాః స్తమ్భనాదితి భావః। వస్తుసత్యత్వస్య

---

అనే లోకవ్యవహారాన్ననుసరించి ఇక్కడ '**బుద్ధి**'శబ్దం లక్షణచేత పరిశీలించే శక్తిని చెప్పుతున్నది. "**బుధ్యతే అనయా**" (దేనివలన తెలియబడుతుందో దానిని బుద్ధి అంటారు) అనే కరణవ్యుత్పత్తిచేత జ్ఞానానికి కారణమైన శక్తిని చెప్పినట్లు చెప్పవచ్చు. (**జ్ఞానమ్**) తెలివి. వెనక చెప్పిన పరిశీలించే శక్తిచేత కలిగే **నిశ్చయజ్ఞానాన్ని** చెప్పుతున్నది. తరువాత "**అసంమోహః**" అనబడే భ్రాంతిరాహిత్యానికి ఈ జ్ఞానం కారణంగా ప్రస్ఫుటంగా తెలియటంచేత, ప్రకరణానుగుణంగా చేతనాచేతనవస్తువుల విషయంలో నిశ్చయజ్ఞానం ఈ జ్ఞానశబ్దంచేత చెప్పబడున్నదని గ్రహించటం ఉచితం. బుద్ధిశబ్దానికి నిశ్చయమైన జ్ఞానమనిన్నీ, జ్ఞానశబ్దానికి మోక్షవిషయకమైన జ్ఞానం అనిన్నీ కొందరు అర్థం చెప్తారు. రెండు శబ్దాలనీ క్రమంగా ఒక గుర్తించబడిన బుద్ధినీ, గుర్తించబడిన జ్ఞానాన్నీ చెప్పుతున్నట్లు సంగ్రహంగా అర్థం చెప్పవలసివస్తుందిగనుక ఈ అర్థం అనాదరించబడుతున్నది. (**అసంమోహః**)ఒకదానిని వేరొకదానిగా భావించే భ్రాంతి తొలగటం. దుకాణాలవీధి మొదలైనవాటిలో తెలియబడిన వెండి మొదలైనవాటికంటే వేరైన ముత్యపుచిప్ప మొదలైన వస్తువులను వాటితో ఒకే జాతికి చెందినదని అనుకొనటం **భ్రమ** అని అనబడుతుంది. ఈ భ్రమ తొలగటమే భ్రమరాహిత్యం. ఇది మొదట ఎత్తుకొననబడిన చేతనాచేతనవస్తువిశేషవిషయమైన జ్ఞానంచేత కలిగినది గనుక, అసంమోహశబ్దం చేతనాచేతనవస్తువులలో వెనుకచెప్పిన భ్రమలేకపోవటాన్ని చూపుతున్నది. (**క్షమా**)కోపానికి కారణమైనపుడు ఓర్పుతో ఉండటం, కోపం లేకపోవటాన్ని **క్షమ** (ఓర్పు) అనే శబ్దానికి అర్థంగా చెప్పినట్లైతే నిద్రపోతున్నప్పుడు కూడా కోపంఉండదుగనుక అప్పుడుకూడా ఓర్పు ఉన్నట్లు చెప్పవలసివస్తుంది. అది కాకపోవటానికి కోపమనే మనోవికారానికి కారణమైనప్పటికీ మనోవికారం పొందకపోవటం అని **క్షమాలక్షణం** భాష్యంలో ప్రసాదించబడింది. కోపానికి కారణమైన తిట్టటం, కొట్టటం మొదలైనవి ఉన్నప్పటికీ, కోపంతెచ్చుకొనకపోవటం **సహనం, ఓర్పు** అన్నమాట. దీనిమీద,ఈ క్రిందివిధంగా ఒక ఆక్షేపం వస్తున్నది. కోపానికి కారణమున్నప్పుడు ఎలా కార్యమైన కోపం రాకుండా ఎలా ఉంటుంది? అలా రాకపోతే అది కారణమే కాదుగదా! అని ఆక్షేపం. దీనికి పరిహారం- కారణమున్నప్పుడు ప్రతిసారీ కార్యం కలిగే తీరాలి అనే నియమం ఉండదు. కారణమూ ఉండి, కార్యం రావటానికి అడ్డు లేకపోతేనే కార్యం వస్తుంది. ఆటంకంతోనున్న కారణంఉన్నప్పటికీ, కార్యంకలిగేతీరుతుందని చెప్పితే కారణం నిత్యవిభువైయున్న ప్రదేశాల్లో కార్యము ఎల్లప్పుడూ అంతటా రావలసివస్తుంది. ఆటంకంవలననే కోపమనే కార్యం రాలేదంటే సహనానికి గొప్పదనం ఏమిటి? అంటే, శరీరంమీద నిప్పుతగిలిందంటే శరీరంమీద బొబ్బలు వస్తాయి. మణి, మంత్రం మొదలైనవి అడ్డుగానున్నప్పుడు, నిప్పుచేత శరీరం బొబ్బలెక్కదు అదేవిధంగా, బలమైన వివేకం అనే అడ్డుచేత కోపానికి కారణాలు అడ్డుకొనబడటంవలన కోపం రావటం లేదు. వివేకంవలన

**తదనుగుణా మనోవృత్తిరిహాభిప్రేతా, మనోవృత్తిప్రకరణాత్; దమః-బాహ్యకరణానామనర్థవిషయేభ్యో నియమనమ్; శమః-అన్తఃకరణస్య తథా నియమనమ్; సుఖమ్-ఆత్మానుకూలానుభవః;**

యథార్థదర్శనమప్యపేక్షితమ్. తథాऽపి యథాదృష్టవచనమాత్రే వక్తుర్నాపరాధః, భ్రమస్య దైవాగతత్వాదిత్యభిప్రాయేణ **యథాదృష్టవిషయ**మిత్యేతావదుక్తమ్। పరమార్థత్వేऽపి పరానర్థహేతోః సత్యం భూతహితం ప్రోక్తమ్ (వ్యా.స్మృ) ఇత్యాదిభిస్సత్యత్వప్రతిక్షేపాత్ **భూతహితరూప**మితి విశేషితమ్। భావశబ్దస్య మనోవృత్తౌ ప్రసిద్ధిప్రకర్షబలమగ్ర్యప్రాయనయం చాభిప్రేత్య సత్యశబ్దస్యాత్ర లాక్షణికత్వమాహ-**తదనుగుణే**తి। శమదమశబ్దయోరేకైకస్యోభయనియమనాభిధానసామర్థ్యేऽపి పౌనరుక్త్యపరిహారాయ విషయభేదే వక్తవ్యే నియమనక్రమేణ దమశమయోర్బాహ్యాన్తరకరణవిషయత్వోక్తిః। శాస్త్రీయేభ్యో నియమనస్య నిషిద్ధత్వాత్ **అనర్థవిషయేభ్య** ఇత్యుక్తమ్। తథేతి అనర్తవిషయేభ్య ఏవ। అనుకూలత్వమాత్రం ప్రతికూలత్వమాత్రమేవ చ సుఖదుఃఖయోర్లక్షణమ్; తథాऽపి మనోవృత్తిరూపత్వస్థిర్థమనుభవశబ్దః। సుఖదుఃఖభయాభయమధ్యపఠితత్వాత్

కలిగే ఓర్పు అనే గుణంకూడా గొప్పతనాన్ని పొందుతుందని గమనించవలెను. (**సత్యమ్**) జీవరాశులకి మంచిదై, కంటితో చూడబడే విషయాన్ని చెప్పటం. **సత్యం భూతహితం ప్రోక్తమ్** (వ్యాసస్మృతి) (జీవరాశులకి మంచిని కలిగించేదే సత్యమనబడుతుంది) అని "భూతములకు హితమును కలిగించే మాటే సత్య"మని లక్షణం చెప్పబడ్డది. అబద్ధపు మాటకూడా కొన్ని సమయాల్లో భూతహితమైనదిగా ఉన్నందువలన, అలాంటివాటిని అడ్డుకొనేందుకు "**యథా దృష్టవిషయం**" (కంటితో చూడబడినదై) అని భాష్యంలోవిశేషించబడింది. ఉన్నదానినిఉన్నట్టుగా చూచి, చూచినట్లుగా చెప్పేవిషయమే యథార్థమైనప్పటికీ, చూచినదానిని చెప్పటమే యథార్థమని చెప్పటానికి సరిపోతుంది గనుక, "ఉన్నదానిని ఉన్నట్టుగా చూచి, చెప్పటం" అని సత్యలక్షణం చెప్పబడలేదు. తాను చూచినదానిని ఒకడు చెప్పి, అది వేరుకారణాలవలన తప్పైనా, అతడు చెప్పినది సత్యమైన మాటే గదా! యథార్థాన్ని చెప్పటమనే క్రియనే సత్యశబ్దం చెప్పేదే అయినా, 'భవంతి భావాః" అని తరువాతి శ్లోకంలో వీటన్నింటినీ మనసుయొక్క స్థితులని చెప్పటంవలన ఇక్కడ సత్యశబ్దం వెనుక చెప్పినట్లుగా, యథార్థాన్ని చెప్పే మనోస్థితినే చెప్పుతుంది. (**దమః**) బాహ్యేంద్రియాలను హేయమైన ఇతరవిషయాలమీదకు పోకుండా కట్టడి చేయటం. (**శమః**)అంతరింద్రియమైన మనస్సును ఆవిధంగా హేయమైన ఇతరవిషయాలమీదకు పోకుండా కట్టడి చేయటం. భగవద్గీత (16. 1,2) మొదలైనశ్లోకాలలో దమశబ్దాన్ని మనస్సును కట్టడిచేయటమని, శమశబ్దపర్యాయమైన శాంతిని బాహ్యేంద్రియాలను కట్టడి చేయటమనిన్నీ ఆప్రకరణానికి అనుగుణంగా భాష్యంలో చెప్పబడినప్పటికీ, ఈ ప్రకరణానికి అనుగుణంగా మొదట బాహ్యేంద్రియాలను కట్టడి చేసిన తరువాతనే అంతరింద్రియమైన మనస్సును కట్టడిచేయటం ఒక పద్ధతి ప్రకారంగా ఉన్నదిగనుక ఈ విధంగా అర్థం చెప్పుకొనబడింది. ఇట్లు విషయం వేరుగా ఉన్నప్పుడు ఈ రెండు శబ్దాలలో ఒకదానిని బాహ్యేంద్రియముల నియమనంగానూ మరొకదానిని అంతరింద్రియాన్ని నియమించటంగానూ అర్థం చెప్పబడుతుంది. దానివలన పునరుక్తిదోషం ఎక్కడారాదు. శాస్త్రాల్లో విధించబడిన విషయాలనుండి ఇంద్రియాలను కట్టడి చేయటం సరి కాదుగనుక, "హేయమైన ఇతరవిషయాలమీదకు పోకుండా నియమించట"మని రెండుస్థలాలలోనూ విశేషించబడింది. (**సుఖమ్**) ఆత్మకి అనుకూలమైనఅనుభవం. (**దుఃఖమ్**) ఆత్మకు ప్రతికూలమైన అనుభవం. అనుకూలమై ఉండటం అని సుఖానికీ, ప్రతికూలమై ఉండటం అని దుఃఖానికీ లక్షణంగాఉన్నా, తరువాతి శ్లోకంలోనున్న భావశబ్దంనుండి ఇవన్నీ మనోవృత్తిరూపాలుగా ఉండటంవలన అనుకూలానుభవం, ప్రతికూలానుభవం అని సుఖదుఃఖాలకు లక్షణం చెప్పబడింది. ఈ సుఖదుఃఖానుభవాలవలన కలిగే మనస్సుతాలూకు రెండు దశలను చూపుతున్నవి తరువాతి రెండు శబ్దాలూ. (**భవః**) భవనం. అంటే వెనక చెప్పిన అనుకూలానుభవంవలన కలిగే గొప్ప ఆనందమనే మనస్సుయొక్క దశ. (**అభావః**) వెనుక చెప్పిన ప్రతికూలానుభవంవలన కలిగిన అతిబాధాకరమైన మనస్స్థితి. కొంతమంది భవశబ్దానికి "భవ్యత"(భవ్యంగా ఉండటం) అనిన్నీ, భావశబ్దానికి అభిప్రాయమనీ అర్థం చెప్తారు. సుఖం దుఃఖం అని ముందుగాను, భయం, అభయం అని తరువాతనూ పరస్పరవ్యతిరేకాలైన ద్వంద్వాలను చెప్పబడుతుండటాన్ననుసరించి మధ్యనున్న "**భవోభావః**" అనేపదాన్ని, "**భవః అభావః**" అని విడదీసి వ్యతిరేకాలైన ద్వంద్వాన్ని చెప్తాయని చెప్పటమే ఉచితంగనుక

**దుఃఖం–ప్రతికూలానుభవః; భవః–భవనమ్; అనుకూలానుభవహేతుకం మనసో భవనమ్; అభావః–ప్రతికూలానుభవహేతుకో మనసోఽవసాదః; భయం–ఆగామినో దుఃఖస్య హేతుదర్శనజం దుఃఖమ్; తన్నివృత్తిః–అభయమ్; అహింసా–పరదుఃఖాహేతుత్వం; సమతా–ఆత్మని సుహృత్సు విపక్షేషు చార్థా–**

*భవోఽభావః ఇత్యత్రాపిపరస్పరవిరుద్ధార్థవిషయత్వం సంభవదపరిత్యాజ్యమ్; తతశ్చ భవభావశబ్దయోః ప్రత్యయభేదమాత్రమేవ, న త్వర్థభేదః; తత్ర చాభావ ఇత్యేవ పదచ్ఛేదః; తయోరపి మనోవృత్తిరూపత్వం వక్తవ్యమ్; ప్రస్తుతయోరేవ చ సుదుఃఖయోస్తద్ధేతుత్వముచితమ్; అత ఏవ భవో భవ్యతా, భావోఽభిప్రాయః ఇత్యాది పరవ్యాఖ్యానం మన్దమ్; తదేతదఖిలమభిప్రేత్యాహ-**అనుకూలే**తి। భవనమితి ఉద్ధర్షోఽత్ర వివక్షితః, అవసాదప్రతియోగిత్వాత్। అనవసాదానుద్ధర్షౌ హి సహోక్తౌ **వాక్యకారేణ**- *తల్లబ్ధిర్వివేకవిమోకాభ్యాసక్రియా-కల్యాణానవసాదానుద్ధర్షేభ్యః(బోధా)ఇతి। సుఖదుఃఖశబ్దాభ్యాం పౌనరుక్త్యవ్యుదాసాయ భయాభయశబ్దయోస్తద్విశేషవిషయతాం దర్శయతి-**ఆగామిన** ఇతి। ఆగామిప్రత్యవాయోత్ప్రేక్షా భయమితి లక్షణేఽపి తస్యైవ జ్ఞానవిశేషస్య ప్రతికూలరూపత్వాద్దుఃఖత్వమ్; నహ్యన్యో దుఃఖాఖ్యో గుణోఽస్మద్దర్శనే। **పరదుఃఖాహేతుత్వ**మిత్యత్ర దుఃఖశబ్దేనాహితం వివక్షితమ్, చికిత్సాదౌ హితరూపదుఃఖకరణస్య హింసాత్వాభావాత్, ప్రపఞ్చితం చైతత్ప్రాగేవ। అభయాహింసయోరభావరూపయోరపి భావాన్తరత్వవేషేణ మనోవృత్తిరూపత్వం భావ్యమ్। సమత్వప్రకారేషు బహుషు సత్స్వపి హింసానిషేధప్రసఙ్గాద్ధింసావిషయభూతశత్రుస్మృతిర్జ్ఞాతా; తతశ్చ

ఆ అర్థం కుదరదు. ఈ భావాభవశబ్దాలుకూడా మనోవృత్తులుగానే ఉండాలిగనుకనూ, మొదట చెప్పబడిన సుఖదుఃఖాలు వీటికి కారణాలవటం ఉచితం గనుక సుఖమనబడే అనుకూలానుభవంవలన కలిగే ఆనందం (**ఉద్ధర్షం**) భవశబ్దంచేతనూ, దుఃఖం అనబడే ప్రతికూలానుభవంచేత కలిగిన అతీవబాధ(**అవసాదం**) అభావశబ్దంచేతనూ చెప్పబడుతున్నాయని తీసుకొనబడింది. "తల్లబ్ధిర్వివేకవిమోకాభ్యాసక్రియాకల్యాణానవసాదానుద్ధర్షేభ్యః" (వాక్యగ్రంథం)(1. శుద్ధమైన అన్నముచేత కలిగే శరీరశుద్ధి అనబడే **వివేకం.** 2. కోరికమీద సంగంలేకపోవటమనే **విమోకం**, 3.ఉపాస్య వస్తువును అవిచ్ఛిన్నంగా ధ్యానిస్తూండటమనే **అభ్యాసం,** 4.సాధ్యమైనంతవరకూ పంచమహాయజ్ఞాదులను అనుష్ఠించటమనబడే **క్రియ.** 5. సత్యాన్ని చెప్పటం, కుటిలత్వం లేకుండా ఉండటం, కరుణ, దానం అహింస, అనభిధ్య(ఇతరులకు కీడు తలపెట్టకుండా ఉండటం) అనే గుణాలనబడే **కల్యాణములు**, 6. దేశకాలాలు విపరీతాలవటంవలననూ, బాధని కలిగించే వస్తువులను తలుచుకొన్నప్పుడు మనస్సుకి కలిగే దీనత్వం, కాంతితగ్గిపోవటమనే అవసాదానికి వ్యతిరేకమైన **అనవసాదం**. 7. అవసాదానికి కారణంగా చెప్పబడినవాటికి వ్యతిరేకమైనవాటిచేత కలిగే మహానందమనే ఉద్ధర్షం లేకపోవటమనే **అనుద్ధర్షం**, అనబడే ఏడు కారణాలవలన ఉపాసనం కలుగుతుంది) అని వాక్యకారులుకూడా ఈ మహాబాధలేకపోవటాన్ని అనవసాదశబ్దంచేతను, మహానందాన్ని పొందకపోవటమనే అనుద్ధర్షశబ్దంచేతనూ చెప్పబడ్డాయి గదా! (భయం)రాబోయే దుఃఖానికి కారణాన్ని చూడటంచేత కలిగే బాధ (అభయం)వెనుకచెప్పిన బాధలేకపోవటం. రాబోయే దుఃఖాన్ని ముందుగా చూడటాన్ని భయమని భయలక్షణాన్ని చెప్పటమున్నా, అటువంటి దర్శనం ప్రతికూలరూపంగా ఉన్నందున బాధాకరమే. ఇదితప్ప బాధ అనే ప్రత్యేకగుణాన్ని మనదర్శనంలో అంగీకరించ లేదు. ఈ విధంగా భయాభయశబ్దాలు చెప్పబడిన సుఖదుఃఖాలనే సూచించటంవలన సుఖదుఃఖశబ్దాలతో వాటికి పునరుక్తిదోషం లేదు. (అహింస) ఇతరులకి కీడు కలిగించే బాధకి కారణం కాకపోవటం అహింస అనబడుతుంది. "వాళాల్ అఱుత్తుచ్చుడినుమ్, మరుత్తువన్‌బాల్ మాళాత కాతల్ నోయాళన్‌పోల్ – వైద్యుడు కత్తితో నరుకుట, నిప్పుతో కాల్చివేయుట వంటివి చేసినను అతడి వలన ప్రీతి తగ్గకపోగా ఇంకను వృద్ధిచెందించుచున్నట్లు".(పెరుమాళ్ తిరు. 5–4) అనినట్లు వైద్యుడు వ్యాధిని తగ్గించుట అను మంచికొఱకు కలిగించు బాధలు హింసకానట్లే ఇతరులకు కీడును కలిగించుట అని బాధ విశేషించబడినది. అభావరూపమైయున్న అహింస, అభయం ఎలా మనోవృత్తి కాగలదు? అంటే మన సిద్ధాంతంలో ప్రతి అభావవస్తువుకూడా మరొక భావవస్తువుగా గ్రహిస్తాం. ఉదాహరణంగా అభయం అనేది నిర్దేశించబడిన బాధను లేకపోవటాన్ని చూపినా, అది ఒకరకమైన ప్రీతిగానే ఉంటుంది అని చెప్పుకుంటాంగదా! కనుక అభయాన్నీ అహింసనీ మనోవృత్తులుగా అర్థం చెప్పటం తప్పుకాదు. (సమతా)వస్తువు

**నర్థయోస్సమమతిత్వం; తుష్టిః-సర్వేష్వాత్మసు దృష్టేషు తోషస్వభావత్వం; తపః-శాస్త్రీయో భోగసఙ్కోచరూపః కాయక్లేశః; దాన-స్వకీయభోగ్యానాం పరస్మై ప్రతిపాదనమ్; యశః-గుణవత్తాప్రథా; అయశః-నైర్గుణ్యప్రథా; ఏతచ్ఛోభయం తదనుగుణమనోవృత్తిద్వయం మన్తవ్యం, తత్ప్రకరణాత్;**

ద్వేషాద్యభావేన శత్రుమిత్రాదిసామ్యం ప్రదేశాన్తరప్రపఞ్చితమిహ వివక్షితమిత్యభి- ప్రాయేణాహ-**ఆత్మనీ**తి। *సమమతిరాత్మసుహృద్విపక్షపక్షే (వి.పు.3.7.20) ఇతి భగవత్పరాశరవచనమిహ తత్తత్పదైః స్మారితమ్। **అర్థానర్థయో**రితి-ఆత్మార్థపరార్థయోరాత్మానర్థపరానర్థయోశ్చేత్యాది భావ్యమ్। తుష్టేస్సమతాసహపాఠాత్ శత్రూణాం సమృద్ధిమతామపి సంగ్రహాయ సర్వశబ్దః। సర్వత్ర సన్తోష ఏవ హ్యాత్మనః స్వారసికః ప్రాప్తః, ప్రాతికూల్యభావనాద్యుపాధ్యధీనం హి వైరాదికమిత్యభిప్రాయేణ తోషస్వభావత్వమిత్యుక్తమ్। ఇదం చ మైత్ర్యాదిషు చతుర్షు ముదితాఖ్యచిత్తపరికర్మ। బాహ్యాగమాదిమూలక్లేశస్య తపస్త్వవ్యవచ్ఛేదాయోక్తం **శాస్త్రీయ** ఇతి । శాస్త్రీయస్యైవ భోగసఙ్కోచస్య వ్యాధ్యాదివశాత్ క్లేశాత్మకత్వే తపస్త్వం నాస్తీతి వ్యఞ్జనాయ **కాయక్లేశ** ఇత్యుక్తమ్। దానే పరకీయానాం స్వకీయానామపి హేయభూతానాం వ్యవచ్ఛేదాయ **స్వకీయభోగ్యానా**మిత్యుక్తమ్। పరస్మై ప్రతిపాదనం-పరస్వత్వాపాదనమిత్యర్థః అయశశ్శబ్దే నఞో విరోధిపరత్వం ప్రయోగప్రకర్షసిద్ధమాహ-

రాక పోకలగురించి తనవిషయంలోనూ, స్నేహితులవిషయంలోనూ, శత్రువులవిషయంలోనూ పట్టించుకొనని సమమైన బుద్ధిగలవాడుగా ఉండటం సమతాబుద్ధిగలవాడు అని చెప్పబడుతుంది. "సమమతిరాత్మసుహృదవిపక్షపక్షే" (వి.పు. 3.7.20) (వస్తువు విషయంలో తాను, తన స్నేహితుడు, తన శత్రువు అనిచూడకుండా అందరివిషయంలోనూ ఒకే విధంగా చూసే బుద్ధి గలవాడు వైష్ణవుడు) అని వైష్ణవలక్షణంలో సమతా అనే ఇదికూడా చేరుతుంది అని చూపేరుగదా పరాశరమహర్షి. సుఖదుఃఖాలు మొదలైన ద్వంద్వాలవిషయంలో రెండింటినీ ఒకేవిధంగా చూసే స్వభావంగలవాడుగా ఉండటం సమతాశబ్దానికి అర్థంగా చెప్పుకొన్నా, దీనికంటే ముందరి అహింసాశబ్దంచేత హింసని కలిగించే శత్రువుల విషయం తలంపుకు వస్తుంది గనుక శత్రుమిత్రాదిసామ్యం ఇక్కడ అర్థంగా తీసుకొనబడింది. తనకు వస్తువు లభిస్తే సంతోషించినట్లు ఇతరులకు వస్తువు లభిస్తేకూడా సంతోషమే. తనకి నష్టంకలిగితే బాధపడినట్లు ఇతరులకు నష్టం వచ్చినా బాధపడటం మొదలైనవి సమతాశబ్దానికి అర్థంగా తీసుకొనటం అని భావం. (తుష్టిః) ఏ ఆత్మని చూసినా, సంతోషించే స్వభావం గలవాడు. 'సమతా'శబ్దంలో ప్రస్తావంవచ్చిన స్నేహితులు, శత్రువులు మొదలైన ఏ ఆత్మని చూసినా, సంతోషించే స్వభావంగలవాడు అన్నమాట. "స్వభావంగలవాడు" అనటంవలన ఏవస్తువుని చూచినా, సంతోషించటమే ఆత్మకి సహజమనిన్నీ, విరోధం, వ్యగ్రత(అసహ్యం) మొదలైనవి ఒక్కొక్క కారణంచేత కలిగేవి అనికూడా తెలుపబడుతున్నది. "మైత్రీ కరుణా ముదితోపేక్షాణాం... భావనాతశ్చిత్తప్రసాదనమ్" (పాతఞ్జలయోగ సూత్రం1.33) (అందరివిషయంలోనూ స్నేహం, దయ, సంతోషించటం, సంగరాహిత్యం అనేవాటిని అలవాటు చేసికొనటంవలన మనస్సు స్వచ్ఛంగా ఉంటుంది) అనే యోగసూత్రం ప్రకారం మనసు స్వచ్ఛంగా ఉండటం. స్నేహం మొదలైన నాలుగు గుణాలలో **ముదితా** అనే మూడవ గుణమే ఇక్కడ **తుష్టి** అనబడుతున్నది. (తపః) శాస్త్రంలో చెప్పబడినట్లు భోగాన్ని సంకోచించి (తగ్గించి) శరీరాన్ని ఎండగట్టుట. "ఊన్వాడ ఉణ్ణాతు ఉయిర్ కావలిట్టు ఉడలిల్ పిరియా ప్పులనైన్దుమ్ నొన్దు, తామ్వాడవాడ త్తవమ్ శెయ్యవేణ్డా- మాంసం ఎండి వరుగు అయేటట్లు ఉపవాసాలుంటూ, ప్రాణాలనుమాత్రం నిలబెట్టుకొనుచు (నీళ్ళుత్రాగటం,గాలిపీల్చటంవంటివిమాత్రం చేస్తూ) శరీరాన్ని వదలివెళ్ళని పంచేంద్రియాలూ మున్ముందు నష్టపోయేటట్లు తపస్సు చెయ్యవద్దు" (పెరియతిరుమొ. 3. 2. 1) అని తిరుమంగైయాళ్వారు తపస్సును వివరించేరు. బౌద్ధం మొదలైన వేదబాహ్యమతగ్రంథాల్లోకూడా శరీరాన్ని ఎండబెట్టటమనే తపస్సుపదానికి అర్థం చెప్పబడినా అవి వేదబాహ్యాలుగనుక తపస్సుకాదు. కనుక తపోలక్షణంలో "శాస్త్రీయమైన కాయక్లేశమ్"(శాస్త్రాల్లో చెప్పబడినట్లు శరీరాన్ని ఎండబెట్టుట) అని విశేషించబడింది. శాస్త్రాల్లో చెప్పబడిన భోగసంకోచం వ్యాధిమొదలైన వాటివలనకూడా కలుగుతుంది. అప్పుడు అది తపస్సుకాదు. దాన్ని ప్రక్కనపెట్టటానికే "కాయక్లేశమ్" (ప్రయత్నంతో శరీరాన్ని వాడవేయటం)అనే పదం ప్రయోగించబడింది. (దానమ్) తన భోగ్యవస్తువులను ఇతరులకు చెందినవిగా చేయటం. ఇతరుల సొత్తును తీసికొని ఇవ్వటమూ, తనకు అవసరంలేని విలువతక్కువగల వాటిని ఇవ్వటం దానంకాదు గనుక, "తనది", "భోగ్యవస్తువులను" అనే పదాలు ప్రయోగించబడినాయి. (యశః) గుణములు

**తపోదానే చ తథా । ఏవమాద్యాస్సర్వేషాం భూతానాం భావాః-ప్రవృత్తినివృత్తిహేతవో మత్త ఏవ-మత్సఙ్కల్పాయత్తా భవన్తి॥ 4,5 ॥**

నైర్గుణ్యప్రథేతి। సదోషత్వప్రథేత్యర్థః ప్రథాత్వమాత్రముభయసాధారణమ్; అతో గుణవత్త్వనైర్గుణ్యాభ్యాం విశేషణమ్। ఏతచ్చేత్యాదికం పూర్వవత్। సింహావలోకితకేనాహ-**తపోదానే చ తథే**తి। మనోవృత్తివిశేషావిత్యర్థః। ఉక్తమాత్రవ్యుదాసాయోపలక్షణతామభిప్రేత్యాహ-**ఏవమాద్యా** ఇతి। అభిప్రాయేఽపి భావశబ్దప్రయోగాదత్ర భావశబ్దస్య మనోవృత్తివిషయతా। సర్వేషాం కర్తృకరణాదీనాం ప్రవృత్తే స్వాధీనత్వేఽపి మనోవృత్త్యుదాహరణం ప్రాకరణికభక్తిరూపమనోవృత్తేరపి స్వసఙ్కల్పమూలత్వజ్ఞాపనార్థమ్। ప్రవృత్తినివృత్త్యోస్స్వాధీనత్వే కైముత్యార్థమాహ-**ప్రవృత్తినివృత్తిహేతవ** ఇతి । *మత్త ఏవేత్యత్ర పరోక్తసన్నిధిమాత్రాదివ్యుదాసాయ పఞ్చమ్యవగతం హేతుత్వం వ్యాపారముఖేనేత్యాహ-**మత్సఙ్కల్పే**తి। పృథగ్విధానాం పరస్పరవిరుద్ధానామపృథ-మేకో హేతురిత్యేవకారాభిప్రాయః ॥ 4,5 ॥

6.తా.చం॥సృష్టిస్థితిహేతుతయా ప్రసిద్ధేషు మహత్స్వపి హేతుభూతేషు స్వతన్త్రత్వశఙ్కా న కార్యా,

---

గలవాడని కీర్తి. (**అయశః**) దోషమున్నవాడు అనే ప్రసిద్ధి. 'అయశః' అన్నదానికి కీర్తిరాహిత్యం అని అర్థం చెప్పకుండా "కీర్తికి వ్యతిరేకమైన దోషములుగలవాడు అనే ప్రసిద్ధి అని అర్థం గ్రహించబడింది. లోకంలో "అయశః" అనే శబ్దం ఈ అర్థంలోనే బాగా వాడుకలో ఉన్నది. విరోధి అనే అర్థంలో "నఞ్" వాడబడుతూంది. "యశస్", "అయశస్" అనే ఈ రెండుపదాలూ ముందర ఉన్న "**తపః", "దానమ్**" అనే పదాలూ, ముందరి శ్లోకంలోనున్న "సత్య"శబ్దం వాటివలెనే వాటికి తగిన మనస్సుయొక్క స్వభావాన్నే చెప్తున్నాయి. తరువాత వీటన్నింటినీ "భావ"శబ్దంతో చెప్పటంచేత, (**పృథగ్విధాః భూతానాం భావాః**) వెనుక చెప్పినవాటివంటి జీవరాశుల ప్రవృత్తినివృత్తులకు కారణమైన అనేకవిధాలైన మనోవృత్తులు. ఇరవై మనస్థితులని ఎత్తుకొని జీవరాశుల వివిధములైన మనస్సుయొక్క స్థితులన్నింటికీ ఉపలక్షణం "భావ"శబ్దం అభిప్రాయాన్నికూడా చెప్తుందికాని, వెనుక ఒకటిన్నర శ్లోకాల్లోని ఎత్తుకొనబడినవి సాధారణంగా మనస్సుతాలూకు స్థితులుగనుక ఈ విధంగా అర్థం చెప్పబడింది. సత్యం, తపం, దానం మొదలైన క్రియలను చెప్పే పదాలుకూడా ఆ క్రియలకు అనుగుణమైన మనస్థితులనే చెప్పేదిగా అర్థం తీసుకొనబడింది. (**మత్తః ఏవ**) జీవరాశుల ప్రవృత్తి నివృత్తులకు కారణమైన ఈ మనోదశలన్నీ నా సంకల్పంవలననే కలుగుతున్నాయి. అన్నివస్తువుల సత్తాస్థితిప్రవృత్తినివృత్తులన్నీ నా సంకల్పంచేతనే కలుగుతున్నప్పుడు ఈ ప్రవృత్తినివృత్తులకి కారణమైన మనోదశలు నా సంకల్పంచేతనే కలుగుతున్నాయి అని వేరే చెప్పాలా? అని భావం. మనోదశలు తన అధీనమైనవి అని ఇక్కడ చెప్పటానికి కారణం ఏమిటి అంటే, ఈ ప్రకరణంలో విధించబడే భక్తిరూపమైన మనస్స్థితికూడా తనవలనే కలుగుతున్నదని తెలుపటానికి చెప్తున్నాడు. "**అన్తఃప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా**"(తై.ఆర. 3. 11) (సర్వాంతర్యామియైన పరమపురుషుడు సమస్తజీవరాశులను లోపలప్రవేశించి నియమిస్తున్నాడు) అని వేదం చెప్పటంచేత ఇక్కడ "మత్త ఏవ" (నా అధీనము) అన్నదానికి "నా సంకల్పాధీనము" అని అర్థం చెప్పబడుతున్నది. దీనివలన సన్నిధి మాత్రంచేతనే పరమాత్మవస్తువు కారణమైనట్లుగ చెప్పే పక్షాలు నిరసించబడినాయి. ఏవకారంచేత భయం, అభయం, సుఖం, దుఃఖం మొదలైన ఒకదానికొకటి విరుద్ధములైన మనస్స్థితులకుకూడా తానొక్కడే హేతువు అని చూపుతున్నాడు. "**నల్కురవుమ్ శెల్వునరకుఙ్జవర్కముమాయ్ వెల్పకైయునట్పుమ్ విడముమముతముమాయ్ పల్వకైయుమ్ పరన్ద పెరుమాన్** – పదార్థం లేకపోవటమనే దారిద్ర్యమును, దానికి వికాసరూపమైన సంపదయు, దుఃఖస్థానమైన నరకమును, సుఖస్థానమైన స్వర్గమును అయిఎటువంటి బలశాలినైనా క్రిందపడవేసే శత్రుత్వమును, దానికి వ్యతిరేకమైన స్నేహమును చంపివేయు విషమును ఉజ్జీవింపజేయు అమృతమును అయి ఇట్లు అనేకవిధములుగా వ్యాపించియున్న సర్వాధికుడయినవాడు" (తి.వా.మొ. 6. 3)అనే తిరువాయ్మొళిలో దీనిననుసరించే సర్వేశ్వరుడు విరుద్ధములైన విభూతులనుగలవాడని చూపేరు నమ్మాళ్వారు. ఈవిధంగా ఈ రెండు శ్లోకాలతో వివిధములైన మనోదశలన్నీ తన అధీనమైనవే అని చూపించటమైంది. 4,5.

**భా॥ సర్వస్య భూతజాతస్య సృష్టిస్థిత్యోః ప్రవర్తయితారశ్చ మత్సంకల్పాయత్తప్రవృత్తయ ఇత్యాహ–**

**మహర్షయస్సప్త పూర్వే చత్వారో మనవస్తథా ।**
**మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః ॥ 6**

**భా॥ పూర్వే సప్తమహర్షయః–అతీతమన్వన్తరే యే భృగ్వాదయస్సప్త మహర్షయో నిత్యసృష్టి-**

అన్యసఙ్కల్పప్రసూతేష్వపి మత్సఙ్కల్పమూలత్వమనుసన్ధేయమిత్యస్యోదాహరణతయా *మహర్షయః ఇత్యుచ్యత ఇత్యభిప్రాయేణాహ-**సర్వస్యేతి** । *యేషాం లోక ఇమాః ప్రజాః ఇత్యేతదభిప్రేతకథనం **సర్వస్య భూతజాతస్యే**త్యాది । **సృష్టిస్థిత్యో**రితి మహర్షిషు మనుషు చ క్రమాదన్వేతవ్యమ్। సప్తర్షీణాం పూర్వత్వవిశేషణ-వివక్షితమాహ-**అతీతమన్వన్తర** ఇతి । **భృగ్వాదయ** ఇతి *మహర్షీణాం భృగురహమ్(25) ఇతి తత్ప్రధానత్వం హి వక్ష్యతే। *సప్త బ్రహ్మణ ఇత్యేతే పురాణే నిశ్చయం గతాః(వి.పు.1.7.6) ఇత్యాదిస్మారణాయ సప్తశబ్దః। ఆర్షేయవరణే వరణీయానాం గోత్రాణాం ప్రవర్తయితార ఇత్యభిప్రాయేణాహ-**నిత్యసృష్టిప్రవర్తనాయే**తి। **బ్రహ్మణో మనస్సంభవా** ఇతి । సొబాలే *స మానసాన్ సప్త పుత్రానసృజత్ ఇత్యాది। నైమిత్తికసృష్ట్యాది-వ్యవచ్ఛేదాయ నిత్యశబ్దః। నను బ్రహ్మదివసే చతుర్దశమనవః క్రమాదధికుర్వన్తి, ఏకస్మిన్ మన్వన్తరే ఏక ఏవ;

6.ప్రతిపదార్థం: **పూర్వే** = మొదటి మన్వన్తరములోనుండిన **మానసాః** = (బ్రహ్మచేత) మనసుచేతనే సృష్టింపబడిన **సప్తమహర్షయః** = (భృగువు మొదలైన) సప్తమహర్షులును **తథా** = అదే విధముగా **చత్వారః మనవః** = నలుగురు మనువులును **మద్భావాః** = నా సంకల్పముననుసరించి నిలచినవారో, **యేషాం లోకే** = ఎవరిసంతతిలో **ఇమాః ప్రజాః జాతాః** = ఇప్పుడు కనబడు జీవరాసులన్నియు సృష్టించబడినవో, (ఆ మహర్షులు, మనువులు నన్నే అనుసరించియుండువారు అని చేర్చవలెను.)

వ్యా.అన్ని జీవరాశుల సృష్టి స్థితులను నడిపించు సప్తర్షులును, నలుగురు మనువులును నా సంకల్పముచేతనే వారికార్యములను చేయుచున్నారు అని అంటున్నాడు కృష్ణపరమాత్మ. ఇతిహాసపురాణములలో సప్తమహర్షులు అని ప్రసిద్ధి చెంది, సృష్టిని నడుపుచున్న మహర్షులును, రక్షణమును నడిపించు నలుగురు మనువులును స్వతంత్రముగా సృష్టిస్థితులను చేస్తున్నారని భావించి ఊరుకొనవద్దు. వారికి అంతర్యామియైన నేనే ఆ కార్యాలను చేయిస్తున్నానంటున్నాడు. (**పూర్వే సప్తమహర్షయః**)మొదటిస్వాయంభువ మన్వంతరంలో ఉన్న ఏడుగురు మహర్షులును. "**మహర్షీణాం భృగురహమ్**" అని ఈ అధ్యాయంలోనే 25వ శ్లోకంలో భృగుమహర్షిని తన అంశంగా చెప్పబోతున్నాడుగనుక ఆ ప్రాధాన్యంతో "భృగువు మొదలైన ఏడుగురు మహర్షులు" అని భాష్యం చెప్పబడింది. (**మానసాః సప్తమహర్షయః**) బ్రహ్మగారిమానసపుత్రులైన ఏడుగురు మహర్షులు. "**బ్రహ్మణః సప్త వై పుత్రా మహాత్మానఃస్వయంభువః। మరీచిరత్ర్యంగిరసౌ పులస్త్యః పులహః క్రతుః॥ వసిష్ఠశ్చ మహాభాగః సదృశో వై స్వయంబువా। సప్త బ్రహ్మణ ఇత్యేతే పురాణే నిశ్చయం గతాః॥**" (భార.శాం.మోక్ష.207.3–5) (పరమాత్ముడినుండి అతడి సంకల్పంవలన సృష్టించబడిన బ్రహ్మకి విశేషమైనవారైన ఏడుగురు పుత్రులు కలిగిరి. వారు మరీచి, అత్రి, అంగిరసులు, పులస్త్యులు, పులహులు, క్రతు, బ్రహ్మవంటి గొప్పతనముగల వసిష్ఠులు అను ఈ ఏడుగురును ఏడుగురు బ్రహ్మలు అని పురాణంలో నిశ్చయించబడ్డారు) అని మహాభారతంలో చెప్పబడిందికదా!వీరు లోకాన్ని సృష్టించి రక్షించటంలో ఉపకరించటానికి బ్రహ్మచేత మనస్సులోనే సంకల్పించబడి వాళ్ళు పేర్లతో వ్యవహరించబడే గోత్రాలను సృష్టించేరన్నది సకలశాస్త్రప్రసిద్ధం. (**మానసాః**) "**స మానసాన్ సప్త పుత్రాన్ అసృజత**" (ఆ బ్రహ్మ తన మనసు(సంకల్పము)తో ఏడుగురు పుత్రులను సృష్టించెను) అని సుబాలోపనిషత్‌లోకూడా చెప్పబడింది. సర్వేశ్వరుడు మహాప్రళయం తరువాత ఆదిసృష్టికాలంలో సమష్టిసృష్టిని చేసేడు. బ్రహ్మ ఆతరువాత వ్యష్టిసృష్టినీ, నైమిత్తికప్రళయం తరువాత మళ్ళీ నైమిత్తికసృష్టినీ చేసేడు. వీరు ప్రతిరోజూ

**ప్రవర్తనాయ బ్రహ్మణో మనస్సంభవాః, నిత్యస్థితిప్రవర్తనాయ యే చ సావర్ణికా నామ చత్వారో మనవః స్థితాః, యేషాం సన్తానమయే లోకే జాతా ఇమాస్సర్వాః ప్రజాః ప్రతిక్షణమాప్రలయాదపత్యానా-**

తత్కథం చత్వార ఇత్యత్రాహ-యే చ **సావర్ణికా నామే**తి। *బ్రహ్మసావర్ణో,రుద్రసావర్ణో, ధర్మసావర్ణో, దక్షసావర్ణః ఇతి దక్షస్య దుహితరి తైశ్చతుర్భిర్మనసా జనితాః। *మద్భావాః ఇత్యేతావదత్ర విధేయమ్; అన్యత్సర్వం పురాణాది ప్రసిద్ధమనూద్యతే ఇతి జ్ఞాపనాయ యచ్ఛబ్దః । **సన్తానమయ** ఇతి। *జనో లోకః ప్రోక్తః ఇతి పాఠా- ల్లోకోఽత్ర సన్తానః। **యేషాం...లోకే జాతాః**-యత్పుత్రపౌత్రాదిభ్యో జాతా ఇత్యర్థః। *ఇమాః ఇతి నిర్దేశః కాలాన్తర-వర్తినిత్యసృష్టేరపి సంగ్రాహకః, నతు వ్యుదాసకః, ఈశ్వరస్య తత్రాప్యాపరోక్ష్యాదిత్యభిప్రాయేణాహ- **ప్రతిక్షణ-మాప్రలయాది**తి। **ఉత్పాదకాః పాలకాశ్చే**తి మహర్షీణాం మనూనాం చ యథాక్రమం నిర్దేశః। ఉత్పాదికాః ఇత్యాదిస్త్రీలిఙ్గపాఠే తు తత్తత్ప్రజాభిర్యథాసంభవమన్వయః। **మమ యో భావస్స ఏవ యేషాం భావ** ఇతి । భావసామానాధికరణ్యఫలితోక్తిరియమ్, మధ్యమపదలోపీ వా సమాసః। రాజ్ఞో భావ ఏవ కిఙ్కరస్య భావ

నడిచే నిత్యసృష్టిని చెయ్యటానికి బ్రహ్మగారి మానసపుత్రులుగా పుట్టినవారు. (చత్వారో మనవస్తథా) ఆవిధంగానే ప్రతిరోజూ నడిచే రక్షణమనే స్థితిని నడిపించటానికి సృష్టించబడిన "సావర్ణికులు" అనబడే నలుగురు మనువులు. బ్రహ్మసావర్ణులు, రుద్రసావర్ణులు, ధర్మసావర్ణులు, దక్షసావర్ణులు అనే నలుగురిచేత దక్షుడి కుమార్తెకు మనసుచేతనే సృష్టించబడి, అందుచేతనే "సావర్ణికులు" అనబడే నలుగురు మనువులు ఇక్కడ చెప్పబడుతున్నారు. బ్రహ్మగారి ఒక పగలులో పధ్నాలుగు మన్వంతరాలు ఉన్నాయని, వాటికి ఒక్కొక్కదానికీ ఒక్కొక్క మనువు పరిపాలిస్తాడనీ పురాణాల్లో చెప్పబడుతోంది. వాళ్ళలో ఇంతవరకు స్వాయంభువస్వారోచిష, రైవత, ఉత్తమ, తామసచాక్షుషులు అనబడే ఆరుగురు మనువులు పరిపాలించేరనీ, భవిష్యత్తులో ఏడుగురు మనువుల పాలన ఉంటుందనికూడా పురాణాలు చెప్తున్నాయి. అదలా ఉండగా, ఇక్కడ నలుగురు మనువులు అనటం ఎలా అంటే, ఇంతవరకు పాలించిన మనువులు ఆరుగురవటంచేత వారిలో నలుగురిని మాత్రం ఇక్కడ చెప్పినట్లు గ్రహించటం కుదరదు. అందుచేత మొదటి స్వాయంభువమన్వంతరంలో తరువాత వచ్చే సృష్టి,స్థితులకన్నింటికీ మూలంగా దక్షుడి కుమార్తెమూలంగా కలిగిన నలుగురు సావర్ణికమనువులను చెప్తున్నదని గ్రహించటమే ఇక్కడ తగినది. ఈ అర్థాన్నే ఈ శ్లోకం చివరిభాగంచేత చూపుతున్నాడు కృష్ణుడు. దానిని వివరించేటప్పుడు మనం గ్రహించబోయే భాగవతశ్లోకాలుకూడా దీనిని దృఢపరుస్తున్నాయి. (యేషాం లోకే జాతాః ఇమాః ప్రజాః) ఎవరి పుత్రపౌత్రసంతతి రూపమైన ఈ లోకంలో పూర్వకాలంలోనున్న ఈ అన్నిజీవరాసులూ సృష్టించబడి ప్రళయంవరకూ ప్రతిక్షణమూ సంతానాన్ని సృష్టించి రక్షిస్తూన్నారో. ఈ సప్తర్షులూ నలుగురు మనువుల సంతతిగనుక నిత్యసృష్టి రక్షణలు నడుస్తున్నవి అని భావం. "దక్షాయ బ్రహ్మపుత్రాయ ప్రసూతిం భగవాన్ మనుః। ప్రాయచ్ఛద్యత్కృతస్సర్గ- స్త్రిలోక్యాం వితతో మహాన్॥" (భాగవతం 4.1.11)( మనుభగవానుడు బ్రహ్మయొక్క పుత్రుడైన దక్షుడికి సంతతిని ప్రసాదించేడు. దానినుండే మూడులోకాల్లోనూ గొప్పసృష్టి వ్యాపించింది) "తేభ్యస్తస్యామభూత్ రాజన్ దక్షః ప్రాచేతసః కిల।యస్య ప్రజావిసర్గేణ లోకా ఆపూరితాస్త్రయః॥ యథా ససర్జ భూతాని దక్షో దుహితృవత్సలః। రేతసా మనసా చైవ తన్మమావహితః శృణు॥" (భాగవతం 6.4.17,18) ( ఓ రాజా!ప్రచేతసుడి పుత్రులైనవారికి ఆమెయందు ప్రచేతసుడి పౌత్రుడైన దక్షుడు పుట్టెను. ఈ దక్షుడి సంతతిచేతనే మూడులోకములును నిండినవి. కుమార్తెమీది ప్రేమచేత తన వీర్యముచేతను, మనసుచేతను ప్రజలను సృష్టించుప్రకారమును నేను చెప్పబోవుటను శ్రద్ధగా వినుము") ఇత్యాది పురాణవచనములు ఇచట అనుసంధింపదగును. "జనో లోకః ప్రోక్తః" అని లోకశబ్దము సంతతిని చెప్పును. "ఇమాః ప్రజాః" అన్నది పూర్వకాలములోనున్న అందరికిని ఉపలక్షణము. మూడు కాలములలో నున్న వారినియు ప్రత్యక్షముగా చూడగలవాడుగదా సర్వేశ్వరుడైన కృష్ణుడు. (తే మానసా మహర్షయః తథా మనవః మద్భావాః) వెనుకచెప్పినట్లు నిత్యసృష్టికి కారణమై, బ్రహ్మమానసపుత్రులైన సప్తమహర్షులును, నిత్యరక్షణమునకు కారణమైన నలుగురు మనువులును నా తలంపునే(సంకల్పమునే) అనుసరింతురు. "మమ

**ముత్పాదకాః పాలకాశ్చ భవన్తి; తే భృగ్వాదయో మనవశ్చ మద్భావాః- మమ యో భావః స ఏవ యేషాం భావః తే మద్భావాః, మన్మతే స్థితాః, మత్సఙ్కల్పానువర్తిన ఇత్యర్థః॥ 6 ॥**

ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః ।
సోఽవికమ్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః ॥ 7

**భా॥ విభూతిః-ఐశ్వర్యమ్, ఏతాం సర్వస్య మదాయత్తోత్పత్తిస్థితిప్రవృత్తితారూపాం**

ఇతివదభిప్రాయసామ్యాపేక్షయాఽయం వ్యపదేశ ఇతి దర్శయతి-**మన్మతే స్థితా** ఇతి। స్వాచ్ఛన్ద్యా-దభిప్రాయసామ్యం, భృత్యాదివద్బుద్ధిపూర్వానువర్తనమాత్రం చ వ్యుదస్యతి-**మత్సఙ్కల్పానువర్తిన** ఇతి ॥6॥

7.తా.చం.॥ *ఏతాం విభూతియోగంచేతి పూర్వోక్తార్థస్య బుద్ధిస్థక్రమేణానువాదః। *స్వకల్యాణేత్యాది సంగ్రహశ్లోకే(14)త్వయమేవార్థో యథాక్రమముక్తః; తదనుసారేణ పదార్థ వాక్యార్థావాహ-**విభూతిరైశ్వర్య-**మిత్యాదినా। **సర్వస్య మదాయత్తోత్పత్తిస్థితిప్రవృత్తితారూపం విభూతి**మితి-తన్నిరూప్యత్వాత్తత్త-త్సామానాధికరణమ్। ఉత్పత్తిస్థిత్యోరపి సఙ్కల్పాధీనత్వాన్నియమనవిషయత్వమ్। ప్రవృత్తిరిహ స్వకార్యార్థ-వ్యాపారః, స్పన్దాదేరసార్వత్రికత్వాత్ । *విభూతిర్భూతిరైశ్వర్యమ్ (నామ.1.స్వ.)ఇతి నైఘణ్టుకాః। విభుశబ్దశ్చ నియన్తరి ప్రయుక్తచరః; అతో విభవనమిహ నియమనమేవ వక్తి, తస్య భావార్థతాస్వారస్యాత్, అనపవాదాచ్చ। వస్త్వన్తరసామానాధికరణ్యవద్విభూతిశబ్దేషు తు నియన్తవ్యవిషయతా వక్ష్యతే; యుజ్యతేతి వ్యుత్పత్త్యా ఉభయ

**యో భావః స వ యేషాం భావః తే మద్భావాః**" (నా సంకల్పమే తమ తలంపుగా గలవారు మద్భావులు) అని వ్యుత్పత్తి. "**మద్భావభావాః**" అని రావలసినది మధ్యమపదలోపిసమాసముగనుక "**మద్భావాః**" అని అయినది. లేదా, ఇద్దరి భావములు ఒకటిగా చెప్పుటలో తాత్పర్యము ఇది అని గ్రహించవచ్చును. "రాజుయొక్క సంకల్పమే కింకరుల తలంపుకూడ" అనినట్లు తన భావమునే అనుసరించేవారు వీరందరును అని తాత్పర్యము. ఋషులు, మనువులలోనున్న ఈ భావైక్యత -వారి స్వాతంత్ర్యముచే కలిగినది అనిగాని, సేవకులు యజమానునియందు బుద్ధిపూర్వకముగా లొంగి ప్రవర్తించుట వంటిదే అని భావించకూడదు. నా సంకల్పముచేతనే ఈ ఋషులును, మనువులును సృష్టిస్థితులను జరిపించుచున్నారను తాత్పర్యముతోనే ఇచ్చట 'మద్భావాః" అను పదము ప్రయోగించబడినది అని గమనించదగును. ఇట్లు సమస్తజీవరాశియొక్క నిత్యసృష్టి, స్థితులను జరిపించుచున్న వారును నా సంకల్పముచేతనే జరిపించుచున్నారని కృష్ణపరమాత్మ చెప్పుచున్నట్లు చెప్పబడినది. 6.

7. ప్రతిపదార్థం:ఏతాం మమ విభూతిం = (సమస్తపదార్థములును నాకు అధీనమైయుండుట అను) ఈ నా ఐశ్వర్యమును, మమ యోగం చ = హేయములకు ఎదిరియైనవాడును కల్యాణగుణములకేకైక స్థానమైనవాడుగా యః = ఎవడు తత్త్వతః వేత్తి = యథావస్థితముగా తెలిసికొంటున్నాడో సః = అతడు అవికమ్పేన యోగేన = దేని చేతను కదల్చలేని భక్తియోగముతో యుజ్యతే = చేర్చబడుచున్నాడు అత్ర = ఈ విషయములో న సంశయః = సందేహము లేదు.

వ్యా. స్వకల్యాణగుణానన్త్యకృత్స్నస్వాధీనతామతిః(గీతార్థసంగ్రహం-14) (తనయొక్క కల్యాణగుణములు అపరిచ్ఛిన్నములు అనియు, సమస్తపదార్థములును తన అధీనములోనున్నవే అనియు, (భక్తియోగం కలిగి వృద్ధి చెందటానికి పదవ అధ్యాయంలో చెప్పబడుతున్నాయి) అని యామునాచార్యులవారు ప్రసాదించిన రెండు గొప్పతనాలూ గడచిన మూడు శ్లోకాల్లో వివరించబడినాయి. మూడు శ్లోకాల్లోనూ ఈ రెండు అర్థాలు ఉన్నప్పటికీ, 4,5 శ్లోకాల్లో పరమకరుణచేతనూ, వాత్సల్యాది గుణాలవలనను జీవరాశులను దిద్దుబాటుచేసి తనవారినిగా చేసికొనటానికి వారి మనస్స్థితులన్నీ తన అధీనంలోనే గల కల్యాణగుణమహత్త్వం ప్రధానంగా బహిర్గతమైంది. ఆరవ శ్లోకంలో అన్ని వస్తువులనూ తన అధీనంలోగల ఐశ్వర్యవిశేషం చెప్పబడింది. ఈ రెండింటినీ యథావస్థితంగా తెలిసినవాడు

**విభూతిం, మమ హేయప్రత్యనీకకల్యాణగుణగణరూపం యోగం చ యస్తత్త్వతో వేత్తి, సోవికమ్పేన-అప్రక(మ్పే)మ్పేన భక్తియోగేన యుజ్యతే। నాత్ర సంశయః; మద్విభూతివిషయం కల్యాణగుణవిషయం**

లిజ్గత్వమిహ యోగ ఉక్తః। ఈశ్వరేఽనీశ్వరస్వభావభూతపారతన్త్ర్యదుఃఖాజ్ఞానాద్యారోపమనీశ్వరే చేశ్వరాధీనస్వాతన్త్ర్యాదేస్స్వతస్సిద్ధత్వాద్యారోపం చ పరిత్యజ్యేతి *తత్త్వతః ఇత్యస్య భావః। *అవికమ్పేనేత్యత్ర స్వతః కమ్పరాహిత్యమాత్రవ్యుదాసేన బాధకశతైరప్యవిచాల్యత్వం దర్శయితుం **అప్రక(మ్పే)మ్పేనే**త్యుక్తమ్। పూర్వాపరపరామర్శాదుపాసకాన్వితయోగశబ్దస్య యోగవిశేషనిష్ఠతామాహ- **భక్తియోగేనే**తి। శాస్త్రసిద్ధస్యాప్యర్థస్య సాక్షాత్కారే సత్యేవ హ్యత్యన్తవైశద్యమిత్యభిప్రాయేణ నాత్ర సంశయః ఇత్యస్యాశయం విశదయతి- **మద్విభూతీ**తి॥ 7 ॥

అవిచాల్యమైన భక్తియోగాన్ని పొందుతున్నాడు అని ఈ శ్లోకంలో చెప్పబడుతున్నది. (ఏతాం మమ విభూతిం యోగం చ) ఆరవ శ్లోకంలో చెప్పబడిన నావిభూతిఅనే ఐశ్వర్యాన్నీ, 4,5 శ్లోకాల్లో చెప్పబడిన నా కల్యాణగుణయోగాన్నీ మొదటి మూడు శ్లోకాల్లో చెప్పబడిన రెండు అర్థాలనూ బుద్ధిస్థక్రమంలో అనువదిస్తున్నాడు. (విభూతిం) ఐశ్వర్యమును. "విభూతిర్భూతిరైశ్వర్యమ్"(అమర. 1. 1. 36)అన్న నిఘంటువు ప్రకారం విభూతిశబ్దం ఐశ్వర్యాన్ని చెప్తుంది. విభుశబ్దం నియమించేవాడిని చెప్తుంది. ఇక్కడ విభువుయొక్క కార్యమైన నియమించటం విభూతి అనబడుతున్నది. ఇది భావప్రధానమైన ప్రయోగం. ఇక్కడ అన్ని వస్తువులు, ఈశ్వరుడైన తనకు అధీనమైన ఉత్పత్తి, స్థితి,ప్రవృత్తులని గలిగియుండటం అనే ఐశ్వర్యాన్నే కృష్ణుడు విభూతిశబ్దంతో చెప్తున్నాడు. ఒక వస్తువు ప్రథమక్షణంతో సంబంధించటం ఉత్పత్తి అనబడుతున్నది. రెండవది, మూడవది మొదలైన తరువాతి క్షణాలతో సంబంధించటం స్థితి లేదా రక్షణం అనబడుతున్నది. ఉత్పత్తి, స్థితి, భగవత్సంకల్పంవల్లనే కలుగుతున్నాయి అన్నది శాస్త్రప్రసిద్ధం. ప్రవృత్తి అనేది జీవరాశులు వాటివాటి కార్యాలకోసం క్రియలని చెయ్యటం. జీవుడిచేత అధిష్ఠించబడని అచేతనవస్తువులకు ప్రవృత్తి అనేది ఉండదు, జీవుడి ప్రవృత్తి, ఉత్పత్తిస్థితులవలె సర్వేశ్వరుడి అధీనమైనది అని ఇక్కడ చెప్పబడుతున్నది. 19వ శ్లోకం మొదలైన వాటిలోనూ, విభూతిశబ్దం నియమనానికి విషయమైన వస్తువులనుచెప్పటానికి ప్రయోగించ బడుతున్నది. అవికూడా సర్వేశ్వరుడి ఐశ్వర్యమే కదా! ఐశ్వర్యాలైన ఆ వస్తువులు లేకపోతే ఇతడు ఐశ్వర్యంగలవాడు కాలేడుగనుక, 21వ శ్లోకంనుంచి ఆ వస్తువులన్నీ ఇతడితో ఒకే విభక్తితో చెప్పబడుతున్నాయి. (యోగం చ) హేయత్వాలకు ప్రత్యనీకుడై కల్యాణగుణములు గలిగియుండటమనే యోగమున్నూ. "యుజ్యతే ఇతి యోగః" (ఏది చేరియున్నదో అది యోగమగును) అన్న వ్యుత్పత్తిప్రకారం సర్వేశ్వరుడితో చేరియుండే **హేయప్రత్యనీకత్వం** (హేయములకు ఎదిరి అయియుండటం), **కల్యాణగుణాకరత్వం** (కల్యాణగుణములకు నిధియై ఉండటం) అనే **ఉభయలింగములు**న్నూ (పరమాత్మకే చెందిన ముఖ్యమైన రెండు లక్షణాలున్నూ) ఇక్కడ **యోగశబ్దం**చేత చెప్పబడుతున్నవి. (యః తత్త్వతః వేత్తి)(ఈ నా విభూతినీ, యోగాన్నీ) ఎవడు యథావస్థితంగా తెలుసుకొంటాడో. సర్వేశ్వరుడైన ఇతడిని ఇతరులకు పరతంత్రుడుగా తెలవటం, హేయములైన దుఃఖం, అజ్ఞానం, మొదలైనవాటిని గలవాడుగా తెలవటం, సర్వేశ్వరుడిచేత నియమించబడి కార్యాన్ని చేసే బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారందరినీ స్వతంత్రులుగా భావించటం, మొదలైన భ్రమలను త్యజించి సర్వేశ్వరుడినే ఉభయవిభూతులకు ఏకఛత్రాధిపత్యంగల సర్వనియంత అని తెలియటమే యథావస్థితంగా తెలుసుకొనటం. (సః అవికంపేన యోగేన యుజ్యతే) అతడు దేనివలననుకూడ చలింపబడసాధ్యము కాని భక్తియోగముతో చేరుటకు లభించుచున్నాడు. "అవికంపేన" అన్నదానికి "**అవిచాల్యము**" అనిమాత్రం అర్థంకాదు, లెక్కలేనన్ని ఆటంకాలు వచ్చినా, కదల్చసాధ్యంకానివిధంగా దృఢమైనది అని అర్థం అని "అప్రకంప్యేన" అనే పదంచేత భాష్యకారులు చూపేరు. "అవికంప్యేన" అనే మూలపాఠం కనబడుతున్నది. శ్లోకం పూర్వార్ధంలో "మమ యోగం" అన్నప్పుడు సర్వేశ్వరుడితో సంబంధంగలదిగనుక కల్యాణగుణయోగం యోగశబ్దమునకు అర్థమయింది. "యోగేన యుజ్యతే" అని ఉపాసకుడితోసంబంధంగలదిగనుకనూ, పూర్వాపరప్రకరణాల్లో భక్తియోగమే చెప్పబడుతున్నది గనుకనూ, ఇక్కడ యోగశబ్దం భక్తియోగాన్నే చెప్తున్నది. (అత్ర న సంశయః) ఇందులో సంశయం లేదు. నా విభూతిని గురించినదీ, కల్యాణగుణములను గురించినదీ అయిన జ్ఞానం భక్తియోగాన్ని వృద్ధిచెందిస్తుంది అన్నవిషయం నువ్వే చూడబోతున్నావు

**చ జ్ఞానం భక్తియోగవర్ధనమితి స్వయమేవ ద్రక్ష్యసీత్యభిప్రాయః ॥ 7 ॥**

**భా॥ విభూతిజ్ఞానవిపాకరూపాం భక్తివృద్ధిం దర్శయతి-**

**అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే ।**
**ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః ॥ 8**

**భా॥ అహం, సర్వస్య-విచిత్రచిదచిత్ప్రపఞ్చస్య, ప్రభవః-ఉత్పత్తికారణం, సర్వం మత్త ఏవ ప్రవర్తత ఇతీదం మమ స్వాభావికం నిరంకుశైశ్వర్యం, సౌశీల్యసౌన్దర్యవాత్సల్యాదికల్యాణగుణగణ**

8.తా.చం.॥ఉక్తార్థస్యానన్తరముదాహరణప్రదర్శనముఖేన ప్రపఞ్చనం క్రియత ఇత్యభిప్రాయేణాహ- **విభూతిజ్ఞానే**తి। తదేవ హి జ్ఞానం భక్తిరూపేణ పరిణమత ఇత్యభిప్రాయేణ విభూతిజ్ఞానవిపాకరూపత్వోక్తిః । అసఙ్కోచాత్కార్యభూత బ్రహ్మాదిసమస్తగోచరః సర్వశబ్ద ఇత్యభిప్రాయేణ-విచిత్రేత్యాదికముక్తమ్। ప్రభవశబ్దస్యాత్రోత్పత్తిక్రియాదిమాత్రపరత్వవ్యుదాసాయాహ-**ఉత్పత్తికారణమి**తి। అత్ర వక్ష్యమాణప్రకారేణస్పష్ట్యుపయుక్తకల్యాగుణయోగోఽపి గర్భితః। బ్రహ్మాదేరపి స్వప్రవృత్తిసామర్థ్యం మదధీనమితి *మత్తస్సర్వమిత్యనేన వివక్షితమిత్యభిప్రాయేణాహ- **సర్వం మత్త ఏవే**తి । పూర్వోక్తవిభూత్యాద్యనువాదరూపతాం దర్శయతి- **ఇతీద**మిత్యాదినా। స్వాభావికనిరఙ్కుశశబ్దాభ్యాం అర్వాచీనేశ్వరవ్యవచ్ఛేదాయ శ్రుతిసిద్ధాహేతుసాధ్యత్వానవధికత్వోక్తిః। వక్ష్యరూపావతారసౌలభ్యపరాస్మచ్ఛబ్దాభిప్రేతం *మాం భజన్తే ఇత్యుచ్యమానభజనస్యాత్యన్తోపయుక్తం యోగ-

అని భావం. శాస్త్రసిద్ధమైన అర్థాన్నీ, ప్రత్యక్షంగా చూసినప్పుడు సందేహాలు తీరిపోతాయి అని ప్రసిద్ధిగదా! "భిద్యన్తే సర్వ సంశయాః.... తస్మిన్ దృష్టే పరావరే"(ముం. 2.2.9) (పరమాత్మ దృష్టిలో పడినవెంటనే అన్ని సంశయాలూ ఛేదించబడుతున్నవి) అని ఉపనిషత్తు చెప్పిందిగదా! ఇట్లు సర్వేశ్వరుడి సర్వనియంతృత్వాన్నీ హేయప్రత్యనీకుడై, కల్యాణగుణగణైకతానత్వంతో ఉండే మహత్త్వాన్నీ యథావస్థితంగా తెలిసికొనినవాడికి అవిచాల్యమైన భక్తియోగం వృద్ధి చెందుతుందని చెప్పబడింది. 7.

8.ప్రతిపదార్థం: **అహం** = నేను, **సర్వస్య** = లోకమంతటికిని **ప్రభవః** = ఉత్పత్తికారణము అగుచున్నాను **మత్తః** = నావలననే, **సర్వం** = వస్తువులతోనిండిన సమస్తమును **ప్రవర్తతే** = ప్రవర్తించుచున్నది **ఇతి** = అను ఈ నాయొక్క సహజమైననిరంకుశైశ్వర్యమును **మత్వా** = అనుసంధించి **బుధాః** = జ్ఞానులు **భావసమన్వితాః** = మిక్కిలి ప్రీతితో **మాం** = (అన్ని కల్యాణగుణములతోనున్న) నన్ను **భజన్తే** = ఉపాసించుచున్నారు.

వ్యా. విభూతియోగములను యథావస్థితముగా తెలిసినవాడు భక్తియోగవృద్ధిని పొందుతున్నాడన్నాడు వెనకటి శ్లోకంలో. దానికి ఉదాహరణం దర్శింపచేయాలని విభూతిజ్ఞానపరిణామమైన భక్తివృద్ధిని ఈ శ్లోకంలో చూపుతున్నాడు. (**అహం**) ఉభయవిభూతికి ఏకఛత్రాధిపత్యంగల సర్వనియంతయై, ఎటువంటి శ్రమలేకనే జ్ఞానానందములను గలనేను. (**సర్వస్య**) ఆశ్చర్యకరమైన చేతనాచేతనములతోనిండిన సమస్తలోకమునకును. సర్వశబ్దానికి హద్దు ఏదీ లేనందున బ్రహ్మాదిసకలచేతనులను, అచేతనాలను ఈ శబ్దము చెప్తున్నది. (**ప్రభవః**) ఉత్పత్తి కారణము. ప్రభవశబ్దం ఉత్పత్తిక్రియ మొదలైనవాటిని చెప్తున్నప్పటికీ, అవి ప్రకరణానికి తగవుగనుక ఉత్పత్తికి కారణం అని అర్థం చెప్పుకోవాలి. బ్రహ్మమొదలైనవారు, అండంలోనున్న వస్తువులకు ఉత్పత్తికారణంగా శాస్త్రాల్లో చెప్పబడినా, (**మత్తః సర్వం ప్రవర్తతే**) బ్రహ్మ మొదలైన సమస్తజీవరాశులును నా వలననే ప్రవర్తించుతున్నవి గనుక నేనే ఉత్పత్తికారణమౌతున్నాను అని చెప్పుతున్నాడన్నమాట. దీనివలన వెనుకటి శ్లోకంలో విభూతిశబ్దంచేత చెప్పబడిన సర్వనియంతృత్వము, యోగశబ్దంచేత చెప్పబడిన సర్వకల్యాణగుణాకరత్వము తెలుపబడినాయి. (**ఇతి**) శ్లోకం పూర్వార్ధంలో చెప్పబడిన ఈ నా సహజమైన నిరంకుశనియంతృత్వమనే ఐశ్వర్యమూ గొప్పవాడు

**యోగం చ మత్వా బుధాః-జ్ఞానినః భావసమన్వితాః మాం-సర్వకల్యాణగుణాన్వితం భజన్తే। భావః-మనోవృత్తివిశేషః । మయి స్పృహయాలవో మాం భజన్త ఇత్యర్థః॥ 8 ॥**

**భా॥ కథమ్?**

***మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్।***
***కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తి చ॥ 9***

శబ్దార్థమాహ- **సౌశీల్యే**త్యాదినా। **సౌశీల్యవాత్సల్యే**తి దివ్యాత్మగుణవర్గస్య ప్రదర్శనార్థం, **సౌన్దర్యే**త్యాకర్షకతమ-దివ్యమఙ్గళవిగ్రహగుణవర్గస్య। బుధశబ్దేనాత్ర ప్రకృతజ్ఞానవిశేషవన్తః ప్రాగుక్తా మహాత్మానో వివక్షితా ఇత్యభిప్రాయేణ-**జ్ఞానిన** ఇత్యుక్తమ్। మత్వా భావసమన్వితా ఇత్యన్వయః; ఏవంవిధజ్ఞానస్య భక్తిసాధనత్వే తాత్పర్యాత్। *మామిత్యనేనాత్ర భజనదశానుసన్ధేయగుణగణవిశిష్టస్వరూపం వివక్షితమిత్యభిప్రాయేణోక్తం-**సర్వకల్యాణగుణాన్విత**మితి। అనేకార్థస్య భావశబ్దస్య ప్రకృతానుగుణమర్థమాహ-**భావో మనోవృత్తివిశేష** ఇతి। తమేవ విశేషం విశదయతి-మయి స్పృహయాలవ ఇతి ॥ 8 ॥

9.తా.చం.॥భావసమన్వితత్వప్రపఞ్చనమేవానన్తరం క్రియత ఇత్యభిప్రాయేణ తదాకాంక్షాం దర్శయతి-**కథ**మితి। భక్తిపరిపాకక్రమవిశేషసిద్ధాకారప్రదర్శనం *మచ్చిత్తాః ఇత్యాదిభిశ్చతుర్భిర్విశేషణైః క్రియత ఇత్యభిప్రాయేణ- **మయి నివిష్టమనస** ఇత్యాదికముక్తమ్। *మద్గతప్రాణాః ఇత్యస్య తాత్పర్యప్రదర్శనాయ

అతిహేయమైనవారితోకూడా మమేకమై వారితో అరమరికలు లేకుండా కలిసిపోవటం అనే సౌశీల్యం, విగ్రహ-సౌందర్యము, ఆశ్రితుల దోషాలను భోగ్యములగనే స్వీకరించటమనే వాత్సల్యము మొదలైన స్వరూప, దివ్యమంగళ విగ్రహముల కల్యాణగుణముల చేరికను. (**మత్వా**) అనుసంధించి. ఇతడి నియంతృత్వం సహజమైనదీ, నిరంకుశ మైనదీ గనుక భగవత్సంకల్పంచేత సృష్టించబడినదీ, పరిమితమైనదీ అయిన బ్రహ్మాదుల నియంతృత్వంకంటే విశేషమైనది గనుకనూ, వారికి లేని కల్యాణగుణయోగం ఇతడికి ఉండటంచేతనూ ఇతడిమీదనే జ్ఞానులు అతిప్రీతిని కలిగియుండటం సాధ్యమైందన్నమాట. (**బుధాః**) ధారకపోషకభోగ్యములన్నీ వారికి కృష్ణుడే అనియున్న మహాత్ములయిన జ్ఞానులు వీరు. (**భావసమన్వితాః**) చాల భక్తిగలవారై, ప్రాప్యమైనదీ శ్రేష్ఠతమమైన విషయంగనుక ఈయనమీదనే మహాప్రీతి అనే భక్తినికలిగియుండటం కుదురుతుంది అని భావం. విభూతిజ్ఞానమే మహాప్రీతి అనే భక్తిగా పరిణమిస్తున్నది అని తాత్పర్యం. భావశబ్దం ఎన్నో అర్థాలనుగలదైనా, ప్రకరణానుగుణంగా ఇక్కడ మనోవృత్తివిషయమైన అతిప్రీతిని చెప్పుతున్నది. (**మాం భజన్తే**) ఉపాసించేటప్పుడు అనుసంధించుకొన వలసిన సమస్తకల్యాణగుణములతోనున్న నన్ను ఉపాసిస్తుంటారు. ఈవిధంగా వెనుకటి శ్లోకంలో చెప్పబడిన విభూతియోగ-జ్ఞానమే భక్తిగా వృద్ధిచెందుతుందని చెప్పబడింది. 8

9.ప్రతిపదార్థం:**మచ్చిత్తాః** = నామీద మనసుపెట్టినవారు **మద్గతప్రాణాః** = తమ జీవితమును (ప్రాణములను) నాయందే గలవారు **పరస్పరం బోధయన్తః** = (తాము తమలో తాము అనుభవించిన నా గుణములను) ఒకరితో ఒకరు తెలుపుకొంటున్నవారై **మాం నిత్యం కథయన్తః చ** = నన్ను, నా దివ్యచేష్టితములను సంతతము చెప్పుకొనుచున్నవారై, **తుష్యన్తి చ** = (చెప్పుతున్నవారు స్వయంప్రయోజనమైన మాటలవలన) ప్రీతిని పొందుచున్నారు; **రమన్తి చ** = (వింటున్నవారి చెవికి మధురమైన చక్కని పదములవలన) ప్రీతిని చెందుతున్నారు.

వ్యా. “**భావసమన్వితాః భజన్తే**” అని వెనుకటి శ్లోకములో చెప్పినదానిని వివరించుటచేత ఉపాసకజ్ఞానుల పరిపక్వదశను పొందిన స్వయంప్రయోజనభక్తినిష్ఠులైన మహాత్ములనే తాను భావించుకొనుటను కృష్ణపరమాత్మ ఈ శ్లోకంలో చూపుతున్నాడు. తిరునెడున్దాండగములో ముప్పది పాశురములును ఈ శ్లోకానికి వివరణమువలె ఉన్నవని పరాశరభట్టరువారు చెప్పుచుండిరట. ఆళ్వారు తమను చెప్పే పాశురాలైన మొదటి పది పాశురాలు

**భా॥** **మచ్చిత్తాః- మయి నివిష్టమనసః, మద్గతప్రాణాః-మద్గతజీవితాః, మయా వినా**

పర్యాయం తావదాహ-**మద్గతజీవితా** ఇతి। భక్తగతస్యజీవితస్య కథం తద్గతత్వమిత్యత్రాహ-**మయా వినే**తి। బోధనకథనశబ్దయోరేకవిషయత్వే పౌనరుక్త్యాద్విషయభేదో వాచ్యః; తత్ర చ బోధయన్తః ఇత్యనేన (అ)జ్ఞాతార్థ-జ్ఞాపనం *కథయన్తః ఇత్యనేన చ ఇతివృత్తవర్ణనం చ స్వరసతః ప్రతీయత ఇత్యభిప్రాయేణ- **స్వైస్వై**రిత్యాదిక-ముక్తమ్। **దివ్యానీ**త్యతిమానుషత్వప్రయుక్తాద్భుతత్వం వివక్షితమ్। తస్యైవ భోగ్యత్వం **రమణీయానీ**త్యనేనోక్తమ్। *తుష్యన్తి చ రమన్తి చేత్యనయోర్ద్వయోరపి కథకవిషయత్వేऽనతిభిన్నార్థతయా మన్దప్రయోజనత్వాత్కృస్యచి-

"**మచ్చిత్తాః**" అనుదానిని, శ్రీతాయారుల పాశురములైన రెండవ పదిపాశురాలూ "**మద్గతప్రాణాః**" అన్న పదాన్నీ, నాయకిపైన కుమార్తెని చెప్పే పాశురాలైన మూడవ పదిపాశురాలును "**బోధయన్తః పరస్పరమ్**" అనే పదసము-చ్చయాన్ని వివరిస్తున్నాయని వ్యాఖ్యానాలలో ఉన్నది. (**మచ్చిత్తాః**) నామీదనే మనసును పెట్టేవారు. "**తామరైయాళ్ కేళ్వన్ ఒరువనైయే నోక్కుమ్ ఉణర్వు**- అందమైన తామరపుష్పములో పుట్టిన పిరాట్టికి వల్లభుడైన శ్రియఃపతినే దర్శించగా ప్రీతిచెంది, ఆశ్రయించవలెనను జ్ఞానమే జ్ఞానము. ఇతరములన్నియు అజ్ఞానప్రాయములే." (ముదల్ తిరువం. 67) అని చెప్పినట్లు "ఇతరదేవతలు, ఇతర విషయములు వేటినికూడ తలంచనైన తలంచక నన్నొక్కడినే మనసులో గలవారు" అన్నమాట. ఈ అర్థాన్నే తిరుమంగైయాళ్వారుకూడా తిరునెడున్దాణ్డగములో "**ఇమైయవరతమ్ తిరువురు వేఱెణ్ణుమ్పోతు ఒరురువం పొన్నురువమ్ ఒన్ఱు శెన్దీ ఒన్ఱు మాకడలురువమ్ ఒత్తునిన్ఱ మూవురువమ్ కణ్డపోతు ఒన్ఱామ్ శోతి ముకిలురువమ్ ఎమ్ అడికళ్ ఉరువమ్ తానే**- బ్రహ్మవిష్ణురుద్రులరూపములను వేరుగా చూచునపుడు బ్రహ్మయొక్క శరీరము బంగారమువంటి రూపము, రుద్రుని శరీరము ఎఱ్ఱని అగ్నియొక్క రూపము, శ్రియఃపతియైన నారాయణుని విగ్రహము మహాసముద్రమువలె శ్రమనంతటిని తీర్చు శ్యామలమైన విగ్రహము. ఈ మూడును ఒకచోట చేరియున్నరూపములను ప్రమాణముచే చూచునపుడు పరంజ్యోతిశబ్దవాచ్యుడై సాటిలేనివాడుగా ప్రకాశించుచున్న సర్వస్వామియైన సర్వేశ్వరుని విగ్రహము కాలమేఘమువంటి శ్యామలముగా నున్న దివ్యమంగళవిగ్రహము" (తిరునెడు. 2), "**అన్దణనై అన్ది మాట్టన్దివైత్త మన్తిరత్తై మన్తిరత్తాల్ మఱవాతెన్ఱుమ్ వాఴ్తియేల్ వాఴలామ్ మడనెఞ్జమే**- శుద్ధస్వభావుడవై, బ్రాహ్మణులకు ధనమైనవేదముయొక్క చివరన ప్రకాశిస్తున్న సర్వస్మాత్పరుడైన సర్వేశ్వరుని తిరుమంత్రముతో అవిచ్ఛిన్నముగా అనుభవించదలచినచో నాకులొంగియున్న ఓ మనసా, ఈ ఆత్మయున్నంతకాలమును నిత్యసూరులమధ్యనయుండిఅనుభవించుటను పొందుదువు" (తిరునెడు. 4), "**మణ్ముఴుతుమ్ అకప్పడుత్తు నిన్ఱ ఎన్దై మలర్పురైయుమ్ తిరువడియే వణఙ్గినేనే**- భూలోకము మొదలైన పదునాలుగు లోకములను కొలిచి కృతకృత్యుడవైయున్న, నాకు స్వామియైన సర్వేశ్వరుని తామరపుష్పములవంటి శ్రీపాదములను అనుభవించగలిగితినే" (తిరునెడు. 5), "**పూఙ్గోవలూర్ తొఴుతుమ్ పోతు నెఞ్జే**- దర్శనీయమైనగోపాలపురమును ఓ మనసా! నమస్కరించి అనుభవింతము రమ్ము "(తిరునెడు. 6,7) "**నీరకత్తాయ్... పేరకత్తాయ్ పేరాతు ఎన్నెఞ్జినుళ్ళాయ్ పెరుమాన్ ఉన్ తిరువడియే పేణినేనే**- తిరునీరకమను దివ్యదేశములో నిత్యవాసముచేయుచున్నవాడా,... తిరుప్పేరను దివ్యదేవములో వేంచేసియున్నవాడా! నా మనసులో వదలకుండనున్నవాడా! సర్వస్వామియైన దేవరవారి శ్రీపాదములనే దర్శించవలెనను ఆశచేతనే పిలచుచున్నాను" (తిరునెడు. 8) "**వఙ్గత్తాల్ ... ఎఝ్గుఱ్ఱాయ్ ఎమ్బెరుమాన్ ఉన్నై నాడి ఏఴైయేన్ ఇఙ్గనమే ఉఴితరుకేనే**- పడవలతో గొప్పవిలువగల రత్నములను తీసుకొనివచ్చి,...ఎక్కడకు పోతివి ఓ నా స్వామీ! దేవరవారిని అతిచపలుడనై వెదకివెదకి ఈవిధముగా తిరుగుచున్నాను" (తిరునెడు. 9), "**పొన్నానాయ్... ఎన్నానాయ్ ఎన్నానాయ్ ఎన్నల్లాల్ ఎన్నఱివన్ ఏఴైయేన్**- బంగారమువలె అన్నివిధములుగను నాకుపకరించినవాడవై... నావాడివై నావాడివై అంటూ చెప్పుటయేతప్ప నీ విషయములో అతిచపలుడనైన నేను నీ గుణచేష్టితములలో దేనిని తెలిసికొంటిని?" (తిరునెడు. 10) అని ప్రతిపాశురంలోనూ వివరించినారు. మిగతా ఆళ్వారుల లెక్కకు మించిన పాశురాలలో

**ఆత్మధారణమలభమానా ఇత్యర్థః; స్వైస్వైరనుభూతాన్ మదీయాన్ గుణాన్ పరస్పరం బోధయన్తో**

త్కథక విషయత్వమన్యస్య కథనాక్షిప్తశ్రోతృవిషయత్వం చ యుక్తమ్; తత్ర చ స్వప్రయోజనాన్తరసాధకపర-

తమను తాముగా చెప్పుకొనిన పాశురాలూ ఇక్కడ అనుసంధేయాలే. (**మద్గతప్రాణాః**)తమ జీవితాన్నే నాయందుంచినవారు. నన్ను విశ్లేషిస్తే బ్రతకలేనివారు అన్నమాట. తిరునెడుందాండగంలో పరకాలనాయకి విశ్లేషానికి తెలివితప్పిపోయి, తల్లిగారి పాశురంగా పాడే పది పాశురాలు ఈ దశనే వివరించి చెప్తాయి. "**పట్టుడుక్కుమ్ అయర్త్తిరఙ్గుమ్ పావై పేణాళ్**– స్వభావసిద్ధమైన సంశ్లేషంవలన తెలివితప్పిన మా అమ్మాయి, నాయకుడు మోహింపజేస్తే పడిపోవటానికి తగినట్లు గొప్పగొప్పపట్టుచీరలను మొలనుండి జారిపోతున్నందున కట్టుకొనటమేలేదు, అతడు రానందున; తెలివితప్పి ఒకలా ఉండలేకపోతున్నది. తనకు లీలాపరికరాలైన బొమ్మలను ముట్టుకొనటం లేదు" (తిరునెడు. 11), "**నెఞ్జురుకి క్కణ్పణిప్ప నిఱ్కుమ్ శోరుమ్**– మనసు కరిగిపోయి లోపల ఇమడలేక కళ్ళనుండి ధారలుగా ప్రవహిస్తుండగా కదలక నిలిచిపోయింది. తెలివి తప్పుతోంది" (తిరునెడు. 12), **తుణైములైమేల్ తుళిశోర చ్చోర్కిన్డాళే**– ఒకదానికొకటి సాటిగానున్న స్తనములమీద కన్నీటి చుక్కలు సెలయేరులవలె పారుతుండగా వణికిపోతున్నదే" (తిరునెడు. 13,16), "**ఇతువన్డో నిఱైవழిన్దార్ నిఱ్కుమాఱే**–తమ స్త్రీత్వమునే లెక్కపెట్టనివారు నిలిచే పద్ధతి ఇదిగదా అని తల్లిగారు విషణ్ణురాలై యున్నది" (తిరునెడు. 18), "**అన్ఱాళ్ తన్ నఱివழిన్దాళ్ ఆవిక్కిన్డాళ్**– నాయకుడికే చెందినదై, అసాధారణమైన స్త్రీత్వమను పోగొట్టుకొని దీర్ఘమైన నిట్టూర్పులు నిట్టూరుస్తూ" అనే పాశురాలను చూడండి. నమ్మాళ్వార్ తల్లిగారి పాశురంగా సాదించినవి ఈ పదానికి వివరణములేగనుక వాటినికూడా ఇక్కడ అనుసంధించ దగును.

**స్నేహో మే రాజన్ త్వయి నిత్యం ప్రతిష్ఠితః। భక్తిశ్చ నియతా వీర భావో నాన్యత్ర గచ్ఛతి॥** (రా. ఉ. 40. 16) (మహారాజా! మీయందే నాకు చాలవిశేషమైన ప్రీతి. అది ఎల్లప్పుడును స్థిరముగా నున్నది. భక్తికూడా నిత్యమై యున్నది. ఓ వీరుడా! నా మనసు, ఆలోచన మరొకదానిపై పోవటమే లేదు.) అనే హనుమ దశకూడా "**మచ్చిత్తాః**" అనటానికి వివరణమే అగును.

"**పరిత్యక్తా మయా లంకా మిత్రాణి చ ధనాని చ। భవద్గతం మే రాజ్యంచ జీవితంచ సుఖాని వై॥**" (రా. యు. 19. 5) (నావలన లంకారాజ్యం వదలివేయబడింది స్నేహితులు, సంపదలును వదలివేయబడినవి. నా రాజ్యం, జీవితం, సుఖములు అన్నీకూడ మీయందే యున్నవి) అనే విభీషణుడి దశకూడా "**మద్గతప్రాణాః**" అన్నదానికి వివరణమే అని చెప్పదగును. (**మాం నిత్యం బోధయన్తః పరస్పరమ్**) వారందరు అనుభవించిన నా గుణములను ఒకరితో ఒకరు తెలుపుకుంటూన్నారు. "**పరస్పరమ్**" అనటంచేత తెలియని అర్థాలను ఒకరికొకరు చెప్పటంకాదు. ప్రాణాలు నిలబెట్టుకొనటానికి కొంతమంది చెప్పగా, మరికొందరు వింటూ పొద్దు గడుపుతున్నారని భావం. "**తరిత్తిరున్దే- నాకవే....తెరిత్తు ఎழுతి వాశిత్తుమ్ కేట్టుమ్ వణఙ్గి వழிపట్టుమ్ పూశిత్తుమ్ పోక్కినేన్పోతు** – నేను సత్తని పొందటానికి.... అనుసంధించి, వ్రాసి, వ్రాసినవాటిని చదివి, అక్కడక్కడ వింటూ నమస్కారం చేస్తూ ఉపచారాలని చేస్తూ, పూజిస్తూ, పొద్దును వెళ్ళబుచ్చుతున్నాను" (నాన్. తిరువం. 63) అన్నారు తిరుమழிశై ఆళ్వారుకూడా. "**పుల్లాణి ఎమ్బెరుమాన్ పొయ్కేట్టు ఇరున్దేనే**– తిరుప్పుల్లాణి దివ్యదేశంలో వేంచేసిన సర్వేశ్వరుడి అబద్ధాలన్నింటినీ నమ్మిప్రాణాలు నిలబెట్టుకొన్నాను" అని విని ప్రాణాలను నిలబెట్టుకొనటం(ధరించటం); "**కోవిన్దన్ కుణమ్పాడి ఆవికాత్తిరుప్పేనే**– గోవిందుడి గుణాలను స్తుతించుచుతూ దానివలన నా ప్రాణాలను రక్షించుకొన్నాను" (నాచ్చి. తి. మొ. 8. 3) అని చెప్పి ప్రాణాలను నిలబెట్టుకొనేవారని పెరివాచ్చాన్పిళ్ళై తిరునెడున్దాణ్డకమ్ 21వ పాశురవ్యాఖ్యానంలో దీన్ని వివరించేరు. తిరునెడున్దాణ్డకం మూడవ పదిపాశురాల్లో "**అవ్వణ్ణత్తవర్ నిలైమై కణ్డుమ్ తోழீ**– అటువంటి శోభస్కరమైన దేహవర్ణంగల ఆయనయొక్క శరీరసౌందర్యాన్నీ వారు వచ్చేప్రకారాన్నీ,

**మదీయాని దివ్యాని రమణీయాని కర్మాణి చ కథయన్తః తుష్యన్తి చ రమన్తి చ- వక్తారః తద్వచనేనా-**

ప్రీత్యర్థం హి లోకే కథాప్రయోగో దృష్టః। తోషశబ్దశ్చాధికస్పృహానివృత్త్యర్థః; తతోऽత్ర *తుష్యన్తీత్యనన్యప్రయోజన కథకవిషయమ్, పారిశేష్యాత్ రమన్తీత్యస్య శ్రవణమూలత్వం లబ్ధమ్। *తుష్యన్తి చ రమన్తి చేత్యనయోః

నిలచినపద్ధతినీ ఓ చెలీ! వారిని విడిచి బ్రతకలేనిమనం మనంలేకుండా బ్రతకలేనివీరినీ పరదేవత అని భ్రమించేం గదా "(21) అనిన్నీ, "**వరై యురువిన్ మాకళిఱ్ఱై త్తోళ్ ఎన్దన్ పొన్నిలఙ్గు ములైక్కువట్టిల్ పూట్టిక్కొణ్డు**-కొండవంటి దృఢత్వాన్నీ, ఠీవినీ, మదగజంవలెయున్నవానిని, విశ్లేషంవలన వైవర్ణ్యంచెందిన నా స్తనములనే స్తంభములతో చేర్చికొని" (28) అనిన్నీ చెప్పటంచేత ఇవి "**బోధయన్తః పరస్పరమ్**" అన్నదానికి వివరణం అని భట్టరువారి నిర్వాహము. మిగతా ఆళ్వారుల చెలికత్తెతో చెప్పుకొనే పాశురాలు, పక్షులను దూతగా పంపించే పాశురాలు మొదలైనవీ ఈ పదానికి వివరణాలేగనుక వాటినికూడా ఇక్కడ అనుసంధించదగును. (**పరస్పరం కథయన్తశ్చ మాం నిత్యం**) నా అద్భుతమైన అందమైన చేష్టలను ఒకరికొకరు ఎల్లప్పుడూ చెప్పుకొంటూంటారు. "**బోధయన్తః**", "**కథయన్తః**" అనే రెండు శబ్దాలకీ **మాం** అనే పదం ఒక్కటే విషయాన్ని చూపుతున్నట్టు శ్లోకంలో ఉన్నప్పటికీ, పునరుక్తిదోషం రాకుండా విషయభేదం చెప్పవలెను. అప్పుడు **బోధయన్తః** అనే పదం తెలిసినదానిని జ్ఞప్తికి తెచ్చుకొనటమని అర్థంగనుక, ఇదివరకే అనుభవించిన గుణవిషయమనిన్నీ, **కథయన్తః** అన్నపదానికి ఇదివరకే జరిగినదానిని చెప్పుకొనటమనీ అర్థంగనుక, సర్వేశ్వరుడి అద్భుతమైన చేష్టితములు విషయమనీ గ్రహించటం స్వరసం. సర్వేశ్వరుడి చేష్టితాలను "**కర్మ చ మే దివ్యం**" అని గీత(4.9)లోనూ, "**ఎన్నై ఉన్ శెయ్కై నైవిక్కుమ్**-నీ చేష్టితం తలుచుకొంటే నాకు శైథిల్యమే" అని తి.వా.మొ.(5.10.2)లోనూ, పరమాద్భుతమైనవిగా పరమభోగ్య మైనవిగా ఆయనచేతనూ ఇతరులచేతనూ చెప్పబడేవిగనుక వాటినే **కథయన్తః** అన్నపదానికి విషయంగ చెప్పటం చాల చక్కగా ఉంటుంది. అవేవీ అంటే, "**తేట్టఱుమ్ తిఱల్**-పరమాత్మను అనుభవించటానికి తగిన శక్తి, ఆయన కటాక్షించి ప్రసాదిస్తేనే తప్ప మానవప్రయత్నంచేత పొందలేనిది" అనే (పెరు.తి.మొ.2) దశకంలో "**తోడులామలర్-మఙ్గై తోళిణై తోయ్న్దదుమ్, శుడర్వాళియాల్ నీడుమామరం శెఱ్ఱతుమ్ నిరైమేయ్త్తతుమ్**-రెక్కలు ఎక్కువగా ఉన్న తామరపుష్పాన్ని వాసస్థానంగాగల పెరియపిరాట్టి లక్ష్మీదేవియొక్క రెండుభుజములను కౌగలించుకొని కటాక్షించటమూ, లోకప్రసిద్ధిగల బాణముచేత గొప్పగా దట్టంగా పెరిగిన సాలవృక్షాలు ఏడింటినీ దొలిచి వేయటమూ, పశుగణాలను మేపటమూ", **ఏఱడర్త్తుమ్ ఏనమాయ్ నిలఙ్కీణ్డతుమ్ మున్నిరామనాయ్ మాఱడర్త్తుమ్ మణ్ణళన్దతుమ్**- (నప్పిన్నపిరాట్టికోసం) ఏడు ఎద్దులను చంపటం, (శ్రీభూమిపిరాట్టికొఱకు) మహా వరాహమై భూమిని తనదంతములతో గ్రుద్ది, త్రవ్వి, ఆమెను విడిపించటయూ, పూర్వం ఒకప్పుడు రావణాసురుడు సీతాపిరాట్టిని తీసుకొని పోయినప్పుడు చక్రవర్తికుమారుడుగా అవతరించటం, శత్రువైన రావణాసురుడిని చంపటం, (ఇంద్రుడికొఱకు మహాబలి తీసికొనిన) భూమినంతటినీ కొలుచుకొనటమూ" "**తోయ్త్తతన్ తయిర్ వెణ్ణెయ్ పాలుడనుణ్డతుమ్**-తోడుపెట్టిన చల్లని పెరుగుని, వెన్నను, పాలనూ ఒకే సమయంలో ఆరగించంతోబాటు", "**పాయ్శిలై క్కురలేఱ్ఱెరుత్తమిఱుత్తు ప్పోరరవీర్త్తకోన్**- వంచకమై కోపంతో హుంకరిస్తున్న ఏడెద్దుల మూపులను విరిచినవాడై, యుద్ధంచెయ్యటానికి వచ్చిన కాళియుడనే పామును నిరసించినస్వామియై," అని కులశేఖరులూ, "**పిఱన్దవాఱుమ్**" అనే (తి.వా.మొ.5.10)దశకంలో "**పిఱన్దవాఱుమ్ వళర్న్దవాఱుమ్ పెరియపారతమ్ కైశెయ్తు, ఐవర్క్కు త్తిఱఙ్గళ్ కాట్టియిట్టు చ్చెయ్తుపోన మాయఙ్గళుమ్**- అజాయమానః అని చెప్పినట్లుగా అకర్మవశ్యుడై జన్మలేనివాడైనా, ఆశ్రితరక్షణకొఱకు ఇతరసజాతీయుడై అవతరించిన ప్రకారమూ, చేతులక్రిందనూ, కాళ్లక్రిందనూ శత్రువులు నశించేవిధంగానూ, ఆశ్రితులు అభిమానించిన ద్రవ్యాలే తనకుధారకమై పెరిగినవిధమూ, మహాభారతంలో శత్రువులు నశించటానికి అవసరమైన సేనావ్యూహాలను రచించి పాండవులైదుగురికీ విజయోపాయాలను చూపించి, ఆశ్రితులకు ఉపకరించీ, అనాశ్రితులను నిరసించటమనే అవతారకార్యాన్ని

**నన్యప్రయోజనేన తుష్యన్తి; శ్రోతారశ్చ తచ్ఛ్రవణేనానవధికాతిశయప్రియేణ రమన్తే॥ 9 ॥**

*మచ్చిత్తాః ఇత్యాద్యుక్తైకకర్తృత్వం కథనశ్రవణయోరేకస్మిన్నేవ కాలభేదేన సంభవాన్న పరిత్యాజ్యమ్। తదేతదఖిలమభిప్రేత్యాహ-**వక్తార** ఇత్యాది **రమన్త** ఇత్యన్తమ్ ॥ 9 ॥

పూర్తిచేసి, తన పరంజ్యోతిని అధిరోహించటం మొదలైన ఆశ్చర్యకరమైన ప్రకారములు ", "**వతువై వార్త్తైయుళ్ ఏఱు పాయ్న్దతుమ్ మాయమావినై వాయ్పిళన్దతుమ్, మతువై వార్కుఴలార్ కురవై పిణైన్దకుఴకుమ్, అతువితువుత ఎన్నలావనవల్ల ఎన్నై ఉన్ శెయ్కై నైవిక్కుమ్**–వివాహప్రసంగంలో ఎద్దులమీద పడి వాటిని చంపటమూ, ఆసురుడు ఆవేశించిన మోసగాడై గుఱ్ఱమైవచ్చిన కేశి అనే రాక్షసుడి నోటిని బ్రద్దలు చేసి చంపటమూ, తేనెలూరుతున్న కేశపాశములుగల గోపికలతో రాసనృత్యాన్ని చేసి వారికి ఆనందాన్ని కలిగించటమూ మొదలైన నీ చేష్టలవలన అన్ని చేష్టితాలూ నీ గుణములను కీర్తించేవే గనుక వాటిని విని నేను శైథిల్యంపొందుతున్నాను", "**పెయ్యుమ్ పూఙ్కుఴల్ పేయ్ములైయుణ్డప్పిళ్ళై తేర్గ్ఱముమ్, పేర్న్దోర్ శాడిఱచ్చెయ్య పాతమొన్ఱాల్ శెయ్త నిన్ శిఱు చ్చేవకముమ్**– తనను తెలిసికొనలేనివిధంగా చక్కగా యశోదవలె పూలుముడుచుకొని వచ్చిన పూతన అనే రాక్షసియొక్క స్తన్యమును ఆరగించి, వేరైన స్తన్యమును స్పష్టముగాతెలిసిన బాలచేష్టితమును, అసురావిష్టమైన ఒకబండి దొర్లుతూపోయి నశించిపోయేవిధంగా ఎఱ్ఱని పాదమొకదానితోతన్నిన బాలపరాక్రమమూ", **కళ్ళవేడత్తై క్కొణ్డుపోయ్ ప్పుఱమ్పుక్కవాఱుమ్ కలన్దు అశురరై ఉళ్ళమ్బేదమ్ శెయ్తిట్టు ఉయిరుణ్డ ఉపాయఙ్గళుమ్**– చూచినవారి మనస్సును అపహరించేవిధంగానున్న అందమైన వేషం ధరించి, తన అందంచేతనూ, ఆరితేరినవాడనిపించే పరిపక్వతచేతనూ ఇతడు మనకు ఆప్తుడనిపించే విధంగా త్రిపురంలో ప్రవేశించిన ప్రకారమున్నూ, అక్కడి రాక్షసవర్గాన్ని, వారిలో ఒకడిగాచేరి వారిలోవారికి కలతలు వచ్చేటట్లు, వారికి వైదికకార్యాలమీద అశ్రద్ధ కలిగేటట్లు చేసి, వారికి ఉపాస్యుడైన రుద్రుడిచేత వారిప్రాణాలనే నశింపచేసిన ఉపాయములున్నూ", "**ఉణ్ణ వానవర్కోనుక్కు ఆయరొరుప్పడుత్త అడిశిలుణ్డతుమ్**–పరికరాలతోనున్న ఇంద్రుడికి తినటానికి, వారివారి పశువులను సంరక్షించుకొంటూన్న గోపాలకులందరూ ఏర్పాటుచేసిన విందుభోజనాన్ని గోవర్ధనరూపిగా తానే ఆరగించటము", "**నిన్ఱవాఱు మిరున్దవాఱుమ్ కిడన్దవాఱుమ్ నినైప్పరియన, ఒన్ఱలా ఉరువాయ్ అరువాయ నిన్ మాయఙ్గళ్**–తాను నిలుచొనటం, కూర్చోవటం, పడుక్కొనటం మొదలైన చేష్టితాలను– ఆశ్రితుల హృదయాల్లో ఇలానిలుస్తాడు, ఇలా కూర్చుంటాడు ఇలా పడుక్కుంటాడు అని ఊహించటానికైనా సాధ్యంకాకుండా ఉంటాయి. ఈవిధంగా పలుపలువిధాలైన ఆకారాలను గలవాడై, నాకు అనుభవించటానికి కూడా ఏరూపంలో అనుభవించటమో తెలియని నీ ఆశ్చర్యచేష్టితాలు", "**ఒణ్శుడరోడు ఇరుళుమాయ్ నిన్ఱవాఱుమ్**–గొప్పతేజస్సుతోనున్న చీకటా అనిపించేటట్లున్న ప్రకారము", "**తిరువురువు కిడన్దవాఱుమ్ కొప్పూఴ్ చ్చెన్దామరైమేల్ తిశైముకన్కరువుళ్ వీఱ్ఱిరున్దు పడైత్తిట్ట కరుమఙ్గళుమ్**– అందమైన తిరుమేని పండుకొన్నప్రకారం, ఆ దివ్యమంగళవిగ్రహం నాభిప్రదేశంలో ఎఱ్ఱతామరమీద పుట్టిన చతుర్ముఖుడనే అధిష్ఠానంలో వేంచేసియుండి చతుర్ముఖుడే సృష్టిస్తున్నాడన్నట్లుగా నువ్వు సృష్టించిన కర్మలన్నీ" "**అడియై మూన్ఱై ఇరన్దవాఱుమ్ అఙ్గే నిన్ఱు ఆఴ్కడలుమ్ మణ్ణుమ్ విణ్ణుమ్ ముడియ, ఈరడియాల్ ముడిత్తుకొణ్డ ముక్కియముమ్**–మూడడుగులు నేల కావాలి అని యాచించిన ప్రకారం, ఆ దశలోనే ఉండి రెండడుగులతో అగాధమైన సముద్రాలను, సప్తద్వీపవతియైన భూమినీ కొలిచివేసి నువ్వు సంకల్పించినట్లు బలిచక్రవర్తిని వశపర్చుకొనటము" "**కూడినీరైక్కడన్దవాఱుమ్ అముతమ్ తేవరుణ్ణ, అశురరై వీడుమ్ వణ్ణఙ్గళే శెయ్తుపోన విత్తకముమ్**–దేవతలూ, రాక్షసులూ కలిసి సముద్రాన్ని మథించిన ప్రకారము, అందులో వచ్చిన అమృతాన్ని దేవతలు పొందేటట్లును, రాక్షసులను వదలించే ప్రకారములకొఱకు ఆశ్చర్యకరంగా జగన్మోహినీ అవతారమెత్తిన ప్రకారమూ' అని నమ్మాళ్వారులును, "**నిలైయిడమ్**– నిలువనీడ లేనటువంటి మహాప్రళయ

సమయంలో ఊర్ధ్వలోకాలవారి ఠీవిగల స్థానాలను పొందిన దేవతలు(భయంతో వంగి) నువ్వేతప్పమాకు వేరు రక్షకులు లేరని అంటే మీకు నేను శరణమవుతాను అని కటాక్షించి మాకు ఈ సముద్రం గోష్పాదంవంటిదికావాలని ప్రార్థిస్తే వారికి దాన్ని కటాక్షించటం, "నిలైయిడమ్ – విశాలమైన ఆకాశంలో (బ్రహ్మామొదలైనవారితో క్రీడించటం, మత్స్యావతార మెత్తి కొండలను వీపుమీద పెట్టుకొని రక్షించటమూ చేసిన మా స్వామిని సర్వదా నమస్కరించవే ఓ మనసా " (పె.తి.మొ. 11.4) అనే అవతారమహిమని చెప్పే దశకంలోనూ, "ఇరక్క మిన్ఱి– మాకు స్వామియైన రావణుడు ఆర్ద్రతలేని మనసుతోచేసిన అపచారం ఈ జన్మలోనే మాకుఫలించింది చూడండి, ఇప్పుడు మేము విస్తారంగా చెప్పటంవలన ప్రయోజనమేమీ లేదు, రావణుడు నశించిపోయినాడు, ఇకమీదట ఎవరికి చెప్పాలి? ఓ వానరసేనాపతులారా! లక్ష్మణస్వామీ! అందమైన దృఢమైన శార్ఙ్గమును ధరించిన శ్రీరామచంద్రా! రాక్షసజాతిలో మేము జయించేమని చెప్పగలవారే లేరు, మేము భయపడుతున్నామయ్యా, మమ్ములను రక్షించు"అని (పె.తి.మొ. 10.2), "ఏత్తుకిన్ఱోమ్'– రామచంద్రుడి తిరునామాలను నాలుక కాయకాచేటంతగా స్తుతిస్తున్నాము, ఓ సుగ్రీవ మహారాజా! మీకు అంజలి ఘటిస్తున్నాము, మీ వానరవీరులను మమ్ములను చంపకుండేట్లు వారికి ఒక్కమాట చెప్పండి' (పె.తి.మొ.10.3) అనే రామావతార మహిమలను చెప్పే దశకాల్లోనూ, "శన్దమలర్'–నందగోపుడి కుమారుడుగానున్న స్వామీ!' (పె.తి.మొ.10.4)మొదలు "పుళ్ళురువాకి'– గాలిలో ఎగురుతూ తమ అందాన్ని చూపించి పిల్లలను ఆకర్షించేపక్షులు ఆకర్షించినట్లు, పూతనకూడా అందంగా యశోదవలె అలంకరించుకొని యశోదే వచ్చిందా అన్నట్లు కృష్ణుడిని ఆకర్షించి ప్రాణాలు తీద్దామని వచ్చిన పూతన చచ్చింది" (పె.తి.మొ. 10.9)వరకూ ఉన్న కృష్ణావతార మహిమను చెప్పే దశకాల్లోనూ తిరుమంగైయాళ్వారున్నూ,"నామమాయిరమ్", "కోఴియఴైప్పదన్", "పట్టిమేయ్న్ద" అనే తిరుమొఴుల్లో ఆండాళ్‌తల్లిన్నీ, ఇంకా ఎన్నోచోట్ల మిగతా ఆళ్వారులున్నూ అనుసంధించినే అవి. (తుష్యన్తి చ రమన్తి చ) "బోధయన్తః", "కథయన్తః" అన్నప్పుడు గుణచేష్టితాలను చెప్తున్నవారుగా చెప్పబడినవారు స్వయంప్రయోజనమైన తమ మాటలచేత ప్రీతిని చెందుతున్నారు. ఆ మాటలని వినే శ్రోతలు అనంతమైన ఆనందాన్ని కలిగించే ఆ గుణచేష్టితశ్రవణంచేత మహానందాన్ని పొందుతున్నారు. "తుష్యన్తి", "రమన్తి" అనే రెండింటినే చెప్తున్నవారి విషయంగా తీసుకున్నట్లైతే, రెండు శబ్దాలమధ్యనీ అర్థభేదం ఎక్కువ లేదుగనుక స్వారస్యంలేకుండా పోతుంది. కనుక, ఒకదాన్ని చెప్తున్నవారి విషయంగానూ, రెండవదాన్ని వింటున్న వారి విషయంగానూ గ్రహించటం తగి ఉంటుంది. అందులో "తుష్యన్తి" అనే పదం తృప్తితోనున్న ఆనందాన్ని చెప్తుంది గనుక, లోకంలో కనబడే ఉపన్యాసకులవలెనే ఖ్యాతిలాభపూజలకు ఉపన్యసించకుండా, స్వయం–ప్రయోజనంగా అనుభవం కలిగి ఆరంభమైన తృప్త్యాధిక్యతచేత నేలమీద దొర్లేవారివలె మాట్లాడే వక్తల ఆనందాన్నీ, "రమన్తి" అనే పదం ఆమాటలని వినే శ్రోతల మహానందాన్నీ చెప్తున్నట్లుగా గ్రహించటమే ఇక్కడ ఉచితం. "బోధయన్తః", "కథయన్తః" అన్న రెండు చోట్లా అన్వయించేటట్లు మధ్యని ప్రయోగించబడిన "పరస్పరమ్" అనే పదస్వారస్యాన్ని చూసినప్పుడు ఒకప్పుడు గుణచేష్టితాలను చెప్పేవారును, వినేవారును, మరొకప్పుడు (క్రమంగా) వినేవాళ్ళూ చెప్పేవాళ్ళూ అనే రెండురకాలవారూ ఉంటారు గనుక, అన్నివిధములైన ఆనందమూ అందరికీ సిద్ధిస్తోంది అన్నదికూడా గమనించదగినదే. "తుష్యన్తి" అనే పదస్వారస్యాన్ని దృష్టిలో పెట్టుకొని "అనన్యప్రయోజనేన" అని భాష్యకారులు సాదించినదానినుండి కృష్ణపరమాత్మ మోక్షఫలాన్ని లక్ష్యంగాగల ఉపాసకభక్తుడు, అనన్య–ప్రయోజనభక్తుడుగా పరిణమించాలి అనే భావించియున్నాడని భాష్యకారుల మనోగతమని స్పష్టంగా తెలుస్తున్నది. పూర్వాపరాలలో చాలా చోట్ల శ్లోకభాష్యాల్లో అనన్యప్రయోజనభక్తియొక్క మహత్త్వమే చెప్పబడిందని గమనించవచ్చు. ఈవిధంగా ఇంతవరకూ భగవానుడి గుణవిభూతిచేష్టితజ్ఞానాలవలన భక్తికలిగి వృద్ధిచెందే ప్రకారం వివరించ బడింది.9

10. ప్రతిపదార్థం:**సతత యుక్తానాం** = (నాతో) ఎల్లప్పుడూ చేరియుండాలనే కోరికగలవారును **భజతాం** = నామీద(స్వయంప్రయోజనంగా) భక్తిని కలిగినవారును అయిన **తేషాం** = వారికి **యేన తే మాం ఉపయాన్తి**

**తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ ।**
**దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే ॥ 10**

**భా॥ తేషాం సతతయుక్తానాం-మయి సతతయోగమాశంసమానానాం మాం భజమానానామహం తమేవ బుద్ధియోగం విపాకదశాపన్నం ప్రీతిపూర్వకం దదామి; యేన తే**

10. తా.చం॥ భగవద్గుణవిభూతిజ్ఞానస్య భక్త్యుత్పత్తివివృద్ధిహేతుత్వముక్తమ్; తథావిధవివృద్ధభక్తేర్భగవత్ప్రాప్తిపూర్వభావివిశదతమసాక్షాత్కారరూపావస్థావిశేషహేతుత్వం భగవత్ప్రసాదావాన్తరవ్యాపారకముచ్యతే- **తేషా**మితి। **మయి సతతయోగమాశంసమానానా**మితి- నహి సతతం సమాధానరూపో యోగశ్శక్యః; సతతశబ్దేన ప్రతిదినవివక్షా చ న స్వారసికీ, న చ ప్రాప్తిరూపసతతయోగ ఇదానీం వృత్తః; అత ఆశంసార్థత్వమేవ యుక్తమితి భావః। **తమేవే**తి । ఆశంసావిషయాన్తర్గతమేవేత్యర్థః। సతతయోగాశంస్యైవ భజనే ప్రీతిరూపత్వస్య ఫలితత్వాత్ *ప్రీతిపూర్వకమిత్యస్య భజనాన్వయే ప్రయోజనం మన్దమ్; *దదామీత్యనేనాన్వయే తు భజనావాన్తరవ్యాపారకథనరూపేణ పరమోదారత్వాదిభగవద్గుణగణప్రకాశనేన

**తం బుద్ధియోగం** = నన్ను పొందటానికి ఉపకరణమైన (పరజ్ఞానమనే)ఆ బుద్ధిని కలిగియుండటమనే యోగాన్ని **ప్రీతిపూర్వకం దదామి** = అతిసంతోషంతో నేను ఇస్తున్నాను.

వ్యా. ఇంతవరకు చెప్పబడినటువంటి పరభక్తి అనబడే పరిపూర్ణభక్తిని గలవారికి– నన్ను పొందటానికి పూర్వమే కలిగేదీ, పరజ్ఞానం అనబడేదీ, నా విషయంలో చాలా స్పష్టమైన సాక్షాత్కారాన్ని నేనే ప్రసాదిస్తాను అని ఈ శ్లోకంలో కృష్ణపరమాత్మ చెప్తున్నాడు. (**సతతయుక్తానాం**) నాతో ఎల్లప్పుడూచేరియుండాలనే కోరికగలవారికి. నిద్రించే సమయం మొదలైనసమయాల్లో సమాధిదశ పనికిరాదు గనుక, ఎల్లప్పుడూ సమాధి దశలో ఉన్నవారికి అని దీనికి అర్థం చెప్పుకొనటం కుదరదు. అందుకని, ప్రతిదినమూ సమాధానదశలో ఉన్నవారికి అని అర్థం చెప్పుకొనవలెనంటే, ఎల్లప్పుడూ అనే అర్థంగల సతతపదానికి అస్వారస్యం వస్తుంది. "ఎల్లప్పుడూ నాతో చేరియుండే వారికి" అనే అర్థం ఆ విభూతిలో ఉన్నవారికి కుదరుతుందే తప్ప ఈ విభూతిలో ఉన్నవారికి కుదరదు. కనుక, "**ఆశంస**" (కోరిక) అనే అర్థంలో క్తప్రత్యయం వచ్చినట్లుగా తీసికొని, "నాతో ఎల్లప్పుడూ చేరియుండటాన్ని కోరుతున్నవారికి అని అర్థం చెప్పటమే ఇక్కడ తగియుంటుంది. (**భజతాం తేషాం**) వెనుక చెప్పినట్లు స్వయం-ప్రయోజనభక్తిని కలిగియుండేవారికి. (**తం బుద్ధియోగం ప్రీతిపూర్వకం దదామి**) వారికున్న పరభక్తియొక్క పక్వమైన దశలోనున్నది, సతతయుక్తశబ్దంలో చెప్పబడిన కోరికకు విషయమైన నిత్యయోగమందు ఉన్నటువంటి, చాలా స్పష్టంగా నన్ను సాక్షాత్కరింపజేసేదిగా ఉండే పరజ్ఞానం అనబడే బుద్ధి కలిగియుండటాన్ని చాలా సంతోషంగా నిర్హేతుకంగా ఇస్తాను. "**తమ్**" అనే పదంచేత వారు ఆశించే నిత్యయోగంలో ఇమిడియున్నది ఈ బుద్ధి అని తెలుపబడుతున్నది. "**స్నేహపూర్వకమనుధ్యానం భక్తిః**" (ప్రీతితో ధ్యానించటమే భక్తియనబడుతుంది.) అనే భక్తిలక్షణంలో ఆనందంకూడా చేరిందిగనుకను, చేతనుడు పరమాత్మమీద చూపించే ఆనందంకంటే, పరమాత్మ చేతనుడిమీద చూపించే ప్రీతి(ప్రేమ) చాలా ఎక్కువైనదిగనుకనూ, "**ప్రీతిపూర్వకం భజతామ్**" అని అన్వయించకుండా, "**ప్రీతిపూర్వకం దదామి**" అని అన్వయించబడింది. (**దదామి**) 'దానం' అనే అర్థంగల ధాతువు గనుక, నిర్హేతుకంగా ప్రసాదిస్తున్నాను అని అర్థం. అతడు మోక్షాన్ని తన భక్తికి ప్రయోజనంగా భావించకుండా స్వయం-ప్రయోజనభక్తిని కలిగి ఉండటంవలన, నేను మోక్షానికి ఉపకరించే ఈ పరజ్ఞానాన్ని అతడికి నిర్హేతుకంగా ప్రసాదిస్తున్నాను అని కృష్ణపరమాత్మ అంటున్నాడు. "**వెతితే అరుళ్ శెయ్‌వర్ శెయ్‌వార్‌కట్కు ఉకన్దు**–తాము ఉపకరించాలని భావించినవారికి నిర్హేతుకంగా ప్రీతితో ఉపకారాన్ని చేస్తారు (తి.వా.మొ. 8.7.8) అని నమ్మాళ్వారు దీనినే వివరించేరు. (**యేన తే మాం ఉపయాన్తి**) ఈ పరజ్ఞానాన్ని పొందగనే అది నన్ను ఒక్కక్షణం విశ్లేషించినా బ్రతకలేకపోవటమనే పరమభక్తిని కలిగిస్తుంది గనుక ఈ పరజ్ఞానమే వారికి నన్ను పొందిస్తుంది అని భావన.

**మాముపయాన్తి ॥ 10 ॥**

**భా॥ కిఞ్చ,**

**తేషామేవానుకమ్పార్థమహమజ్ఞానజం తమః ।**

**నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ॥ 11**

**భా॥ తేషామేవ అనుగ్రహార్థమహం, ఆత్మభావస్థః - తేషాం మనోవృత్త్యా విషయతయావ-**

చ మహత్ప్రయోజనమిత్యభిప్రాయేణ **ప్రీతిపూర్వకం దదామీ**త్యన్వయ ఉక్తః। మాముపయాన్తీత్యత్రాపరా-మృష్టపదపదార్థైర్మోక్షైకార్యాపత్తిర్వ్యాఖ్యాతా ॥10॥

11.తా.చం.॥ ఉక్తబుద్ధియోగోత్పత్తిప్రతిబంధనిరసనం *తేషామేవేతి శ్లోకేనోచ్యత ఇత్యభిప్రాయేణాహ -**కిఞ్చే**తి। అనుకమ్పాశబ్దేనాత్ర అనిష్టనివృత్తిపూర్వకేష్టప్రాప్తిహేతుః *మదనుగ్రహాయ(11.1)

ఈ విధంగా ఉపాసకుడు స్వయంప్రయోజనభక్తినిష్ఠుడైతే అతడికి ప్రారబ్ధకర్మ పూర్తిఅయి నశించేంతవరకూ ఇంకా ఇంకా జన్మలను ఇవ్వకుండా ఆ జన్మలోనే నిర్హేతుకంగా పరజ్ఞానాన్ని ప్రసాదించి నన్ను పొందేటట్లు చేస్తాను అని చెప్పినట్లైంది. ఈవిధంగా స్వయంప్రయోజనభక్తినిష్ఠుడుకాని ఉపాసకజ్ఞానివిషయంలో అతడుకూడా ఆవిధంగా కావటానికి ప్రారబ్ధకర్మం పూర్తి అయే జన్మవరకూ అతడి భక్తిని పెంచి, చివరిదాకా కూడా ఆవిధంగా స్వయంప్రయోజనభక్తినిష్ఠుడు కాలేకపోతే అంతిమస్మృతిలో పరజ్ఞానాన్ని ప్రసాదించి వెంటనే అతడుకోరే స్వార్థమోక్షాన్ని అతడు సాధనంగా అనుష్ఠించిన భక్తికి ఫలంగా ప్రసాదిస్తున్నాడు అని గమనించవలెను. ఇతడి విషయంలో పరభక్తిదాకా చేతనుడి ప్రయత్నంకూడా ఉంటుంది. అందుచేత సంతోషించిన సర్వేశ్వరుడు పరజ్ఞానాన్ని కలిగించి స్వప్రాప్తినికూడా ప్రసాదిస్తున్నాడని గమనించదగును. ఈవిధంగా స్వయంప్రయోజనభక్తి గలవాడికి సర్వేశ్వరుడు తనని పొందటానికి ముందు కలగవలసిన పరజ్ఞానమనే తన సాక్షాత్కారాన్ని సంతోషంతో నిర్హేతుకంగా ప్రసాదిస్తున్నాడని చెప్పబడింది. 10

11.ప్రతిపదార్థం: **తేషాం** = ఆ స్వయంప్రయోజనభక్తినిష్ఠులకు **అనుకమ్పార్థం ఏవ** = కటాక్షము (జాలి)వలననే **ఆత్మభావస్థః** = వారిమనసుకు విషయమైనవాడనై (నా కల్యాణగుణములను ఆవిష్కరించి) **భాస్వతా జ్ఞానదీపేన** = నా విషయమైన జ్ఞానమను బాగుగా ప్రకాశముగల దీపముతో **అజ్ఞానజం తమః** = జ్ఞానానికి విరోధి అయిన పూర్వకర్మలవలన కలిగిన (శబ్దాదివిషయప్రావణ్యమనే) చీకటిని **అహం నాశయామి** = నేను నశింపజేయుదును.

వ్యా.- తనవిషయమైన స్పష్టమైన సాక్షాత్కారమనే పరజ్ఞానాన్ని స్వయంప్రయోజనభక్తినిష్ఠులకు కలిగిస్తుందని వెనుకటి శ్లోకంలో చెప్పబడింది. 'అనాదికాలంగా సంపాదించిపెట్టబడిన పుణ్యపాపకర్మలవలన కలిగే శబ్దాదివిషయప్రావణ్యమనే మహాంధకారం వారిమనసులో తిష్ఠవేసుకొనియున్నప్పుడు నీవిషయమైన స్పష్టమైన సాక్షాత్కారం వారికి ఏవిధంగా కలగటానికి సాధ్యం?' అనే ప్రశ్న లేవగా, 'నేనే నా అపారకరుణచేత వారి మనసుకు నా కల్యాణగుణాలను విషయంచేసి జ్ఞానమనే ప్రకాశంగల దీపాన్ని వెలిగించి, పూర్వకర్మలచేత కలిగిన విషయప్రావణ్యమనే మహాంధకారాన్ని నశింపజేస్తాను' అంటున్నాడు. ఇలా చెయ్యటం, వారినుండి ఏ సాధనాన్నీ ఎదురుచూచి కాదు, నిర్హేతుకకృపచేతనే చేసేను అంటున్నాడు- (**తేషాం అనుకమ్పార్థం ఏవ**) వారిపై నాకున్న మహాకృపచేతనే, ఏ పెట్టుబడినీ ఎదురుచూడకనే దీనిని చేస్తున్నాను అని భావం. '**అనుకమ్పా**'శబ్దం సామాన్యమైన జాలిని చూపించినా, "**మదనుగ్రహాయ**"(11.1) అని మున్ముందు అర్జునుడు దీనిని వివరించటం చేతనూ, '**అర్థ**'శబ్దస్వారస్యంవల్లనూ ఆ శబ్దం ఇక్కడ ముందుగాఅనిష్టనివృత్తిని, తరువాత ఇష్టప్రాప్తినీ కలిగించే

**స్థితో మదీయాన్ కల్యాణగుణగణాంశ్చావిష్కుర్వన్ మద్విషయజ్ఞానాఖ్యేన భాస్వతా దీపేన జ్ఞానవిరోధి-**

ఇతి వక్ష్యమాణప్రసాదవిశేషో వివక్షితః, సహజకారుణ్యమాత్రపరత్వేऽర్థశబ్దస్య వ్యర్థత్వాదిత్యభిప్రాయేణోక్తమ్- **అనుగ్రహార్థ**మితి। అత్ర చాహంశబ్దేనానుగ్రహౌపయికజ్ఞానశక్తికరుణాదివ్యమఙ్గళవిగ్రహాదివిశిష్టస్వరూపం వివక్షితమ్। **మనోవృత్తా**వితి- ఆత్మభావశబ్దస్యాత్రాత్మత్వస్వస్వభావాదిపరత్వేऽధికప్రయోజనం నాస్తి; మనోవృత్తి-విషయత్వం తు బుద్ధియోగస్యాత్యన్తోపయుక్తమితి భావః। వ్యాప్తస్యేశ్వరస్య కీదృశీయమపూర్వా స్థితిరిత్యత్రోక్తం-**విషయతయే**తి। దీపతయా రూపితస్య జ్ఞానస్య భాస్వరత్వం పరితః ప్రకాశనమ్; తచ్చ ప్రకారవిశేషప్రకాశనం భవితుమర్హతి। తథావిధవిశదానుభవాద్ధ్వాననివృత్తిః, శబ్దాదిప్రాకృతగుణప్రావణ్యనివృత్తిశ్చేత్యభిప్రాయేణాహ-**మదీయాన్కల్యాణగుణగణాంశ్చావిష్కుర్వన్ని**తి । హేతుకార్యభావేన వ్యపదేశాదజ్ఞానతమశ్శబ్దయోరత్రా-ర్థాన్తరం వాచ్యమ్? కర్మణి చ జ్ఞానవిరోధిత్వేనాజ్ఞానశబ్దః; యథోక్తమ్- *అవిద్యా కర్మసంజ్ఞాన్యా(వి.పు.6.7.61) ఇతి। కర్మజన్యం భగవత్సాక్షాత్కారరూపప్రకాశప్రతిబన్ధకం చ తమోర్థస్వభావాద్విషయాన్తరప్రావణ్యమేవ। నిరతిశయభోగ్యభగవజ్జ్ఞానస్య భోగ్యాన్తరప్రావణ్యనివర్తకత్వం యుక్తం, *స్థితేऽరవిన్దే (స్తో.ర.27) ఇత్యాది

అనుగ్రహాన్ని చూపుతున్నది. ఏవకారంచేత సహేతుకకృపకంటెను భిన్నమైన నిర్హేతుకకృపయే ఇది అని స్పష్టం చెయ్యబడుతున్నది. "**అనుకమ్పాయ**' అని చెప్పకుండా"**అనుకమ్పార్థం**" అని '**అర్థ**'శబ్దాన్ని ప్రయోగించటంచేత ఈ నిర్హేతుకకృపని కృష్ణుడు తనప్రయోజనంగా భావిస్తున్నాడని తెలుస్తున్నది. ఈ అనుగ్రహాన్ని చూపినది ఎవరు అంటే (**అహమ్**) ఇటువంటి నిర్హేతుకకృపని చూపటానికి ఉపకరణమైన జ్ఞానం, శక్తి, స్వామిత్వం అనబడే సంబంధం (ప్రాప్తి), అవాప్తసమస్తకామత్వమనే పూర్తి మొదలైన కల్యాణగుణాలతోనూ వీరిని అనుగ్రహించటానికే ధరించిన అవతారరూపంతోనున్న నేనే ఈ నిర్హేతుకకృపని చూపుతున్నాను అంటున్నాడు. ఎక్కడినుండి దీనిని చేయటం? అంటే- (**ఆత్మభావస్థః**)వారి మనోవృత్తిలో ఉండి చేస్తున్నాను. నా కల్యాణగుణాలనూ, దివ్యమంగళ-విగ్రహాన్నీ వారి మనసుకు విషయంగా చేసి, అనుగ్రహిస్తున్నాను అని భావం. '**ఆత్మభావ**'శబ్దాన్ని '**ఆత్మత్వం**' అనిగాని, '**తన స్వభావం**' అనిగాని అర్థం చెప్పటంలో స్వారస్యం లేదు. వెనుకటి శ్లోకంలో వారికి బుద్ధియోగాన్ని ప్రసాదించటాన్ని చెప్పటంచేతను, మనసుకు విషయమై యుండి బుద్ధియోగాన్ని ప్రసాదించటమే ఉచితంగనుకనూ '**ఆత్మభావ**'శబ్దం మనోవృత్తిని చెప్పుతున్నది అని గ్రహించటమే తగినది. ఎప్పుడూ సర్వవ్యాపియైన ఇతడు ఇప్పుడు మనోవృత్తిలో ఉండటమని ఇక్కడ చెప్పటంలో విశేషమేమిటి? అంటే మనోవృత్తికి అన్తర్యామిగా ఉండటం ఇక్కడ చెప్పనందువలననూ, మనోవృత్తికి విషయంకావటాన్ని చెప్పటంచేతనూ ఇది ఇక్కడకి తగియుంటుంది. తానే తన కృపచేత తన గుణాలనూ, విగ్రహాన్నీ వీరికి దర్శింపజేస్తున్నాడు అని భావం. వీరిమీద చూపిన కృప-జ్ఞానమనే వెలిగే దీపంతో శబ్దాదివిషయాలమీద ఆశ పెట్టుకొనటమనే అంధకారాన్ని తొలగించటమే అని శ్లోకపు మిగతాభాగంచేత చూపుతున్నాడు- (**భాస్వతా జ్ఞానదీపేన**) నా విషయకమైన జ్ఞానమనే కాంతి బాగా ఎక్కువున్న దీపంచేత. "కాంతి బాగాఉన్న" అని దీపాన్ని విశేషించటంచేత తన రూపగుణాలు ఈ జ్ఞానభాస్వతగల దీపంచేత స్పష్టపరుస్తున్నాడని తెలుపుతున్నది. ఈ దీపంచేత నశింపచేయబడే అంధకారమేది? అంటే (**అజ్ఞానజం తమః నాశయామి**) జ్ఞానానికి వ్యతిరేకమైన అనాదిపుణ్యపాపరూపమైన కర్మలవలన కలిగిన శబ్దాదివిషయాలను ఆశించటమనే అంధకారాన్ని తొలగిస్తున్నాను. ఇక్కడ అజ్ఞానంవలన వచ్చినదిగా చెప్పబడే అంధకారం దానికంటెను భిన్నమైనదిగా ఉండాలి. "**అవిద్యా కర్మసంజ్ఞాన్యా**"(వి.పు. 6.7.61) (జ్ఞానానికి విరోధిగానున్నందున పుణ్యపాపకర్మలు అవిద్య(అజ్ఞానం) అనబడుతున్నవి) అన్న ప్రకారం పుణ్యపాపకర్మలను జ్ఞానవిరోధిగానుండటాన్నిబట్టి అజ్ఞానం అని చెప్పటం ఉన్నది. ఆ కర్మలవలన కలిగేదీ, సర్వేశ్వరుడిని సాక్షాత్కరించుకొనటమనే దర్శనానికి ఆటంకంగా ఉన్నటువంటి చీకటి అనాదికాలంగా చేతనుడిలో తిష్ఠవేసుకొన్న శబ్దాదివిషయప్రావణ్యం అని గ్రహించటమే తగినది. "**తవామృతస్యందిని పాదపంకజే నివేశితాత్మా కథమన్యదిచ్ఛతి? స్థితేరవిన్దే మకరందనిర్భరే మధువ్రతో**

**ప్రాచీనకర్మరూపాజ్ఞానజం మద్వ్యతిరిక్తపూర్వాభ్యస్తవిషయప్రావణ్యరూపం తమో నాశయామి॥11॥**

**భా॥ ఏవం సకలేతరవిసజాతీయం భగవదసాధారణం శృణ్వతాం నిరతిశయానన్దజనకం కల్యాణగుణగణయోగం తదైశ్వర్యవితతిం చ శ్రుత్వా తద్విస్తారం శ్రోతుకామోఽర్జున ఉవాచ-**

**అర్జున ఉవాచ--**

*పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్ ।* *12

న్యాయాత్; తదేతదభిప్రేత్యోక్తం-**జ్ఞానవిరోధీ**త్యాది । తమశ్శబ్దేన తమోవృత్తిలక్షణాదిపక్షోఽప్యనేన నిరస్తః। యద్యపి విషయప్రావణ్యనివృత్తిపూర్వకం భజనం, తథాఽపి సంస్కారశేషాదనువృత్తం సూక్ష్మం ప్రావణ్యమిహ భజనవినాశ్యతయోక్తమితి నాన్యోన్యాశ్రయః ॥ 11 ॥

12.తా.చం.॥ పరం బ్రహ్మేత్యాదేః అమృతమిత్యన్తస్యార్జునవాక్యస్య పూర్వోత్తరసంగతిం దర్శయతి-

**నేక్షురకం హి వీక్షతే॥**"(స్తో.ర.27) (నీఅమృతంస్రవిస్తున్న శ్రీపాదపద్మములమీద అభినివేశంచెందిన నా మనసు వేరొకదానిని ఎలా కోరుతుంది? తేనెనిండిన తామరపువ్వు ఉన్నప్పుడు తుమ్మెద మునిగోరింటపువ్వువైపు చూడనైనా చూస్తుందా?) అన్నట్లు అనంతమైన మాధుర్యంగల భగవద్విషయజ్ఞానమే శబ్దాదివిషయాలను ఆశించటాన్ని తొలగించగలదు. ఈ విధంగా "పుణ్యపాపములవలన కలిగిన శబ్దాదివిషయప్రావణ్యమనే అంధకారాన్ని నావిషయకమైన జ్ఞానమనే తేజస్సుమిక్కుటంగానున్న దీపంవలన నశింపజేస్తున్నాను." అని అర్థం చెప్పటమే తగినదౌతుంది. కనుక తమశ్శబ్దం తమోవృత్తిని లక్షణచేత చెప్పుతున్నదని కొందరు చెప్పటం కుదరదు. దీనివలన "స్వయంప్రయోజనభక్తినిష్ఠులు తమ ప్రయత్నంచేత విషయప్రావణ్యాన్ని పోగొట్టుకొనవలసిన ఆవశ్యకత లేదు. వారికి ఉపాయమైన నేనే నా నిర్హేతుకకృపచేత నా స్వరూపస్వభావాలను చూపి, వారి విషయప్రావణ్యమనే చీకటిని తొలగిస్తున్నాను" అని చెప్పేదన్నమాట. ఈ శ్లోకాన్ని సాధనభక్తినిష్ఠుల విషయంగా తీసుకున్నట్లైతే, "విషయాలమీద అభినివేశం తొలగినతరువాతనే సాధనభక్తి కలుగుతున్నది అని వెనుకటి అధ్యాయాల్లో చెప్పియుండగా, ఇక్కడ భక్తిచేత ప్రీతిచెందిన సర్వేశ్వరుడు విషయప్రావణ్యాన్ని తొలగిస్తాడని చెప్పటం కుదరదే" అనే ప్రశ్న వస్తున్నది. దీనికి సమాధానం- "కర్మజ్ఞానయోగాలను అనుష్ఠించి, విషయప్రావణ్యం సాధారణంగా తొలగిన తరువాతనే సాధనభక్తి కలుగుతున్నది. ఆవిధంగా భక్తి కలిగినప్పటికీ, అనాదివాసనచేత వెంటవచ్చే సూక్ష్మమైన విషయప్రావణ్యం ఆ భక్తివలననే పొలగించబడుతుందని చెప్పబడింది గనుక అన్యోన్యాశ్రయదోషం లేదు" అని తాత్పర్యచంద్రికలో చూపబడింది. 11.

*12: ప్రతిపదార్థం: *పరం బ్రహ్మ* = పరబ్రహ్మముగను, *పరం ధామ* = పరంజ్యోతిగను *పరమం పవిత్రం* = పరమపావనముగను (శ్రుతులలో) చెప్పబడువారు *భవాన్* = దేవరవారే.

వ్యా. ఈవిధంగా "**యో మామజమ్**"(10.3) అని మొదలుపెట్టి ఇతర చేతనులకంటెను మిక్కిలిగా భిన్నమైనదీ, సర్వేశ్వరుడికే చెందినదీ, "**తుష్యన్తి చ రమన్తి చ**"(10.9) అనినట్లుగా వినేవారికి అనంతమైన ఆనందాన్ని కలిగించే కల్యాణగుణయోగమూ, ఐశ్వర్యవిశేషాన్నికూడా సంగ్రహంగా కృష్ణుడినుండి విని, దాని వివరణాన్ని వినగోరి, ఈ శ్లోకం మొదలు పద్ధెనిమిదవ శ్లోకంవరకూ చెప్తున్నాడు అర్జునుడు. "**విస్తరేణ కథయ**" (వివరంగా చెప్పుము) అని 18వ శ్లోకంలో అర్జునుడు, "**నాస్త్యన్తో విస్తరస్య మే**"(నా ఐశ్వర్యంతాలూకు విరివికి అంతులేదు) అని 19వ శ్లోకంలో కృష్ణుడూ చెప్పబోతున్నారు. ఈ ఏడు శ్లోకాల్లో మొదటి నాలుగు శ్లోకాలతో కృష్ణుడు ఇంతవరకూ సంగ్రహంగా చెప్పిన అర్థాల్లో తనకున్న నమ్మికనీ, దానిని యథార్థమని నమ్మటంచేత తనకి ఆ అర్థంలో అసూయారాహిత్యాన్నీ చూపుతున్నాడు. 12,13 శ్లోకాల్లో మొదట అర్థం ప్రథమావిభక్తిలో

**భా॥ పరం బ్రహ్మ పరం ధామ పరమం పవిత్రమితి యం శ్రుతయో వదన్తి, స హి భవాన్। *యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి యత్ప్రయన్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి(భృ) *బ్రహ్మవిదాప్నోతి పరమ్(ఆ.) *స యో హ వై తత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి**

**ఏవమి**తి। *యో మామజమ్(3) ఇత్యాద్యనుసన్ధానేనోక్తం-**సకలేతరేత్యా**ది। *తుష్యన్తి చ రమన్తి చ(9) ఇత్యనే- నోక్తమాహ-**శృణ్వతాం నిరతిశయానన్దజనకమి**తి। *విస్తరేణాత్మనో యోగం(18) *విస్తరస్య మే(19) ఇతి ప్రష్టృప్రతివక్తృభ్యాం విస్తరశబ్దప్రయోగేఽపి వక్ష్యమాణస్యార్థప్రపఞ్చరూపత్వా చ్ఛబ్దప్రపఞ్చోపలక్షితార్థ ప్రపఞ్చేఽత్రత్యవిస్తరశబ్దస్య తాత్పర్యమితి దర్శయితుం **తద్విస్తారం శ్రోతుకామ** ఇత్యుక్తమ్। విస్తరం శ్రోతుకామశ్చార్జునస్సంగ్రహోక్తస్యార్థస్య ప్రతిపన్నతాం తస్య సత్యత్వాధ్యవసాయేనానసూయుతాం చ దర్శయతి- **పరంబ్రహ్మే**త్యాదిభిః। అత్ర తావత్ *భవానితి ప్రథమాన్తత్వాత్ *ఆహురిత్యుత్తరత్ర న సంబన్ధః, *పరం బ్రహ్మేత్యాదీనాం ప్రాథమ్యాదినోద్దేశ్యత్వం, *భవానిత్యస్య చ విధేయత్వం ప్రతీతమ్; ఉద్దేశ్యస్య చ పూర్వమేవ సిద్ధిరపేక్షితా; తదాహ-**యం శ్రుతయో వదన్తి, స హి భవాని**తి। త్రిష్వపి క్రమాచ్ఛ్రుతీరుదాహరతి। తత్ర *యతో వేత్యుపాస్యబ్రహ్మలక్షణవాక్యమ్; తత్పురోవాదేనోపాస్యం బ్రహ్మైవ ప్రాప్యమితి ప్రదర్శనాయ పరశబ్ద-విశేషణసిద్ధయే చ *బ్రహ్మవదితి వాక్యముపాత్తమ్। ఉభయత్రాతిస్ఫుటం వాక్యం *స యో హేతి। *బ్రహ్మైవ భవతీత్యేత **చ్ఛారీరక భాష్యే**(1.1.4) వ్యాఖ్యాతమ్-*ప్రకారైక్యే చ తత్త్వవ్యవహారో ముఖ్య ఏవ, యథా సేయం గౌః ఇతి। బ్రహ్మత్వన్తసామ్యాద్బ్రహ్మవ్యపదేశో ముఖ్యప్రాయ ఇత్యర్థః। సేయం గౌరితి దృష్టాన్తోఽపి సాధర్మ్యమూల వ్యపదేశవిషయః; యద్వా బ్రహ్మైవ భవతీత్యత్రాప్యేవకార ఇవశబ్దార్థోఽపి స్యాదితి కేచిత్ *ఇవవద్దైవమేవేతి నిఘణ్టుసద్భావాత్, *వైష్ణవం వామనమాలభేత స్పర్ధమానో విష్ణురేవ భూత్వేమాన్ లోకానభిజయతి(యజు.2.1.3.16)

ఉన్నదై, ఒక అర్థాన్ని చెప్తున్నదనీ, "పురుషం శాశ్వతం... ఆహుః" అని ద్వితీయావిభక్తిలో ఆరంభమయే తరువాతి ఒకటిన్నర శ్లోకం మరొక అర్థాన్ని చెప్పుతున్నదనిన్నీ తెలుస్తున్నది. అందులో "పరం బ్రహ్మ" అని ఆరంభించే పూర్వార్థంలో "పరం బ్రహ్మ", "పరం ధామ", పరమం పవిత్రం" అనే మూడు పదసముచ్చయాలూ, పదాలచేతనూ, అర్థాలచేతనూ శ్రుతిలో ప్రసిద్ధమైన పదసముచ్చయాలేగనుక ఈవిధంగా శ్రుతుల్లో పఠించబడే పరమాత్మ దేవరవారే అని పూర్వార్థానికి అర్థం చెప్పటమే తగినది. ఆ శ్రుతులేవి అంటే (పరం బ్రహ్మ భవాన్) "యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి, తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి" (తై.భృ. 1) (దేనినుండి ఈ జీవరాసులు పుట్టినవో, పుట్టినవి దేనివలన బ్రతుకుతున్నవో, ప్రళయకాలంలో దేనిని పొందుతున్నవో దానినే బ్రహ్మమని తెలిసికొనుము) అనే వేదవాక్యం బ్రహ్మముయొక్క లక్షణం జగత్కారణత్వమే అని ఘోషించినది. ఆ బ్రహ్మాన్ని ఎత్తుకొని, "బ్రహ్మవిదాప్నోతి పరమ్" (తై.ఆ. 1. 1) (బ్రహ్మాన్ని ఉపాసించేవాడు ఉత్తమమైన ఫలమును పొందుతున్నాడు) అనే వాక్యం ఆ బ్రహ్మాన్నే పరమైన(దానికంటె గొప్పది మరి లేని) ప్రాప్యముగా చెప్పి, "పరం బ్రహ్మ" అని దానినిచెప్పటం ఎంతచక్కగా తగియున్నదో చూపింది. "స యో హ వైతత్ పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి"(ముం. 3. 2. 9.) ఎవడు ఈ పరబ్రహ్మమును ఉపాసించునో అతడు పరబ్రహ్మమును పోలిన వాడగును) అనే వాక్యం పరబ్రహ్మాన్ని ఎత్తుకొని, దానితో సమమైనవాడవటమే మేలైన మోక్షఫలమని చూపింది. ఇక్కడ "బ్రహ్మైవ భవతి" అని చెప్పటం బ్రహ్మస్వరూపంగానే అవుతున్నాడని అర్థం చెప్పదు. ఒకనాడు ఒక ఆవుని చూసినతరువాత, మరొకనాడు అదే జాతికిచెందిన మరొక ఆవుని చూసినప్పుడు "సేయం గౌః" (ఆనాడు చూసిన ఆవే ఇది) అని చెప్పినప్పుడు స్వరూపం ఒకటిగా ఉండటాన్నిబట్టి వేరు వస్తువులను ఒకటిగానే (అదే ఇది అన్నట్లు) చెప్పటం చూస్తున్నాం. వేదంలోకూడా "వైష్ణవం వామనమాలభేత స్పర్ధమానో విష్ణురేవ భూత్వేమాన్ లోకాన్ అభిజయతి"(యజు. 2. 1. 3. 16) (ఇతరులకంటెను శ్రేష్ఠమైనదికావటం కోరినవాడు విష్ణువుని గురించి వామనయాగాన్ని చేయాలి. ఈయాగాన్ని చేసినవాడు విష్ణువుగనే అయి ఈలోకాలను జయిస్తాడు) అన్న

**(ముం.3.2.9)ఇతి। తథా పరం ధామ; ధామశబ్దో జ్యోతిర్వచనః, పరం జ్యోతిః-*అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యతే (ఛాం.3.13.7) *పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే(ఛాం.8.12.2)**

ఇత్యాది ప్రయోగసద్భావాచ్చ। నహ్యత్ర పశుయాగమాత్రేణ విష్ణురేవాసౌ జాతః; నాపి స్పర్ధమానస్య మోక్షాధికారః; న చ విష్ణురేవ భవతీతి తావదేవ ఫలం నిర్దిష్టం, కిన్తు *ఇమాన్ లోకానభిజయతీతి సాంసారికఫలముక్తమ్; అతః పరాక్రమాదిగుణయోగేన విష్ణురివ భూత్వేమాన్ లోకానభిజయతీతి వాక్యార్థ ఇతి। అతో *బ్రహ్మైవ భవతీతి సాధర్మ్యహేతుకం సామానాధికరణ్యమ్। *పరమం సామ్యముపైతి(ముం.3.1.3) ఇతి హి శ్రుతిః వక్ష్యతి చ *మమ సాధర్మ్యమాగతాః(14.2) ఇతి। శ్రుతిప్రదర్శనార్థం విషయముపాదాయశోధయతి-**తథే**త్యాదినా। సామానాధికరణ్యప్రయోగాద్వ్యస్తరసామానాధికరణ్యసహపాఠాభావాద్భగవతస్తత్ర(చ్ఛ్రుతి)ప్రతిపాదితపరత్వప్రకార-వ్యఞ్జనే తాత్పర్యాచ్చ అత్ర ధామశబ్దస్య స్థానాదిపరత్వమయుక్తమిత్యభిప్రాయేణాహ- **ధామశబ్దో జ్యోతిర్వచన** ఇతి। *విష్ణుసంజ్ఞం సర్వాధారం ధామ(మైత్రావ) ఇత్యాది ధామశబ్దప్రయోగేఽపి పరం ధామేతి విశేషణాదర్శనా-త్పర్యాయాన్వయముఖేన తత్ప్రదర్శయతి-**పరంజ్యోతిరి**తి। *అథ యదతః ఇత్యాదివాక్యేనాప్రాకృతలోకాది-విశిష్టత్వం *పాదోస్య సర్వా భూతాని(ఛాం.3.12.6) ఇత్యాదివ్యపదేశసిద్ధపురుషసూక్తప్రకరణైకార్థ్యాచ్చ సమీహిత మఖిలం సిద్ధమ్; *పరంజ్యోతిరుపసంపద్యేతి వాక్యేన ముక్తప్రాప్యత్వాదికమ్, *పరంజ్యోతిరితి విశిష్టప్రయోగశ్చ సిద్ధః। *తం దేవా జ్యోతిషాం జ్యోతిరిత్యాదినా దేవోపాస్యత్వముఖేన జ్యోతిషాం జ్యోతిష్ట్వేన చ పరత్వమర్థలబ్ధమ్। భగవదసాధారణం పరమశబ్దవిశేషితం పావనత్వం దర్శయితుం పవిత్రశబ్దస్యాత్ర సంజ్ఞాత్వవ్యుదాసాయాహ-

వేదవాక్యంలో ఈ లోకంలో ఇతరులకంటే గొప్పతనాన్ని పొందటానికి చెయ్యబడే యాగఫలాన్ని చెప్తున్నపుడు "విష్ణువుగానే అయి ఈ లోకాలను జయిస్తున్నాడు" అని చెప్పినప్పుడు యాగాన్ని చేసినవాడు ఎవడూ విష్ణువుగా కావటం సాధ్యంకాదుగనుకను, కాలేదుగనుకనూ, విష్ణువువంటి పరాక్రమం మొదలైన గుణాలుగలవాడయి, ఈ లోకాలన్నింటినీ జయిస్తాడు అనే అర్థం గ్రహించవలసి యుండటం ఇక్కడ గమనించదగును. అందుచేత "బ్రహ్మమును ఉపాసించేవాడు బ్రహ్మముగనే అగుచున్నాడు" అన్న ముండకవాక్యానికికూడా "బ్రహ్మమును పోలినవాడుగనే అగుచున్నాడు" అని అర్థం చెప్పటమే తగును. ఇదే ముండకంలోనే 'పరమం సామ్యముపైతి" (ముం.3.1.3) (పరమాత్మవస్తువుతో ఉత్తమమైన సామ్యమును పొందుచున్నాడు) అని మోక్షంలో జీవుడికి పరమపురుషుడితో సామ్యం చెప్పబడిందేతప్ప ఐక్యం చెప్పబడలేదు. "మమ సాధర్మ్య మాగతాః" (14.2) (నాతో సామ్యమును పొందిన ముక్తులు) అని గీతలో కృష్ణపరమాత్మకూడా ముక్తులకు సామ్యాన్నే చెప్పియుండటం గమనించదగును. (పరం ధామ భవాన్) ఆవిధంగానే గొప్పదైన జ్యోతిగా ఉపనిషత్తులలో చెప్పబడేవారును దేవరవారే. ధామశబ్దం స్థానాన్ని చెప్పేదే అయినా, ఇక్కడ "భవాన్" (దేవరవారు) అనే పదాన్ని దానితో ఒకే విభక్తిలో చెప్పటంచేతనూ, శరీరశరీరిభావంతో సర్వేశ్వరుడితో ఏకవిభక్తిలో వేరేదేన్నైనా ఈ అర్జునుడి వాక్యంలో పఠించకపోవటంచేతనూ, ఇక్కడ ధామశబ్దానికి ఆ అర్థం కుదరదు. కనుక, ధామశబ్దం "జ్యోతి" అనే అర్థంగలదై పరంజ్యోతియైన సర్వేశ్వరుడిని 'పరం ధామ' అనే పదసముచ్చయం చెప్తున్నదని చెప్పటమే తగియుంటుంది. ఈవిధంగా పరంజ్యోతి అని ఏశ్రుతులు చెప్తున్నాయంటే, "అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యతే" (ఛాం.3.13.7) ( పరమపదంమీద ఏ పరంజ్యోతి ప్రకాశిస్తున్నదో) అనే వేదవాక్యం, దానికి ముందున్న "పాదోస్య సర్వా భూతాని త్రిపాదస్యామృతం దివి" (ఛాం.3.12.6) అనే పురుషసూక్తమంత్రంతో ఒకే అర్థంగలదై పరమపదవాసుడైన పరమపురుషుడినే చూపుతున్నది. "పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే"(ఛాం.8.12.2) (పరంజ్యోతిని పొంది ముక్తిని పొందే జీవుడు స్వరూపావిర్భావాన్ని పొందుతున్నాడు) అన్న వేదవాక్యం, ఈ పరమాత్మని పరంజ్యోతి అనే చెప్పి, అతడిని ముక్తులచే పొందదగినవాడనికూడా చూపింది. "తం దేవా జ్యోతిషాం జ్యోతిః.... ఉపాసతే" (బృ.6.4.16) (జ్యోతులకన్నింటికీ జ్యోతియైన ఆ పరమాత్మను దేవతలు ఉపాసించుచున్నారు) అనే వేదవాక్యం జ్యోతులకన్నింటికీ జ్యోతిగా చెప్పటంద్వారానూ, దేవతలవలన ఉపాసించదగినవాడుగా

***తం దేవా జ్యోతిషాం జ్యోతిః(6.4.16) ఇతి। తథా చ పరమం పవిత్రమ్–పరమం పావనమ్; స్మర్తురశేష–కల్మషాశ్లేషకరమ్, వినాశకరం చ। *యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యన్త ఏవమేవంవిది పాపం కర్మ న శ్లిష్యతే(ఛాం.4.14.3) *తద్యథేషీకతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే (ఛాం.5.24.3) నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః। నారాయణ పరో జ్యోతిరాత్మా**

**పరమం పావనమి**తి। వినాశకరమిత్యత్ర కల్మషశబ్దో బుద్ధ్యా నిష్కృష్యానుసన్ధేయః। **ప్రదూయన్తే**-నశ్యన్తీత్యర్థః। సూత్రం చ *తదధిగమ ఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్(బ్ర.సూ.4.1.13)ఇతి। తత్త్వనిర్ణయైకతత్పర-నారాయణానువాకవాక్యేనాపి పరబ్రహ్మత్వాదికం *భవానితి నిర్దిష్టదేవతావిశేషస్యైవ సంవాదయతి-**నారాయణే**తి। అనయోర్వాక్యయోః ప్రథమౌ నారాయణశబ్దౌ లుప్తవిభక్తికౌ; *తత్త్వం నారాయణః పరః ఇత్యాదిసహపాఠవశా-ద్వ్యస్తత్వం ప్రథమాన్తత్వంచ ప్రాప్తమ్। తథైవ సవిభక్తితయా శ్రుత్యన్తరేఽధీయతే *నారాయణః పరం బ్రహ్మ(మహో) ఇత్యాది। ఏతేన పఞ్చమీసమాసతాం వదన్ భగవద్ద్వేషీ ప్రయుక్తః, సర్వశ్రుతిస్మృతిసూత్రన్యాయవిరోధాచ్చ। ఇతి

చెప్పటంద్వారానూ, పరంజ్యోతిశబ్దాన్ని వివరించింది. "విష్ణుసంజ్ఞం సర్వాధారం ధామ" (మైత్రాయణీయం) (సమస్తానికీ ఆధారమై విష్ణు అనబడే జ్యోతి) అనే ఉపనిషత్ పరంధామశబ్దార్థాన్ని "సర్వాధారం ధామ" అని చూపి, ఆ పరంజ్యోతిని విష్ణు అని విశేషించటంకూడా ఇక్కడ గమనించదగినది. (పరమం పవిత్రం భవాన్) ఆవిధంగానే అందరినీ పరిశుద్ధిచేసే పరమపావనులుగా శ్రుతుల్లో పఠించబడేవారును దేవరవారే. ఇక్కడ పవిత్రశబ్దం ఆ శబ్దంచేత ప్రసిద్ధిపొందిన దర్భచేత చెయ్యబడిన పవిత్రం మొదలైనవాటిని చెప్పటంలో స్వారస్యం లేదుగనుక పరిశుద్ధిచేసే పావనపదార్థాలను చెప్తుందని తీసికొనటమే తగియుంటుంది. పరమపావనత్వమంటే – తనను ప్రాప్యప్రాపకములుగా భావించేవాని ప్రాచీనపాపాలనే భూతకాలంలోచేసిన పాపాలను అగ్నిలో పడవేసిన ప్రత్తివలె పోగొట్టి, ఇక రాబోయే పాపాలనే భవిష్యత్తులోచేసే పాపాలను అంటకుండా చేయటం. "యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యన్త ఏవమేవంవిది పాపం కర్మ న శ్లిష్యతే" (ఛాం. 4. 14. 3) (ఎట్లు తామరాకుమీద నీరు అంటదో, ఆవిధంగానే పరమపురుషుడిని ఈవిధంగా ఉపాసించేవాడికి (రాబోయే) పాపకర్మమంటదు) అనే శ్రుతివాక్యం ప్రవేశించబోయే ఉత్తరాఘాలు అంటవని చూపుతున్నది. "తత్ యథా ఇషీకతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేత ఏవం హాస్యసర్వే పాప్మానః ప్రదూయన్తే" (ఛాం. 5. 24. 3) (నిప్పులోపడవేసిన ప్రత్తి ఎలా కాలిపోతుందో ఆవిధంగా ఇతడి ప్రాచీనమైన పాపాలన్నీ నశిస్తున్నవి) అనే వేదవాక్యం భూతకాలంలోని పాపాలు నిప్పులోని ప్రత్తియే అవుతుందని చూపబడింది. ఈ రెండింటినీ "తదధిగమ ఉత్తరపూర్వాఘయోః అశ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్" (బ్ర.సూ. 4. 1. 13) (బ్రహ్మవిద్యను పొందినవెంటనే (ఆ విద్యామాహాత్మ్యంవలననే) ఉపాసకుడి రాబోయే పాపముల అంటకపోవటమును, పూర్వాఘముల నాశమును కలుస్తున్నవి. వేదవాక్యాలు ఆవిధంగా చెప్పినందువలన) అనే బ్రహ్మసూత్రం చెప్పింది. తత్వనిర్ణయంకొఱకు ఏర్పడినది, సకలవేదాంతవాక్యముల నిగమనమైన( చివరి భాగమైన) నారాయణానువాకం "నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః నారాయణ పరో జ్యోతిరాత్మా నారాయణః పరః" (తై.నా. 11) (పరబ్రహ్మం నారాయణుడే. పరతత్త్వం నారాయణుడే పరంజ్యోతి నారాయణుడే, పరమాత్మ నారాయణుడే) అని పరబ్రహ్మం, పరంజ్యోతి, పరతత్త్వం పరమాత్మ మొదలైన పరమాత్మవస్తువును చెప్పే వేరు వేరు పదాలు నారాయణుడినే చూపుతాయని ఉద్ఘోషించం ఇక్కడ ముఖ్యంగా గమనిందగును. ఈ వాక్యంలో "తత్త్వం నారాయణః పరః', 'ఆత్మా నారాయణః పరః" అని పఠించబడటాన్ని అనుసరించి "నారాయణ పరం బ్రహ్మ", "నారాయణః పరో జ్యోతిః" అనే స్థలాల్లోకూడా "నారాయణః" అనే ప్రథమావిభక్తిపదంలో "సుపాంసు లుక్" అనే వ్యాకరణసూత్రం ప్రకారం విసర్గ లుప్తమైనదని గ్రహించవలెను. "నారాయణః పరం బ్రహ్మ","నారాయణ పరో జ్యోతిః' అనియే మహోపనిషత్తులో పాఠమున్నదని తాత్పర్యచంద్రికలోనూ, వేదాంతకౌస్తుభంలోనూ ఎత్తుకొనబడ్డది. దీనివలన, "నారాయణ పరం బ్రహ్మ" అన్నదానికి నారాయణుడికంటె

**నారాయణః పరః(నా) ఇతి హి శ్రుతయో వదన్తి ॥ *12 ॥**

**పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్ ॥** 12

**ఆహుస్త్వామృషయస్సర్వే దేవర్షిర్నారదస్తథా ।**
**అసితో దేవలో వ్యాసస్స్వయం చైవ బ్రవీషి మే ॥** 13

**భా॥ ఋషయశ్చ సర్వే పరావరతత్త్వయాథాత్మ్యవిదస్త్వామేవ శాశ్వతం దివ్యం**

---

హి శ్రుతయో వదన్తీత్యత్ర యతో వా ఇమాని(భృ.1) ఇత్యాదికమఖిలమన్వేతవ్యమ్; మధ్యే తత్తదర్థవైశద్యాయావాన్తర-వాక్యమ్ ॥ *12 ॥

12*,13తా.చం.॥ ఏవం శ్రుతిసిద్ధోఽర్థః స్మృతీతిహాసపురాణాయమానమహర్షివచనాచ్ఛ్రుతివదన్యానపేక్షసర్వజ్ఞవచనాచ్చ సిద్ధ ఇత్యాహ- *పురుషమితి సార్ధేన। సర్వశబ్దేనావిగీతత్వం వివక్షితమ్। **పరావరతత్త్వ-యాథాత్మ్యవిద** ఇతి ఋషిశబ్దాభిప్రేతోక్తిః। తేనాప్తతమత్వముక్తం భవతి। *త్వామిత్యేతద్బ్రహ్మరుద్రాదివిశేషాన్తర-వ్యుదాసార్థమిత్యభిప్రాయేణ **త్వామేవే**త్యుక్తమ్; యద్వా అవతీర్ణం త్వామేవేత్యర్థః। **శాశ్వతం**-నిత్యమ్, **దివ్యం**-పరమవ్యోమనిలయమ్, పురుషం- *పరాత్పరం పురిశయం పురుషమీక్షతే (ప్ర.5.5) ఇత్యాదిప్రతిపాదితమ్। *శాశ్వతం దివ్యం పురుషమితి వ్యుత్క్రమోపాదానం దివి వర్తమానస్య పురుషస్య పురుషసూక్తోదితామృతత్రిపా-

---

వేరైనది బ్రహ్మము అని పంచమీసమాసాన్ని చెప్పే నారాయణద్వేషియొక్క వ్యాఖ్యానం నారాయణానువాకం పూర్వాపరమంత్రాలన్నింటికీ కుదరదు గనుక, సూచనగా తరువాతనున్న "**యచ్చ కిఞ్చిత్ జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేపి వా। అంతర్బహిశ్చ తత్ సర్వంవ్యాప్య నారాయణః స్థితః॥**"(ఈలోకంలో కనబడేవీ, వినబడేవీ అయిన సకలపదార్థములకును లోపల, బయట, నారాయణుడు వ్యాపించియున్నాడు) అనే వాక్యానికి అసలు కుదరదు గనుకనూ, ఇంకా మిగిలిన అన్ని శ్రుతిస్మృతిన్యాయములతో వ్యతిరేకంగనుకనూ, ఏవిధంగానూ కుదరదని తెలియదగును. దీనివివరణం విష్ణుచిత్తవిజయంలో చూడవచ్చును. ఈవిధంగా అర్జునుడు పరబ్రహ్మముగను, పరంజ్యోతిగను పరమపవిత్రముగను శ్రుతులలో పఠించబడినవాడు కృష్ణపరమాత్మయేనని చెప్పబడినట్లయ్యెను. *12

12*,13 ప్రతిపదార్థం:**సర్వే ఋషయః** =ఋషులు అందరును,**తథా** = ఆ విధముగనే **దేవర్షిః నారదః** = దేవఋషియైన నారదులును, **అసితః** = అసితులును **దేవలః** = దేవలులును, **వ్యాసః** = వ్యాసులవారును **త్వాం** = నిన్నే **శాశ్వతం దివ్యం పురుషం** = నిత్యముగానున్న దివ్యపురుషునిగను, **ఆదిదేవం** = ఆదిదేవునిగను, **అజం** =(కర్మవలన కలిగే) జన్మలేనివానిగను, **విభుం** = అంతటను వ్యాపించి యున్నవానిగను **ఆహుః** = చెప్పుచున్నారు. **స్వయం చైవ** = నీవును **మే బ్రవీషి** = (ఈవిధముగా) చెప్పుచున్నావు.

వ్యా. వెనుకచెప్పినట్లు శ్రుతిచేత స్పష్టమైన అర్థము స్మృతీతిహాసపురాణరూపమైన వచనములచేతను, వేదమువలె సహజప్రమాణమైన- అన్నీ తెలిసిన కృష్ణపరమాత్మయొక్క వచనముచేతను సిద్ధిస్తున్నదని అంటున్నాడు. (**సర్వే ఋషయః**) పరతత్త్వముగురించియు, హేయమైన తత్త్వములనుగురించియు యథార్థజ్ఞానముగల ఋషులందరును. ఉన్నదానిని ఉన్నట్లుగా తెలిసికొని చెప్పు ఆప్తులలో ఆప్తతములైన ఋషులందరికిని ఇందులో భావవిరోధములు లేవన్నమాట. (**త్వాం ఆహుః**) "**సర్వం వాక్యం సావధారణమ్**" (అన్ని వాక్యములును ఏకారమును కలిగియున్నవి)అనే న్యాయంప్రకారం నిన్నే తరువాతవచ్చు మహత్త్వములుగల పరమాత్మవస్తువుగా చెప్పుచున్నారు అని ఏకారముతో (ఆయనే వీటిని కలిగియున్నాడు అను అర్థముతో నున్న ఏకారము) చేర్చి అర్థం చెప్పుకోవాలి. దీనివలన బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారికి ఈ మహత్త్వములు లేవని తెలుపబడుతున్నది. లేదా, కృష్ణుడుగా అవతరించి సులభుడుగానున్న ఈ దశలోకూడా నిన్నే ఈ విధంగా పరత్వంగలవాడిగా చెప్తున్నారని చెప్పవచ్చు. ఎటువంటివాడని చెప్తున్నారంటే మొదటి అర్థశ్లోకం తెలుపుతున్నది. (**శాశ్వతం పురుషం**) నిత్యపురుషుడుగా

**పురుషమాదిదేవ మజం విభుమాహుః; తథైవ దేవర్షిర్నారదః అసితో దేవలో వ్యాసశ్చ। *యే చ వేదవిదో విప్రా యే చాధ్యాత్మవిదో జనాః। తే వదన్తి మహాత్మానం కృష్ణం ధర్మం సనాతనమ్। పవిత్రాణాం హి గోవిన్దః పవిత్రం పరముచ్యతే। పుణ్యానామపి పుణ్యోసౌ మఙ్గలానాం చ మఙ్గలమ్। త్రైలోక్యం పుణ్డరీకాక్షో**

ద్విభూతివిశిష్టవేషేణ శాశ్వతత్వమిహ వివక్షితమితి వ్యఞ్జనార్థమ్। ఆదిశ్చాసౌ దేవశ్చేత్యాదిదేవః జగత్కారణభూతః క్రీడారూపజగద్వ్యాపారశ్చేత్యర్థః । స్మరన్తి చ *క్రీడతో బాలకస్యేవ(వి.పు.1.2.18), *క్రీడా హరేరిదం సర్వమ్ (భా.మో.), *బాలః క్రీడనకైరివ(భా.స.90.31) ఇతి। సూత్రితం చ *లోకవత్తు లీలాకైవల్యమ్ (బ్ర.సూ.2.1.33) ఇతి। ఏతేన బ్రహ్మాదీనామపి దేవజాత్యనుప్రవిష్టానాం పరమపురుషలీలోపకరణత్వం కార్యత్వం చోక్తమ్ భవతి। *నారాయణాద్బ్రహ్మ జాయతే నారాయణాద్రుద్రో జాయతే(నా.ఉ.), *ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మ నేశానః (మహో.1.1), *తస్మాచ్చ దేవా బహుధా సంప్రసూతాస్సాధ్యా మనుష్యాః పశవో వయాంసి(ముం.2.1.7) *ఏతౌ ద్వౌ విబుధశ్రేష్ఠౌ ప్రసాదక్రోధజౌ స్మృతౌ (భా.వ.86.24), *ఆవాం తవాఙ్గే సంభూతౌ (భా.మో.350.19) ఇత్యాదేః కారణవాక్యస్యార్థ ఉక్తః। శోధకవాక్యార్థముపలక్షయతి-**అజ**మితి। కర్మకృతజన్మాదిరహితమిత్యర్థః। స్వరూపాపేక్షయా వా నిర్వికారత్వముచ్యతే। విభుమ్ *ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః(హ.వి.132.48) ఇతి ప్రక్రియయా

చెప్పుచున్నారు. **శశ్వత భవః శాశ్వతః** (ఎల్లప్పుడును ఉండువాడు శాశ్వతుడు) అని వ్యుత్పత్తి. (**దివ్యం పురుషం**) పరమపదంలో ఉండే పురుషుడుగా చెప్పుతున్నారు. "**దివి భవః దివ్యః**" (మీదిదైన లోకంలో ఉండేవాడు దివ్యుడు) అని వ్యుత్పత్తి. (**పురుషమ్**) "**పరాత్పరం పురిశయం పురుషం ఈక్షతే**" (ప్ర. ఉ. 5. 5)(మీదివారికంటే మీదనున్న వాడును, హృదయంలో ఉండేవాడును అయిన పురుషుడిని చూస్తున్నాడు) అని చెప్పినట్లు హృదయమనే పురంలో నివసించే పురుషుడుగా చెప్తున్నారు. (**శాశ్వతం దివ్యం పురుషం**) కృష్ణుడుగా ఉన్న అవతారదశలో ఎల్లప్పుడును ఉన్నవాడు కాకపోయినా, పరమపదంలో ఉండే అన్నింటికంటే గొప్పదశలో ఎల్లప్పుడును ఉండేవాడు అని భావం. (**ఆదిదేవం**) "**ఆదిశ్చాసౌ దేవశ్చ ఆదిదేవః**" అనే వ్యుత్పత్తిచేత "జగత్కారణమై, లోకాన్ని సృష్టించటం రక్షించటం, సంహరించటమనే లీలగా గలవాడు అని చెప్తున్నారు. '**దివు క్రీడా**" అనే ధాతువునుంచి వచ్చినది గనుక "**దేవ**"శబ్దం క్రీడించేవాడు(ఆడుకొనేవాడు) అని అర్థంవస్తున్నది. "**క్రీడత బాలకస్యేవ చేష్టాం తస్య నిశామయ**" (వి. పు. (1. 2. 18) (ఆడుకొనే బాలుడివంటి వాని జగద్వ్యాపారకర్మను చూడుము), "**క్రీడా హరేరిదం సర్వమ్**" (భార. శాం. 206. 58) (ఇవన్నీ సర్వేశ్వరుడికి క్రీడగానున్న పనిముట్లు), "**బాలః క్రీడనకైరివ**" (భార. సభా. 61. 31) (బాలుడు ఆడుకొనే పరికరాలతో ఆడుకొన్నట్లు(సర్వేశ్వరుడు ఆడుకుంటున్నాడు)) మొదలైన ప్రమాణాలు ఇక్కడ అనుసంధించదగినవి. "**లోకవత్తు లీలాకైవల్యమ్**" (2. 1. 33) అని బ్రహ్మసూత్రాల్లోకూడా ఈ విషయం చెప్పబడింది. దీనివలన బ్రహ్మ, రుద్రుడు మొదలైన దేవతలును పరమపురుషుడికి ఆడుకొనే పనిముట్లుగను, అతడిచేత సృష్టింపబడేవారుగను ఉన్నారని తెలుపబడుతున్నది. "**నారాయణాత్ బ్రహ్మ జాయతే నారాయణాత్ రుద్రో జాయతే**" (నా. ఉ. ) (నారాయణునినుండి బ్రహ్మ పుట్టుతున్నాడు. నారాయణుడినుండి రుద్రుడు పుట్టుతున్నాడు), "**ఏకో హ వై నారాయణ ఆసీత్ న బ్రహ్మ నేశానః**"(మహో. 1. 1)(నారాయణుడొక్కడే (ప్రళయకాలంలో) ఉండెను. బ్రహ్మయు లేడు, రుద్రుడును లేడు) "**తస్మాచ్చ దేవా బహుధా సంప్రసూతాస్సాధ్యా మనుష్యాః పశవో వయాంసి**"(ముం. 2. 1. 7) (ఆ పరమపురుషునినుండి అనేకవిధములైనవారుగా, (ఆయా లోకములలో)పొందబడదగినవారైన దేవతలు, మనుష్యులు, పశువులు, పక్షులు (స్థావరములు మొదలైనవియు) పుట్టెను. ) మొదలైన ఉపనిషద్వాక్యాలలోనూ, "**ఏతౌ ద్వౌ విబుధశ్రేష్ఠౌ ప్రసాదక్రోధజౌ స్మృతౌ। తదాదర్శితపన్థానౌ సృష్టిసంహారకారకౌ॥** (భార. శాం. 350. 19) (నారాయణుని ప్రసాదముచే సృష్టింపబడిన బ్రహ్మయు, కోపముచే సృష్టింపబడిన రుద్రుడును అను ఇద్దరు దేవశ్రేష్ఠులు అతడిచే చూపబడిన ప్రకారము వరుసగా సృష్టించుట, సంహరించుటలను చేయుచున్నారు) "క

**దేవదేవస్సనాతనః। ఆస్తే హరిరచిన్త్యాత్మా తత్రైవ మధుసూదనః। *ఏష నారాయణః శ్రీమాన్ క్షీరార్ణవనికేతనః। నాగపర్యఙ్కముత్సృజ్య హ్యాగతో మధురాం పురీమ్॥ పుణ్యా ద్వారవతీ తత్ర యత్రాస్తే మధుసూదనః। సాక్షాద్దేవః పురాణోऽసౌ స హి ధర్మస్సనాతనః॥ (భా.వ.86.24.28) తథా *యత్ర నారాయణో**

వ్యాప్తం; నియన్తారమితి వా; ఏతేన కారణత్వాద్యనుగుణవ్యాప్తినియమనాదికమన్తర్యామిబ్రాహ్మణాదిసిద్ధం స్మారితమ్। ఏతైః పదైః *ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః(సు.7) ఇతి శ్రుతి సూచితా। సర్వ ఇతి సామాన్యతస్సంగ్రహేऽప్యాప్తతమత్వవివక్షయా నారదాదేః పృథగభిధానమ్। దేవర్షిశబ్దేన జాత్యాऽపి సత్త్వోత్తరత్వం ప్రకాశ్యతే । తత్రాప్యసౌ *దేవర్షీణాం చ నారదః(10.26) ఇతి ప్రకృష్టః। అసితః, దేవలశ్చ తస్య పితా। వ్యాసశ్చాత్ర భగవాన్ పారాశర్యః। ఆహుస్త్వామృషయస్సర్వే ఇత్యాదికం సంవాదయతి-**యేచే**తి। వేదవిదః కర్మభాగవేదినః, అధ్యాత్మవిదః వేదాన్తార్థవేదినః। కృష్ణం మహాత్మానం సనాతనం ధర్మం వదన్తీత్యన్వయః। మహాత్మశబ్దేన సర్వాతిశాయిపరమైశ్వర్యాదికం వివక్షితమ్; మహానాత్మేతి పరమాత్మత్వం వా, *స వా ఏష మహానజ ఆత్మా(బృ.6.4.22) ఇత్యాదేః । యాగదానాదయో హి దేశకాలాదిపరిమితఫలదాయినః, స్వయం చానిత్యాః;

ఇతి బ్రహ్మణో నామ ఈశోహం సర్వదేహినామ్। ఆవాం తవాఙ్గే సంభూతౌ తస్మాత్ కేశవనామవాన్" (హరివంశం భవిష్యపర్వం88.48) (కః అని బ్రహ్మయొక్క నామము. దేహంమీద సంగంగల అందరికీ నేను ఈశ్వరుడను. మేమిద్దరము నీ తొడనుండి పుట్టినవారము. కనుక నీవు కేశవుడనే పేరు గలవాడివి అయినావు) మొదలైన ఇతిహాసపురాణవాక్యాలలోకూడా చూపబడిన కారణవాక్యాల అర్థం ఆదిదేవుడు అనే ఈ పదంచేత చెప్పబడుతున్నది. (అజమ్) కర్మవలన కలిగిన జన్మలేనివాడుగా చెప్పబడుతున్నాడు. లేదా, స్వరూపంలో జన్మమరణాది వికారములు లేనివాడుగా చెప్పబడుతున్నాడు అని కూడా చెప్పవచ్చు. దీనివలన (స్వరూప)శోధకవాక్యాల అర్థం తెలుపబడింది. (విభుమ్) "ఆకాశవత్ సర్వగతశ్చ నిత్యః" (ఆకాశంవలె అంతటను ఉండేవాడుగానూ ఎల్లప్పుడూ ఉండేవాడుగా ఉన్నవాడు పరమాత్మ) అని చెప్పబడిన రీతిలో వ్యాపించియున్నవాడుగానూ, సమస్తమునూ నియమించేవాడుగానూ చెప్తున్నారు. దీనివలన అంతర్యామిబ్రాహ్మణం మొదలైనవాటిలో చెప్పబడి, కారణత్వం మొదలైన వెనుక చెప్పబడిన గుణాలకు అనుగుణమైన వ్యాప్తి మొదలైన గుణాలు తెలుపబడ్డాయి. ఇట్లు ఈ శ్లోకార్థంలో "ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః"(సుబా.7) (నారాయణుడనే ఇతడు ఒక్కడే సమస్తపదార్థాలకీ అంతర్యామియై, పాపములు లేనివాడై పరమపదంలో ఉన్నవాడు) అనే ఉపనిషద్వాక్యం తెలుపబడింది. "ఋషయః సర్వే" అని "అందరుఋషులును ఈ అర్థాన్నే చెప్పియున్నారు" అని సామాన్యంగా చెప్పినా, ఆప్తులలో శ్రేష్ఠులైనందున కొందరు మహర్షులపేర్లతో ఎత్తి చూపుతున్నారు ఇకమీద- (దేవర్షిః నారదః) దేవర్షియైన నారదులు. దేవఋషి అని విశేషంచటంవలన దేవజాతికి చెందినవారుగనుక, సత్త్వగుణం బాగా ఎక్కువగా ఉన్నవారని, ఋషిగనుక మనసును యథార్థంగా తెలిసికొని చెప్పేవారని తెలుపబడుతున్నది. అందులోనూ, "దేవర్షీణాం చ నారదః" (10.26) (దేవర్షులలో నేను నారదులవారిని) అని కృష్ణుడే ఇక్కడ సాదించబోయే విశిష్టులు వారు. (అసితః, దేవలః) అసితమహర్షి, వారి తండ్రిగారైన దేవలమహర్షి అనేవారును ఈ అర్థాన్ని చెప్పియున్నారు. (వ్యాసః) "స హోవాచ వ్యాసః పారాశర్యః" (తై.ఆర.1.9) (పరాశరపుత్రులైన వ్యాసులుగదా చెప్పేరు) అని వేదంచేతకూడా కీర్తించబడిన వ్యాసులును ఈ అర్థములనే చెప్పియున్నారు. ఈ విధంగా ఎక్కడ చెప్పేరంటే తరువాత వచ్చే ప్రమాణాల్లో చెప్పియున్నారు. 1. "యే చ వేదవిదో విప్రాః యే చాధ్యాత్మవిదో జనాః। తే వదన్తి మహాత్మానం కృష్ణం ధర్మం సనాతనమ్॥" (భార.వన.86.26) (వేదపూర్వభాగాన్ని తెలిసినవారును, వేదాంతార్థాన్ని తెలిసినవారునైన బ్రాహ్మణులు కృష్ణుడిని పరమాత్మ అనీ, సనాతనధర్మముగానూ (మోక్షసాధనంగా) ఉన్నవాడు అనిన్నీ చెప్పుతున్నారు) అనే భారతవాక్యంలో, "ఏష మహానజ ఆత్మా" (బృ.6.4.22) అటువంటి ఇతడే జన్మలేని పరమాత్మ) ఇత్యాది ఉపనిషద్వాక్యాలలో ఘోషించబడే పరమాత్మ కృష్ణుడే అని జ్ఞానులు అందరూ నిశ్చయించినట్లుగా

**దేవః పరమాత్మా సనాతనః। తత్ర కృత్స్నం జగత్పార్థ తీర్థాన్యాయతనాని చ॥ తత్పుణ్యం తత్పరం బ్రహ్మ తత్తీర్థం తత్తపోవనమ్।... తత్ర దేవర్షయస్సిద్ధాస్సర్వే చైవ తపోధనాః॥ ఆదిదేవో మహాయోగీ**

---

అయం తు నిత్యనిరతిశయఫలదాయీ, నిత్యశ్చేతి సనాతనశబ్దేన ధర్మస్య విశేషణమ్। పవిత్రశబ్దోऽత్ర పాపనిబర్హణపరః। పుణ్యశబ్దోऽభిమతఫలవిశేషసాధనపరః। మఙ్గలశబ్దశ్చ స్వసన్నిధిమాత్రేణాతిసమృద్ధిహేతుభూత-కల్యాణవస్తుపరః। త్రైలోక్యం పుణ్డరీకాక్షః (భా.వ.86.28) ఇతి కార్యకారణభావేన శరీరాత్మభావేన వా సామానాధికరణ్యమ్। త్రయో లోకాస్త్రైలోక్యమ్-బద్ధముక్తనిత్యా ఇత్యర్థః । యద్వోపలక్షణతయా భూమ్యన్తరిక్షాదికముచ్యతే। పుణ్డరీకాక్షశబ్దేన అన్తరాదిత్యవిద్యాప్రతిపాదితవిలక్షణవిగ్రహత్వం దర్శితమ్। *తస్య యథా కప్యాసం పుణ్డరీకమేవమక్షిణీ(ఛాం.1.6.7) ఇత్యస్య చ వాక్యస్య ద్రమిడభాష్యాదితేషు షట్స్వర్థేషు సిద్ధాన్తత్వేన భాష్యకారపరిగృహీతాస్త్రయోऽర్థాః। తథా హి వేదార్థసంగ్రహే దర్శితం *గమ్భీరామ్భస్సముద్భూతసుమృష్టనాలరవికర-వికసితపుణ్డరీకదలామలాయతేక్షణః ఇతి। ఇదం చ **వరదగురుభిస్తత్త్వసారే** ప్రపఞ్చితమ్। నారాయణశబ్దేన పరతత్త్వ- నిర్ణయైకపరనారాయణానువాకసూచనమ్। *శ్రీమాన్ *క్షీరార్ణవనికేతనః ఇత్యాభ్యాం *హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ (నా) *అమ్భస్యపారే (నా) *యమన్తస్సముద్రే(నా) ఇత్యాదికం స్మారితమ్। ఉత్సృజ్యాగతః ఇత్యవతారమాత్రత్వం వివక్షితమ్, కృష్ణావతారదశాయామపి క్షీరార్ణవగతనాగపర్యఙ్కశాయివిగ్రహస్య తత్రైవ

---

చెప్పబడింది. "యాగం దానం మొదలైన ధర్మాలు దేశం కాలం మొదలైనవాటివలన పరిమితమైన ఫలాన్నిమాత్రమే ఇయ్యగలిగినవి; తాము అనిత్యములుగా ఉండేవి. ఇక కృష్ణుడో నిత్యుడు, సాటిలేనిమోక్షఫలాన్నే ఇచ్చేవాడు. తానుకూడా నిత్యుడుగా నున్నవాడు" అనే కారణంచేతనే కృష్ణుడు ఇక్కడ సనాతనధర్మం అని చెప్పబడ్డాడు. 2. '**పవిత్రాణాం హి గోవిందః పవిత్రం పరముచ్యతే। పుణ్యానామపి పుణ్యోసౌ మంగళానాం చ మంగళమ్**" (భార.వన.86.27) (పరిశుద్ధినిచేసే పావనపదార్థాల్లో గోవిందుడు అన్నింటికంటే మీదిదైనపావనంగా చెప్పబడుతున్నాడు. ఊర్ధ్వగతికి పిలచితీసుకొనిపోయే పుణ్యాలలో ఇతడు శ్రేష్ఠతమమైన పుణ్యమైయున్నవాడు. విశేషతనిచ్చే మంగళములలో శ్రేష్ఠతమమైన మంగళమైనవాడు) అనే శ్లోకంలో పాపాలని పోగొట్టి పరిశుద్ధపరచే పావనపదార్థాలూ, ఊర్ధ్వగతికి పిలచుకతీసికొనిపోయే సాధనాలు, తమ సన్నిధిచేతనే విశిష్టతని ఇచ్చే మంగళములు అయిన అన్నింటిలోనూ శ్రేష్ఠతమమైనవాడు కృష్ణుడేనని ఘోషించబడింది. 3."**త్రైలోక్యం పుండరీకాక్షః దేవదేవ స్సనాతనః। ఆస్తే హరిరచిన్త్యాత్మా తత్రైవ మధుసూదనః॥**" (భార.వన.86.28) (మూడులోకాలకీ అంతర్యామి, తామరపుష్పదళములవంటి నేత్రములుగలవాడు, దేవదేవుడు, సనాతనుడు, మనసుకుకూడా అందని స్వరూపం గలవాడు, మధువనే రాక్షసుడిని చంపినవాడు అయిన హరి అచ్చటనే వేంచేసియున్నాడు) అనే శ్లోకంలో బద్ధముక్తనిత్యులనే మూడురకాల చేతనవర్గానికీ, భూమి, అంతరిక్షం, స్వర్గం అనబడే మూడు లోకాలకీ అంతర్యామి, అంతరాదిత్యవిద్యలో "**తస్య యథా కప్యాసం పుండరీకమేవమక్షిణీ**" (ఛాం.1.6.7) (ఆ పరమాత్మకు సూర్యుడివలన వికసించిన, బాగుగా పెరిగిన కాండంగల, లోతైన నీటిలో మొలచిన తామరపుష్పముయొక్క దళములవంటి రెండునేత్రములుగల)అని పుండరీకమువంటి నేత్రములుగలవానిగ చెప్పబడిన పరమాత్మ కృష్ణుడే అని ఉద్ఘోషించ బడింది. 4. "**ఏష నారాయణః శ్రీమాన్ క్షీరార్ణవనికేతనః। నాగపర్యఙ్క ముత్సృజ్య హ్యాగతో మధురాం పురీమ్॥**"(భార.వన.86.24) (పరమపదంలోనున్న ఈ శ్రీమన్నారాయణుడే క్షీరసముద్రంలో పడుకొన్నినవాడుగా, అక్కడ శేషుడనే శయ్యను వదలి, కృష్ణుడై, మధురాపురిని చేరియున్నాడు) అనే శ్లోకంలో నారాయణానువాకంలో పరమాత్మయైన నారాయణుడు అని ఘోషించబడి, పురుషసూక్తంలో శ్రియఃపతిగా ప్రసిద్ధి చెంది, "**అంభస్యపారే**", "**యమన్తస్సముద్రే**"(త్తై.నా. )అని క్షీరాబ్ధినాథుడుగా చెప్పబడినవాడే కృష్ణుడుగా అవతరించినవాడు అని చెప్పబడింది. 5. **పుణ్యా ద్వారవతీ తత్ర యత్రాస్తే మధుసూదనః। సాక్షాద్దేవః పురాణోసౌ సహి ధర్మస్సనాతనః॥**" (భార.వన.86.25) (ఎక్కడ మధుసూదనుడు వేంచేసియున్నాడో అదియే పుణ్యమైన ద్వారక. అతడే సహజమైన దేవత్వంగలవాడు

**యత్రాస్తే మధుసూదనః। పుణ్యానామపి తత్పుణ్యం మాభూత్తే సంశయోऽత్ర వై॥ (భా. వ.88.27-31)। కృష్ణ ఏవ హి లోకానాముత్పత్తిరపి చావ్యయః। కృష్ణస్య హి కృతే భూతమిదం విశ్వం చరాచరమ్॥ (భా.స.41.23) ఇతి। తథాస్వయమేవ బ్రవీషి చ *భూమిరాపోऽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ। అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా॥ (7.4) ఇత్యాదినా, *అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే (10.8) ఇత్యన్తేన ॥ 12*,13 ॥**

**సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ! ।**

స్థితత్వాత్ । **సాక్షాది**తి। న త్వౌపచారికః, ఆత్మాన్తరవ్యవహితో వేత్యర్థః । **తథే**తి- ప్రకరణాన్తరత్వవ్యక్త్యర్థమ్। *దేవర్షిర్నారదస్తథేతి వ్యాఖ్యేయ- విభాగావగమాత్తదుక్తవాక్యోపాదానమపి తథావిభాగేన కుర్మహ ఇతి చ దర్శితమ్। *తత్ర కృత్స్నమిత్యాది నారాయణస్యైవ సర్వాశ్రయత్వాత్, సర్వప్రకారాతిశయయోగిత్వాద్వా। తత్పుణ్యమిత్యాదికం బ్రహ్మశబ్దానురోధేన నారాయణవిషయం వా, ప్రకరణవిశేషేణ తదాశ్రితస్థానప్రశంసనం వా। **స్వయమేవే**తి స్వతస్సర్వజ్ఞో బ్రహ్మాదీనామపి గురుస్త్వమేవేత్యర్థః । *భూమిరాపః(7.4) ఇత్యాదిషు సర్వశేషిత్వం సర్వకారణత్వం సర్వశరీరిత్వమిత్యాదికముక్తమ్॥12,13

14.తా.చం.॥ సఙ్గత్యర్థమాహ- **అత** ఇతి। ఆప్తతమైరామ్నాయైర్మహర్షిభిర్భవతాऽపి చోక్తత్వాదితి భావః। *ఋతం మన్యే ఇత్యస్యాభిప్రేతమాహ- **న ప్రశంసాద్యభిప్రాయ**మితి। అన్యేషు తద్గుణారోపణేన

సనాతనమైన ధర్మమైనవాడు అతడేగదా) అనే శ్లోకంలో పరమాత్మయొక్క సంకల్పంచేతనే దేవత్వం పొందిన బ్రహ్మ రుద్రుడు మొదలైనవారివలెకాక, కృష్ణుడు స్వభావసిద్ధమైన దేవత్వంగలవాడని చూపబడింది. 6. "**యత్ర నారాయణో దేవః పరమాత్మా సనాతనః। తత్ర కృత్స్నం జగత్ పార్థ తీర్థాన్యాయతనాని చ॥ తత్పుణ్యం తత్పరం బ్రహ్మ తత్తీర్థం, తత్తపోవనమ్। తత్ర దేవర్షయస్థితాః సర్వే చైవ తపోధనాః॥... ఆదిదేవో మహాయోగీ యత్రాస్తే మధుసూదనః। పుణ్యానామపి తత్పుణ్యం మాభూత్తే సంశయోత్ర వై॥**"(భార.వన.88.27-31) (ఓ కుంతీపుత్రా! ఎక్కడ పరమాత్మ, సనాతనుడైన నారాయణుడు అనే దేవుడు వేంచేసియున్నాడో, అక్కడనే అన్ని లోకాలూ, తీర్థాలూ, కోవెలలు, ఉన్నవి. అక్కడనే పుణ్యస్థలంగా చాలగొప్పతనాన్ని పొందినదిగా, పావనమైన తీర్థంగా, తపోవనంగానూ ఉన్నది..... అక్కడనే దేవర్షులు, సిద్ధులు, సమస్త తపస్వులు, ఉన్నారు. ఆదిదేవుడూ, మహాయోగీ అయిన మధుసూదనుడు ఎక్కడ వేంచేసియుంటాడో అదే పుణ్యస్థలాల్లో శ్రేష్ఠమైన పుణ్యస్థలము. ఇందులో నువ్వు సంశయించనక్కర లేదు) అనే శ్లోకాల్లో కృష్ణుడు వేంచేసియుండే స్థలమూ చాల శ్రేష్ఠతని పొందినదని చూపబడింది. 7. "**కృష్ణ ఏవ హి లోకానా ముత్పత్తిరపిచావ్యయః। కృష్ణస్య హి కృతే భూతమిదం విశ్వం చరాచరమ్॥**" ( భార.సభా.41.23) (కృష్ణుడే లోకాలకు సృష్టిస్థితిలయములను చేసేవాడు. చరాచరములతోనున్న ఈ లోకమంతా కృష్ణుడికొఱకే ఏర్పడింది) అనే శ్లోకంలో సకలజగత్కారణుడు, సర్వశేషీ అయినవాడు కృష్ణుడే అని చూపబడింది. (స్వయం చైవ బ్రవీషి మే)వెనుక చెప్పినట్లు వేదాలూ, ఋషులూ, చెప్పే నీ మహత్త్వాలను స్వభావసిద్ధమైనవిగనే సర్వజ్ఞుడవు, బ్రహ్మాదిసమస్తాన్నీ సృష్టించినను నువ్వే నాకు నీనోటితో కటాక్షించేవు. "భూమిరాపః"(7.4) అని ఆరంభించి "అహం సర్వస్య ప్రభవః" (10.8) అన్నంతవరకూ గీతలో కృష్ణుడే తన సర్వశేషిత్వం, సర్వకారణత్వం, సర్వశరీరిత్వం మొదలైనవాటిని చెప్పేడుగదా! ఈవిధంగా ఈ రెండుశ్లోకాలతో - వేదాలవలన, ఋషులవలన, కృష్ణుడు స్వయంగాచెప్పటంవలన, కృష్ణుడే పరమాత్మ అని స్థాపించబడిందని అర్జునుడిచేత నిరూపించబడింది. 12*,13

14. ప్రతిపదార్థం: *కేశవ!* = ఓ కేశవా! *మాం* = నాకు *యత్ వదసి* = నీ ఐశ్వర్యాన్నీ, కల్యాణ గుణాలనూ వేటినైతే చెప్పుతున్నావో *సర్వం ఏతత్* = దానినంతటిని *ఋతం మన్యే* = సత్యమనియే తలుస్తున్నాను. (కనుక) *భగవన్* = జ్ఞానశక్త్యాది గుణాలను గలవాడా! *తే వ్యక్తిం* = నిన్నుగురించి చెప్పుటకు కూడ, *దేవాః* =

న హి తే భగవన్! వ్యక్తిం విదుర్దేవా న దానవాః ॥ 14

**భా॥ అతస్సర్వమేతద్యథావస్థితవస్తుకథనం మన్యే, న ప్రశంసాద్యభిప్రాయమ్; యన్మాం ప్రత్యనన్యసాధారణమనవధికాతిశయం స్వాభావికం తవైశ్వర్యం కల్యాణగుణానన్త్యం చ వదసి। అతో**

ప్రశంసేత్యభిప్రాయః। *మామిత్యనేన *శిష్యస్తేऽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ (2.7) ఇత్యాదికమభిప్రేతమ్। వదిరిహ శిష్యమనువదన్ శాస్త్రార్థే వర్తమానో ద్వికర్మకః। ఏవం శిష్యస్యానుభాషణం శాసనవిశేషప్రార్థనార్థమ్। **అనన్యసాధారణమనవధికాతిశయ**మితి విశేషణాభ్యాం సమాధికరాహిత్యం, **స్వాభావిక**మిత్యనన్యాధీనత్వం వివక్షితమ్। అతో న విదురిత్యన్వయః। జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్యశేషతః। భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభిః॥(వి.6.5.79) ఇతి భగవత్పరాశరవచనానుసారేణ దేవాదిభిరవేద్యత్వాయ భగవచ్ఛబ్దార్థం

దేవతలు న హి విదుః = తెలిసికొనలేరుగదా! దానవాః = అసురరాక్షసులును న హి విదుః = తెలిసికొనలేరుగదా!

వ్యా. అపౌరుషేయము, దోషములేని వేదములచేతను, పరమాప్తులైన మహర్షులవలనగాని స్వభావసిద్ధముగనే సర్వజ్ఞుడవైన నీచేతను చెప్పబడినది గనుక నీ మహత్త్వము యథార్థమైనదేనని, దీనిని తెలుపుటకు ఎవరికిని సాధ్యముగాదనిన్నీ, చెప్తున్నాడు అర్జునుడు. (సర్వం ఏతత్ ఋతం మన్యే) ఇంతవరకును నువ్వు చెప్పిన నీ కల్యాణగుణమహత్త్వమూ, ఐశ్వర్యమహత్త్వమూ ఉన్నదానిని ఉన్నట్లుగా చెప్పటమే తప్ప కీర్తికోసం చెప్పటమో ఒక పనికోసం చెప్పటమో కాదని నిశ్చయంగా తెలిసికొంటున్నాను. "అన్యత్రాతద్గుణోక్తి ర్భగవతి న తదుత్కర్షచౌర్యైః పరేషాం స్తుత్యత్వాత్(రం.స్త. 1-19) (సర్వేశ్వరుడుతప్ప వేరొకరి విషయంలో వారికి లేని గుణాలను చెప్పి పొగడటమే స్తుతి అనబడుతుంది. సర్వేశ్వరుడివిషయంలో అలాకాదు. సర్వేశ్వరుడి మహత్త్వాన్ని దొంగతనంచేసియే వేరొకరిని స్తుతించటం కుదురుతుంది) అని భట్టరువారు సాదించినదానిని ఇక్కడ అనుసంధించ దగును. (యన్మాం వదసి) 'శిష్యస్తేऽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్"(2. 7)(నేను నీకు శిష్యుడను. నిన్ను శరణుపొందిన నాకు ఉపదేశించుము)అన్నట్లు నిన్ను శరణుపొందిన నాకు చెప్పేది గనుక ఇందులో అణుమాత్రమైనా అతిశయోక్తికి అవకాశం లేదని భావం. (యత్ వదసి) వేరెవరికిని చెందనిదీ, అంతులేని మహత్త్వంగలది, స్వభావసిద్ధమైన నీ ఐశ్వర్యాన్నీ అసంఖ్యేయములైన కల్యాణగుణాలనూ నువ్వే నాకు ఉపదేశించటం వలన ఇది యథార్థమనటంలో సంశయం లేదు అని భావం. ఈ విధంగా, ఐశ్వర్యంలోగాని, కల్యాణగుణాలలోగాని ఇతడితో సమానమైనవారుగాని ఇతడికంటే అధికులుగాని లేనందున, ఇతడి ఐశ్వర్యము, గుణములు స్వభావ-సిద్ధములు గనుకనూ, వేరెవరికిని ఉన్నవి కావుగనుకనూ విశేషమైన జ్ఞానశక్తులనుగల దేవాసురులును ఇతడిని గురించి చెప్పటానికికూడా తెలియనివారే అంటున్నాడు శ్లోకంలో మిగతా భాగంచేత. (కేశవ!) క ఇతి బ్రహ్మణో నామ ఈశోऽహం సర్వదేహినామ్। ఆవాం తవాఙ్గే సముద్భూతౌ తస్మాత్ కేశవనామవాన్ (హ.వం.భవి.ప. 88.48)(కః అన్నది బ్రహ్మయొక్క పేరు. దేహంలో పట్టుగల అందరికీ శివుడు అనేనేను ఈశుడినైనాను. మేమిద్దరము నీ అంగమునుండి పుట్టినవారము. కనుక నీవు కేశవుడు అనే పేరుగలవాడివి అయినావు) అని చెప్పినట్లుగా నీనుండి పుట్టినవారికికూడా నీ గొప్పదనాన్ని తెలిసికొనటానికి సాధ్యంకాదని భావం. "నాన్ముకన్ శెజ్జడైయాన్ ఎన్నివర్కళ్, ఎమ్బెరుమాన్ తన్మైయై యార్ అఱికిఱ్పార్ – సృష్టిలో బహుముఖవ్యాపారములుగల చతుర్ముఖబ్రహ్మ, తపోధనుడైన రుద్రుడు అని ప్రసిద్ధిచెందిన వీరు మాకు స్వామియు సర్వాధికుడవు అయిన నీ సౌన్దర్యసౌకుమార్య లావణ్యాది స్వాభావివైలక్షణ్యాన్ని తెలిసికొనలేకపోతున్నారు"(తి.వా.మొ. 8. 3. 9) అన్నారు నమ్మాళ్వారు. (భగవన్!) "జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్యశేషతః। భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయై ర్గుణాదిభిః॥" (వి.పు. 6. 5. 79) (జ్ఞానము, శక్తి, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజస్ అనే ఆరు గుణాలకీ స్థానమనే అర్థమూ, హేయగుణాలేమీ లేవనే అర్థమూ భగవన్ అనే శబ్దానికి అర్థము.) అని చెప్పినట్లు హేయములేవిన్నీ లేకుండా అనంతమైన జ్ఞానము, శక్తి, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజస్సు అనే గుణాలకు ఏకైకస్థానమైన నిన్ను, అజ్ఞానం, అశక్తి మొదలైనవాటిని

**భగవన్ - నిరతిశయజ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజసాం నిధే!, తే వ్యక్తిం - వ్యఞ్జనప్రకారం, నహి పరిమితజ్ఞానా దేవా దానవాశ్చ విదుః ॥ 14 ॥**

*స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ! ।*
*భూతభావన! భూతేశ! దేవదేవ! జగత్పతే! ॥* ***15***

**భా॥ హే పురుషోత్తమ! ఆత్మనా ఆత్మానమ్- త్వాం స్వయమేవ- స్వేనైవ జ్ఞానేన వేత్థ।**

దర్శయతి-**నిరతిశయజ్ఞానే**త్యాదినా। వ్యక్తిశబ్దోఽత్ర *కిమాత్మికైవైషా భగవతో వ్యక్తిః(ర.బ్రా) ఇత్యాదిష్వివ న విగ్రహాదిపరః, అప్రసక్తత్వాదనన్తరం చాపృచ్ఛ్యమానత్వాత్; అతో *వక్తుమర్హస్యశేషేణేత్యనన్తరం వివక్షోః అన్యే త్వత్ప్రతిపాదనప్రకారమపి న జానన్తి, కింపునః ప్రత్యక్షాదివత్ప్రకాశనమిత్యయమర్థోపేక్షితత్వాత్స్వీకార్య ఇత్యభిప్రాయేణాహ-**వ్యఞ్జనప్రకార**మితి। అక్షరక్షరయోర్వ్యక్తిం ఇచ్ఛామ్యరినిషూదన। ఉపలబ్ధుమ్(మో.ధ.3.8.2) ఇతివత్ । **పరిమితజ్ఞానా** ఇతి హిశబ్దతాత్పర్యోక్తిః ॥ 14 ॥

15.తా.చం.॥ దేవాదీనాం భగవద్వైభవే వక్తృత్వయోగ్యతా ప్రతిక్షిప్తా; అథ భగవత ఏవ స్వవైభవవచన-

గల దేవదానవులకు తెలిసికొనసాధ్యమా? అని తాత్పర్యం. (**తే వ్యక్తిం న హి విదుః**) నిన్ను చెప్పటానికైనా వారికి తెలియదే. “**కిమాత్మికైవైషా భగవతో వ్యక్తిః? యదాత్మకో భగవాన్; కిమాత్మకో భగవాన్ జ్ఞానాత్మకో భగవాన్**” (రహస్యామ్నాయ బ్రాహ్మణమ్) (భగవానుడి ఈ దివ్యమంగళవిగ్రహం దేనితో చేయబడినది? భగవాన్ దేనితో నున్నాడో దానివలనచేయబడినది. భగవాన్ దేనివలన అయినాడు? భగవానుడు జ్ఞానముచేనైనవాడు) మొదలైన స్థలాల్లో “వ్యక్తి” శబ్దం దివ్యమంగళవిగ్రహాన్ని(తిరుమేనిని) చెప్తున్నట్లుగా చూస్తున్నాం. ఈ ప్రకరణంలో విగ్రహాన్ని గురించిన మాట లేదుగనుకనూ, ముమ్ముందు అర్జునుడు దివ్యమంగళవిగ్రహాన్ని గురించి అడగనందునా, ఇక్కడ వ్యక్తిశబ్దం దివ్యమంగళవిగ్రహాన్నే అర్థంగా గలదని చెప్పటం కుదరదు. కనుక, ముమ్ముందు “**వక్తుం అర్హస్యశేషేణ**” (16) (నీ విభూతులనన్నింటినీ నువ్వే చెప్పవలెను) అని అర్జునుడు అడగబోవటంతో “ఇతరులు నీగురించి చెప్పటానికీ వారికి నీగురించి తెలియదు. వారు నిన్ను ప్రత్యక్షంగా చూచి తెలియచెప్పటం ఎలా సాధ్యం?” అనే అర్థమే ఇక్కడ కావలసినది గనుక, వ్యక్తి శబ్దానికి “వ్యంజనప్రకారం” (బహిర్గతం చేసే ప్రకారం) అని అర్థం చెప్పబడింది. “**అక్షరక్షరయో ర్వ్యక్తిం ఇచ్ఛామ్యరినిషూదన। ఉపలబ్ధుమ్**” (భార.మోక్ష.308.2) (శత్రువులను నశింపజేసేవాడా! అక్షరం, క్షరం అనేవాటిని ప్రకటించే పద్ధతిని తెలిసికొనగోరుతున్నాను) అని వ్యక్తిశబ్దం వ్యఞ్జన ప్రకారం అనే అర్థంలో ప్రయోగించబడిందిగదా!. (**తే వ్యక్తిం దేవాః న హి విదుః దానవాః న హి విదుః**) పరిమితమైన జ్ఞానంగల దేవతలు, జ్ఞానసంకోచమున్న అసురరాక్షసులని తేడా లేకుండా ఎవరూకూడా నిన్నుగురించి చెప్పటమే తెలియనివారు. అసురరాక్షసులకంటే దేవతలు జ్ఞానంలో గొప్పవారే అయినా, అనంతమైన మహత్త్వంగల నీ మహత్త్వాన్ని చెప్పసాధ్యంకాకపోవటంలో ఇద్దరూ ఒకలాంటివారే అనిభావం. “**హి**”శబ్దం పరిమితమైన జ్ఞానంగల వీరిచేత సర్వేశ్వరుడి మహత్త్వం చెప్పటం సాధ్యంకాదన్నది సకలప్రమాణప్రసిద్ధమని చూపబడుతున్నది. 14.

15. ప్రతిపదార్థం:***పురుషోత్తమ!*** = పురుషోత్తముడా! ***భూతభావన!*** = అన్నిభూతములను సృష్టించినవాడా! ***భూతేశ!*** = అన్ని భూతములను నియమించువాడా! ***దేవదేవ!*** = దేవతలకును దేవునివైనవాడా! ***జగత్పతే!*** = లోకస్వామీ! ***త్వం*** = నీవు ***స్వయమేవ ఆత్మనా*** = నీ జ్ఞానముచేతనే ***ఆత్మానం*** = నిన్ను ***వేత్థ*** = తెలిసికొనుచున్నావు.

వ్యా. వెనుకటి శ్లోకంలో దేవతలు మొదలైన వారెవరూ మనస్వామియైన సర్వేశ్వరుడి మహత్త్వాన్ని చెప్పటానికీ సాధ్యంకాదని చెప్పబడింది. ఈ శ్లోకంలో భగవానుడొక్కడికే తన మహత్త్వాన్ని చెప్పటానికి సాధ్యమౌతుందని చెప్తున్నాడు. (**పురుషోత్తమ!**) లోకంలోనున్న బద్ధముక్తనిత్యులనబడే మూడురకములైన పురుషుల కంటెను శ్రేష్ఠుడా! ఈ పురుషోత్తమశబ్దం భగవద్గీతలో 15వ అధ్యాయం 16,17,18వ శ్లోకాల్లో వివరించబడింది.

**భూతభావన- సర్వేషాం భూతానాముత్పాదయితః! భూతేశ- సర్వేషాం భూతానాం నియన్తః!, దేవదేవ- దైవతానామపి పరమదైవత!, యథా మనుష్యమృగపక్షిసరీసృపాదీన్ సౌన్దర్యసౌశీల్యాదికల్యాణగుణగణైః**

యోగ్యతామాహ- ***స్వయమేవే**తి శ్లోకేన। అత్ర *పురుషోత్తమేతి సంజ్ఞా; శేషం తు తత్సంజ్ఞాన్వయౌపయిక-గుణపరమితి విభజనాయ పూర్వమేవ **హే పురుషోత్తమే**త్యుక్తమ్। అత్ర *త్వమేవ త్వాం వేత్థ యోఽసి సోఽసి (కాఠ.1.3.1) ఇతి శ్రుతిస్మరణాద్యభిప్రాయేణ *ఆత్మానమిత్యస్య **త్వా**మితి ప్రతిపదమ్। *స్వయమేవేత్యనేన ఫలితోక్తిః **స్వేనైవ జ్ఞానేనే**తి। **ఆత్మనా**- అన్యైరననుగృహీత ఇత్యర్థః। యథాఽన్యేషాం *మత్తస్స్మృతిర్జ్ఞానమ్ (15.15) ఇతి; న తథాఽస్యేతి భావః। యద్వా *ఆత్మనేత్యస్య వ్యాఖ్యా **జ్ఞానేనే**తి; ఆత్మా జీవే ఇత్యారభ్య యత్నేఽర్కేఽగ్నౌ మతౌ వాయౌ ఇతి పాఠాత్। భావనశబ్దస్య చిన్తాద్యర్థపరత్వవ్యుదాసాయాహ-**ఉత్పాదయితిరి**తి। భూతేశజగత్పతిశబ్దయోః పౌనరుక్త్యశఙ్కావ్యుదాసాయ నియన్తృత్వస్వామిత్వకథనమ్। రక్షణే వ్యుత్పన్నస్యాపి పతిశబ్దస్య శేషిత్వే రూఢిః। *స కారణం కరణాధిపాధిపః(శ్వే.6.8), *తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దైవతానాం పరమం చ దైవతమ్। పతిం పతీనాం పరమం పరస్తాద్విదామ దేవం భువనేశమీడ్యమ్॥ (శ్వే.6.7) ఇతి శ్రుతిసిద్ధాశ్చత్వారోఽర్థాః భూతభావనేత్యాదిభిశ్చతుర్భిఃప్రతిపాద్యన్త ఇతి జ్ఞాపనాయ **దైవతానామపి పరమదైవతే**తి శ్రుతిగతైః పదైర్వ్యాఖ్యాతమ్। దేవశబ్దస్య జాతివిశేషవాచకత్వేన ప్రతిసంబంధిశబ్దత్వాభావాత్

"హరిర్యథైకః పురుషోత్తమః స్మృతః।" (రఘువం. 3. 49) (ఎట్లు హరి ఒక్కడే పురుషోత్తముడు అనబడుతున్నాడో) అని శివభక్తుడైన కాళిదాసుచేతనూ ఇది భగవన్నామంగా ఘోషించబడిందని గమనించదగును. (**ఆత్మనా ఆత్మానం త్వం స్వయమేవ వేత్థ**) వేరెవరి సహాయమేలేకనే నిన్ను నీజ్ఞానంతోనే నువ్వు తెలిసికొంటున్నావు. "త్వమేవ త్వాం వేత్థ యోఽసి యోఽసి" (కాఠకం. 1. 3. 1)[నీవుఅంతులేనివాడవైయున్నావు అనే మహత్త్వంతోనున్న నిన్ను నువ్వే తెలిసికొనుము] అని వేదం పఠిస్తున్నది ఇతడి విషయమేనని చూపబడుతున్నది. (**ఆత్మనా**) మరియొకరి సహాయం లేకుండా నిన్ను నువ్వే తెలిసికొనుము అని భావం. "మత్తః స్మృతిర్ జ్ఞానమ్" (15. 15) [నానుండే స్మరణము, జ్ఞానము మొదలైనవి కలుగుతున్నవి] అని ఇతరులకు నీనుండి జ్ఞానం కలుగుతున్నట్లే నీ జ్ఞానం ఇతరులనుండి కలిగినది కాదు అని భావం. (**ఆత్మానం**)నిన్ను. (**స్వయమేవ వేత్థ**) నీ జ్ఞానంచేతనే తెలిసికొంటున్నావు. ఇది "స్వయమేవ" అనేదానికి తాత్పర్యం. లేదా, "ఆత్మనా" అనే పదం "నీ జ్ఞానంచేతనే" అని చూపుతున్నట్లుగా కూడా చెప్పవచ్చును. "ఆత్మా జీవే ధృతౌ దేహే స్వభావే పరమాత్మని। యత్నేఽర్కేఽగ్నౌ మతౌ వాతే" (వైజయంతీ-ద్వ్యక్షరకాణ్డమ్1. 6] [ఆత్మ అనే పదం జీవుడిని, ధైర్యాన్నీ, దేహాన్నీ, స్వభావాన్నీ, పరమాత్మనీ, యత్నాన్నీ, సూర్యుడినీ, అగ్నినీ, బుద్ధిని, వాయువునీ చెప్పటానికి ఉపయోగపడుతుంది] అని నిఘంటువులో ఆత్మశబ్దానికి జ్ఞానం అనే అర్థంకూడా వాడుకలో ఉన్నది. ఇక ఉత్తరార్ధంచేత "**పురుషోత్తమ**" అనే తిరునామంతాలూకు అర్థాన్ని దృఢపరిచే మహత్త్వాలను చూపే పేరులతో అర్జునుడు కృష్ణుడిని సంబోధిస్తున్నాడు. (**భూతభావన**) "భూతాని భవన్తి అస్మాదితి భూతభావనః" [సమస్తభూతాలూ ఇతడినుండి పుడుతున్నవి గనుక ఇతడు భూతభావనుడు అనబడుతున్నాడు] అనే వ్యుత్పత్తినుండి అన్ని భూతాలను సృష్టించినవాడా! అని అర్థం వస్తున్నది. ప్రకరణానికి తగినది కాదుగనుక 'భావన'శబ్దానికి "**చింత**" మొదలైన అర్థాలు ఇక్కడ తీసుకొనదగినవి కావు. (**భూతేశ!**) అన్ని భూతములను నియమించువాడా! (**దేవదేవ!**) దేవతలందరికంటే గొప్ప దేవుడైనవాడా! "తం దైవతానాం పరమం చ దైవతమ్" (శ్వే. 6. 7) [దేవతలకంటే గొప్పవాడైన దేవుడిని] అని ఉపనిషత్తు పఠిస్తున్నది కదా! మనుష్యులు, జంతువులు, పక్షులు, సరీసృపాలు- పాము మొదలైన వాటన్నింటికంటెను సౌందర్యం మొదలైన దేహగుణాలకంటెను, సౌశీల్యం సౌలభ్యం మొదలైన ఆత్మగుణాలకంటెను శ్రేష్ఠంగా ప్రకాశించేవాడు ఇతడే అని అర్థం. దీనినే నమ్మాళ్వారు కూడా "మనిశర్క్కు తేవర్పోల తేవర్క్కుమ్ తేవావో- మనుష్యులు మొదలైనవారికి దేవతలు ఎలా గొప్పవారో, అదేవిధంగా దేవతలకికూడా ప్రాప్యంగా ఆశ్రయణీయుడైనవాడా" (తి.వా.మొ. 8. 1. 5) అని సాదించేరు. దేవతలకి, కీటకాలకి ఎంతతేడా ఉన్నదో అంతతేడా పరమాత్మకీ దేవతలకీ ఉన్నదని భావం. "కీటా స్సమస్తా స్సురాః దృష్టే యత్ర"(ముకుందమాల-19)[ఎవనిని చూచినప్పుడు దేవతలందరూ కీటకాలవంటివారో]

**దైవతాని అతీత్య వర్తన్తే, తథా తాని సర్వాణి దైవతాన్యపి తైస్తైర్గుణైరతీత్య వర్తమాన! జగత్పతే!- జగత్స్వామిన్! ॥15 ॥**

**వక్తుమర్హస్యశేషేణ దివ్యా హ్యాత్మవిభూతయః ।**
**యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి ॥ 16**

**భా॥ దివ్యాః త్వదసాధారణ్యో విభూతయో యాః, తాస్త్వమేవాశేషేణ వక్తుమర్హసి- త్వమేవ**

ద్వితీయో దేవశబ్ద ఉత్కర్షవిశేషవిషయతయా ఔపచారిక ఇతి ముఖ్యగౌణానుగతముపచారనిమిత్తం దర్శయతి- **యథే**తి। అన్యోన్యవైలక్షణ్యస్యాకించిత్కరత్వాయాత్యన్తవైలక్షణ్యజ్ఞాపనాయ చ మృగపక్షిసరీసృపగ్రహణమ్। యథా దేవాదీనాం కీటః, తథా పరమాత్మనో దేవా అపి। *కీటాస్సమస్తాస్సురా దృష్టే యత్ర(ముకున్దమాలా) ఇతి హ్యాహుః। **సౌన్దర్యసౌశీల్యే**తివిగ్రహగుణానామాత్మగుణానాం చోపలక్షణమ్॥ 15 ॥

16.తా.చం.॥ ఆత్మశబ్దోన్యవిభూతిత్వవ్యుదాసార్థ ఇత్యాహ-**త్వదసాధారణ్య** ఇతి। *విభూతయః ఇతి ప్రథమాన్తత్వేన *వక్తుమర్హసీత్యనేన అన్వయాయోగాత్ **విభూతయో యా** ఇతి యచ్ఛబ్దాధ్యాహారః। యద్వా దివ్యా హి, అతోऽవశ్యవక్తవ్యాః; అతస్తా వక్తుమర్హసీతి వాక్యవృత్తిజ్ఞాపనార్థాః। *అర్హసీతి యోగ్యత్వనిర్దేశేన తత్ప్రార్థనం వివక్షితమ్। ఈశ్వరేణాప్యశేషేణ వక్తుమ్, అర్జునేన చ శ్రోతుమశక్యత్వాద్వచనతః ప్రసాదతశ్చ ప్రకాశనమాత్రమిహ ప్రార్థ్యతే; *న హి తే భగవన్ వ్యక్తిం (14) ఇతి హి పూర్వముక్తమిత్యభిప్రాయేణాహ-**త్వమేవ వ్యఞ్జయేత్యర్థ** ఇతి। బహువచనాసఙ్కోచాత్ *అశేషేణేతి నిర్దేశాచ్చ ఆనన్త్యమిహ వివక్షితమ్, *నాస్త్యన్తో

అని చెప్పబడిందిగదా! (**జగత్పతే!**) లోకస్వామీ! '**భూతేశ**', '**జగత్పతే**' అనే పదాలకు పునరుక్తిదోషం లేకపోవటానికి అవి వరుసగా లోకాలను నియమించేవాడు, లోకాలకు స్వామి అని అర్థం చెప్పబడింది. '**పతి**'శబ్దం 'రక్షకుడు' అని చూపేదైనా, 'స్వామి' అనే అర్థంలో రూఢి(ప్రసిద్ధి)గలది. "**భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే**" అనే నాలుగు పదాలూ "**స కారణం కరణాధిపాధిపః**"(శ్వే. 6. 8) [ఆ జగత్కారణుడే ఇంద్రియాలకు అధిపతియైన జీవుడికి అధిపతి], "**తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దైవతానాం పరమం చ దైవతమ్। పతిం పతీనాం పరమం పరస్తాత్ విదాం దేవం భువనేశమీడ్యమ్॥**" (శ్వే. 6. 7)[ఈశ్వరులందరికీ మీదివాడైన మహేశ్వరుడును, దేవతలందరికీ మీదివాడైన దేవతయు, స్వాములందరికీ మీదివాడైన స్వామిన్నీ, తనకంటే మీదివాడెవడూ లేనివాడు, లోకనియంత, స్తుతించదగినవాడు, ప్రకృతిమండలానికి ఆవలివాడును అయిన దేవుడిని తెలిసికొనవలెను] అని శ్వేతాశ్వతరోపనిషత్తులో చూపబడిన నాలుగు గొప్పతనాలున్నూ కృష్ణుడికే చెందినవని తెలుపుతున్నవి. ఈ విధంగా ఈ రెండు శ్లోకాలతో ఎవరివలననూ కృష్ణుడి మహత్త్వం తెలిసికొనబడసాధ్యంకాదనిన్నీ, పురుషోత్తముడైన కృష్ణుడివలననే తన మహత్త్వం తెలిసికొనసాధ్యమనీ చూపబడింది. 15

16. ప్రతిపదార్థం:**యాభిః విభూతిభిః** = ఏ నియమనవిశేషములతోనున్న **ఇమాన్ లోకాన్** = ఈ లోకములను **త్వం** = నీవు **వ్యాప్య తిష్ఠసి** = వ్యాపించి తెలియబడుతున్నావో **దివ్యాః ఆత్మవిభూతయః (యాః)** = ఏ అద్భుతమైన నియమనవిశేషములు నీకే చెందినవో **(తాః)** = వాటిని **అశేషేణ వక్తుం అర్హసి హి** = దేనినికూడ వదలకుండ నీవే తెలియపరచవలెను.

వ్యా. నువ్వు లోకాలన్నింటినీ వ్యాపించి నిలవటానికి ఉపకరణాలైన అద్భుతమైన నీ నియమనవిశేషాలన్నింటినీ నాకు చెప్పుమా అని అంటున్నాడు. (**దివ్యాః యాః ఆత్మవిభూతయః**)అద్భుతమైనవీ నీకే చెందినవీ అయిన నియమనవిశేషాలేవేవి ఉన్నాయో. (**తాః అశేషేణ వక్తుం అర్హసి హి**) వాటినన్నింటిని దేనినీ వదలకుండా సర్వజ్ఞుడవైన నువ్వే చెప్పవలెను. '**ఆత్మవిభూతయః**' అన్నపదం ప్రథమావిభక్తిలో ఉన్నది గనుక, '**యాః**', '**తాః**' అనే పదాలను అధ్యాహరించికొని అర్థం చెప్పబడింది. లేదా, (**ఆత్మవిభూతయః దివ్యా హి**) నీ నియమనవిశేషాలు

**వ్యఞ్జయేత్యర్థః యాభిరనన్తాభిర్విభూతిభిః యైర్నియమనవిశేషైర్యుక్తః ఇమాన్ లోకాంస్త్వం నియన్తృత్వేన**

విస్తరస్య(19) ఇత్యాద్యుత్తరవశాచ్చేత్యభిప్రాయేణ **అనన్తాభి**రిత్యుక్తమ్। విపూర్వో భవతిః భావప్రత్యయాన్తో నియమనవాచీత్యుక్తమ్। న చాత్రార్థాన్తరం ఘటతే, నియన్తృవ్యసామానాధికరణ్యాద్యభావాదిత్యభిప్రాయేణ **యైర్నియమనవిశేషై**రిత్యుక్తమ్। ప్రభూతనియమనవిషయే కౌతుకాతిరేకద్యోతనాయ విశేషశబ్దః। తృతీయాయా ఇహ కరణాద్యర్థత్వాయోగాదిత్థంభూతలక్షణార్థత్వం వివక్షితమిత్యభిప్రాయేణ **యుక్త** ఇత్యుక్తమ్। అత్ర విభూతిశబ్దస్య నియన్తృవ్యపరత్వేఽశ్వత్థాదీనాం న లోకవ్యాప్తికారణత్వమ్; నచ తద్విశిష్టస్య, తైస్సహ వా తదితరవ్యాప్తిః; న చ వ్యాప్తౌ నియన్తవ్యానామిత్థంభూతలక్షణత్వమ్, నైరర్థక్యాత్; నియమనవిశేషాణాం తు శ్రుత్యనుసారాదాకాశాదివ్యాప్తివ్యవచ్ఛేదార్థత్వాచ్చ తదుపపత్తిరిత్యభిప్రాయేణాహ-**నియన్తృత్వేన వ్యాప్యే**తి। *అన్తఃప్రవిష్టశ్శాస్తా జననామ్ (య.ఆ.3.10), *అన్తరో యమయతి అన్తర్యామ్యమృతః (బృ.5.7) ఇత్యాది హి శ్రూయతే। *వ్యాప్య తిష్ఠసీత్యనేన *వ్యాప్య నారాయణః స్థితః(నా) ఇతి శ్రుతిః స్మారితా॥ 16 ॥

అద్భుతమైనవిగదా! కనుక అవి తప్పకుండా చెప్పదగినవి. అందుచేత నువ్వు వాటిని దేనినీ వదలకుండా చెప్పవలెను అని వాక్యభేదం చేసి అర్థం చెప్పవచ్చు. (**వక్తుం అర్హసి**) నువ్వే ప్రకటించవలెను. ఈశ్వరుడవై యున్నప్పటికిని పూర్తిగా నీచే ఉపదేశించబడటానికీ, నాచేత వినటానికీ సాధ్యంకాదుగనుక, మాటలతో నీ కటాక్షంచేతను నేను తెలిసికొనేటట్లు నీవు నాకు వాటిని చూపవలెను అని భావం. (**యాభిః విభూతిభిః**) ఏ అపరిచ్ఛిన్నములైన నియమనవిశేషాలతో నున్నవాడవై. '**విభూతయః**', '**విభూతిభిః**' అనే బహువచనంచేతనూ, '**అశేషేణ**' అనే పదంచేతనూ ఇతడి నియమనవిశేషాలు అపరిచ్ఛిన్నములు అని తెలుపబడుతున్నది. "**నాస్త్యన్తో విస్తరస్య మే**"(19) అని తరువాత తన విభూతులకు అంతు లేదని ఇతడే చెప్పబోతున్నాడుగదా! (**విభూతిభిః**) నియమనవిశేషములచేత. ఏడవ శ్లోకవ్యాఖ్యానంలో (18,19పుటల్లో) విభూతిశబ్దం నియమనాన్ని చూపుతుందని నిరూపించబడింది. ఆ శ్లోకాల్లోవలె విభూతులనిచెప్పే పదాలతో భగవానుడి తిరునామాలను ఒకే విభక్తిలో చెప్పబడనందువలన అక్కడివలెనే ఇక్కడ నియమించబడే వస్తువులను విభూతిశబ్దం చెప్పటానికి అవకాశం లేదు. నియమించబడే పదార్థాలు నాలావాటిని తెలిసికొనవలెను అనే ఆశ అర్జునుడికి బాగా ఎక్కువగా ఉన్నది గనుక, ఇక్కడ విభూతిశబ్దానికి నియమనవిశేషం (నియమనాధిక్యత) అని అర్థం గ్రహించబడింది. (**యాభిర్విభూతిభిః**) ఏ నియమనవిశేషాలతో నున్నావో. సర్వేశ్వరుడు ఏ ఉపకరణాలను ఆశించకుండా సమస్తాన్నీ వ్యాపించినవాడు గనుక, ఇక్కడ '**విభూతిభిః**'అని అన్నపుడు తృతీయావిభక్తికి కరణాది అర్థాలు కుదరవు. కనుక, "**ఇత్థం భూతలక్షణే తృతీయా**"(దీనితోచేరినది అనే అర్థంలో తృతీయావిభక్తి ప్రయోగించదగును) అనే వ్యాకరణ ప్రయోగాన్ని అనుసరించి "నియమనవిశేషాలతోనున్న వాడవు" అని అర్థం చెప్పబడుతున్నది. (**యాభిర్విభూతిభిః త్వం ఇమాన్ లోకాన్ వ్యాప్య తిష్ఠసి**) ఏ నియమనవిశేషాలతోనున్నవాడివై ఈ లోకాలనన్నింటినీ నువ్వు వ్యాపించి ప్రకాశిస్తున్నావో; ఇక్కడ విభూతిశబ్దానికి "నియమించబడే పదార్థాలు' అని అర్థం చెప్పజూస్తే, రావిచెట్టు మొదలైన ఆపదార్థాలు సర్వేశ్వరుడు వ్యాపించయుండటానికి ఉపకరించేవికావుగనుక కుదరదు. రావిచెట్టు మొదలైనవాటితో నున్న సర్వేశ్వరుడు పదార్థములను వ్యాపించుచున్నాడు అనీ చెప్పటానికి కుదరదు. రావిచెట్టు మొదలైన నియామ్య పదార్థాల విషయంలో "**ఇత్థం భూతలక్షణే తృతీయా**" అనే వ్యాకరణప్రయోగమూ కుదరదు. అలా అర్థం చెప్పటంలో ప్రయోజనమూ లేదు. "నియమనవిశేషములతోనున్న సర్వేశ్వరుడు సమస్తాన్నీ వ్యాపిస్తున్నాడు" అని చెప్పటంలో "ఆకాశం మొదలైనవాటివలె కేవలం వ్యాపించటంకాదిది. నియమించటానికి చేసిన వ్యాపించటమే ఇది" అనే విశేషార్థం సిద్ధించటమనే మహత్ప్రయోజనం గల వ్యాప్తి. "**అన్తః ప్రవిష్టః శాస్తా జనానామ్**" (యజు.ఆరణ్య.3.10) (పరమపురుషుడు సమస్తమును లోపలప్రవేశించి నియమిస్తున్నాడు), "**అన్తరో యమయతి అన్తర్యామ్యమృతః**" (బృ.5.7) అని ఈ అర్థం వేదాల్లోకూడా చెప్పబడిందిగదా! (**వ్యాప్య తిష్ఠసి**) వ్యాపించియున్నావు. దీనివలన "**యచ్చ కిఞ్చిత్ జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేపి వా। అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః**" (ఈ

**వ్యాప్య తిష్ఠసి॥ 16 ॥**

**కథం విద్యామహం యోగీ త్వాం సదా పరిచిన్తయన్ ।**
**కేషు కేషు చ భావేషు చిన్త్యోఽసి భగవన్మయా ॥** **17**

**భా॥ అహం యోగీ భక్తియోగనిష్ఠస్సన్ భక్త్యా త్వాం సదా పరిచిన్తయన్- చిన్తయితుం ప్రవృత్తః చిన్తనీయం త్వాం పరిపూర్ణైశ్వర్యాది కల్యాణగుణగణం కథం విద్యామ్? పూర్వోక్తబుద్ధిజ్ఞానాది-**

17.తా.చం.॥ యోగిశబ్దః ప్రకరణవిశేషాత్ త్వాం సదా పరిచిన్తయన్నిత్యాదేస్సామర్థ్యాచ్చ యోగివిశేషవిషయ ఇత్యాహ **భక్తియోగస్సన్ని**తి । సన్నిత్యనేన నిష్పన్నయోగిపరత్వమపి వ్యావర్తితమ్। అత్ర *యోగిన్నితి పరేషాం పాఠోఽనార్షః। *సదేతి విశేషణసామర్థ్యాత్ **భక్త్యే**తి సిద్ధమ్। వేదనాత్పూర్వం చిన్తనాశక్తేః, *కథం విద్యామిత్యస్య చిన్తనహేతుత్వాత్ *లక్షణహేత్వోః క్రియాయాః (అష్టా.3.2.126)ఇతి శతురనుశాసనాచ్చ **చిన్తయితుం** ప్రవృత్త ఇత్యుక్తమ్। *త్వామితి ధర్మివిశేషస్య ప్రతిపన్నత్వాత్ప్రకారవిశేషేషు బుభుత్సేతి జ్ఞాపనాయోక్తమ్- **పరిపూర్ణే**త్యాది। ప్రశ్నో హ్యజ్ఞాతవిశేషజ్ఞాపనార్థ ఇత్యభిసన్ధాయోక్తం-**పూర్వోక్తే**త్యాది ।

లోకంలో కనబడేవీ, వినబడేవీయైన సమస్తపదార్థాల్లోనూ నారాయణుడు లోపలా, బయటా **వ్యాపించి ఉన్నాడు**) అని ఉపనిషత్తులో పఠించబడినవాడు ఈ కృష్ణపరమాత్మే అని అర్జునుడు చూపుతున్నాడు. 16.

17. ప్రతిపదార్థం:*భగవన్* = కల్యాణగుణములకు ఏకైకతానమైన మా స్వామీ! *యోగీ అహం* = భక్తియోగనిష్ఠుడనైన నేను *త్వాం* = నిన్ను *సదా* = ఎల్లప్పుడును, *పరిచిన్తయన్* = చింతించతలచుకొనిన వాడనై *(త్వాం* = నిన్ను*)కథం విద్యాం* = ఎట్లు తెలిసికొందును? *కేషు కేషు చ భావేషు* = (ఇదివరకు చెప్పని) ఏయే అర్థములలో *మయా* = నాచే *చిన్త్యః అసి* = (వాటిని నియమించేవానిగా) తలుచుకొనదగినవాడవగుచున్నావు?

వ్యా:- భక్తియోగనిష్ఠుడనైన నేను నిన్ను ఎల్లప్పుడును తలంచుకొనుచున్నవాడను, ఏయే పదార్థములలో అంతర్యామిగానున్నవాడవని నిన్ను తలంచుకొనవలెనని అడుగుతున్నాడు. (**అహం యోగీ**) నేను భక్తియోగాన్ని అనుష్ఠిస్తూన్నవాడిని. ఈ ప్రకరణం భక్తియోగాన్ని గురించినదిగనుకను, “**త్వాం సదా పరిచిన్తయన్**” అని సర్వేశ్వరుడిని ఎల్లప్పుడూ తలుచుకొంటూండటమనే భక్తియే ఇక చెప్పబడుతున్నది గనుకను, ఇక్కడ ‘యోగి’శబ్దం భక్తియోగనిష్ఠుడిని చెప్పుతున్నది. సర్వేశ్వరుడిని చింతించు(తలచుకొను)చున్నవాడిగా అర్జునుడు ఇక తనను చెప్పటంచేతను, భక్తియోగం పూర్తిగా పొందినవాడు కాడని తెలుస్తున్నది. అందుకనే “**యోగీ**” అన్న పదానికి **భక్తియోగనిష్ఠస్సన్** (భక్తియోగాన్ని అనుష్ఠిస్తూన్నవాడుగా) అని భాష్యంలో ప్రయోగించేరు. ఇక్కడ **యోగిన్**(యోగియైన కృష్ణా!)అని కొందరు పాఠాన్ని గ్రహించటం గీతాప్రతులలో లేనిది, (అనార్షమ్) అని తాత్పర్యచంద్రికలో ఉన్నది. (**త్వాం సదా పరిచిన్తయన్**) భక్తితో నిన్ను ఎల్లప్పుడును చింతించుట ప్రారంభించినవాడనై. ఎల్లప్పుడూ చింతించుచు ఉండవలెనని చెప్పటంచేత భక్తితో చింతించుచున్నాడని తెలుస్తున్నది. తెలిసికొనటానికి పూర్వం చింతించటం (తలుచుకొనటం) కుదరదు గనుక “**కథం విద్యాం**” (ఎలా తెలిసికొనగలను?) అని చెప్పబడిన తెలివి చింతనకి కారణమౌతున్నది. అందుచేతనే “**లక్షణహేత్వోః క్రియాయాః**” (అష్టా. 3. 2. 126) అనే పాణినిసూత్రంప్రకారం హేత్వర్థంలో ‘**శతృ**’ప్రత్యయం వచ్చిందిగనుక “**పరిచిన్తయన్**” అన్నపదానికి “చింతించనారంభించినవాడై” అని అర్థం చెప్పబడుతున్నది. (**త్వాం కథం విద్యామ్**) పరిపూర్ణమైన ఐశ్వర్యము మొదలైన కల్యాణగుణగణములుగల నిన్ను ఎట్లు తెలిసికొనుదును? నిన్ను ఎలా తెలిసికొంటే నిన్ను సర్వదా చింతించటమనే భక్తియోగాన్ని పక్వం చేసికొని, ఆ యోగంలో పండిపోయినవాడుగా కావటం ఎలా సాధ్యం అని భావం. “**త్వాం కథం విద్యామ్**” (నిన్ను ఎట్లు తెలిసికొనుదును?) అనే పదసముచ్చయంలో ‘**త్వాం**’ అనబడే కృష్ణుడు తెలిసినవాడుకావటంవలన, ఇక్కడ ప్రశ్న అతడి కల్యాణగుణాలను గురించినదేకావాలి. అందుచేతనే “**పరిపూర్ణైశ్వర్యాది కల్యాణగుణగణం**

భావవ్యతిరిక్తేష్వనుక్తేషు కేషు కేషు చ భావేషు మయా నియన్తృత్వేన చిన్త్యోఽసి ॥ 17 ॥

**విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన ।**
**భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్ ॥ 18**

భా॥ *అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే (10.8) ఇతి సంక్షేపేణోక్తం తవ స్రష్టృత్వాదియోగం, విభూతిం-నియమనం చ, భూయో విస్తరేణ కథయ। త్వయోచ్యమానం

*భావేష్వితి సప్తమ్యభిప్రేతోక్తిః ప్రకృతానుకర్షణం వా-**నియన్తృత్వేనే**తి ॥ 17 ॥

18.తా.చం.॥ ప్రతికూలజనానాం నరకాదిగమయితృత్వాత్ అనుకూలజనైః స్వాభిలషితం యాచ్యమానత్వాద్వా జనార్దనః। విస్తరబుభుత్సాహేతుజ్ఞాపనార్థం యోగశబ్దవివక్షితవ్యక్త్యర్థం చ భూయశ్శబ్దఫలిత-మాహ-**అహం సర్వస్యే**తి। అమృతశబ్దోత్రాతృప్తిసమభివ్యాహారాన్మాహాత్మ్యే భోగ్యత్వపరః। భోగ్యతమత్వాయోక్తం-**త్వయోచ్యమాన**మితి। త్వన్ముఖచన్ద్రనిస్సృతమితి భావః। హిశబ్దాభిప్రేతం వివృణోతి-**మమే**తి ॥ 18 ॥

కథం విద్యామ్" (పరిపూర్ణమైన ఐశ్వర్యాదికల్యాణగుణగణాలుగల నిన్ను ఎట్లు తెలిసికొనేది?) అని భాష్యంలో ప్రయోగించబడింది. (కేషు కేషు చ భావేషు మయా చిన్త్యోసి) ఏయే పదార్థాలలో వాటిని నియమించేవాడుగా నీవు నాచేత తలంచబడేవాడివి అగుదువు? "బుద్ధిర్జ్ఞానమసంమోహః... భవన్తి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః"(10.4,5) అని ఈ అధ్యాయంలోనే ఇదివరకే చెప్పబడినపదార్థాలు తప్ప ఇంకా ఏయే పదార్థాలలో వాటిని నియమించేవాడివిగా నువ్వు స్మరించుకొనదగినవాడివౌతున్నావు? అని అర్థం. ప్రశ్న ఏమిటంటే – తెలియనివిషయాన్ని గురించే కావాలి. "భావేషు చిన్త్యః" "భవన్తి భావాః" అని రెండుచోట్లాకూడా 'భావ'శబ్దం వాడబడినందువలన రెండూ ఒకపదార్థాన్నిగురించి చెప్తున్నాయని తెలుస్తున్నది. "భావేషు" అన్న సప్తమీవిభక్తి వలనను, ప్రకరణంనుండిన్నీ "నియమించేవాడుగా చింతించుకొనదగినవాడవు" అనే అర్థం తేలుతున్నది. (భగవన్) హేయత్వములేవీ లేనివాడు, జ్ఞానాది సమస్తకల్యాణగుణాలనూగల నువ్వే జ్ఞానమేమాత్రమూ లేని నాకు దీనిని ఉపదేశించవలెను అని భావం. 17

18.ప్రతిపదార్థం: **జనార్దన** = ఓ జనార్దనా! **ఆత్మనః** = నీయొక్క **యోగం** = కల్యాణగుణముల చేర్తిని, **విభూతిం చ** = నియమనమును **భూయః** = మరియొకసారి **విస్తరేణ కథయ** = విస్తారముగా (విరివిగా) చెప్పుము. **అమృతం శృణ్వతః** = నీ మహత్త్వమనే అమృతమును వింటున్న **మే** = నాకు **తృప్తిః** = వినినది చాలును అను తోచుట **నాస్తి హి** = లేదుగదా!

వ్యా. ఇదివరకే సంగ్రహంగా చెప్పిన కల్యాణగుణయోగాన్నీ, నియమనాన్నీ తనకు విస్తారంగా చెప్పవలెనని కోరుతున్నాడు అర్జునుడు. (**జనార్దన!**) అనుకూలులయిన జనములచేత తమతమ కోరికలను తీర్చవలెనని యాచింపబడేవాడా! అని అర్థం. ఇక్కడ తన కోరికకూడా నెరవేర్చవలెననే ఉద్దేశ్యంతో అర్జునుడు ఈ మాటలని చెప్తున్నాడని భావన. ప్రతికూలజనాలు నరకాదులను అనుభవించేటట్లు చేసేవాడా! అనే అర్థంకూడా దీనికి ఉన్నది. నాకున్న ఆటంకాలను తొలగించవలెను అని భావం. (**ఆత్మనః యోగం విస్తరేణ భూయః కథయ**) నీ కల్యాణగుణయోగాన్ని విస్తారంగా మరొకసారి చెప్పుము. "**అహం సర్వస్య ప్రభవో మత్త స్సర్వం ప్రవర్తతే**" (10.8) (నేనే సమస్తపదార్థాలకీ ఉత్పత్తికారణమైనవాడను. నావలననే సమస్తము ప్రవర్తిస్తున్నది) అని సంగ్రహంగా చెప్పబడిన తన స్రష్టృత్వం, ఈశ్వరత్వం, సౌశీల్యం వాత్సల్యం సౌందర్యం మొదలైన కల్యాణగుణాల చేర్తి అనే యోగాన్ని మరొకసారి విరివిగా చెప్పవయ్యా అని భావం. (**ఆత్మనః విభూతిం చ భూయః విస్తరేణ కథయ**)నీ నియమనమనే విభూతినికూడా (ఐశ్వర్యాన్నికూడా) ఇదివరకే చెప్పబడినదానికంటే వివరంగా మరొకసారి చెప్పుమా! శ్లోకంలోని తరువాతి భాగంతో విస్తారంగా వినటానికి కారణాన్ని చెప్తున్నాడర్జునుడు. (**అమృతం**

**త్వన్మాహాత్మ్యామృతం శృణ్వతో మే తృప్తిర్నాస్తి హి; మమాతృప్తిస్త్వయైవ విదితేత్యభిప్రాయః॥ 18 ॥**

**శ్రీభగవానువాచ-**

**హన్త తే కథయిష్యామి విభూతీరాత్మనశ్శుభాః**
**ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యన్తో విస్తరస్య మే ॥ 19**

**భా॥ హే కురుశ్రేష్ఠ! మదీయాః కల్యాణీర్విభూతీః ప్రాధాన్యనస్తే కథయిష్యామి । ప్రాధాన్యశబ్దేన**

19.తా.చం.॥ ఏవమత్ప్రాప్య పృచ్ఛన్తమర్జునం ప్రతి అతిప్రసన్నో భగవాంస్తస్యాభిజనాదివర్ణనముఖేన యోగ్యతాం దర్శయన్ విభూతేర్విస్తరేణ ప్రత్యేకం వక్తుం శ్రోతుం చ అశక్యత్వాత్కేనచిదుపాధివిశేషేణ సంగృహీతా విభూతీర్వక్ష్యామీత్యాహ- **హన్తే**తి। తే -అనసూయుత్వప్రీయమాణత్వాతృప్తత్వాదిగుణపూర్ణాయేతి భావః। గుణత్వాదిప్రతియోగికశేషిత్వాదిప్రాధాన్యవివక్షాయాం వక్ష్యమాణసమస్తోదాహరణవ్యాప్త్యభావాద్గుణానాం చ ప్రాధాన్యేన వ్యపదేక్ష్యమాణత్వాత్సంగ్రాహకమర్థవిశేమాహ-**ప్రాధాన్యశబ్దేనే**తి। తస్యైవ వివక్షితత్వం వక్ష్యమాణేన

---

శృణ్వతః మే) నీవు ప్రసాదించే వాగమృతంలోని మాధుర్యంతోనున్న నీ మహత్త్వాన్ని వినే నాకు. (అమృతం) అమృతకిరణుడైన చంద్రునినుండి ప్రసరించే అమృతంకంటే నీ ముఖచంద్రుడినుండి వచ్చే మాటలనే అమృతం చాల విశేషమైనది గదా అని భావం. (తృప్తిర్నాస్తి హి) ఈ అమృతాన్ని చెవులతో త్రాగటంతో నాకు తృప్తిలేదుగదా! అని భావం. 'శెవికళాలార నిన్ కీర్తిక్కని ఎన్నుమ్ కవికళే, కాలప్పణ్ణేన్ ఉఱైప్పత్తుగ్రు, పువియిన్మేల్ పొన్నెడు ఙ్జక్కరత్తు ఉన్నైయే, అవివిన్ఱి ఆతరిక్కుమ్ ఎనతావియే – ఆలస్యాన్ని సహించని నా ప్రాణం నీ పండినకీర్తిఫలములని చెప్పదగిన కవిత్వములే కాలానుగుణంగా గానమనే తేనెలో బాగా కలిసి చెవులతో నిండుగా ఆరగించటానికి ఈ భూమిమీద చూడచక్కని నిండైన చక్రాయుధపాణివైన నిన్నే ఎడతెగకుండా ఆదరిస్తుంది" (తి.వా.మొ. 3. 8. 6) అనే ఆళ్వారుల ప్రబంధం ఇక్కడ అనుసంధించదగినది. 'హి' శబ్దం "నీయొక్క మహత్త్వమనే అమృతాన్ని ఎంత త్రాగినా నాకు తృప్తికలగటం లేదని నీకే తెలుసునుగదా!" అనే భావాన్ని చూపుతున్నది. ఈ విధంగా 12నుంచి 18వరకూ ఈ ఏడుశ్లోకాలలో మొదటి నాలుగుశ్లోకాలతో కృష్ణుడు ఇదివరకే సంగ్రహంగాచెప్పిన అర్థాల్లో తనకున్న నమ్మికనీ, అసూయలేకపోవటాన్నీ చూపి, తరువాతి మూడు శ్లోకాలతో ఆ అర్థాలను విరివిగా చెప్పేటట్లు అర్జునుడు కోరటమూ చెప్పబడ్డది. 18.

19. ప్రతిపదార్థం: **కురుశ్రేష్ఠ** = కురుకులములో శ్రేష్ఠుడా! **ఆత్మనః** = నా యొక్క **శుభాః** = మంగళకరమైన **విభూతీః** = ఐశ్వర్యములను **ప్రాధాన్యతః** = ప్రధానముగా శ్రేష్ఠతను(మహత్త్వమును)గలవాటిని **తే** = నీకు **కథయిష్యామి హన్త** = చెప్పున్నాను వినవయ్యా **మే** = నాయొక్క ఐశ్వర్యముల **విస్తరస్య** = విరివికి **అన్తః నాస్తి** = అంతం లేదు

వ్యా. ఈ విధంగా తన మహత్త్వములనెడి అత్యప్యామృతమును త్రాగవలెననే ఆశని తెలిపిన అర్జునుడిని చాలా సంతోషించిన కృష్ణుడు అతడి కులమహత్త్వాన్ని చెప్పి పిలవటంద్వారా అతడి అర్హతని చూపించి, తన విభూతులను ఒక్కొక్కదానినీ విస్తారంగా వర్ణించటం, వినటం సాధ్యంకాదుగనుక, ముఖ్యమైనవాటిని సంగ్రహంగా రకరకాలుగా విడదీసి చెప్పుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాడు. (**కురుశ్రేష్ఠ**) కురుకులంలో శ్రేష్ఠుడా! ఇతడి వంశాభిజాత్యం ఈ విషయాన్ని అడగటానికి అర్హతని చూపుతున్నదని భావం. (**తే**) నీకు. మంచివంశంలో జన్మించటంతో ఆగకుండా, నా మహత్త్వంలో అసూయలేకపోవటం, అందులో అభినివేశంకలిగియుండటం, దానిని ఎంత అనుభవించినా తృప్తిలేకపోవటం మొదలైన గుణాలచేతనూ, పూర్ణుడుగానున్న నీకు అని భావం. (**ఆత్మనః శుభాః విభూతీః ప్రాధాన్యతః కథయిష్యామి**) నా మంగళకరమైన విభూతుల్లో ప్రాధాన్యంచేత ముఖ్యత్వం పొందిన కొన్నింటిని చెప్తున్నాను. ప్రాధాన్యశబ్దానికి గొప్పతనంపొందటం మొదలైన అర్థాలు మున్ముందు ఎత్తుకొనబోయే

**ఉత్కర్షో వివక్షితః; *పురోధసాం చ ముఖ్యం మాం(14) ఇతి హి వక్ష్యతే। జగత్యుత్కృష్టాః కాశ్చన విభూతీర్వక్ష్యామి, విస్తరేణ వక్తుం శ్రోతుం చ న శక్యతే, తాసామానన్త్యాత్ । విభూతిత్వం నామ నియామ్యత్వం, సర్వేషాం భూతానాం బుద్ధ్యాదయః పృథగ్విధా భావా మత్త ఏవ భవన్తీత్యుక్త్వా *ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః (7) ఇతి ప్రతిపాదనాత్ । తథా తత్ర యోగశబ్దనిర్దిష్టం**

---

సంవాదయతి-**పురోధసా**మితి। పిణ్డితార్థమాహ-**జగతీ**తి। విస్తరేణ కథయేతి పృచ్ఛన్తం ప్రతి ప్రాధాన్యతః కథయిష్యామీతి కథముచ్యత ఇతి శఙ్కాయాం *నాస్త్యన్తో విస్తరస్య మే ఇత్యుచ్యతే। విభూతీనామితి శేషః। విభూతేర్విస్తరో మయా(40) ఇతి హి వక్ష్యతే। నాస్తిశబ్దాభిప్రేతమశక్యత్వం దర్శయతి-**విస్తరేణ వక్తు**మితి। నేదం వక్తృశ్రోత్రోరసామర్థ్యనిబన్ధనమిత్యాహ-**తాసామానన్త్యా**దితి। తదేతదుక్తం-*నాస్త్యన్త ఇతి। వక్ష్యమాణేషు పదార్థేషు విభూతిశబ్దప్రయోగనిమిత్తమాహ-**విభూతిత్వం నామే**తి। నియన్తృవ్యవస్థ్యన్తరవిషయో విభూతిశబ్దో విభవనకర్మపరః। అన్యత్ర చ *బ్రహ్మా దక్షాదయః కాలః(వి.1.22.31), *విష్ణుర్మన్వాదయః కాలః(32), *రుద్రః కాలాన్తకాద్యాశ్చ(33) ఇత్యాదిషు *జనార్దనవిభూతయః ఇతి నియన్తవ్యేషు విభూతిశబ్దో దృష్ట ఇతి భావః। కుత ఇత్యత్రాహ-**సర్వేషా**మితి। ప్రస్తుతం తాదధీన్యం హ్యేతచ్ఛబ్దేన పరామృశ్యత ఇతి భావః। సమనన్తరశ్లోకేనాపి తస్య శ్లోకస్య తదర్థపరత్వం దర్శయతి-**తథే**తి। నన్వస్య శ్లోకస్య వ్యాఖ్యానే పూర్వం *సౌశీల్యవాత్సల్యసౌన్దర్యాదికల్యాణగుణయోగమిత్యుక్తమ్; ఇహతు యోగశబ్దనిర్దిష్టం స్రష్టృత్వాదికముచ్యతే; తత్కథం ఘటతే? ఇత్థమ్, ఉభయత్రోభయమప్యాదిశబ్దేన సంగృహీతమిత్యేకార్థత్వాత్। అత ఏవ హి *ఏతాం

---

అన్నివిషయాలకీ తగినవిగనుక గొప్పతనంవలన కలిగిన ముఖ్యత్వాన్నే ఇక్కడ ప్రాధాన్యశబ్దం చెప్తున్నట్లుగా గ్రహించదగును. "**పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్।**"(10. 24) (పార్థా! పురోహితులలో గొప్పతనం పొందినవారైన బృహస్పతిగా నన్ను తెలిసికొనుము.) అని గొప్పతనంచేత ముఖ్యత్వం పొందినవారినే ఇక్కడ విభూతులుగా చూపేడుగదా! "ఈ లోకులలో గొప్పదనాన్ని పొందిన కొన్ని విభూతులను(ఐశ్వర్యాలను) చెప్పుతున్నాను. వాటిని వేరువేరుగా విస్తారంగా చెప్పటానికి, వినటానికీ సాధ్యంకాదు" అని మొత్తంమీద తాత్పర్యం. "విస్తారంగా చెప్పవయ్యా" అని అడిగిన అర్జునుడిని గురించి "ముఖ్యమైనవాటిని చెప్తున్నాను" అని చెప్పవచ్చుగదా! అనే శంకకి పరిహారాన్ని చివరి పాదం చెప్తున్నది. (**నాస్త్యన్తో విస్తరస్య మే**) నా విభూతుల విస్తారానికి అంతులేదు గదా! కనుక ముఖ్యమైనవాటినే చెప్పటం వీలౌతుంది అని భావం. "**నాన్తోస్తి.... విభూతేర్విస్తరో మయా**" (10. 40) అని ఈ అధ్యాయం చివరిభాగంలోనున్న శ్లోకంలోకూడా దీన్నే చెప్తున్నాడుగదా! ఈ శ్లోకంలో ఉన్న విభూతిశబ్దం సర్వేశ్వరుడిచేత నియమించబడే పదార్థాలని చెప్తున్నది. తరువాతి శ్లోకాలలో ఎత్తుకొనబడే పదార్థాలు, నియమించబడే వస్తువులుగా ఉన్నవి. విష్ణుపురాణంలోకూడా, "**బ్రహ్మా దక్షాదయః కాలః**" (వి.పు. 1. 22. 31) "**విష్ణుర్మన్వాదయః కాలః**"(వి.పు. 1. 22. 32), "**రుద్రః కాలాన్తకాద్యాశ్చ**"(వి.పు. 1. 22. 33) అని ఆరంభించే మూడు శ్లోకాల్లో క్రమంగా సృష్టిస్థితిసంహారాలకు ఉపకరణంగా సర్వేశ్వరుడిచేత నియమించబడే పదార్థాలను చెప్పి "**జనార్దన విభూతయః**" (వి.పు. 1. 22. 33) అని వీటన్నింటినీ చెప్పే విభూతిశబ్దం వాడబడుతున్నది. గీతలో ఈ అధ్యాయంలోకూడా 4,5,6 శ్లోకాల్లో బుద్ధి, జ్ఞానం మొదలైన పలురకాల పదార్థాలు అన్నీ తననుండే వస్తున్నాయని చెప్పి, తరువాతి శ్లోకంలో "**ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః**" (10. 7) అని భగవానుడిచేత నియమించబడే వెనుకచెప్పిన పదార్థాలను '**ఏతత్**'శబ్దంతో ఎత్తుకొని వాటివిషయంలో '**విభూతి**'శబ్దం ప్రయోగించబడ్డది. అక్కడ – అన్నింటినీ సృష్టించేవాడుగానుండటం, సౌశీల్యం, వాత్సల్యం మొదలైన దివ్యాత్మ-గుణాలనీ, సౌందర్యం మొదలైన దివ్యమంగళవిగ్రహగుణాలనీ 'యోగ'శబ్దానికి అర్థంగానూ, సర్వేశ్వరుడిచేత నియమించబడే ఐశ్వర్యాలను విభూతిశబ్దానికి అర్థంగానూ వ్యాఖ్యానం చెయ్యబడిందిగదా! తరువాతనున్న "**అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే। ఇతి మత్వా భజన్తే మాం బుధాః భావసమన్వితాః॥**" (8) అనే

**తత్ప్రవర్త్యత్వమితి హ్యుక్తమ్। (పునశ్చ) *అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే। ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః ॥(8) ఇతి ॥ 19 ॥**

**భా॥ తత్ర సర్వభూతానాం ప్రవర్తనరూపం నియమనమాత్మతయావస్థాయ ఇతీమమర్థం, యోగశబ్దనిర్దిష్టం సర్వస్య స్రష్టృత్వం పాలయితృత్వం సంహర్తృత్వం చేతి సుస్పష్టమాహ-**

***అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః।***
***అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ ॥ 20***

విభూతిం యోగం చ(7) ఇత్యత్ర *మమ హేయప్రత్యనీకకల్యాణగుణగణరూపం యోగం చేతి ప్రయోజకేన సంగృహీతమ్। *ఏతాం విభూతిమిత్యాదేః పూర్వం నియమనపరత్వేన వ్యాఖ్యానేఽపి అత్ర తదుపాదానం సమృద్ధ్యాద్యర్థాన్తరవ్యుదాసేన సోపసర్గధాత్వర్థవ్యఞ్జనార్థమ్। *విస్తరేణాత్మనో యోగం విభూతిం చేత్యత్ర తు *యాభిర్విభూతిభిరితి తత్పూర్వప్రశ్నవాక్యస్థవిభూతిశబ్దైకార్థ్యస్వారస్యాన్నియమనార్థతోక్తా। అతః ప్రశ్నోత్తర-పరయోరీషద్వైరూప్యం సహ్యమ్॥ 19 ॥

20. తా.చం.॥ *విస్తరేణాత్మనో యోగం విభూతిం చేతి పృష్టమర్థద్వయం విస్తరేణ వక్తుం తస్యోత్తరద్వయం *అహమాత్మేతి శ్లోకేన సంగృహ్యోచ్యత ఇత్యభిప్రాయేణాహ- **తత్రేతి**। ఏతేన ప్రాగుక్తేషు వక్ష్యమాణేషు చ సామానాధికరణ్యనిర్దేశేషు యథాసంభవం నిమిత్తద్వయముక్తం భవతి। **ఆత్మతయాఽవస్థిత** ఇతి ఫలితాన్వయప్రదర్శనమ్। అనేకార్థోఽప్యాత్మశబ్దశ్శరీరప్రతిసంబన్ధిని ప్రసిద్ధిప్రాచుర్యాత్ప్రతిసంబన్ధిరూపం

శ్లోకంలోనూ ఈ అర్థం దృఢపరచబడింది. ఇక్కడున్న శ్లోకాలు కొన్నింట్లో యోగశబ్దానికి స్రష్టృత్వం మొదలైనవాటినీ, మరికొన్నింట్లో సౌశీల్యం, వాత్సల్యం, సౌందర్యం మొదలైన కల్యాణగుణాలనీ, అర్థంగా తీసుకొన్నప్పటికీ, హేయములేవీ కలవని సమస్తకల్యాణగుణాలే అన్ని శ్లోకాల్లోనూ యోగశబ్దానికి అర్థంగా ఉండగలదు. "**ఏతాం విభూతిం**"(7) మొదలైనస్థలాల్లో విభూతిశబ్దానికి నియమనాన్ని అర్థంగా తీసుకొనగా, ఇక్కడ నియమించబడే వస్తువులను అర్థంగా చెప్పటం కుదరదు గనుక, ఆ శ్లోకంలోనూ, దాని ముందు వెనకటి(7,18) శ్లోకాల్లోనూ విభూతిశబ్దానికి నియమనవిశేషాలు అనే అర్థం తీసుకొనబడింది. ఇక వచ్చే శ్లోకాల్లో నియమించబడే పదార్థాలనే విభూతులుగా చెప్పటంవలన, ఈ శ్లోకంలో వాటినే విభూతిశబ్దానికిఅర్థంగా తీసుకొనబడుతోంది. ప్రశ్న(18) సమాధానం(19) శ్లోకాల్లో విభూతిశబ్దానికి ఈ విధంగా కొంచెం అర్థభేదం ఉన్నప్పటికీ, "**వి** అనే ఉపసర్గతోనున్న "**భూ**" ధాతువునుండి వచ్చినది విభూతిశబ్దం; సమృద్ధి మొదలైన వేరు అర్థాలు దీనికి లేవు" అని చూపటంలోనే దృష్టిగనుకప్రశ్న సమాధానాలలో విభూతిశబ్దానికి కొంచెం అర్థభేదం ఉండటాన్ని సహించదగును. నియమించబడే పదార్థాలను చెప్పటం నియమనవిశేషాలని చెప్పటమే అవుతుందిగదా! 19

20. ప్రతిపదార్థం:***గుడాకేశ!*** = నిద్రను జయించిన అర్జునా! ***అహం*** = నేను ***సర్వభూతాశయస్థితః*** = అన్ని జీవరాసుల హృదయములలోనూ ఉండే ***ఆత్మా*** = అంతర్యామిగా నున్నాను. ***అహం*** = నేను ***భూతానాం*** = అన్ని జీవరాసులకును ***ఆదిః చ*** = మొదట నడచు సృష్టికి కారణముగను, ***మధ్యం చ*** = మధ్యలో నడచు రక్షణమునకును కారణముగను, ***అన్తః ఏవ చ*** = చివరగా నడిచేసంహారానికి కారణంగాకూడా ఉన్నవాడను.

వ్యా. "**విస్తరేణ ఆత్మనో యోగం విభూతిం చ భూయః కథయ**"(10.18) (నీ కల్యాణగుణయోగాన్నీ నియమనాన్నీ మరియొకసారి విస్తారంగా చెప్పవలెను) అని విస్తారంగా చెప్పమని అడుగబడిన రెండు ప్రశ్నలకీ ఈ శ్లోకపు రెండు పాదాలతో సమాధానాన్ని సంగ్రహంగా చెప్పినవాడై, "అన్ని జీవరాసులనీ నడిపిస్తూండటమనే నియమనం(విభూతి), తాను ఆత్మగా (అంతర్యామిగా) ఉండి చేసేదే" అనే విషయాన్ని "యోగశబ్దంచేత చెప్పబడేది -సమస్తమును సృష్టించటం, రక్షించటం, సంహరించటం మొదలైన మహత్త్వములే" అనే విషయాన్ని చాలా

**భా॥ సర్వేషాం భూతానాం మమశరీరభూతానాం ఆశయే–హృదయే అహమాత్మతయాఽవస్థితః। ఆత్మా హి నామ శరీరస్య సర్వాత్మనా ఆధారః, నియన్తా, శేషీ చ। తథా వక్ష్యతే–*సర్వస్య చాహం హృదిసన్నివిష్టో మత్తస్స్మృతిర్జ్ఞానమపోహనం చ(15.15), *ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున**

శరీరమపేక్షతే; తతశ్చ వృత్త్యన్తర్గతోఽపి భూతశబ్దో బుద్ధ్యా నిష్కృష్యాన్వేతవ్య ఇత్యభిప్రాయేణ **సర్వేషాం భూతానాం మమ శరీరభూతానా**మిత్యుక్తమ్। ఈశ్వరస్య జీవశరీరాణి భూతాని, జీవాంశ్చ ప్రతి, కథమాత్మత్వ-మిత్యత్రాత్మలక్షణం దర్శయతి-**ఆత్మా హీ**తి। త్రయమప్యేకం లక్షణమిత్యేకే । తత్రశ్రుత్యాద్యనుసారేణ జన్మాదిత్రయస్య బ్రహ్మలక్షణత్వ ఇవ శఙ్కితమాత్రవ్యవచ్ఛేదార్థతయా త్రయాణాం సాఫల్యం భావ్యమ్। లక్షణత్రయమితి చాన్యే। తత్ర త్వేవం వివేకః- *యస్య చేతనస్య యద్ద్రవ్యం సర్వాత్మనా స్వార్థే నియన్తుం ధారయితుం చ శక్యమిత్యాది శరీరలక్షణవ్యాప్యమపి భావ్యమ్। శరీరలక్షణాన్తరాణి చ తత్రతత్ర విస్తరేణ ప్రతిక్షిప్తాని। చైతన్యవిశిష్టం ప్రత్యపృథక్సిద్ధవిశేషణభూతద్రవ్యం శరీరమితి భాష్యాభిప్రేతోఽస్మాకం నిష్కర్షః। అత్ర సర్వభూతశబ్దేన శరీరమాత్రనిర్దేశశఙ్కావ్యుదాసాయ ఆశయశబ్దస్య చ హృదయవిషయత్వవ్యఞ్జనాయాధారత్వ-నియన్తృత్వాదేరాత్మలక్షణత్వసిద్ధ్యర్థం చాహ-**తథే**తి। *సర్వస్య చాహమ్(15.15) ఇత్యస్యానన్తరం ద్వావిమౌ పురుషౌ(16) ఇత్యుపక్రమ్య *క్షరస్సర్వాణి భూతాని ఇతి వచనాత్సర్వభూతశబ్దోఽచిద్విశిష్టక్షేత్రజ్ఞపర ఇతి

స్పష్టంగా చెప్తున్నాడు. దీనివలన, దీనికి ముందరి శ్లోకాల్లోనూ, తరువాతి శ్లోకాల్లోనూ ఇతర పదార్థాలని తనతో ఒకే విభక్తిలో చెప్పటానికి కారణం (1) అవి తనకు శరీరంగానూ, తాను వాటికి ఆత్మగానూ ఉండటం, (2) అవి తనకు కార్యంగానూ, తాను వాటికి కారణంగానూ ఉండటమనే రెండే అని చెప్పబడినట్టయిందన్నమాట. (**అహం సర్వభూతాశయస్థితః ఆత్మా**) నేనే నా శరీరమైన అన్ని జీవరాసుల హృదయాల్లో ఆత్మగాఉండేవాడను. ఆత్మశబ్దానికి ఎన్నో అర్థాలున్నా, శరీరాన్ని నియమించే జ్ఞానంగల చేతనుడి విషయంలోనే దానికి ప్రసిద్ధి ఎక్కువ గనుకనూ, పూర్వాపరప్రకరణాలలో సమస్తాన్నీ సర్వేశ్వరుడికి శరీరంగానూ, సమస్తానికీ ఆయన అంతర్యామిగానూ చెప్పటంవలనను, ఆ అర్థమే ఇక్కడ తగినది. “జీవుడి శరీరాలు అతడికే శరీరాలుగా ప్రసిద్ధి పొందినవి. జీవుడుకూడా తన శరీరానికి ఆత్మగా ప్రసిద్ధిపొందినవాడేతప్ప మరొకరికి శరీరంగా ప్రసిద్ధిపొందినవాడు కాదు. అలా ఉన్నప్పుడు జీవశరీరాలను, జీవుడినీ పరమాత్మకు శరీరాలుగా చెప్పటం ఎలా కుదురుతుంది? అంటే, దీనికి సమాధానం ఈ క్రిందనిచ్చినట్లు- శాస్త్రాల్లోనూ, లోకంలోనూ శరీరాలుగానూ వాటికి ఆత్మలుగానూ కనబడే అన్ని స్థానాలనూ పరిశీలించినప్పుడు “శరీరానికి అన్నివిధాలుగానూ ఆధారంగానూ, దానిని నియమించేవాడుగను, దానివలన ప్రయోజనంపొందేశేషిగానూ ఉన్నవాడు ఎవడో, అతడు ఆత్మ” అన్నదే ఆత్మలక్షణంగా గ్రహించదగినది. శరీరానికి అన్ని విధాలుగానూ ఆధారమైయున్నవాడు, దానిని నియమించేవాడూ, దానికి శేషిగానున్నవాడూ అనే మూడింటినీ వేరువేరు ఆత్మలక్షణాలుగా చెప్పవచ్చు. “శరీరానికి ఆధారమైయున్నవాడు ఇతడిచేతనూ నియమించబడేవారూ, శేషీ వేరువేరైనవారా?” మొదలైన సంశయాలు రాకుండా ఉండేందుకు మూడింటినీ కలిపి ఒకే లక్షణంగాకూడా చెప్పటమున్నది. “**యస్య చేతనస్య యద్ద్రవ్యం సర్వాత్మనా స్వార్థే నియన్తుం, ధారయితుం, చ శక్యం తచ్ఛేషతైక-స్వరూపఞ్చ, తత్తస్య శరీరమ్**”(శ్రీభాష్యం2. 1. 4) (ఏ చేతనుడి ప్రయోజనానికి అతడిచేత నియమింపబడటానికీ, ధరింపబడటానికీ, తగినదిగా ఉన్నదో, అతడికి శేషంగా ఉండటమే స్వభావంగా గలదిగానూ ఉన్నదో ఆద్రవ్యం ఆ చేతనుడికి శరీరమగును) అని శ్రీభాష్యంలో చూపబడిన శరీరలక్షణం ఇక్కడ అనుసంధింపదగినది. శరీరానికి ఇతరమతస్థులు చెప్పే మిగతా లక్షణాలు శ్రీభాష్యాదులలో విస్తారంగా ఖండించబడ్డాయి. “జ్ఞానమున్నవాడికి అతడిని వదలియుండలేని విశేషణమైయున్న ద్రవ్యం శరీరమగును” అన్నది వెనుక చెప్పిన శ్రీభాష్యంలో చెప్పబడిన శరీరలక్షణపు స్పష్టమైన అర్థం. ఇక్కడున్న “**సర్వభూత**”శబ్దం శరీరమాత్రమేకాకుండా శరీరంతోనున్న జీవరాసులనికూడా చెప్తుందనిన్నీ, ఇక్కడున్న ‘**ఆశయ**’ శబ్దం ‘**హృదయం**’ అనే అర్థంగలది అనిన్నీ, ఆధారంగానూ,

**తిష్ఠతి। భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా॥ (18.61) ఇతి। శ్రూయతే చ *యస్సర్వేషు భూతేషు తిష్ఠన్సర్వేభ్యో భూతేభ్యోఽన్తరో యం సర్వాణి భతాని న విదుః యస్య సర్వాణి**

---

నిశ్చీయతే; తద్వదత్రాపి । తథాऽస్మిన్నేవ ప్రకరణే *ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః। *యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః॥(17) ఇత్యుక్తమ్। అత్ర బిభర్తీశ్వర ఇత్యాభ్యాం ఆధారత్వనియన్తృత్వే స్పష్టే; ఈశ్వరశబ్దరూఢ్యా చ స్వామిత్వసిద్ధిః; న ఖలు గరుడాదిషు భుజఙ్గాదీన్నియచ్ఛత్సు తదీశ్వరశబ్దః। ఈశ్వరశబ్దస్యాహంశబ్దస్య చాత్రైకవిషయత్వం శ్లోకద్వయోపాదానేన దర్శితమ్। అత్ర హి సర్వభూతశబ్దో జీవపర ఏవ *యన్త్రారూఢాని మాయయా(18.61) ఇత్యభిధానాత్। భ్రామయన్నిత్యనేన నియన్తృత్వాదిసిద్ధిః హృద్దేశస్థిత్యా చ మయి సర్వమిదం ప్రోతమ్(7.7) ఇత్యాద్యుక్తధారకత్వాది సూచితమ్। ఏవం చిదచిదాత్మక-సమస్తవస్తుశరీరత్వం సర్వభూతశబ్దాన్వయేనైవ వదన్తీం శ్రుతిం దర్శయతి-**యస్సర్వేషు భూతేష్వి**తి। చిదంశం

---

నియమించేవాడుగను, శేషిగానూ ఉన్నవాడే ఆత్మ అన్నదిన్నీ గీతలోనే ఎన్నో శ్లోకాలవలన నిర్ణయించదగినది. అవేవంటే- (1) "సర్వస్య చాహం హృదిసన్నివిష్టః మత్తస్స్మృతిర్జ్ఞానమపోహనం చ" (15.15) (నేనే అన్ని జీవరాసుల హృదయంలోనూ (వారిని నియమించుతూ) ఉండేవాడిని. నానుండే వారి స్మృతి, వస్తునిశ్చయమనే జ్ఞానం, అవి లేకపోవటమనే మరుపు అనేవి కలుగుతున్నాయి) అనే శ్లోకంలో అన్ని జీవరాసుల హృదయాల్లోనూ తాను వాటిని నియమిస్తూ కృష్ణపరమాత్మ ఉంటాడని చెప్పబడుతున్నది. కనుక ఇక్కడున్న "ఆశయ"శబ్దానికి **హృదయం** అని అర్థంచెప్పటమే తగినదని కనబడుతున్నది. దీని తరువాతిశ్లోకంలో "క్షరస్సర్వాణి భూతాని"(15.16) అని అచేతనశరీరంతోనున్న జీవులని సర్వభూతశబ్దంతో ఎత్తుకొనటంచేత ఇక్కడున్న సర్వభూతశబ్దానికి అర్థం అదే అని తెలుస్తున్నది. ఆ తరువాతనున్న "ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః। యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః"(15.17) (వెనుక క్షరాక్షరపురుషులైన బద్ధముక్తజీవులకంటే, శ్రుతుల్లో పరమాత్మ అని చెప్పబడే ఉత్తమపురుషుడు భిన్నమైనవాడు. అతడు అచేతనం, దాంతో కలిసియున్న బద్ధజీవుడు, దానినుండి తొలగిపోయిన ముక్తజీవుడు అనే మూడింటిలో ఆత్మగా ప్రవేశించి వాటిని ధరిస్తున్నాడు. అతడు నాశంలేనివాడుగనూ, వాటిని నియమించేవాడుగను ఉన్నాడు. కనుక అతడు వెనుకచెప్పిన మూడింటికంటెను వేరైనవాడే) అనే శ్లోకంలో 'బిభర్తి' అనటంచేత "అన్ని భూతాలకూ ఆధారమైయున్నవాడు" అనిన్నీ 'ఈశ్వరః" అనటంచేత నియమించే వాడుగను, స్వామిగను (శేషిగా) ఉన్నవాడు అనే ఆత్మలక్షణం చెప్పబడినట్లయ్యెను. నియమనాన్నిమాత్రం చేసేవాడిని ఈశ్వరుడు అనటం తగినది కాదు. పాము మొదలైనవాటిని నియమించే గరుడుడు మొదలైనవారినందరినీ వాటికి ఈశ్వరులు అని చెప్పటం లేదుగదా! కనుక, స్వామిగానుంటూ, నియమించేవాడే ఈశ్వరుడు అన్నది స్పష్టం. (2) "ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి। భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా" (18.61) (అర్జునా! అన్ని భూతాలకీ ఈశ్వరుడైన వాసుదేవుడు తనచే నిర్మించబడిన శరీరమనే యంత్రంలో ఎక్కియున్న అందరు జీవులనీ సత్వరజస్తమోగుణములు నిండుగానున్న ప్రకృతిఅనే తన మాయచేతనే ఆ గుణాలకు అనుగుణంగా నడిపిస్తూ ఆ భూతముల హృదయాల్లో ఉంటున్నాడు) అనే శ్లోకంలో, వెనుకటి శ్లోకంలో 'అహం' అని ఆరంభించి తనకు చెప్పిన మహత్త్వాన్ని, ఇక్కడ "ఈశ్వరుడు" అని ఆరంభించి చెప్పటంచేత తానే ఈశ్వరుడు అని చూపేడు. ఈ శ్లోకంలోకూడా 'సర్వభూత', 'హృద్దేశే' అనే పదాలచేత 'సర్వభూతాశయ'శబ్దాన్ని వివరిస్తున్నాడు. 'యంత్రంలో ఎక్కి కూర్చున్న సర్వభూతాలనీ మాయచేత నడిపిస్తూ' అని చెప్పటంచేత 'సర్వభూత'శబ్దం బద్ధజీవులని చెప్తున్నదని చూపేడు. 'భ్రామయన్' అన్న పదంచేత తాను సమస్తమును నియమించేవాడు అని ఆత్మలక్షణాన్ని తెలిపేడు. హృదయంలోనుండేవాడుగా చెప్పటంవలన (7.7) మొదలైన చాలాస్థలాల్లో చూపబడిన ధారకత్వం, శేషిత్వం అనే ఆత్మలక్షణాలుకూడా తెలుపబడ్డాయి. ఈ విధంగా ఈ విషయం గీతలో మాత్రమే చెప్పబడలేదు. శ్రుతిలో కూడా చాలా వాక్యాల్లో చెప్పబడింది. అటువంటివాక్యాలు కొన్ని ఇక్కడ ఇయ్యబడుతున్నవి.- (1) "యస్సర్వేషు భూతేషు తిష్ఠన్ సర్వేభ్యో భూతేభ్యోఽన్తరః, యం సర్వాణి భూతాని న విదుః, యస్య సర్వాణి

**భూతాని శరీరం యస్సర్వాణి భూతాన్యన్తరో యమయత్యేష త ఆత్మాऽన్తర్యామ్యమృతః(బృ.5.7.15) ఇతి, *య ఆత్మని తిష్ఠన్నాత్మనోऽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాऽన్తర్యామ్యమృతః (శత.14.5.30) ఇతి చ। ఏవ సర్వభూతానామాత్మతయా ऽవస్థితోऽహం తేషామాదిర్మధ్యం చాన్తశ్చ; తేషాముత్పత్తిస్థితిప్రలయహేతురిత్యర్థః ॥ 20 ॥**

ప్రతి శరీరిత్వం ప్రపఞ్చయద్వాక్యముపాదత్తే-**య ఆత్మనీ**తి। ఆత్మత్వేనావస్థానస్యోపాదానత్వనిమిత్తత్వోపాదానత్వ నిమిత్తత్వోపయోగాత్పూర్వార్ధేన సఙ్గమయన్నుత్తరార్ధం వ్యాఖ్యాతి-**ఏవమి**తి। ఏవమాత్మతయా ऽవస్థితోऽహమిత్యనేన నిర్వికారస్య స్వస్యైవోపాదానత్వస్థాపనమ్। దేశతః కాలతో వా ఆదిమధ్యాన్తత్వమాత్రమనుచితమితి తదుపచరితమాహ-**తేషాముత్పత్తీ**తి॥ 20 ॥

**భూతాని శరీరం, యస్సర్వాణి భూతాన్యన్తరో యమయత్యేష త ఆత్మాऽన్తర్యామ్యమృతః**" (బృ.5.7.15) (ఎవడు సమస్తభూతాల బయటను, లోపలను ఉన్నాడో, ఎవనిని అన్ని భూతాలూ తెలిసికొనటంలేదో, ఎవనికి అన్ని భూతాలూ శరీరమో, ఎవడు అన్ని భూతాల లోపలనూ ప్రవేశించి నియమిస్తున్నాడో ఆత్మగానూ, నాశంలేని వాడుగానూ ఉండే అతడే నీకు అంతర్యామి) అనే వేదవాక్యం సర్వభూతశబ్దంచేత చేతనాచేతనములన్నింటినీ ఎత్తికొని వాటిని ఇతడికి శరీరంగానూ, ఇతడిని వాటికి ఆత్మగానూ ఘోషించింది. (2) **య ఆత్మని తిష్ఠన్, ఆత్మనోన్తరః యమాత్మా న వేద, యస్యాత్మా శరీరం, య ఆత్మానమన్తరో యమయతి, స త ఆత్మాన్తర్యామ్యమృతః**" (శతపథ.14.5.30) (ఎవడు ఆత్మకు బయటను లోపలను ఉన్నాడో, ఎవనిని ఆత్మ తెలిసికొనుట లేదో, ఎవనికి ఆత్మ శరీరమో, ఎవడు ఆత్మను లోపలకు ప్రవేశించి నియమిస్తున్నాడో, ఆత్మగానూ నాశంలేనివాడుగను ఉన్న అతడే నీకు అంతర్యామి) అనే వేదవాక్యం చేతనుడు సర్వేశ్వరుడికి శరీరంగానూ, అతడిని ఇతడికి ఆత్మగానూ ఘోషించింది. కనుక జీవుడు, జీవుడి శరీరాలూ పరమాత్మకి శరీరమగుచున్నవి అన్నది తగియున్నదే. ఇట్లు శ్లోకపూర్వార్ధంలో తనను ఇతరపదార్థములతో ఒకే విభక్తిలోచెప్పటానికి కారణం అవి తనకు శరీరంగానూ, తాను వాటికి ఆత్మగానూ ఉండటమే అని చూపబడింది. తన నియమనమనే విభూతి(ఐశ్వర్యం) సమస్తానికీ ఆత్మగా ఉంటూ చెయ్యబడుతున్న దని చూపబడింది. ఇక ఉత్తరార్ధంలో సమస్తాన్నీ సృష్టించి, రక్షించి, సంహరించటం మొదలైన కల్యాణగుణాలే యోగశబ్దంచేత చెప్పబడేవనిన్నీ, తరువాతి శ్లోకాల్లో తనను ఇతరపదార్థాలతో ఒకే విభక్తిలో చెప్పటానికి అవి కార్యవస్తువులుగానూ, తాను వాటికి కారణంగానూ ఉండటం, మరియొక హేతువనీ, చూపుతున్నాడు. (**అహం భూతానాం ఆదిశ్చ మధ్యం చ అన్త ఏవ చ**) వెనుక చెప్పినట్లుగనే సమస్తచేతనా-చేతనములకు ఆత్మగానున్న నేను, వాటికి ఆదిలో నడచే సృష్టికి కారణముగను, మధ్యన నడచు రక్షణమునకు కారణముగను, చివరలో నడచు సంహారమునకు కారణముగను ఉన్నాను. సమస్తానికీ ఆత్మగా ఉండటంవలన నేనే నిమిత్తకారణంగానూ, ఉపాదానకారణంగానూ ఉండటం తగియున్నది. సృష్టికి పూర్వం నా సూక్ష్మశరీరమై యుండే ఈలోకం, సృష్టికి తరువాత స్థూలశరీరంగా పరిణమించింది గనుక నా స్వరూపం వికారములు లేనిదిగా ఉన్నప్పటికీ, శరీరంతోనున్న నేను, లోకాలనికి ఉపాదానకారణంగా ఉండటంలో తప్పేమీ లేదని భావం. "దేశంవలనగాని కాలంవలనగాని ఆది,మధ్య,అంతంగానున్నవాడను నేనే" అని అర్థంచెప్పటం తగదు గనుక "ఆదిలోనూ, మధ్యనా, అంతంలోనూ నడిచే సృష్టించటం, రక్షించటం, సంహరించటం అనే క్రియలుకూడా నేనే' అనే తగియున్న అర్థం ఇక్కడ తీసుకొనబడింది. (**గుడాకేశ**) "గుడాకా" అనేది నిద్రని చెప్తున్నది. "గుడాకేశుడు" అనే పేరు 'నిద్రను జయించినవాడు' అని అర్థం గలది. ఇది అర్జునుడి పేర్లలో ఒకటి. నువ్వు యుద్ధంచేసే సమయాల్లో నిద్రను జయించినట్లుగా నేను లోకానికి సర్వదా సృష్టిస్థితిసంహారాలను చేస్తూండటంవలన అన్ని కాలాల్లోనూ జీవరాసుల హృదయాల్లో మేలుకొనియుండి "**య ఏష సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః**"(కఠ.2.5.8) (అన్ని జీవరాసులును నిద్రించియుండగా ఏపరమపురుషుడు మేలుకొనియుండి కావలసిన వాటిని ఆ జీవరాసులకి కటాక్షిస్తున్నాడో)అని చెప్పబడినట్లు కార్యమును నడిపిస్తున్నాను అని భావం. 20.

**భా॥ ఏవం భగవతస్స్వవిభూతిభూతేషు సర్వేష్వాత్మతయాఽవస్థానం తత్తచ్ఛబ్దసామానాధికరణ్య-నిర్దేశహేతుం ప్రతిపాద్య విభూతివిశేషాన్ సామానాధికరణ్యేన వ్యపదిశతి। భగవత్యాత్మతయావస్థితే హి సర్వే శబ్దాః తస్మిన్నేవ పర్యవస్యన్తి; యథా దేవో మనుష్యః పక్షీ వృక్షః ఇత్యాదయః శబ్దాః శరీరాణి**

21.తా.చం.॥ *ఆదిత్యానామహం విష్ణురిత్యుపక్రమ్య *యచ్చాపి సర్వభూతానాం బీజం తదహ-మర్జున(39) ఇత్యంతం సామానాధికరణ్యప్రఘట్టకమ్ *అహమాత్మా(20) ఇతి శ్లోకేన సఙ్గమయన్నవతారయతి- **ఏవం భగవత** ఇతి। ఏతేన *అహమాత్మేత్యాదికాస్సమస్తాశ్శతస్రో విభూతయః ఇతి మతాన్తరం నిరస్తమ్। **విభూతివిశేషాని**తి। ప్రాధాన్యత ఇతి హ్యుపక్రాన్తమ్। నను శరీరవాచినశ్శరీరాదిశబ్దా నాత్మని పర్యవస్యన్తి; తద్వదత్రాపీతి లక్షణాస్వీకార ఏవ న్యాయ్యః; న శక్తి కల్పనా, లాఘవాచ్చేత్యత్రాహ- **భగవతీ**తి। హి శబ్దో హేత్వర్థః। అపృథక్సిద్ధవిశేషణవాచనశ్శబ్దాస్తత్ద్వారా ధర్మిణ్యపి ముఖ్యవృత్త్యా ఇతి ప్రయోజకరూపేణ గుణాదిష్వపి సిద్ధత్వాన్న శక్తికల్పనాగౌరవమితి భావః। తదేతదుక్తం **పర్యవస్యన్తీ**తి। శరీరవాచిశబ్దానాం స్వరసతస్తత్తదాత్మని

21.వ్యా. ఈ శ్లోకం మొదలు 39వ శ్లోకపూర్వార్ధంవరకూ ఎన్నోరకాల పదార్థాలను, తనను, ఒకే విభక్త్యంతాలతో కృష్ణుడు చెప్తున్నాడు. జ్ఞానాది గుణపూర్ణుడైన తాను తన ఐశ్వర్యాలనన్నింటిలోనూ ఆత్మగా నిలవటమే, ఈవిధంగా అన్ని పదార్థాలతో తనను ఒకటిగా చెప్పటానికి ముఖ్యమైన కారణమని వెనుకటి శ్లోకంలో చూపేడు. కొందరు– వెనుకటి శ్లోకంలోనే కృష్ణుడు ఇతరపదార్థాలతో తనను ఏకవిభక్తితో చెప్పటం ఆరంభించేడనీ, సమస్తభూతాల హృదయాల్లో ఉండే జీవాత్మ, ఆది, మధ్యం, అంతం అనే నాలుగు పదార్థాలతో తనను ఒకే విభక్తిలో చెప్పేడని చెప్తారు. ఏకవిభక్తికంగా చెప్పటానికి కారణాన్ని చెప్పవలసినది ఆవశ్యకంగనుకనూ, యోగం,విభూతి అనే రెండింటిని గురించీ అర్జునుడు ప్రశ్నించినందున, ముందరి శ్లోకంలో రెండు పాదాలచేత ఆ రెండింటినీ సంగ్రహంగా చెప్తున్నాడని గ్రహించటమే ఉచితంగనుకనూ, వారు చెప్పేది కుదరదు. కనుక "**ప్రాధాన్యతః**" అని 19వ శ్లోకంలో చెప్పినరీతిలో, తనచే నియమించబడే ఐశ్వర్యాలైన విభూతులను ఈ శ్లోకంనుండి ఒకే విభక్తిలో చెప్తున్నాడని గ్రహించటమే కుదురుతుంది. ఇక్కడ "శరీరాన్ని చెప్పే **శరీరం** మొదలైన శబ్దాలు ఆత్మను చెప్పటం లేదని చూస్తున్నాం. అదేవిధంగా ఇక్కడ శరీరాలని ఆత్మఅనే తనతో ఒకే విభక్తిలో చెప్తున్నప్పుడు, శరీరాన్ని చెప్పే శబ్దాలు ఆత్మయైన సర్వేశ్వరుడిని ప్రత్యక్షంగా చెప్పలేవుగనుక, లక్షణచేత అతడిని చెప్తున్నవని తీసుకోవాలేతప్ప శరీరాన్నిచెప్పే శబ్దాలకు ఆత్మనుకూడా చెప్పేశక్తి ఉన్నదని కల్పించకూడదు" అనే ఆక్షేపం రావచ్చు. దానికి సమాధానం– లోకంలో దేవ, మనుష్య, పక్షి, చెట్టు, మొదలైన శబ్దాలు ఆయా శరీరాలని ముఖ్యంగా చెప్పేవి అని అందరికీ తెలిసినదే. అయినా, "దేవుడు ఇస్తున్నాడు", "మనుష్యుడు తెలుసుకొంటున్నాడు" "పక్షి చూస్తున్నది", "చెట్టు చిగురిస్తున్నది" మొదలైన ప్రయోగాలనుండి 'దేవాదిశబ్దాలు ఆయా శరీరాలతోబాటుగా వాటితోనున్న జ్ఞానమున్న ఆత్మలనుకూడా చెప్తున్నది అని తెలుస్తున్నది. ఆయా శరీరాల్లో ఆత్మ ఉంటేనే దేవుడు కటాక్షించటమో, మనుష్యుడు తెలిసికొనటమో, పక్షి ఎగరటంగాని, చెట్టు చిగర్చటంగాని సాధ్యమౌతుంది. అదేవిధంగా సర్వేశ్వరుడు అన్ని చేతనాచేతనవస్తువులకూ ఆత్మగా ఉంటున్నాడు అన్నది ప్రమాణాలవలన సిద్ధిస్తున్నపుడు, అతడిని వదలియుండలేని విశేషణంగా ఉండే సమస్తవస్తువులనూ చెప్పే శబ్దాలును విశేష్యమైన అతడిని ప్రత్యక్షంగా చెప్పుతాయని అంగీకరించితీరాలి. "ఈ కుండ నలుపు" మొదలైన ప్రయోగాలలో కుండని వదలియుండలేని గుణాన్ని చెప్పే శబ్దాలు గుణినికూడా చెప్పటం కనబడుతుంది. ఘటాన్ని వదలియుండలేని ఘటత్వం మొదలైన జాతిని చెప్పే శబ్దాలు ఆ వస్తువులని చెప్పటం చూస్తున్నాం. కనుక, విడిగా ఉండటానికి సాధ్యంకాని జాతి, గుణం మొదలైనవి ద్రవ్యాన్నీ చెప్తున్నట్లే సర్వేశ్వరుడికి శరీరమై, అతడిని వదలియుండలేని సమస్తపదార్థాలనూ చెప్పే శబ్దాలుకూడా అతడినీ నేరుగా చెప్పటంలో లోటు లేదుగనుక శక్తిని కల్పించవలసిన "గౌరవం" అనే లోటు లేదు. శరీరాది మరికొన్ని శబ్దాలు గుణం మొదలైన మరికొన్ని శబ్దాలవలెనే వాటివాటిని

**ప్రతిపాదయన్తః తత్తదాత్మని పర్యవస్యన్తి। భగవతస్తత్తదాత్మతయాఽవస్థానమేవ తత్తచ్ఛబ్దసామానాధికరణ్య- నిబన్ధనమితి విభూత్యుపసంహారే వక్ష్యతి *న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరం(39)**

పర్యవసానమపృథక్సిద్ధ్యుపాధికం దర్శయతి-**యథే**తి। శరీరాదిశబ్దాస్తు గుణ ఇత్యాదిశబ్దవన్నిష్కర్షకశబ్దత్వాన్న ధర్మిణి పర్యవస్యన్తి। ఏతదభిప్రాయేణోక్తం-**దేవో మనుష్యః పక్షీ వృక్ష ఇత్యాదయశ్శబ్దా** ఇతి। అధ్యాసాదిహేతుక- సామానాధికరణ్యశఙ్కామపనయతి-**భగవతస్తత్తదాత్మతయే**తి । నహ్యుపక్రమోపసంహారవిరుద్ధోఽర్థో మధ్యే స్వీకార్యః; న చ బ్రహ్మణస్సర్వహేయమయత్వం భ్రమాద్వా తత్త్వతో వాఽఙ్గీకర్తుం యుక్తమితి భావః। **అవినాభావ వచనా**దితి-ఆత్మనా వినా హి శరీరభూతం న భవతీతి భావః। అగ్నినా వినాధూమో నాస్తి; గుణినా వినా గుణో నాస్తీత్యుక్తే అగ్న్యాదిరేవ పరమార్థః, ధూమాదిస్తు మిథ్యాభూత ఇతి వా, అగ్న్యాద్యాత్మక ఇతి వా ప్రత్యయో హి న భవతి; తద్వదత్రాపీతి। నను యజ్ఞదత్తం వినాఽన్యే గృహే న సన్తి, రజ్జుంవినా సర్పాదికం నాస్తీత్యుక్తే యథైకస్యైవ సత్త్వం తదతిరిక్తానాం చాసత్త్వం ప్రతీయతే, తద్వదత్రాపి కిం న స్యాదిత్యత్రాహ- **అవినాభావశ్చే**తి। అసంజాతవిరోధికాలసముదితోపక్రమవిరుద్ధతయా ఉపసంహారస్య నోదయ ఇత్యుపక్రమాధి- కరణసిద్ధమితి

మాత్రమే చెప్పుతాయనే నిష్కర్షకశబ్దాలు గనుక, అవి ధర్మిని చెప్పలేకపోయినా, దేవ, మనుష్య, పక్షి, వృక్షం మొదలైన మిగతా (అనిష్కర్షక) శబ్దాలు విశేషణాన్ని మాత్రమే కాకుండా విశేష్యాన్నికూడా నేరుగా చెప్పును అని గమనించదగును. ఈ ప్రకరణారంభమైన వెనుకటి శ్లోకంలో తనను ఇతరపదార్థాలతో ఒకే విభక్తితో చెప్పటానికి కారణం శరీరాత్మభావమే అని చెప్తున్నట్లే, ఈ ప్రకరణాంతంలోకూడా "న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్" (10.39) (చరములు, అచరములు అయిన అన్నిపదార్థాలలోనూ నన్ను విడచియుండే పదార్థం ఏదీ లేదు) అని అన్ని పదార్థాలూ తనని ఎల్లప్పటికీ వదలియుండలేనివేగనుక అవి వాటితోబాటు ఒకే విభక్తిలో చెప్పబడుతున్నవి అని చూపుతున్నాడు కృష్ణపరమాత్మ. కనుక, ఏకవిభక్తిలో చెప్పబడి కృష్ణుడితో వాటికి స్వరూపైక్యం చెప్పటం "సమస్తపదార్థాలూ మిథ్య, బ్రహ్మమొక్కటే సత్యం" అనిచెప్పటంవంటి పక్షాలు ఈప్రకరణానికి కుదరనివి గనుక ఆదరింపదగినవికావు అని తెలుస్తున్నది. స్వరూపైక్యాన్ని ఒప్పుకుంటే, ఇతరపదార్థాల్లోనున్న హేయత- లన్నింటినీ పరమాత్మకికూడా ఉన్నవని ఒప్పుకొనవలసివస్తుంది గనుక యాదవప్రకాశమతమూ భాస్కరమతమూ నిరసించబడినవి. "నన్నువదలి యుండే పదార్థమేదీ లేదు" అని ఇక్కడ కృష్ణపరమాత్మ చెప్పటం "ఆత్మ అనే తనను వదలి శరీరమనే ఇతర పదార్థాలు ఉండలేవు." అని అర్థం వస్తుందే తప్ప శంకరులు చెప్పినట్లు "తానుతప్ప ఇతరపదార్థాలన్నీ మిథ్యే" అని అర్థం రాదు. "నిప్పును వదలి పొగ ఉండదు" అని అంటే పొగా నిప్పూ ఒకటే" అనిగాని "నిప్పుఒక్కటే సత్యం, పొగ మిథ్య" అనిగాని అర్థం కాదుగదా. దీనిమీద అద్వైతులు మరొక ఆక్షేపం చేస్తారు– "యజ్ఞదత్తుడుతప్ప మిగతావారు ఇంటిలో లేరు", "రజ్జువు తప్ప సర్పం, భూదళనం మొదలైనవేవీ లేవు" అనే వాక్యాలలో వరుసగా యజ్ఞదత్తుడు, రజ్జువు అనే ఒకే వస్తువు మాత్రమే ఉన్నదనీ మిగతావి లేవనీ సిద్ధించినట్లే ఇక్కడ కూడా "నేనుతప్ప వేరువస్తువు లేదు" అని కృష్ణుడు చెప్పినట్లు చెప్పవచ్చుగదా! అన్నదే ఆక్షేపం. పూర్వమీమాంసలో ఉపక్రమాధికరణంలో నిర్ణయించబడిన మీమాంసాన్యాయంతో ఈ ఆక్షేపానికి సమాధానం చెప్పబడుతున్నది. ఆ న్యాయం ఇదిగో– (1) ఒక ప్రకరణపు ఉపక్రమంలో (ఆరంభంలో) ఒక వాక్యమూ, ఉపసంహారంలో(చివరన) ఒక వాక్యమూ కనబడితే ఆరంభవాక్యాన్ని అనుసరించే ఉపసంహారవాక్యానికి అర్థం చెప్పుకొనవలెను. (2)ఉపక్రమంలోనున్న వాక్యానికి విరోధం కలిగితే, దానిని త్రోసివేసియే ఉపసంహారవాక్యం రావాలి గనుక అక్కడ ఉపసంహారవాక్యము బలమైనదగును. (3) ఈవిధంగా విరోధం లేకపోతే ఉపక్రమణవాక్యమే బలమైనదగును– అన్నవి ఉపక్రమాధికరణన్యాయంనుండి తేలుతున్నవి. ఈ ప్రకరణంలో "మత్తః సర్వం ప్రవర్తతే"(10.8) (నావలననే సమస్తపదార్థాలూ వాటివాటి పనులు చేస్తున్నవి) అని ఉపక్రమంలో కృష్ణుడు తనను నియామకుడుగానూ, ఇతరపదార్థాలను నియామ్యములుగానూ చూపియున్నాడు. దీనికి వ్యతిరేకంగా ఈప్రకరణంలో ఏదీలేదు. ఇట్లు, ఉపక్రమాధికరణన్యాయంతో చూచినప్పుడు అన్నిపదార్థాలూ సత్యమైనవే, కృష్ణుడి

**ఇతి సర్వేషాం స్వేనావినాభావవచనాత్। అవినాభావశ్చ నియామ్యతయేతి *మత్తస్సర్వం ప్రవర్తతే(8) ఇత్యుపక్రమోదితమ్।**

**ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్ ।**
**మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ॥ 21**

**భా॥ ద్వాదశసంఖ్యాసంఖ్యాతానామాదిత్యానాస్త్రం ద్వాదశో య ఉత్కృష్టో విష్ణునామాదిత్యః, సోఽహమ్।జ్యోతిషాం -జగతి ప్రకాశకానాం యోంఽశుమాన్ రవిః-ఆదిత్యగణః, సోఽహమ్। మరుతా-**

---

భావః **నియామ్యతయే**త్యనేన ధూమాగ్నివ్యాప్తివైషమ్యమపి దర్శితమ్। ఏవమేతావతా గ్రన్థేన అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః(20)ఇతి సర్వశరీరవర్తినాం జీవానాం బ్రహ్మస్వరూపైక్యముచ్యత ఇతి కుదృష్టిమతమున్మీలితమ్।

ఆదిత్యానాం-అదిత్యపత్యానామ్। *అజఘన్యో జఘన్యజః ఇత్యాదివచనానుసారేణ **ద్వాదశో య ఉత్కృష్ట** ఇత్యుక్తమ్। అత్ర చోత్తరేషు నిర్ధారణార్థవిశేషప్రదర్శనార్థ ఉత్కృష్టశబ్దః। స చ పురోధసాం చ ముఖ్యమ్(24) ఇతి వక్ష్యమాణముఖ్యపర్యాయతయా అపేక్షితప్రదేశే సర్వత్ర నిహితః। అత్ర చోద్ధ్రియమాణానాం పదార్థానాం కేషాంచత్ప్రాధాన్యం ప్రత్యక్షమ్; కేషాంచిదాగమికమ్। క్వచిదవ్యవహితం, క్వచిజ్జీవవ్యవహితం , సామానాధికరణ్యమ్। జ్యోతిశ్శబ్దేన తారకామాత్రగ్రహణే తతో బహిర్భూతస్య తత్సంబన్ధరహితస్య చ

---

చేత ప్రవర్తించబడుతున్నవి అనే మొదటివాక్యానికి అనుగుణంగానే "న తదస్తి వినా" (39) అనే ఉపసంహార వాక్యానికి అర్థం చెప్పుకొనవలసివచ్చిందిగనుక, అద్వైతులు చెప్పుతున్నట్లు ఉపక్రమవాక్యానికి విరుద్ధంగా "కృష్ణుడు తప్ప అన్నిపదార్థాలూ మిథ్యయే" అని ఇక్కడ అర్థంచెప్పటం కుదరదు. కనుక, 'నన్ను వదలియుండలేని పదార్థమేమీ లేదు' అనే ఆ వాక్యానికి అర్థం చెప్పుకొనవలెను. ఇతరపదార్థాలకీ, కృష్ణుడికీ సంబంధం నియామ్యనియామక-సంబంధమే అని వెనుక చెప్పిన (10.8) ఉపక్రమవాక్యంనుండి స్పష్టమవుతున్నది గనుక "నిప్పునువదలి వేరుగా పొగ ఉండదు" అన్నవాక్యానికి ఉన్న భేదాన్ని గుర్తించదగును. నిప్పుకీ పొగకీ నియామ్యనియామకభావం లేదుగదా! ఇట్లా, ఇంతవరకూ "అహమాత్మా గుడాకేశ! సర్వభూతాశయస్థితః" అని వెనుకటి శ్లోకంలో "అన్ని శరీరాల్లోనూ ఉండే జీవాత్మతో కృష్ణుడికి స్వరూపైక్యం చెప్పబడుతున్నది' అనే అద్వైతులవాదం కుదరదని నిరూపించబడింది.

21.ప్రతిపదార్థం: **ఆదిత్యానాం** = పన్నెండుగురు ఆదిత్యులలో **విష్ణుః** = (శ్రేష్ఠుడనైన) విష్ణువనే పేరుగల ఆదిత్యుడు, **అహం** = నేనే; **జ్యోతిషాం** = జ్యోతిస్సులలో **అంశుమాన్ రవిః** = కిరణాలుగల సూర్యుడనే జ్యోతిస్, (అహం= నేనే); **మరుతాం** = మరుత్తులలో **మరీచిః** = (గొప్ప మరుత్తైన) మరీచిగా **అస్మి** = (నేను) అగుచున్నాను; **నక్షత్రాణాం** = నక్షత్రాలలో నాయకుడైన **శశీ** = చంద్రుడు **అహం** = నేనే.

వ్యా. (**ఆదిత్యానాం**) అదితి కుమారులైన ద్వాదశాదిత్యులలో, (**విష్ణుః అహం**) "**అజఘన్యో జఘన్యజః**" (చివరగా పుట్టినవాడు చాలగొప్పవాడు) అని చెప్పినట్లు గొప్పవాడై చివరిపిల్లవాడైన 'విష్ణు'అనే ఆదిత్యుడు నేనే. "**పురోధసాం చ ముఖ్యమ్**"(10.24) అనేశ్లోకంలోనున్న ముఖ్యశబ్దం ఈప్రకరణంలో "**నిర్ధారణే షష్ఠీ**" (నిర్ధారణార్థంలో షష్ఠీవిభక్తి) ప్రయోగించబడియున్న అవశ్యమైన స్థలాల్లో చేర్చుకొనదగినదిగనుక, 'ఆదిత్యులలో **శ్రేష్ఠుడైన** విష్ణు' అని ఇక్కడ అర్థంగ్రహించబడింది. 'ఇక్కడ తనతో ఒకేవిభక్తిలో చెప్పబడే అర్థాల్లో సూర్యుడివంటి కొన్నింటి శ్రేష్ఠత ప్రత్యక్షంగానూ, విష్ణు, మరీచి వంటి కొన్నింటి శ్రేష్ఠత శాస్త్రంవలనను తెలియదగినది. రాముడిని తానుగా చెప్పే సందర్భంవంటి కొన్నిచోట్ల ప్రత్యక్షంగానూ, శివుడు, స్కందుడు మొదలైనవారిని తానుగా చెప్పే సందర్భాల్లో ఆయా జీవులను మధ్యనిపెట్టి ఒకే విభక్తి చెప్పబడుతున్నదని గమనించదగును. (**జ్యోతిషాం**) లోకంలో కాంతిని వెదజల్లే జ్యోతిస్సులలో. ఇక్కడ జ్యోతిశ్శబ్దంచేత నక్షత్రాలని మాత్రం ఎత్తుకున్నట్లైతే నిర్ధారణార్థం కుదరదు. సూర్యుడు నక్షత్రజాతిలో చేరినదిగానో, వాటితో సంబంధమున్నదిగానో ఎక్కడా చెప్పబడలేదు. కనుక "కాంతిని

**ముత్సృష్టో మరీచిర్యస, సోऽహమస్మి। నక్షత్రాణామహం శశీ; నేయం నిర్ధారణే షష్ఠీ, భూతానామస్మి**

రవేర్నిర్ధారణాద్యయోగాత్ **ప్రకాశకానా**మితి సామాన్యేనోక్తమ్। జగత్కారణభూతపరజ్యోతిరపేక్షయా రవే ఖద్యోతకల్పత్వాత్తద్వ్యవచ్ఛేదాయ **జగతీతి** విశేషితమ్। *అంశుమానితి నిర్ధారణౌపయికాతిశయితప్రకాశయోగో మతుప వివక్షితః, అన్యథా పౌనరుక్త్యాత్। రవిశబ్దస్య ద్వాదశాదిత్యసాధారణత్వాదేకవచనం సముదాయాభిప్రాయమితి ప్రదర్శనాయోక్తమ్- **ఆదిత్యగణ** ఇతి । మరుతో వాయవః ఏకోనపఞ్చాశద్దితిపుత్రాః, యేషాం సప్తకాస్సప్త గణా భవన్తి। శశినోऽపి యది నక్షత్రతతఃస్యాత్, తదా హి తస్మాద్వర్గాత్తస్య నిర్ధారణమిత్యభిప్రాయేణాహ-**నేయమి**తి। కస్తర్హ్యత్రార్థ ఇత్యత్రాహ-**నక్షత్రాణాం పతి**రితి *ప్రాధాన్యతః ఇతి హ్యుపక్రాన్తమితి భావః। నను పూర్వాపరేషు సర్వేషు నిర్ధారణార్థేషు మధ్యే కస్యచిత్సంబంధమాత్రపరత్వమయుక్తమ్ నక్షత్రశబ్దేన నిశి ప్రకాశమాత్రం ఛత్రిన్యాయాద్గ్రాహ్యమ్, *సుకృతాం వా ఏతాని జ్యోతీంషి యన్నక్షత్రాణి(యజు.5.4.1.3) ఇతి శ్రుతేశ్చన్ద్రమణ్డలస్యాపి వా స్వర్గిణాం భోగస్థానత్వాన్నక్షత్రత్వం *యో వా ఇహ యజతే అముం స లోకం న క్షతే తన్నక్షత్రాణాం నక్షత్రత్వం దేవగృహా వై నక్షత్రాణి(అష్ట.1.5.2.10) ఇతి; తత్రాహ-**భూతానామస్మి చేతనేతివది**తి। ముఖ్యే సంభవం లక్షణా న న్యాయ్యా, నచాత్ర సర్వత్ర నిర్ధారణార్థతా *భూతానామస్మి చేతనా(22), *సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున(32), *వాదః ప్రవదతామహం(33), *అహమేవాక్షయః కాలః(33), *ఉద్భవశ్చ భవిష్యతామ్(34), *ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్। జయోऽస్మి వ్యవసాయోऽస్మి36) ఇత్యాదిషు నిర్ధారణాభావాత్; అతోऽత్ర చన్ద్రస్య నక్షత్రజాతీయత్వాభావాత్

---

వెదజల్లే జ్యోతిస్సులలో" అని జ్యోతిశ్శబ్దానికి అర్థంచెప్పుకొనబడుతున్నది. పరంజ్యోతియైన పరమాత్మతో సాటిని చెప్పేటప్పుడు సూర్యుడు మెరుపువంటివాడుగనుక 'లోకంలో కాంతిని వెదజల్లే జ్యోతిస్సులలో' అని విశేషణం వెయ్యబడింది. (**అంశుమాన్ రవిః అహమ్**) అమితమైనకాంతిగల కిరణాలుగల ఆదిత్యగణం నేనే. నిర్ధారణకు ఉపకరించే శ్రేష్ఠతని 'అంశుమాన్' అనే పదంలోనున్న మతుప్ప్రత్యయం చూపుతున్నది. కనుక రవిశబ్దంతో పునరుక్తి లేదు. రవిశబ్దం పన్నెండుగురు ఆదిత్యులకీ సామాన్యమైనదిగనుక, ఏకవచనం ఆదిత్యగణాన్ని చెప్పుతున్నది. (**మరుతాం మరీచిరస్మి**) మరుత్తులు అనబడే వాయువులలో శ్రేష్ఠమైన "మరీచి" అనే మరుత్తు ననే. దితియొక్క పుత్రులై ఏడేసిమందినిగల ఏడుగణాలుగా అమరిన నలభైతొమ్మిదిమంది మరుత్తులలో మరీచి శ్రేష్ఠతనుగలవాడు అనటం శాస్త్రసిద్ధం. (**నక్షత్రాణాం శశీ అహమ్**) నక్షత్రములకు నాయకుడైన చంద్రుడు నేనే. చంద్రుడు నక్షత్రకూటానికి చెందినవాడు కాదు గనుక, ఇక్కడ నిర్ధారణార్థం కుదరదు. కనుక "**ప్రాధాన్యతః**" (10. 19)అన్నదాన్ననుసరించి "నక్షత్రాల నాయకుడైన చంద్రుడు" అని ఇక్కడ అర్థం చెప్పబడుతున్నది. ఇకపైన క్రింది ఆక్షేపం వస్తున్నది. ముందువెనుకల నిర్ధారణార్థాలుగానున్నపుడు మధ్యన నక్షత్రాలకీ చంద్రుడికీ మాత్రం నాయకుడు అని సంబంధార్థాన్ని చెప్పటం కుదరలేదే! కనుక, రాత్రి ప్రకాశించే ఆకాశజ్యోతులైన చంద్రుడు నక్షత్రాలూ అన్నింటినీ ఛత్రిన్యాయంచేత నక్షత్రశబ్దంచేత చెప్పుతున్నట్లు గ్రహించవచ్చుకదా! లేదా, "**సుకృతాం వా ఏతాని జ్యోతీంషి యన్నక్షత్రాణి**'(యజు. 5. 4. 1. 3), "**యో వా ఇహ యజతే అముం స లోకం న క్షతే తన్నక్షత్రాణాం నక్షత్రత్వమ్; దేవగృహా వై నక్షత్రాణి**(అష్ట. 1. 5. 2. 10) అనే వేదవాక్యాలు ఇక్కడ యాగం మొదలైన పుణ్యకార్యాలని చేసేవారికి భోగస్థానంగా నక్షత్రాలవలె చంద్రుడినికూడా ఎత్తుకొని చంద్రుడికి కూడా నక్షత్రశబ్దాన్ని వాడటంచేత, నిర్ధారణార్థమే ఇక్కడకూడా కుదర్చవచ్చుగదా అన్నది ఆక్షేపం. దీనికి సమాధానం క్రిందనియ్యబడుతున్నది– ముఖ్యమైన అర్థంతోనే నిర్వహించటానికి అవకాశం ఉన్నప్పుడు లక్షణచేత అర్థంచెప్పటం సరికాదు. ఈ ప్రకరణంలో "**భూతానామస్మి చేతనా**"(22), **సర్గాణామాదిరన్తశ్చ మధ్యంచైవాహ మర్జున**"(32), **వాదః ప్రవదతామహం**(33), **అహమేవాక్షయః కాలః**(33), **ఉద్భవశ్చ భవిష్యతామ్**(34), **ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్। జయోऽస్మి వ్యవసాయోऽస్మి**(36) ఇత్యాది స్థలాల్లోవలె ఇక్కడకూడా నిర్ధారణార్థం గ్రహించటం సాధ్యంకాదుగనుక నక్షత్రజాతికి

**చేతనా(22) ఇతివత్। నక్షత్రాణాం పతిర్యశ్చన్ద్రః, సోఽహమస్మి॥ 21 ॥**

వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః ।
ఇన్ద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥ 22

**భా॥ వేదానాం-ఋగ్యజుస్సామాథర్వణాం య ఉత్కృష్టస్సామవేదః, సోఽహమ్। దేవానామిన్ద్రో-**

షష్ట్యభిహితస్య సంబన్ధసామాన్యస్య ప్రమాణసిద్ధవిశేషే పర్యవసానమితి భావః ॥ 21 ॥

22.తా.చం.॥ గీతిర్హి సామశబ్దార్థః, తస్య వేదేషు నిర్ధారణం కథమితి శఙ్కావ్యుదాసాయ సామవేదోఽస్మీతి నిర్దేశ ఇతి ప్రదర్శయతి-**ఋగ్యజు**రితి। సామవేదస్యోత్కర్షో గీతిప్రధానత్వసహస్రశాఖత్వాదిభిః; అన్యేషాం తు తదభావాత్తావన్మాత్రేణాపకర్షః; న తతు ప్రామాణ్యతారతమ్యాత్। *ఋక్చ వా ఇదమగ్రే సామ చాస్తాం సైవ నామ ఋగాసీదమో నామ సామ సా వా ఋక్సామో పావదన్మిథునం సంభవావ ప్రజాత్యా ఇతి నేత్యబ్రవీత్ సామ జ్యాయాన్వా అతో మమ మహిమా (ఐ.బ్రా) ఇతి గీతిరూపస్య సామ్నః ప్రాధాన్యాద్గీత్యాత్మకస్య సామవేదస్య ప్రాధాన్యమ్; *ఋగ్భ్యో జాతం వైశ్యం వర్ణమాహుః; యజుర్వేదం క్షత్రియస్యాహుర్యోనిం సామవేదో బ్రాహ్మణానాం ప్రసూతిః(కాఠ.3.9.50) ఇతిచ। దేవా ఇతి స్వర్గవాసినో వివక్షితాః; బ్రహ్మాదిసంగ్రహాయోగాత్। వాసవశబ్దస్యేన్ద్రశబ్దేన వ్యాఖ్యానమతిశయద్యోతనార్థమ్, *ఇది పరమైశ్వర్యే ఇతి। *ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా

చెందని చంద్రుడు నక్షత్రాలకు నాయకుడుగా ఉండటమనే సంబంధంతోనే 'సంబంధసామాన్యే షష్ఠీ' అన్న వ్యాకరణపద్ధతిననుసరించి 'నక్షత్రాణాం' అని షష్ఠీవిభక్తి ప్రయోగించబడిందని గ్రహించటమే తగినది. 21

22.ప్రతిపదార్థం: వేదానాం = వేదములలో సామవేదః అస్మి = (శ్రేష్ఠమైన) సామవేదముగా నున్నాను. దేవానాం = దేవతలలో వాసవః అస్మి = (శ్రేష్ఠనాయకుడైన) ఇంద్రుడనగుచున్నాను ఇన్ద్రియాణాం = పదకొండు ఇంద్రియములలో మనః చ అస్మి = (శ్రేష్ఠమైనదైన) మనస్ అను ఇంద్రియముగాకూడ అగుచున్నాను. భూతానాం = జ్ఞానముగల జీవరాసుల చేతనా అస్మి = చైతన్య(జ్ఞాన)ముగా నేనగుచున్నాను.

వ్యా. (వేదానాం సామవేదోఽస్మి) ఋక్, యజుస్, సామమ్, అథర్వణమ్ అనే నాలుగు వేదాలలో గొప్పదైన సామవేదము నేనే అగుచున్నాను. (1) గానాన్ని ముఖ్యంగాగలదిగా ఉండటం, (2) వెయ్యి శాఖలను గలదిగా ఉండటం మొదలైన గొప్పతనాలచేత సామవేదానికి శ్రేష్ఠత, అవిలేనందువలన మిగతావేదాలకు తక్కువ తనం ఇక్కడ చెప్పబడుతున్నదనిన్నీ, ప్రామాణ్యంలో వేదాలలో ఎక్కువతక్కువలు ఇక్కడ భావించబడలేదనిన్నీ గమనించదగును. "ఋక్ చ వా ఇదమగ్రే సామచాస్తామ్ సైవ నామ ఋగాసీదమో నామ సామ సా వా ఋక్సామో పావదన్మిథునమ్ సంభవావ ప్రజాత్యా ఇతి నేత్యబ్రవీత్ సామ జ్యాయాన్వా అతో మమ మహిమా" (ఐతరేయ బ్రాహ్మణమ్) అనే వేదవాక్యంలో చెప్పినట్లు గానరూపమైన సామకి ముఖ్యత్వమున్నందున, సామవేదానికి ముఖ్యత్వం శ్రుతిసిద్ధం. ఋగ్భ్యో జాతం వైశ్యం వర్ణమాహుః; యజుర్వేదం క్షత్రియస్యాహుర్యోనిం సామవేదో బ్రాహ్మణానాం ప్రసూతిః(కాఠ. 3. 9. 50) ( వైశ్యవర్ణాన్ని ఋగ్వేదంనుండి పుట్టినదనియు, యజుర్వేదంనుండి క్షత్రియవర్ణానికి కారణంగానూ, సామవేదం బ్రాహ్మణులకు కారణమనీ చెప్పుతున్నారు.) అనే వేదవాక్యంప్రకారం ఉత్కృష్టవర్ణమైన బ్రాహ్మణవర్ణానికి కారణంగనుక సామవేదం ఉత్కృష్టమైనదని చెప్పవచ్చును. (దేవానాం వాసవః అస్మి) స్వర్గవాసులైన దేవతలలో వారికి నాయకుడైన ఇంద్రుడిని అయినాను నేను. బ్రహ్మ, శివుడు మొదలైన దేవతలు ఇంద్రుడికంటెను గొప్పవారుగనుక, వారిని ఇక్కడ దేవశబ్దానికి అర్థంగా చెప్పం కుదరదు. కనుక, స్వర్గవాసులైన దేవతలే దేవశబ్దంచేత చెప్పబడినవారుగా తీసుకొనబడింది. 'వాసవః' అనబడే ఇంద్రుడు "ఇది-పరమైశ్వర్యే" అనేధాతువునుండి వీరికంటే ఉత్కృష్టమైన ఐశ్వర్యంగలవాడుగనుక వీరిలో గొప్పతనం

**ऽహమస్మి। ఏకాదశానామిన్ద్రియాణాం యదుత్కృష్టం మనఇన్ద్రియమ్, తదహమస్మి। ఇయమపి న**

అర్థేభ్యశ్చ పరం మనః(కఠ.3.10), *ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చ(ముం.2.1.3) ఇత్యాదిషు మనస ఇన్ద్రియేభ్యః పృథగభిధానాత్కథమ్ ఇన్ద్రియాణాం మనశ్చాస్మీతి నిర్ధారణమిత్యత్రాహ-**ఏకాదశే-న్ద్రియాణాం యదుత్కృష్టం మన ఇన్ద్రియ**మితి। అయమభిప్రాయః-*ఇన్ద్రియాణి దశైకం చ(13.5) *ఏకాదశం మనశ్చాత్ర(వి.పు.1.2.47) ఇత్యాదిషు మనసోపీన్ద్రియత్వేన వ్యపదేశాత్క్వాచిత్కః పృథగ్వ్యపదేశో గోబలీవర్దన్యాయాదితి నిర్ధారణోపపత్తిరితి। నహి భూతేషు చేతనాసంజ్ఞకం కిఞ్చిద్భూతమస్తీత్యభిప్రాయేణాహ -**ఇయమపీ**తి। షష్ఠీతి శేషః। *తేజస్తేజస్వినాం, *సత్త్వం సత్త్వతామ్(36) ఇత్యాదివద్విశిష్టే సారభూతవిశేషణాంశో వివక్షిత ఇత్యభిప్రాయేణ-**చేతనావతామి**త్యుక్తమ్। నను భూతానాం షష్ఠత్వేన చేతనాసంజ్ఞం కిమప్యత్రోచ్యతే; యథా *మహాభూతాని ఖం వాయురగ్నిరాపస్తథా మహీ। షష్ఠస్తు చేతనాధాతుర్మన ఇత్యుపదిశ్యతే (భా.ఆ.14.19) ఇతి చ। అత్ర మనసోऽధిష్ఠానతయా చేతనాయాస్తదపృథగ్వచనమిత్యవిరోధః। అతో *భూతానామస్మి చేతనా ఇతి నిర్ధారణార్థత్వం యుజ్యత ఇతి; మైవం, నహి భూతషష్ఠనిర్దేశమాత్రాన్మహాభూతత్వమ్, అన్యథాऽపి సంఖ్యానివేశసంభవాత్, అత్ర చ సప్తమతయా అష్టమతయా చ నిర్దిష్టయోర్మహాభూతత్వానభ్యుపగమాత్,

---

పొందినవాడైనాడు. (**ఇంద్రియాణాం మనశ్చ అస్మి**) జ్ఞానం ప్రసారమయే మార్గం గనుక ఇంద్రియాలలో శ్రేష్ఠమైనదైన మనస్సు అనే ఇంద్రియం కూడా నేనే. ఇక్కడ ఒక ఆక్షేపం వస్తున్నది. "**ఇంద్రియేభ్య పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః**"(కఠ. 3. 10)((వశీకరించదగినవైనవాటిలో) ఇంద్రియాలకంటెను విషయాలు గొప్పవి, విషయాల కంటెను మనస్సు ఉత్కృష్టమైనది) "**ఏతస్మాత్ జాయతే ప్రాణః మనః సర్వేంద్రియాణి చ**" (ముం. 2. 1. 3) (పరమాత్మ నుండి ప్రాణము, మనసు, అన్ని ఇంద్రియములు వచ్చినవి) మొదలైన వాక్యాలనుండి మనస్సు ఇంద్రియాలకంటె వేరైనదని తెలిసినప్పుడు ఇక్కడ మనస్సును ఇంద్రియాలలో శ్రేష్ఠమైనదని చెప్పటం ఎలాకుదురుతుంది? అన్నదే ఆ ఆక్షేపం. "**ఇంద్రియాణి దశైకం చ**" (13.5) (పదకొండు ఇంద్రియములు) "**ఏకాదశం మనశ్చాత్ర**"(వి.పు. 1.2.47) (మనసు పదకొండవ ఇంద్రియము) మొదలైన ప్రమాణాల్లో మనసు ఒక ఇంద్రియంగా చెప్పబడింది గనుక, పది ఇంద్రియాలు అని చెప్పేసందర్భాలు, జ్ఞానం బయటికి ప్రసరించే మార్గంగనుక శ్రేష్ఠతని పొందిన మనసుని వదలి ఇతరములైన కర్మేంద్రియ, జ్ఞానేంద్రియములు పదింటిని మాత్రం చెప్పుతున్నట్లు గ్రహించాలి. (**భూతానామస్మి చేతనా**) జ్ఞానమున్న జీవరాసుల జ్ఞానం నేనే. "**తేజస్తేజస్వినాం- సత్త్వం సత్త్వవతామ్**"(10.36) అన్న సందర్భాలలోవలె, "**చేతనావతాం భూతానాం చేతనా**" అని గ్రహించవలెను. (పఞ్చ)భూతాలలో 'చేతనా' అని ఒకభూతం లేదుగనుక, ఇక్కడ భూతశబ్దం జ్ఞానమున్న జీవరాసులనీ చేతనాశబ్దం వారి జ్ఞానాన్ని చెప్పుతున్నవని తీసుకొనవలెను. కనుక, ఇక్కడ షష్ఠీవిభక్తి నిర్ధారణార్థంలో ప్రయోగించబడలేదు. ఇక్కడ కూడా ఒక ఆక్షేపం వస్తున్నది- "**మహాభూతాని ఖం వాయురగ్నిరాపస్తథా మహీ। షష్ఠస్తు చేతనాధాతు ఆత్మా సప్తమ ఉచ్యతే।। అష్టమం తు మనోజ్ఞేయమ్**" (భార. మోక్ష. 337. 46) (ఆకాశం, వాయువు, అగ్ని, జలము, భూమి అనేవి పంచభూతాలు. చేతనాధాతువు ఆరవభూతము. ఆత్మ ఏడవది, మనసు ఎనిమిదవదిగా తెలిసికొనదగును) అనిన్నీ, "**షష్ఠస్తు చేతనాధాతుః మన ఇత్యుపదిశ్యతే**"(భార. ఆర. 214. 19) (చేతనాధాతువు ఆరవది(భూతం); అది (మనసును అధిష్ఠించినందున) మనసు అని చెప్పబడుతున్నది) అనే చేతనాధాతు అని ఒకతత్త్వం భూతాల్లో చేరినదిగా మహాభారతంలో చెప్పబడినందువలన దానిని ఇక్కడ '**చేతనా**' అని చెప్పబడుతున్నదని, నిర్ధారణార్థమే తీసుకొనవచ్చు గదా అన్నదే ఆ ఆక్షేపం. దానికి సమాధానం- ఇక్కడ ఏడవదిగా చూపబడిన ఆత్మ, ఎనిమిదివదానిగా చూపబడిన మనస్సు భూతాల్లో చేరినవికావని అందరికీ తెలిసినదే. వాటివలెనే చేతనాధాతువుకూడా భూతాల్లో చేరకపోయినా, మరొకవిధంగా ఆరవదిగాలెక్కించబడుతున్నదని తీసుకోవాలి. కనుక, అప్రసిద్ధమైన చేతనాధాతువుని

నిర్ధారణే- భూతానాం చేతనావతాం యా చేతనా, సాऽహమస్మి ॥ 22 ॥

రుద్రాణాం శఙ్కరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్ ।
వసూనాం పావకశ్చాస్మి మేరుశ్శిఖరిణామహమ్ ॥ 23

భా॥ రుద్రాణామేకాదశానాం శఙ్కరోऽహమస్మి। యక్షరక్షసాం వైశ్రవణోऽహమ్। వసూనా-

చేతనాశబ్దస్య చ అప్రసిద్ధార్థత్వాత్, ప్రసిద్ధార్థస్వీకారస్యోచితత్వాత్। అతస్సంబన్ధమాత్రవివక్షయైవ అత్ర షష్ఠీ యుక్తేతి॥ 22 ॥

23.తా.చం.॥ **రుద్రాణా**మితి-రుద్రేష్వేకస్య శఙ్కరసంజ్ఞయైవోత్కర్షద్యోతనమ్। యక్షరాక్షసజాత్యో-రదూరవిప్రకర్షాత్-**యక్షరక్షసా**మిత్యుక్తమ్, న తు విత్తేశస్య రాక్షసత్వగన్ధః; యద్వా *నక్షత్రాణామహం శశీతివజ్జాతిద్వయపతిత్వమాత్రమిహ వివక్షితమ్। విత్తేశసంజ్ఞయా చ ధనదస్యాసాధారణైశ్వర్యోత్కర్షద్యోతనమ్। స్థావరాణాం హిమాలయః ఇతి పర్వతమాత్రాణాం పరస్తాద్వక్ష్యమాణత్వాత్ మేరుశిఖరిణామిత్యత్ర శిఖరిశబ్దేన

ఇక్కడ చేతనాశబ్దానికి అర్థంగా తీసుకొనటంకంటే, సుప్రసిద్ధమైన జ్ఞానాన్ని అర్థంగా తీసికొనటమే తగును. కనుక ఇక్కడకూడా "నక్షత్రాణాం శశీ" అన్నప్పటివలెనే నిర్ధారణార్థాన్ని తీసికొనకుండా సంబంధసామాన్యార్థం తీసికొనబడుతున్నది. 22

23. ప్రతిపదార్థం: రుద్రాణాం = ఏకాదశరుద్రులలో శఙ్కరః చ అస్మి = (శ్రేష్ఠుడైన)శివునిగను ఉన్నాను యక్షరక్షసాం = యక్షులు, రాక్షసులలో విత్తేశః (అస్మి) =(ధనానికి అధిపతియైన) కుబేరుడ నగుచున్నాను. వసూనాం = అష్టవసువులలో పావకః చ అస్మి = (శ్రేష్ఠమైననయకుడైన) పావకుడు అను వసువునగుచున్నాను. శిఖరిణాం = ఆశ్చర్యకరమైన శిఖరాలుగల పర్వతాలలో మేరుః అహం (అస్మి) = నేను మేరువగుచున్నాను.

వ్యా.- (రుద్రాణాం శఙ్కరశ్చ అస్మి) ఏకాదశరుద్రులలోశ్రేష్ఠతని పొందిన శంకరుడు కూడా నేనే. అతడుకూడా నాకు శరీరంగానుండి సత్తని పొందినవాడే నన్నమాట. ఇదే విషయాన్ని నమ్మాళ్వారుకూడా 'పరన్ తిఱమన్ఱి పల్లులకీర్! తెయ్వమ్ మఱ్ఱిల్లై'- జ్ఞానముల భేదంవలన అనేకరకాలుగానున్న ఓ లోకులారా! సర్వస్మాత్పరుడికి ప్రకారంగాకాక, మరియొక స్వతంత్రంగా ఉండే దైవమేలేదు." (తి.వా.మొ.4.10.3), "వెళ్ళ నీర్చ్చడైయానుమ్ నిన్నిడై వేఱలామై విళఙ్గనిన్ఱతుమ్'- సమృద్ధమైన గంగాజలాలను జడలో ధరించిన రుద్రుడుకూడా నీవిషయంలో శరీరశరీరిభావంచేత అపృథక్సిద్ధమైనవాడుగనుక ప్రమాణప్రసిద్ధమై యుండటంకూడా" (తి.వా.మొ. 5.10.4), "ఉరైక్కిన్ఱ ముక్కణ్పిరాన్ యానే ఎన్నుమ్'- "సశివః" అని భగవానుడికి ప్రకారంగా చెప్పబడుతున్న త్రినేత్రుడు, ఈశ్వరుడని ప్రసిద్ధుడైన రుద్రుడు నాకు ప్రకారభూతుడని మా కుమార్తె అంటుంది.' (తి.వా.మొ.5.6.8) అని సాదించేరు. సంగకాలపు తమిళకవులుకూడా "ఐన్దలై ఎయరియ అణఙ్గుడై అరున్దిఱల్ మైన్దుడై ఒరువనుమ్ మడఙ్గలుమ్ నీ- అయిదుతలలుగలవాడును దైవలక్షణాలుగలవాడును గొప్పబలం, శక్తులను గల శివుడును, అతడుచేసే సంహారక్రియకూడా శ్రియఃపతివైన నువ్వే" అని, పరిపాడల్-1లో శివుడిని, అతడుచేసే సంహారకార్యము శ్రియఃపతితో ఏకవిభక్తిలో పఠించబడటంద్వారా ఇక్కడ స్వరూపైక్యం భావించబడలేదు. శ్రియఃపతి ప్రకారిగను, మిగతావన్నీ అతడికి ప్రకారంగానూ ఉన్నందుననే సమస్తమూ శ్రియఃపతియేనని చెప్పబడుతున్నది" అని చూపేరు. (విత్తేశో యక్షరక్షసామ్) యక్షులు రాక్షసులలో ధనానికి అధిపతియైనందున తలమానికమైనవాడైన కుబేరుడును నేనే. యక్షులు, రాక్షసులు దగ్గరిజాతిగనుక కలిపి ఎత్తుకొనబడ్డారు. కనుక కుబేరుడు రాక్షసజాతికి చెందినవాడని అనుకోవటానికి అవకాశంలేదు. ధనానికి పతియైయున్నవాడని "విత్తేశ'పదంచేత యక్షరాక్షసులలో కుబేరుడికున్న అతిశయం తెలుపబడుతున్నది. ఈవిధంగా నిర్ధారణే షష్ఠిగా తీసుకొనకుండా సంబంధసామాన్యార్థంలో షష్ఠీవిభక్తి వాడబడిందని తీసికొని "నక్షత్రాణాం అహం శశీ"(21) అన్నప్పటివలెనే యక్షరాక్షసజాతులు రెండింటికీ నాయకుడైన

**మష్టానాం పావకోఽహమ్। శిఖరిణామ్- శిఖరశోభి(తా)నాం పర్వతానాం మధ్యే మేరురహమ్॥23॥**

**పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ ।**
**సేనానీనామహం స్కన్దః సరసామస్మి సాగరః॥ 24**

**భా॥పురోధసాముత్కృష్టో బృహస్పతిర్యః, సోఽహమస్మి। సేనానీనాం- సేనాపతీనాం స్కన్దోఽహమస్మి। సరసాం సాగరోఽహమస్మి॥ 24 ॥**

పర్వతవిశేషో వివక్షితః; శక్తశ్చాయం శబ్దో విశేషం దర్శయితుమిత్యభిప్రాయేణోక్తం-**శిఖరశోభినాం పర్వతానా** మితి। ప్రశంసాపరః ప్రత్యయ ఇతి భావః। ప్రశస్తరత్నకాఞ్చనాదిమయశిఖరవిశేషయోగాన్మేరోరతిశయః॥ 23 ॥

24.తా.చం.॥ బృహస్పతిసంజ్ఞయా బృహతాం పతిరిత్యతిశయసిద్ధిః; గిరాం పతిర్హ్యసౌ। సేనానీ-శబ్దేనాత్ర కర్మవశ్యసేనాపతిసంగ్రహః। స్కన్దస్య దేవసేనానీత్వలక్షణోఽతిశయః। సరశ్శబ్దేన ప్రవాహవ్యతిరిక్తస్థాస్ను-సలిలాశయమాత్రస్య వివక్షితత్వాత్సాగరసంగ్రహః? స్రోతసాం పృథగ్వక్ష్యమాణత్వాత్ ॥ 24 ॥

కుబేరుడు నేనే అని చెప్తున్నట్లు చెప్పవచ్చును. (**వసూనాం పావకశ్చ అస్మి**) అష్టవసువులలో శ్రేష్ఠతని పొందిన పావకుడనే వసువు నేనే. (**మేరుః శిఖరిణాం అహం**)బంగారం, రత్నాలు మొదలైనవాటితోనున్న శిఖరాలుగల పర్వతాలలో నేను ఉత్కృష్టమైన మేరుశిఖరమై యున్నాను. "**శిఖరి**"శబ్దంలో "**ఇనిచ్**"ప్రత్యయం "**భూమనిన్దా ప్రశంసాసు**" అని ఆరంభమయే వ్యాకరణవిధిప్రకారం ప్రశంసార్థంలో, బంగారం, రత్నం మొదలైనవాటితోనున్న శిఖరాలనుగలవిగనుక కవులచేత కీర్తించబడే పర్వతాలను చెప్తున్నది. ఈ కారణంచేతనే ఇటువంటి శిఖరాలు లేని హిమాలయాదిపర్వతాలను 25వ శ్లోకంలో "**స్థావరాణాం హిమాలయః**" అని చెప్పటంతో పునరుక్తిలేదు. 23.

24. ప్రతిపదార్థం:**పార్థ** = కుంతీపుత్రా! **పురోధసాం** = పురోహితులలో **ముఖ్యం** = ప్రాధాన్యం గల **బృహస్పతిం చ** = బృహస్పతిగను, **మాం విద్ధి** = నన్ను తెలిసికొనుము. **సేనానీనాం** = సేనానాయకులలో **స్కన్దః** = (శ్రేష్ఠతను పొందిన) స్కన్దుడు(కుమారస్వామి) **అహం** = నేనే, **సరసాం** = సరస్సులలో **సాగరః** = (శ్రేష్ఠతని పొందిన) సముద్రం **అహమస్మి** = నేనే అయియున్నాను.

వ్యా. (**పురోధసాం చ ముఖ్యం బృహస్పతిం మాం విద్ధి**) పురోహితులలో ముఖ్యమైనవారయిన బృహస్పతిగా నన్ను తెలిసికొనుము. బృహత్తులనబడే ఆచార్యస్థానాన్ని నిర్వహించే పురోహితులలో వీరు శ్రేష్ఠతని పొందినవారని 'బృహస్పతి' అనే పేరే చూపుతున్నది. జ్ఞానంలో గొప్పవారిని "బృహస్పతి" అని పిలిచే అలవాటు కూడా వీరిశక్తిని చూపుతున్నది. "వాచస్పతి" అని వీరికి వాడుకలోనున్న మరొక పేరుకూడా వీరి వాక్ప్రయోగాలలో బలాన్నీ కౌశల్యాన్నీ చూపుతున్నది. ఈ గొప్పతనాలన్నీ ముఖ్యశబ్దంచేత తెలుపుతున్నాడు కృష్ణపరమాత్మ. ఈ ముఖ్యశబ్దాన్ని కృష్ణుడు తనతో ఏకవిభక్తికాలుగా పఠించబడే అన్ని శబ్దాలతో చేర్చుకొనాలి. (**సేనానీనాం అహం స్కన్దః**) సేనానాయకులలో శ్రేష్ఠుడైన స్కన్దుడుగా నేనగుచున్నాను. క్రౌంచపర్వతాన్ని దొలుచుట, శూరపద్ముడనే అసురుడిని నశింపచేయటం, దేవసేనాపతిగా ఉంటూఎన్నో జయాలని దేవతలకి కలిగించటం మొదలైన ఇతడి గొప్పతనాలు ఇతిహాసపురాణాల్లోనూ, సంగసాహిత్యంలోనూ ప్రసిద్ధం. కర్మకి వశపడిన సేనానాయకులే ఇక్కడ "సేనానీ"శబ్దంచేత ఎత్తుకొనబడ్డారు. అప్రాకృతలోకంలో ఉండేవారుగనుకనే ప్రాకృతవిలక్షణులైన విష్వక్సేనులనే సేనముదలియార్ ఇక్కడున్న 'సేనానీ'శబ్దంచేత భావించబడలేదు. (**సరసాం సాగరః అస్మి**) సరస్సులలో గొప్పదైన సముద్రంగా నేనే అయినాను. ఇక్కడ '**సరస్**'అని జలప్రవాహంలేనివి, స్థిరంగానున్ననీటికి స్థానంగా ఉండే జలప్రదేశాలు చెప్పబడుతున్నాయి. సముద్రంకూడా అటువంటి ఒక జలప్రదేశంగానున్నందున పెద్దదొక సరస్సయింది. జలప్రవాహమున్న జలాలకు స్థానమైన నదులు 31వ శ్లోకంలో "**స్రోతసామస్మి జాహ్నవీ**" అని చెప్పబడుతున్నందున ఇక్కడ జలప్రవాహంలేని జలప్రదేశాలనే '**సరః**' అనే శబ్దంచేత చెప్పటం తగినదే. (**పార్థ!**) నా మేనత్తయైన కుంతికి కుమారుడవుగనుక, నా ఈ వైభవాలను ఆనందించగల నీకు చెప్తున్నాను అని భావం. 24.

**మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరమ్ ।**
**యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః 25**

**భా॥ మహర్షీణాం మరీచ్యాదీనాం భృగురహమ్। అర్థాభిధాయినశ్శబ్దా గిరః; తాసామేకమక్షరం ప్రణవోఽహమస్మి। యజ్ఞానాముత్కృష్టో జపయజ్ఞోఽస్మి। పర్వతాణాం హిమవానహమ్ ॥ 25 ॥**

25.తా.చం.॥ *దేవర్షీణాం(25), *మునీనాం(37) ఇత్యాదేర్వక్ష్యమాణత్వాదత్ర మహచ్ఛబ్దేన విశేషణాచ్చ మహర్షీణామితి ఋషిగణవిశేషో వివక్షిత ఇత్యభిప్రాయేణ **మరీచ్యాదీనా**మిత్యుక్తమ్। *గిరామితి న శబ్దమాత్రం వివక్షితమ్; సముద్రఘోషాదిషు తత్ప్రయోగాభావాత్। అత ఏవ నాక్షరమాత్రమ్, *అక్షరాణామకారోఽస్మీతి పృథగ్వక్ష్యమాణత్వాచ్చ । తత ఏవ *ఏకమక్షరమిత్యప్యకారవ్యతిరిక్తవిషయమ్। *ఓమిత్యేకాక్షరం బ్రహ్మ(8.13) ఇత్యాదిషు ప్రణవేఽప్యేకశబ్దవిశేషితోఽక్షరశబ్దః ప్రయుక్త ఇత్యభిప్రాయేణాహ- **అర్థాభిధాయిన** ఇతి। అర్థాభిధాయిషు ప్రణవస్యోత్కర్షః సర్వోత్కృష్టార్థాభిధాయిత్వాదినా, శఙ్కునా పర్ణానామివ సర్వాసాం వాచాం ప్రణవేన సంతృణ్ణత్వశ్రుతేశ్చ। యజ్ఞేషు జపయజ్ఞస్య ప్రాశస్త్యమన్యత్ర సిద్ధం *విధియజ్ఞాజ్జపయజ్ఞో విశిష్టో దశాభిర్గుణైః(మను.2.85)ఇతి। కిఞ్చ కుర్యాద్ఘృతపశుం సంఖ్యే(సఙ్గే)కుర్యాత్పిష్టపశుం తథా। న త్వేవ తు వృథా హన్తుం పశుమిచ్ఛేత్కథఞ్చన॥(మను.5.37) ఇతి। పశుయజ్ఞైః కథం హింస్రైః మాదృశో

25.ప్రతిపదార్థం: **మహర్షీణాం** = మరీచి మొదలైన మహర్షులలో **అహం** = నేను, **భృగుః** = (శ్రేష్ఠులైన) భృగువునగుచున్నాను. **గిరాం** = అర్థమున్న శబ్దములలో **ఏకమక్షరం అస్మి** = ఒకే అక్షరమైన ప్రణవమగుచున్నాను. **యజ్ఞానాం** = యజ్ఞములలో **జపయజ్ఞః అస్మి** = (శ్రేష్ఠమైన) జపయజ్ఞముగా అగుచున్నాను. **స్థావరాణాం** = సామాన్యపర్వతములలో **హిమాలయః** = (గొప్పదైన)హిమాలయపర్వతమగుచున్నాను.

వ్యా. (**మహర్షీణాం భృగురహం**) సప్తబ్రహ్మలు, సప్తర్షులు అనబడు మరీచి మొదలైన మహర్షిగణాలలో శ్రేష్ఠులైన భృగుమహర్షి నేనే. "**దేవర్షీణాం చ నారదః**'(26) '**మునీనామప్యహం వ్యాసః**'(37) అని దేవర్షులను మునివరులను వేరువేరుగా ఎత్తుకొనటంవలన ఇక్కడ మరీచ్యాది మహర్షిగణం చెప్పబడుతున్నది. పాద్మోత్తరంలో చెప్పినట్లు మిగతామహర్షులకికూడా పరతత్త్వనిర్ణయంచేసి, విష్ణువే పరమసాత్త్వికమైన పరమాత్మవస్తువని నిరూపించి నందునను, అర్చాస్థలాలెన్నింటినో స్థాపించినవారుగనుకను, భృగుమహర్షి మహర్షులలో శ్రేష్ఠులైనారు. (**గిరాం ఏకమక్షరం అస్మి**) ఒక అర్థాన్నిచెప్పే శబ్దాల్లో ఒకటే అక్షరమైన ఓంకారమౌతున్నాను. '**గిరాం**' అని కేవలం శబ్దాన్నే చెప్పేదికాదు. సముద్రఘోష మొదలైన అర్థంలేనిచప్పుళ్ళను చెప్పటానికి ఆ పదాన్ని వాడటంలేదుగదా! కనుక అది అర్థమున్నశబ్దాలనే చెప్పుతున్నది. "**అక్షరాణాం అకారోఽస్మి**'(33) అని అక్షరాలని వేరుగా ఎత్తుకొనటంచేతనూ, అక్షరాలన్నింటికీ అర్థాలులేవుగనుకనూ, '**గిరాం**' అన్నది అక్షరాలనిమాత్రం చెప్పదు. కనుక ఇక్కడ "**గిరాం**" అని అర్థమున్న శబ్దాలను చెప్తోంది. "**అక్షరాణాం అకారోఽస్మి**' అని అకారాన్ని వేరుగా ఎత్తుకొనటంవలన '**ఏకమక్షరం**' అన్నది అకారాన్ని చెప్పదు కనుక "**ఓమిత్యేకాక్షరం బ్రహ్మ**"(8.13) అన్నప్పుడు ఏకాక్షరంగా చెప్పబడిన ఓంకారం ఇక్కడ '**ఏకమక్షరమ్**' అని చెప్పబడుతున్నట్లు గ్రహించటమే తగును. అర్థాన్ని చెప్పే శబ్దాల్లోనే "అకారవాచ్యుడైన శ్రియఃపతికే శేషమైనవాడు మకారవాచ్యుడైన జీవుడు" అనే తలమానికమైన అర్థాన్ని చెప్పే ఓంకారం శ్రేష్ఠతని పొందిందని స్పష్టం. '**ఆకులను కుట్టే పుల్లవలె, అన్ని వేదవాక్యాలనూ ప్రణవం ఒకచోట చేరుస్తుంది**" అని ఒక వేదవాక్యంలో ప్రణవానికి మిగతా వేదశబ్దాలకంటే వేరొకవిధంగా శ్రేష్ఠత చూపబడింది. "**యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి**) యజ్ఞాల్లో శ్రేష్ఠతగల జపయజ్ఞం నేనే. "**విధియజ్ఞాత్ జపయజ్ఞో విశిష్టో దశభిర్గుణైః**"(మను.2.85) (వేదాల్లో విధించబడిన యాగాలనే యజ్ఞాలకంటే జపయజ్ఞం పదిరెట్లు శ్రేష్ఠమైనది) అని చెప్పబడింది. యాగాల్లో పశుహింస విధించబడింది, జపయజ్ఞంలో అది లేదు. ఇది యాగాలకంటే జపయజ్ఞానికున్న ముఖ్యమైన శ్రేష్ఠత. హింసలేని జపయజ్ఞంలోనూ, ప్రపత్తిరూపమైన జ్ఞానయజ్ఞంలోనూ

యష్టుమర్హతి(భా.మో.175.34) *హింసాత్మకైస్తు కిం తస్య యజ్ఞైః కార్యం మహాత్మనః। ప్రస్వాపే చ ప్రబోధే చ పూజితో యేన కేశవః॥ ఇత్యాదివచనబలాదహింసాత్మకయజ్ఞానర్హాణాం హింసాత్మకయజ్ఞానుజ్ఞానమ్। తత్రాపి విధితస ప్రవృత్తేః అపకారానభిసన్ధానాదుపకారశ్రుతేర్దేవతాప్రీణనత్వాచ్చ న ప్రత్యవాయః। ఫలార్థినాం తు తత్ఫలమస్థిరం, దుఃఖమిశ్రం చ। అహింసాత్మకాస్తు యజ్ఞా విశిష్టాధికారిసా(పేక్షా)ధ్యా భగవతోతిప్రీణనత్వాదపవర్గ-ప్రత్యాసన్నాః। అత ఏవ హ్యుపరిచరాదయః పిష్టపశుభిరిష్టవన్తః। ఏవమితరేషు యజ్ఞేషు హింసాదిప్రసఙ్గోऽధికారి-విశేషాదినా విషయవ్యవస్థాపనమిత్యాదిర్మహాన్ క్లేశః; జపయజ్ఞే తు తత్ప్రసఙ్గాబావాదవ్యాక్షేపేణార్థప్రతీత్యా సబీజయోగద్వారా సహసా సమాధౌ నివేశనాచ్చ యజ్ఞాన్తరేభ్యో జపయజ్ఞః ప్రశస్తతమః; సర్వాశ్రమసాధారణ్యాత్, జప్యేనైవ తు సంసిధ్యేద్బ్రాహ్మణో నాత్రసంశయః। కుర్యాదన్యన్న వా కుర్యాన్మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే॥(మను.2.87) ఇతి విధురాదేరపి సిద్ధిహేతుత్వాచ్చ। పర్వతవిశేషాణాం పూర్వముక్తత్వాద్వృక్షాణాం వక్ష్యమాణత్వాచ్చ తదుభయ-

---

ఆశించదగిన పక్వతలేనివారికిమాత్రమే హింసతోనున్న యాగాలె స్వర్గాది ఫలాలను పొందటానికి అనుమతించ బడ్డాయి. ఈ యాగాల్లోకూడా పశుహింస వేదవిధిచేత చెయ్యబడుతున్నది. ఆ పశువుకు దోషం పోవాలని అనే భావంతో హింసింపబడటం లేదు. ఆపశువుకి స్వర్గం లభిస్తున్నదని శ్రుతి చెప్పుతున్నది. ఆ యాగం దేవతలను సంతోషపెట్టటానికీ ఉపయోగిస్తుంది. అందుచేత యాగాన్ని చెయ్యటంలోకూడా దోషం లేదు. కాని ఉపరిచరవసువు మొదలైన సాత్త్వికధర్మనిష్ఠులు అహింసాత్మకమైన జపయజ్ఞం మొదలైనవాటినే సర్వేశ్వరుడిని బాగా సంతోషపరచేవని నిశ్చయించి, వాటిలో బాగా అభినివేశంగలవారైనారు. ఈ విషయాలు క్రింది ప్రమాణాల్లోకూడా చూపబడ్డాయి– **"కుర్యాత్ ఘృతపశుం సంగే కుర్యాత్ పిష్టపశుం తథా। న త్వేవ తు వృథా హన్తుం పశుమిచ్ఛేత్ కథఞ్చన॥"**(మను. 5.37)(ప్రాణిమాంసాన్ని భుజించాలనుకొనినట్లైతే, యాగంలో నేతితోగాని, పిండితోగాని ప్రాణివలెచేసి తినవచ్చును. పశువును వృథాగా చంపాలనుకొనకూడదు). **"పశుయజ్ఞైః కథం హింస్రైః మాదృశో యష్టుమర్హతి"**(భార.మోక్ష) (పశుహింసను చేసే పశుయజ్ఞాలను నావంటివాడు ఎలా యాగం చెయ్యటం సాధ్యం?), **"హింసాత్మకైస్తు కిం తస్య యజ్ఞైః కార్యం మహాత్మనః। ప్రస్వాపే చ ప్రబోధే చ పూజితో యేన కేశవః"** (భార.మోక్ష) (మహాత్ముడై నిద్రించేటప్పుడు, తెలివిగా ఉన్నప్పుడును కేశవుడిని పూజించే అతడికి హింసనుచేసే యజ్ఞాలవలన ఏమి ప్రయోజనం?) ఈవిధంగా మిగతాయాగాల్లో హింస వస్తున్నదే అనే ప్రశ్న, అది పక్వతలేని అధికారులకే అనే సమాధానమూ చెప్పవలసిన పెద్ద బాధాకరమైనది ఉన్నది. జపయజ్ఞంలో ఈ ప్రశ్నకి అవకాశమే లేదు. జపించబడే మంత్రార్థం అడ్డులేకుండా తెలుస్తుంది. బీజం, అంగన్యాసకరన్యాసాలు మొదలైనవాటిద్వారా తొందరలో సమాధిదశ లభిస్తుంది. ఈ కారణాలచేత జపయజ్ఞం ఇతరయజ్ఞాలకంటే శ్రేష్ఠతని పొందింది. మిగతా యజ్ఞాలు అగ్నికార్యం చెయ్యటానికి అదికారమున్న గృహస్థే అనుష్ఠించదగినవి. జపయజ్ఞం అలాకాక, అన్ని ఆశ్రమస్థులూ అనుష్ఠించ దగినది. **"జప్యేనైవ తు సంసిద్ధ్యేత్ బ్రాహ్మణో నాత్ర సంశయః। కుర్యాదన్య న్న వా కుర్యాత్ మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే॥"** (మను. 2. 87) (బ్రాహ్మణుడు జపయజ్ఞంలో జపించటంచేతనే సిద్ధిని పొందుతాడు. ఇందులో సందేహం లేదు. ఇతరయాగాలను చేసినా చెయ్యవచ్చు(భూతదయచేత) చెయ్యక పోయినా వదలివేయవచ్చు. అన్ని జీవరాసులపై స్నేహంతో నడచుకొనేవాడే బ్రాహ్మణుడు.) అని చెప్పినప్రకారం, నాలుగు ఆశ్రమాల్లోనూ చేరకుండా విధురుడు (భార్యని పోగొట్టుకొని, సన్యాసాశ్రమస్వీకారం చెయ్యనివాడు) మొదలైనవారికికూడా జపయజ్ఞంవలన సిద్ధి లభిస్తుంది. ఈ శ్రేష్ఠతలవలన "యజ్ఞాలలో జపయజ్ఞం నేనే" అంటున్నాడు కృష్ణపరమాత్మ. (**స్థావరాణాం హిమాలయః**) స్థిరంగా కదలకుండా ఉండే సాధారణపర్వతాలలో నేను హిమవత్పర్వతమును. శిఖరిలైన మేరువు మొదలైన పర్వతాలనుగురించి ఇదివరకే చెప్పబడింది. స్థావరశబ్దం చెట్లనుకూడా చెప్పినప్పటికీ, "**అశ్వత్థః సర్వ వృక్షాణాం**" అని వృక్షాలు తరువాత చెప్పబడబోతున్నందుననూ, హిమవత్పర్వతం పర్వతాల్లో చేరినదేతప్ప వృక్షాల్లో చేరినది కాదుగనుకనూ ఇక్కడ స్థావరశబ్దం బంగారం మొదలైన శిఖరాలులేని సామాన్యపర్వతాలను చెప్తున్నది.

**అశ్వత్థస్సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః।**
**గన్ధర్వాణాం చిత్రరథస్సిద్ధానాం కపిలో మునిః॥** 26

**ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్।**
**ఐరావతం గజేన్ద్రాణాం నరాణాం చ నరాధిపమ్॥** 27

**ఆయుధానాం వజ్రం ధేనూనామస్మి కామధుక్।**

---

వ్యవచ్ఛేదార్థం హిమవతశ్శైలరాజత్వప్రసిద్ధ్యనురోధార్థం చోక్తం-**పర్వతమాత్రాణా**మితి॥ 25 ॥

26-29తా.చం.॥ నను *సర్వవృక్షాణామిత్యేతదనుపపన్నం, పారిజాతాద్యపేక్షయా అశ్వత్థస్య నికృష్టత్వాదిత్యత్రోక్తం-**పూజ్య** ఇతి। పారిజాతాదీనామప్యశ్వత్థవత్పూజ్యత్వం నాస్తీతి భావః। దేవా మన్త్రదర్శినో దేవర్షయః, దేవర్షిషు నారదస్య బహుప్రకారోఽతిశయో బహుషు ప్రదేశేషు మహాభారత ఏవ ప్రపఞ్చితః। చిత్రరథః-గన్ధర్వరాజః। *సిద్ధానామిత్యాది। పూర్వసఞ్చితసుకృతవిశేషవశాజ్జన్మప్రభృతిసిద్ధాణిమాద్యైశ్వర్యాః సిద్ధాః। అదివిద్వాన్సిద్ధః ఇతి కపిలమాహుః। *ఋషిం ప్రసూతం కపిలం మహాన్తమ్ (శ్వే.5.2) ఇతి చ శ్రుతిః। *దదృశు

---

ఆ పర్వతాలలో పొడవుచేతను ఎత్తుచేతను గొప్పతనం పొందినందువలనను, దేవప్రయాగ, బదరి మొదలైన దివ్యదేశాల్లో సర్వేశ్వరుడు, కైలాసంలో శివుడు, ఇంకా చాలామంది దేవతలు, ఋషులు, యోగులు ఉన్నందు వలననూ హిమాలయపర్వతాలకున్న విశిష్టత తెలుపబడుతున్నది. 25.

26-29 ప్రతిపదార్థం: **సర్వవృక్షాణాం** = అన్ని వృక్షములలో **అశ్వత్థః** = రావిచెట్టునగుచున్నాను. **దేవర్షీణాం చ** = దేవర్షులలో **నారదః** = నారదుడనగుచున్నాను, **గన్ధర్వాణాం** = గంధర్వులలో **చిత్రరథః** = చిత్రరథుడ నగుచున్నాను, **సిద్ధానాం** = అణిమాదిసిద్ధులను పొందినవారిలో **కపిలః మునిః** = కపిలముని నగుచున్నాను **అశ్వానాం** = గుఱ్ఱములలో **అమృతోద్భవం** = పాలసముద్రమునుండి అమృతమథనములో వచ్చిన **ఉచ్చైశ్శ్రవసం** = ఉచ్చైశ్శ్రవసమను అశ్వముగా **మాం విద్ధి** = నన్ను తెలిసికొనుము. **గజేన్ద్రాణాం** = శ్రేష్ఠమైన ఏనుగులలో **ఐరావతం** = ఐరావతముగా నన్ను తెలిసికొనుము. **నరాణాం చ** = మనుష్యులలో **నరాధిపం** = రాజుగా నన్ను తెలిసికొనుము. **ఆయుధానాం** = ఆయుధములలో **అహం వజ్రం అస్మి** = నేను వజ్రాయుధమగుచున్నాను. **ధేనూనాం** = గోవులలో **కామధుక్ అస్మి** = కామధేనువునగుచున్నాను **ప్రజనః** = సంతానము కలుగుటకు కారణమైన **కన్దర్పః చ అస్మి** = మన్మథుడుగానున్నాను. **సర్పాణాం** = ఒకటే తల గల పాములలో **వాసుకిః అస్మి** = వాసుకినగుచున్నాను, **నాగానాం** = ఎన్నో శిరస్సులుగల పాములలో **అనన్తః చ అస్మి** = అనన్తుడనుగా నున్నాను **యాదసాం** = నీటిలో నివసించువారిలో **వరుణః అహం** = నేను వరుణుడనగుచున్నాను, **పితౄణాం** = పితృదేవతలలో **అర్యమా చ అస్మి** = అర్యముడనుగానున్నాను **సంయమతాం** = దండించువారిలో **యమః అహం** = నేను యముడనగుచున్నాను.

వ్యా. (**అశ్వత్థస్సర్వవృక్షాణాం**) పూజించదగిన వృక్షాలన్నింటిలో నేను రావిచెట్టుగా అవుతున్నాను. రావిచెట్టుకంటే పారిజాతం మొదలైన చెట్లు ఎన్నోరకాలుగా శ్రేష్ఠతని పొందినవైనా, భగవత్సాన్నిధ్యమున్నది గనుక పూజించతగినది రావిచెట్టే. పారిజాతం మొదలైనవాటికంటే శ్రేష్ఠమైనది అని భావం. (**దేవర్షీణాం చ నారదః**) దేవర్షులలో నేను నారదుడినౌతున్నాను. ఋషిశబ్దం '**వేదమంత్రాన్ని దర్శించినవారు**' అనే అర్థంగలది. దేవుడుగా ఉంటూ ఋషిగాకూడా ఉన్నవారు దేవర్షి. మహాభారతం మొదలైనవాటిలో ఎన్నోచోట్ల పరమవిష్ణుభక్తులైయుండటం మొదలైన గొప్పతనాలెన్నో నారదులకి చెప్పబడటం ఇక్కడ అనుసన్ధేయం. (**గన్ధర్వాణాం చిత్రరథః**) గంధర్వులలో గంధర్వరాజైన చిత్రరథుడు నేనే. (**సిద్ధానాం కపిలో మునిః**) సిద్ధపురుషులలో కపిలముని నేనే. పూర్వజన్మలలో చేసిన పుణ్యఫలంగా పుట్టినదిమొదలు అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యం, ఐశ్వర్యం, వశిత్వం అనే అష్టసిద్ధులుగలవారు

ప్రజనశ్చాస్మి కన్దర్పః సర్పాణామస్మి వాసుకిః॥ 28

అనన్తశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్।
పితౄణామర్యమా చాస్మి యమస్సంయమతామహమ్ ॥ 29

**భా॥ వృక్షాణాం పూజ్యోఽశ్వత్థోఽహమ్ । దేవర్షీణాం నారదోఽహమ్। కామధుక్–దివ్యా సురభిః।**

: కపిలం తత్ర వాసుదేవం సనాతనమ్(రా.బా.40.24) ఇతి చాహుః। అయమపి పరశురామాదివత్। *అమృతోద్భవమితి జన్మతః ప్రకర్షసూచనమ్। అమృతమత్ర జలం, మథ్యమానావస్థా సుధైవ వా। గజేన్ద్రశబ్దేన దిగ్గజా వివక్షితాః। తేషు ప్రధానతయా దిక్పాలేశ్వరస్య శచీపతేరౌపవాహ్య ఐరావతః। అమృతోద్భవత్వం చ కాకాక్షిన్యాయాదైరావతేఽప్యన్వేతవ్యమ్। రథన్తరసామోద్భవత్వం వా ద్రష్టవ్యమ్। నరాధిపశబ్దేనైవ నిర్వాహకత్వ-లక్షణోఽతిశయస్సిద్ధః *ఆయుధానామిత్యర్వాచీనాయుధపరం, సుదర్శనాద్యపేక్షయా దధీచేరస్థిసంభవస్య వజ్రస్యాపి

సిద్ధులు. "ఆదివిద్వాన్ సిద్ధః" అని కపిలులు ఆదిసిద్ధులుగా చెప్పబడుతున్నారు. "ఋషిం ప్రసూతం కపిలం మహాన్తం" (శ్వే. 5. 2) అని ఉపనిషత్తులోనూ, దదృశుః కపిలం తత్ర వాసుదేవం సనాతనమ్" (రా. బా. 40. 24) (సనాతనమైన వాసుదేవుడి అవతారమైన కపిలమునిని అక్కడ చూచిరి) అని శ్రీరామాయణంలోకూడా వీరు సర్వేశ్వరుడి అంశమని చెప్పబడింది. వీరిని సిద్ధపురుషులుగా ఎత్తుకొనటంవలన పరశురాముడు మొదలైనవారివలెనే వీరినికూడా ఒక జీవుడిగా అవతరించిన ఆవేశావతారమని గ్రహించవలెను. 26

(అశ్వానాం అమృతోద్భవం ఉచ్చైఃశ్రవసం మాం విద్ధి) గుఱ్ఱాల్లో సముద్రమథనంలోంచి వచ్చిన ఉచ్చైఃశ్రవస్ అనే గుఱ్ఱంగా నన్ను తెలిసికొనుము. ఇక్కడ అమృతశబ్దం నీటిని చెప్పుతున్నది. క్షీరాబ్ధినీటినుండి ఉద్భవించిన గుఱ్ఱంకదా ఇది! లేదా, మథించబడేటప్పుడు ఉండే అమృతంనుండి వచ్చినది అని కూడా చెప్పవచ్చు. "అముతిల్ వరుమ్ పెణ్ణముతు" (పె. తి. మొ. 6. 1. 2) అని పిరాట్టిని గురించి చెప్పేరు తిరుమంగైయాళ్వారుకూడా. (గజేన్ద్రాణాం అమృతోద్భవం ఐరావతం మాం విద్ధి) దిగ్గజాల్లో క్షీరాబ్ధినుండి వచ్చిన ఐరావతమనే ఏనుగుగా నన్ను తెలిసికొనుము. **"విద్ధి మాం అమృతోద్భవమ్"** అనే వాక్యం మధ్యమణిన్యాయంతో ముందువెనుకలు అన్వయిస్తున్నది. క్షీరాబ్ధినుండి అవతరించినదనే అతిశయం ఈ ఏనుగుకి, గుఱ్ఱానికీ ఇతిహాసపురాణాల్లో చెప్పబడే జన్మవలన వచ్చిన అతిశయం. దూర్వాసుల శాపంచేత సముద్రంలో దాగియుండటానికి పూర్వం ఈ ఏనుగు రథంతరసామంనుండి పుట్టినదిగా కూడా ప్రమాణాలు చెప్తాయి. దేవేంద్రుడి వాహనంగా ఉండటంతోనూ, జన్మవలన వచ్చే ఈ అతిశయంతోనూ కృష్ణుడు ఈ గుఱ్ఱాన్నీ, ఏనుగునీ తన అంశంగా చెప్పుతున్నాడు. (నరాణాం చ నరాధిపమ్) మనుష్యులలో నాయకుడైన రాజుగా ఉన్నవాడు నేనే. మిగతా మనుష్యులకి నాయకుడుగా ఉండటాన్నిబట్టి రాజుని తన అంశంగా చెప్పుతున్నాడు. దీనినిబట్టే "నావిష్ణుః పృథివీపతిః" (రాజు విష్ణువుకంటె వేరైనవాడు కాడు.) అనే సంస్కృతగ్రంథప్రయోగం వచ్చింది. "తిరువుడైమన్నరైక్కాణిల్ తిరుమాలై క్కణ్డేనే ఎన్నుమ్– సంపూర్ణమైన ఐశ్వర్యంగల రాజులను చూస్తే పరిపూర్ణ-విభూతులుగల శ్రియఃపతిని చూసేనే అంటూఉంటుంది" (తి. వా. మొ. 4. 4. 8) అన్నారు నమ్మాళ్వారుకూడా. 27

(ఆయుధానా మహం వజ్రమ్) ఆయుధాల్లో నేను వజ్రాయుధమును. ఇంద్రుడి ఆయుధమైయుండటాన్నిబట్టి దీనికి విశిష్టత. ఇక్కడ ఆయుధాలు అన్నది ప్రాకృతములై ఆయుధాలనే చెప్తున్నది. అప్రాకృతములైన శంఖచక్రాది పరమపురుషుడి ఆయధాలకంటే దధీచిమునివరుల ఎముకనుండి తయారైన వజ్రం చాల తక్కువదేకదా! (ధేనూనామస్మి కామధుక్) ఆవులలో అడిగినవాటినన్నింటినీ ఇచ్చే కామధేనువనే దేవలోకానికి చెందిన గోవు నేనే. అడిగినవాటినన్నింటినీ ఇచ్చేదిగానుండటమే దీనికి ఇతరగోవులకంటే విశిష్టత. (ప్రజనశ్చాస్మి కన్దర్పః) లోకంలో సంతానం కలగటానికి కారణంగా ఉండే మన్మథుడుకూడా నేనే. మన్మథుడికున్న ఈ విశేషం నా అధీనమైనదే అని భావం. లేదా, మన్మథుడు సంతానాన్ని కలిగించేటప్పుడు, ఇతరసమయాల్లోకంటే నా అంశాన్నే

**జననహేతుః కన్దర్పశ్చాహమస్మి। సర్పాః-ఏకశిరసః; నాగాః-బహుశిరసః। యాదాంసి-జలవాసినః, తేషాం వరుణోऽహమ్। దణ్డయతాం వైవస్వతోऽహమ్॥ 26-29 ॥**

**ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్ ।**
**మృగాణాం చ మృగేన్ద్రోऽహం వైనతేయశ్చ పక్షిణామ్ ॥ 30**

నికృష్టత్వాత్। ధేనూనాం-దోగ్ధ్రీణామ్। **దివ్యా సురభిరితి**। యౌగికః కామధుక్ఛబ్దోऽత్ర వ్యక్తివిశేషనిష్ఠ ఇతి భావః। ప్రజనశబ్దేన జననహేతుత్వం కన్దర్పస్యాసాధారణోऽతిశయ ఉక్తః। స మదాయత్త ఇత్యర్థః। అప్రజార్థకన్దర్పవ్యవచ్ఛేదార్థో వా ప్రజనశబ్దః। పర్యాయయోస్సర్పనాగశబ్దయోః కథం పృథగ్వ్యపదేశ ఇత్యత్రాహ-**సర్పా ఏకశిరసః; నాగా బహుశిరస** ఇతి। యాదశ్శబ్దేన వరుణస్యాపి సంగ్రహార్థమాహ-**యాదాంసి జలవాసిన** ఇతి। యద్వా జలజన్తుమాత్రం వివక్షితమ్; తేషాం పతిత్వేన సంబన్ధో వరుణ్య తత్సాజాత్యాభావాద్గ్రాహ్యః। అర్యమా-పితృరాజః। సంయమతాం-సంయచ్ఛతా- మిత్యర్థః; తదాహ-దణ్డయతామితి॥ 26-29॥

విశేషంగా పొందేదనికూడా భావం. (**సర్పాణాం వాసుకిః అస్మి**) ఒకటే తలగలవాటిని సర్పములు అని అంటారని, అటువంటి సర్పాల్లో వాసుకి తానే అని కృష్ణపరమాత్మ చెప్తున్నాడు. అమృతమథనసమయంలో మథించటానికి త్రాడుగా ఉండటం మొదలైన అతిశయాలు వాసుకికి పురాణసిద్ధమైనవి గదా! 28.

(**నాగానాం అన్తశ్చ అస్మి**) అనేకశిరస్సులుగల పాములలో నేను ఆదిశేషుడనగుచున్నాను. "**గంధర్వాప్సరస స్సిద్ధాః కిన్నరోరగచారణాః। నాన్తం గుణానాం గచ్ఛన్తి తేనానన్తోయముచ్యతే॥**" (వి.పు. 2.5.4) (గంధర్వులు, అప్సరసలు, సిద్ధులు, కిన్నరులు, పాములు, చారణులు అనే వారందరూ వీరి గుణముల ఎల్లలను (అంతమును) చూడలేదుగనుక వీరు అనంతుడు అని అనబడుచున్నాడు) అన్నది అనన్తశబ్దంచతనే సిద్ధమైన గుణవివేషం. ఆదిశేషుడు అనే వీరిమరియొక తిరునామముకూడ "**శెన్ఱాల్ కుడైయామ్**" (ము.తి.వం. 53) "**నివాసశయ్యాసన-పాదుకా**" (స్తో.ర. 40) అనే ప్రమాణాలప్రకారం వీరి శేషత్వవిశేషాన్ని చూపుతున్నది. (**వరుణోయాదసామహం**) జలములలో నివసించేవారిలో నేను వరుణుడనగుచున్నాను. వరుణుడినికూడా నీటిలో నివసించేవాడుగా చెప్పుతున్నపుడు ఇది "**నిర్ధారణే షష్ఠీ**' అవుతుంది. మిగతా జలవాసులకు నాయకుడైయుండటం అతడికున్న విశేషం. లేదా, "యాదసామ్" అని జలజంతువులను మాత్రం చెప్పుతున్నట్లు తీసుకొంటే, ఈ షష్ఠీవిభక్తిని "**సంబంధసామాన్యే షష్ఠీ**" అని చెప్పి, "నేను వారికి పతియైన వరుణుడనగుచున్నాను" అని అర్థం చెప్పుకొనవలెను. (**పితౄణా మర్యమా చాస్మి**) నేను పితృదేవతలలో అతిశయాన్ని పొందిన అర్యమా అగుచున్నాను. "పితృదేవతలకి రాజుగానున్నవాడు అర్యముడు" అని తాత్పర్యచంద్రిక చెప్తున్నది. (**యమః సమ్యమతా మహమ్**) శిక్షించేవారిలో శ్రేష్ఠతని పొందినవాడు ధర్మరాజనే యముడే అన్నది సర్వలోకప్రసిద్ధం. 29

30.ప్రతిపదార్థం:<u>దైత్యానాం</u> = అసురులలో <u>ప్రహ్లాదః చ అస్మి</u> = ప్రహ్లాదునిగాకూడ అగుచున్నాను; **కలయతాం** = (దుఃఖమును కలిగించు) ఆలోచనగలవారిలో **కాలః అహం** = (మరణదుఃఖాన్ని కలిగించే) కాలుడుగా నేను అగుచున్నాను. **మృగాణాం** = జంతువులలో **మృగేన్ద్రః చ అహం** = మృగములకు రాజయిన సింహముగా నేను అగుచున్నాను **పక్షిణాం** = పక్షులలో <u>వైనతేయః చ</u> = గరుడుడుగాకూడ నేను అగుచున్నాను.

వ్యా. (**ప్రహ్లాదః చ అస్మి దైత్యానాం**) అసురులలో నేను ప్రహ్లాదుడనగుచున్నాను. "**ఉపమానమశేషాణాం సాధూనాం యస్సదాऽభవత్**(వి.పు. 1.15.156) (అందరు సాధువులకును ఎల్లప్పుడును ఎవడు ఉపమానమైనాడో) అని సాధువులందరికిని ఉదాహరణమవటమే ప్రహ్లాదుడికి ఉన్న విశిష్టత. (**కాలః కలయతాం అహం**) ఒకరికి అపకారం చెయ్యాలనుకొనేవారిలో నేను కాలుడు అవుతున్నాను. "**అహమేవాక్షయః కాలః**"(33) అని నిత్యమైన కాలతత్త్వంగురించి ముమ్ముందు శ్లోకంలో చెప్పబడబోతుందిగనుక ఇక్కడ కాలశబ్దం దానిని చెప్పదు. యముడిని

**భా॥ అనర్థప్రేప్సుతయా గణయతాం మధ్యే కాలః-మృత్యురహమ్॥ 30 ॥**

**పవనః పవతామస్మిరామశ్శస్త్రభృతామహమ్ ।**
**ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసమాస్మి జాహ్నవీ ॥ 31**

**భా॥ పవతాం- గమనస్వభావానాం పవనోऽహమ్। శస్త్రభృతాం రామోऽహమ్। శస్త్రభృత్త్వమత్ర**

30.తా.చం.॥ *ఉపమానమశేషాణాం సాధూనాం యస్సదాऽభవత్(వి.పు.1.15.156) ఇత్యాదినా ప్రహ్లాదోత్కర్షః। *అహమేవాక్షయః కాలః (33) ఇతి నిత్యస్య కాలతత్త్వస్య పరస్తాద్వక్ష్యమాణత్వాత్ యమస్య చ పూర్వముక్తత్వాత్తద్వ్యతిరిక్తః పురువిశేష ఇహ కాలశబ్దేన వివక్షితః; అచేతనస్య చ కాలస్య గణయితృత్వం న యుజ్యతే; కలయతామిత్యస్య విజ్ఞాతృమాత్రపత్వే తేషు కాలస్య నిర్ధారణమయుక్తమ్; అతస్తదుచితమర్థవిశేషం దర్శయతి అనర్థేతి। నహి మరణాతిరిక్తోనర్థ ఇతి భావః। మృగేన్ద్రశబ్దేనైవ సింహస్యాతిశయస్సిద్ధః। పక్షిషు వైనతేయస్య వేగాతిశయాద్వేదమయత్వాదినా చోత్కర్షః ॥ 30 ॥

*పవతామిత్యనేన పవనాసాధారణక్రియా వివక్షితా చేన్నిర్ధారణం నోపపద్యతేతి తదుపపత్తయే **గమనస్వభావానామి**త్యుక్తమ్। అజస్రగమనశీలానామిత్యర్థః। పవనప్రేరితా ఏవ హి తారకాదయోऽప్యజస్రం

గురించి ఇదివరకే చెప్పి ఉన్నందున, కాలశబ్దం అతడినిగురించీ చెప్పదు. కనుక యముడి అధికారులలో ఒకడు, మరణాన్ని కలిగించేవాడు అని పురాణాల్లో ప్రసిద్ధుడైన కాలుడనేవాడు ఇక్కడ చెప్పబడుతున్నాడని చెప్పుటమే తగినది. "**కలయతాం**" అనే పదం సాధారణంగా తెలిసినవారిని చెప్పుతున్నదని చెప్పుకుంటే, వారిలో కాలుడికి నిర్ధారణార్థం కుదరదు. కనుక, కాలశబ్దంతాలూకు అర్థాన్నికూడా మనసులో పెట్టుకొని చూసినప్పుడు ఇక్కడ '**కలయతాం**' అన్నది- చెడుని కలిగించే ఆలోచనచేసేవారిని చెప్తున్నది అనే తీసుకోవాలి. మరణమనే చెడుని కలిగించాలని భావించేవాడుగనుక కాలుడు చెడుని కలిగించే ఆలోచనచేసేవారిలో నాయకత్వం పొందిన వాడు. మరణంకంటే ఎక్కువచెడు లేదుగదా! **కలయతాం** అని భావిస్తున్నవారిని చెప్పటంచేతనూ ఇక్కడ కాలశబ్దం చేత అచేతనమైన కాలాన్ని అర్థంగా చెప్పటం కుదరదు. కనుక మరణాన్ని కలిగించే హంతకుడే అర్థం కావాలి. (**మృగాణాం చ మృగేన్ద్రోహమ్**) జంతువులలో మృగేంద్రమైన సింహం నేనే. జంతువులకి రాజు అని చూపే మృగేంద్రశబ్దమే సింహానికి మిగతా జంతువులకంటే విశేషాన్ని చెప్తున్నది. (**వైనతేయశ్చ పక్షిణామ్**) పక్షులలో గరుడుడిని నేనే. మిగతా పక్షులకంటే ఎక్కువ వేగమున్నవాడు గనుకను, పరమాత్మవస్తువయిన విష్ణువుకి వాహనంగనుకనూ "**సుపర్ణోऽసి గరుత్మాన్**" (యజుస్సంహిత.4.1.42) అనే వేదవాక్యంలో వేదరూపుడని చెప్పబడినందునా, వినతాకుమారుడుగా పుట్టిన గరుడుడికి మిగతా పక్షులకంటే అతిశయం సుప్రసిద్ధంగదా! 30.

31.ప్రతిపదార్థం:**పవతాం** = కదలుటస్వభావముగాగలవాటిలో **పవనః అస్మి** = నేను గాలిని అగుచున్నాను **శస్త్రభృతాం** = ఆయుధధారులందు **అహం రామః** = నేను (దశరథచక్రవర్తికుమారుడనైన) రాముడనగుచున్నాను. **ఝషాణాం** = నీటిలో బ్రతుకు పెద్దమీనములలో **మకరః చ అస్మి** = మొసలిగానగుచున్నాను. **స్రోతసాం** = ప్రవహించు నదులలో **జాహ్నవీ అస్మి** = నేను గంగనగుచున్నాను.

వ్యా. (**పవతాం పవనః అస్మి**) కదలుట స్వభావముగా గలవాటిలో నేను గాలిని అగుచున్నాను; ఇక్కడ 'పవతాం' అనే పదానికి "**ప్రస్ఫోటనం తు పవనమ్**"(వైజ.పాతాళ.పురా.66) అనే నిఘంటువుప్రకారం తట్టటం పొంగవేయటం, కొట్టటం మొదలైనక్రియలే స్వభావంగానున్న అనే అర్థమున్న వస్తువులలో గాలి చేరదు గనుక నిర్ధారణార్థం కుదరదు. కనుక, 'ఎప్పుడూ కదలటమే స్వభావంగానున్నవాటిలో' అని ఈ పదానికి అర్థం గ్రహించబడింది. గాలివలన త్రోయబడుతూనే ఈ లోకంలో పలువస్తువులు కదలటం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం గనుక కదలుతున్నవాటిలో గాలే చాలాగొప్పది అని తెలుతున్నది. (**రామః శస్త్రభృతాం అహమ్**)

**విభూతిః, అర్థాన్తరాభావాత్। ఆదిత్యాదయశ్చ క్షేత్రజ్ఞా ఆత్మత్వేనావస్థితస్య భగవతశ్శరరతయా ధర్మభూతా ఇతి శస్త్రభృత్త్వస్థానీయాః ॥ 31 ॥**

**సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున! ।**
**అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ॥ 32**

పరిభ్రమన్తి। సోమపవనాదిష్వివాత్ర శోధనాన్వయిగమనమిహావివక్షితమ్। *రామశ్శస్త్రభృతామహమితి పరశురామస్యాపి జేతా రావణహన్తా రామో వివక్షిత ఇతి తదుచితమమోఘశస్త్రత్వలక్షణమతిశయమాహ-**శస్త్రభృత్త్వమత్ర విభూతి**రితి। పూర్వోత్తరేష్వివ రామ ఏవ విభూతిః కిం న స్యాదిత్యత్రాహ-**అర్థాన్తరాభావాది**తి। అచిద్విశేషస్య చేతనాన్తరస్య వా శస్త్రభృచ్ఛబ్దవాచ్యస్యాత్రాసంభవాదిత్యర్థః। అర్థాన్తరాణాం మధ్యే స్వాసాధారణధర్మవిశేషనిర్దేశే రీతిభఙ్గః స్యాదిత్యత్రాహ-**ఆదిత్యాదయశ్చే**తి। శస్త్రభృత్త్వస్యాన్యేషాం చ భగవన్తం ధర్మిణం ప్రతి ధర్మత్వమవిశిష్టమిత్యేకైవ రీతిః; నిర్ధారణానిర్ధారణభేదవన్ముఖభేదమాత్రం న దోష ఇతి భావః। తత్రాదిత్యశబ్దేన *జ్యోతిషాం రవిరంశుమాన్(21) ఇత్యుక్తో రవిర్వివక్షితః। *ఆదిత్యానామహం విష్ణురిత్యుక్తస్త్వాదిత్యో రామతుల్యః। మకరో మత్స్యరాజః। స్రోతస్సు జాహ్నవ్యాః విష్ణుపదోద్భవత్వసర్వజ్ఞశిరోధృతత్వత్రైలోక్యప్రవృత్తత్వాదిభిరతిశయః॥31

ఆయుధం ధరించినవారిలో నేను దశరథచక్రవర్తి కుమారుడైన రాముడను. పరశురాముడికి, బలరాముడికీ కూడా ఒక చేతనుడిరూపంలో అవతారములే అయినా పరశురాముడినికూడా జయించిన రాముడే ఆయుధాన్ని ధరించినవారిలో శ్రేష్ఠుడు అన్నది రావణాది రాక్షసులనేకులని చంపటంతోనే తెలుస్తున్నదిగనుకనూ, ఇక్కడ రామశబ్దంచేత దశరథరాముడినే అర్థంగా గ్రహించటం ఉచితం. కృష్ణుడూ, రాముడూ ఒకరే అయినా, కృష్ణుడు రాముడిని ఇక్కడ తనవిభూతిగా చెప్పడం తగునా? అంటే, ఇక్కడ రాముడిని విభూతిగా తీసుకొనకుండా, ఆయుధంధరించి నిలచిన లక్షణాన్ని విభూతిగా తీసుకొంటే, చక్కగా సరిపోతుంది. ఇలా తీసికొంటే, రీతిభంగం వస్తుందే అనే సందేహం అక్కరలేదు. ఎందువలనంటే, ఆదిత్యుడు(21), శంకరుడు(22), మొదలైన జీవులుకూడా తమకి ఆత్మగానున్న పరమపురుషుడికి శరీరాలుగా ఉంటూ, అతడిని వదలని ప్రకారములుగా (ధర్మంగా) నున్నవారుగనుక సర్వేశ్వరుడికి విభూతిగా ఇక్కడ చెప్పబడుతున్నారు. సర్వేశ్వరుడి ప్రకారమైన శస్త్రభృత్త్వం (ఆయుధంధరించియుండటం) వంటివారే వాళ్ళు. కనుక రీతిభంగమూ లేదు. కొన్నిచోట్ల నిర్ధారణార్థం, మరికొన్నిచోట్ల సంబంధసామాన్యార్థం తీసుకుంటున్నట్లే ఇక్కడకూడా '**ఆదిత్యానామహం విష్ణుః**'(21), '**వృష్ణీనాం వాసుదేవోఽస్మి**(37) అన్నచోట్లకూడా విభూతిగా ఎత్తుకొనబడేవాడు ఇతడి వేరొక అవతారమే గనుక, ఆ అవతారపు ప్రత్యేకాతిశయం విభూతిగా గ్రహించబడుతున్నది. ఈవిధంగా ముఖభేదమాత్రమేగనుక, విరోధంలేదు. (**ఝషాణాం మకరశ్చాస్మి**) నీటిలో జీవించే పెద్దచేపలలో నేను మొసలిఅనే చేపను. మొసలి అనే చేప చేపజాతికి రాజు అనేదే విశేషం. (**స్రోతసామస్మి జాహ్నవీ**) ప్రవహించేనదులలో గంగానదిగా ఉన్నాను నేను. చతుర్ముఖుడి చేతిలో కమండలంలో ధర్మజలంగా చతుర్భుజుడైన సర్వేశ్వరుడు త్రివిక్రముడై పెరిగినప్పుడు అతడి శ్రీపాదాన్నితెలిసికొని, ఉపయోగించుకొని విష్ణువు పాదాన్ని అభిషేకించగా ఆ పాదంనుండి ప్రవహించిన వచ్చినజలమని కీర్తించబడి, శంకరుడి జటల్లో నిలచినదిగా, మూడులోకాల్లోనూ ప్రవహించటం, గంగ, గంగ అనే వాచకంతో ఘోరపాపాలన్నింటినీ కడిగివేయటం మొదలైన మహత్త్వాలు మిగతానదులకంటే గంగకున్న ప్రత్యేకమైన గొప్పతనాలు. 31.

32. ప్రతిపదార్థం: **అర్జున** = అర్జునా! **సర్గాణాం** = సృష్టించబడేవాటికి **ఆదిః** = కారణమైన సృష్టించువారును, **అన్తః** = (చివరగా వాటిని) నాశంచేసేవారును, **మధ్యం చ** = మధ్యన వాటిని రక్షించువారును **అహం ఏవ** = నేనే, **విద్యానాం** = విద్యలలో **అధ్యాత్మవిద్యా** = ఆత్మపరమాత్మలగురించిన జ్ఞానాన్ని తెలిపే అధ్యాత్మవిద్యను **అహం ఏవ** = నేనే **ప్రవదతాం** = (జల్పం, వితండ, వాదం అనే మూడురకాల) వాదాలను చేసేవారి (వాదపద్ధతులలో) **అహం** = నేను **వాదః** = (తత్త్వనిర్ణయంకొఱకు వచ్చిన) వాద మగుచున్నాను.

**భా॥ సృజ్యన్త ఇతి సర్గాః, తేషాం ఆదిః–కారణం; సర్వదా సృజ్యమానానాం సర్వేషాం ప్రాణినాం తత్రతత్ర స్రష్టారోఽహమేవేత్యర్థః। తథాఽన్తః–సర్వదా సంహ్రియమాణానాం తత్రతత్ర సంహర్తారోఽప్యహ మేవ। తథా చ మధ్యం పాలనమ్; సర్వదా పాల్యమానానాం పాలయితారశ్చాహ మేవేత్యర్థః జల్పవితణ్డాది కుర్వతాం తత్త్వనిర్ణయాయ ప్రవృత్తో వాదో యస్సోఽహమ్ ॥ 32 ॥**

32.తా.చం.॥ సర్గశబ్దేన సృష్టిమాత్రవివక్షాయాం *ఆదిరన్తశ్చేత్యాదినాఽన్వయాయోగాత్కర్మార్థోఽత్ర సర్వశబ్ద ఇత్యాహ- **సృజ్యన్త ఇతి సర్గా** ఇతి। ఆదిమధ్యాన్తశబ్దానామత్రావయవవిశేషాద్యర్థతయా న యుక్తా, అనతిశయితార్థత్వాత్। నాపి కాలవిశేషార్థతా, కాలస్య వక్ష్యమాణత్వేనాత్ర పృథగ్వ్యపదేశప్రయోజనాభావాత్। నచోత్పత్త్యాదిక్రియామాత్రార్థతా, *ఉద్భవశ్చ భవిష్యతామ్(35) ఇతి వక్ష్యమాణేన పౌనరుక్త్యప్రసఙ్గాత్। నచేశ్వరస్యైవ కారణత్వాదికమిహోచ్యతే *అహమాదిశ్చ మధ్యం చ(20) ఇత్యుపక్రమేణ కృతకరత్వాత్। నచేదం సామాన్యతస్తన్నిగమనం, ఉపర్యుపరి వచనాత్। తస్మాల్లోకసిద్ధోత్పత్త్యాదిహేతుపరత్వమేవోచితం లక్షణయా। తత్రాప్యుపాదానకారణస్య *బీజం మాం సర్వభూతానాం(7.10) ఇత్యుక్తత్వాచ్చ నిమిత్తకారణమాత్ర-మిహ వివక్షితమ్। సర్గాణామిత్యవిశేషవచనేన సర్వదేశకాలవర్తిసృజ్యప్రతియోగికసర్వనిమిత్తకారణవర్గస్య స్వాధీనత్వమభిప్రేతమ్। తదేతదఖిలమభిసంహితం-**సర్వదే**త్యాదివాక్యత్రయేణ। అధ్యాత్మవిద్యా-జీవపరమాత్మ-యాథాత్మ్యవిద్యా। సా విషయతః ఫలతశ్చ విద్యాన్తరేభ్య ఉత్కృష్టా। *ప్రవదతామితి నాన్యోన్యవివాదమాత్రం వివక్షితం, తత్ర వాదాఖ్యవిశేషస్యాస్మరణాత్, *అధ్యాత్మవిద్యా విద్యానామితి విద్యాప్రసఙ్గాత్తదర్థకథావిషయ-త్వోపపత్తేః। న చ *సత్త్వం సత్త్వవతామితివిద్వాదాఖ్యకథావిశేషవత్త్వమభిప్రేతం; అన్యాపేక్షయాఽతిశయసూచన

వ్యా. (**సర్గాణాం ఆదిః అన్తశ్చ మధ్యం చ అహమేవ**) సృష్టించబడే పదార్థాలను మొదట సృష్టించేవాడుగను, చివరను సంహరించేవాడుగను, మధ్యను రక్షించేవారును నేనే. సర్గశబ్దం మిగతా చోట్లవలెనే సృష్టినే చెప్పేది అయితే, 'దానికి మొదటు, చివర, మధ్య నేనే' అన్నది అర్థంలేనిదిగనుక, "**సృజ్యన్త ఇతి సర్గాః**" అనే కర్మణివ్యుత్పత్తిచేత సర్గశబ్దం సృష్టించబడేవాటిని చెప్పేదిగా తీసుకొనవలెను. వాటికి "మొదలు, చివర, మధ్య" అని వాటి అవయవవిశేషం మొదలైనవాటిని చెప్పేదిగా తీసుకొన్నట్లైతే, వాటికంటే, వేరుకాదుగనుక నిర్ధారణాది అర్థాలు కుదరవు. "**అహమేవాక్షయః కాలః**" అని తరువాతి(33)శ్లోకంలో కాలాన్ని చెప్పబోతున్నాం గనుక ఇక్కడ "మొదలు, చివర, మధ్య" అని కాలాన్ని చెప్పేదిగా చెప్పటమూ కుదరదు. "**ఉద్భవశ్చ భవిష్యతామ్**"(34) అని ఉత్పత్తిక్రియని వేరుగా చెప్పబోతుండటంవలన ఆదీత్యాదులు ఉత్పత్తిక్రియని చెప్పటమూ సాధ్యంకాదు. సర్వేశ్వరుడి సృష్టి, స్థితి, సంహారకారణత్వమే ఇక్కడ చెప్పబడుతున్నదని తీసుకోవచ్చునే అంటే "**అహమాదిశ్చ మధ్యం చ భూతానాం అన్త ఏవ చ**"(20) అని ఈ ప్రకరణారంభంలోనే దాన్ని చెప్పినందువలన మళ్ళీ దాన్ని చెప్పవలసినది లేదు. దాన్నే సాధారణమైనదిగా ఇక్కడ నిగమనం చేస్తున్నదనుకుంటే, తరువాతకూడా ఎన్నో శ్లోకాలున్నాయిగనుక దీన్ని నిగమనవాక్యం అనటమూ కుదరదు. కనుక, లోకంలో సృష్టించబడేవాటినన్నింటినీ మొదట సృష్టించేవారుగను, చివరని సంహరించేవారుగను, మధ్యని రక్షించేవారుగను ఉన్నవారినే ఈ పదాలు లక్షణావృత్తిచేత చూపుతున్నాయని తీసుకోవటమే తగియున్నది. ఆ సృష్టిస్థితిలయకారణాల్లో ఉపాదానకారణం "**యచ్చాపి సర్వభూతానాంబీజం తదహమ్**"(39) అని మున్ముందు చెప్పబోతున్నందున, ఇక్కడ సృష్టిస్థితిసంహారాలకి నిమిత్తకారణంగా ఉన్నవారిని చెప్పటమే తగియుంటుంది. అందులోకూడా "**సర్గాణాం**" అని సృష్టించబడేవాటిని సాధారణంగా చెప్పటంవలన, అన్నికాలాల్లో, సృష్టించి, సంహరించి రక్షించబడే అన్నిప్రాణులకీ ఆయా సృష్టించేవారుగ, సంహరించేవారుగ, రక్షించేవారుగానూ ఉన్నవారిని "**ఆది, అన్తః, మధ్యం**" అనే మూడుపదాలూ క్రమంగా చెప్తున్నట్లు చెప్పటమే తగినదౌతుంది. (**అధ్యాత్మవిద్యా విద్యానాం**) విద్యలలో జీవపరమాత్మల స్వరూపాన్ని గురించిన యథార్థాన్ని చెప్పే అధ్యాత్మవిద్య నేనే. చెప్పబడే విషయంచేతనూ, దీనికి శిరోభూతమైన మోక్షమే ఫలంగానుండటంవలననూ, మిగతావిద్యలకంటే దీని శ్రేష్ఠత స్పష్టం. (**వాదః ప్రవదతాం అహం**) తర్కం తెలిసిన

అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వస్సామాసికస్య చ ।
అహమేవాక్షయః కాలః ధాతాహం విశ్వతోముఖః॥ 33

**భా॥ అక్షరాణాం మధ్యే *అకారో వై సర్వా వాక్ ఇతి శ్రుతిసిద్ధస్సర్వవర్ణానాం ప్రకృతిరకారోఽహమ్।**

సంభవే తత్పరిత్యాగాయోగాత్। అతః *ప్రవదతామితి కథాత్రయసాధారణరూపమిహ వివక్షితం; తదాహ- **జల్పవితణ్డాది కుర్వతా**మితి। **తత్త్వనిర్ణయాయ ప్రవృత్త** ఇత్యనేన స్వల్పఫలవిజిగీషుకథాతోఽతిశయితాపవర్గ-పర్యవసితఫలత్వేన వాదస్యోత్కర్షప్రదర్శనమ్॥ 32 ॥

33.తా.చం॥ బహవృచోపనిషది శ్రూయతే-*అ ఇతి బ్రహ్మేతి। తథా *అకారో వై సర్వా వాక్సైషా స్పర్శోష్మభిర్వ్యజ్యమానా బహ్వీ నానారూపా భవతి ఇతి శ్రుత్యైవ ప్రపఞ్చితం ప్రకృతిత్వమాహ-**సర్వవర్ణానాం ప్రకృతిరి**తి। నిర్ధారణౌపయికబహుత్వసిద్ధ్యర్థం ప్రత్యయార్థం దర్శయతి-**సామాసికస్సమాససమూహ** ఇతి।

తార్కికులు చేసే తార్కికవాదాల్లో తత్త్వనిర్ణయంకోసం ఏర్పడ్డ వాదాన్ని నేను. తర్కవాదరకాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి. 1.**జల్పం**. వాదిగాని ప్రతివాదిగాని తన పక్షానికి సాధకాలను, ప్రతిపక్షంలో దోషాలనీ చెప్పి, తాను జయించాలనే కోరికతో చేసే మాటల యుద్ధానికి జల్పం అని పేరు. 2.**వితండం**.- తనపక్షాన్ని స్థాపించే ప్రయత్నం చెయ్యకుండా, ప్రతిపక్షానికి దోషాన్నే చెప్పే వాదం వితండమని చెప్పబడుతుంది. 3. **ఛలం**- ప్రతిపక్షి ఊహించని విషయాన్ని వాడిమాటలకి అర్థంగా తెచ్చిపెట్టి వాదించటం ఛలం అనబడుతుంది. 4.**వాదం**- వాదిప్రతివాదిపక్షాల్లో ఎందులోనూ పక్షపాతంలేకుండా "యథార్థాన్ని తెలిసికొనాలి" అనే ఏకైకదృష్టితో చెయ్యబడే పరిశీలనకి వాదం అని పేరు. ఈవిధంగా పలువిధాలైన తర్కవాదాల్లో, యథార్థాన్ని నిర్ణయించటానికి చేసేవిగనుక శ్రేష్ఠమైన వాదమనేది నా అంశమౌతుందని భావం. జల్పం మొదలైనవాటివలన తాత్కాలికమైన పొగడ్త మొదలైన అల్పఫలాలనే పొందవచ్చు. యథార్థాన్ని తెలిసికొనటానికి చేయబడే వాదంమాత్రం మోక్షపర్యన్తమైన నిరంతర ఫలాలను ఇయ్యగలిగేది గనుక వాటికంటే శ్రేష్ఠమైనదని తాత్పర్యం. (అర్జున) తెల్లని మనసుగలవాడుగనుక ఈ అరుదైన అర్థాలను నీకు నేను చెప్తున్నానని భావం. 32.

33.ప్రతిపదార్థం: అక్షరాణాం = అక్షరములలో అకారః అస్మి = నేను అకారముగా అగుచున్నాను. సామాసికస్య చ = సమాససమూహములో ద్వన్ద్వః అస్మి = ద్వంద్వసమాసమగుచున్నాను. అక్షయః కాలః = నాశములేని కాలము అహం ఏవ = నేనే. విశ్వతోముఖః = నాలుగువైపుల ముఖములుగల ధాతా = (అండములోనుండు వస్తువులను) సృష్టించువాడైన చతుర్ముఖుడును అహమ్ = నేనే.

వ్యా. (అక్షరాణాం అకారోఽస్మి) అక్షరాలలో అకారంగా ఉన్నాను నేను. "అకారో వై సర్వావాక్; సైషా స్పర్శోష్మభిర్వ్యజ్యమానా బహ్వీ నానారూపా భవతి"[అకారమే అన్ని వాక్కులును అగుచున్నది; అటువంటి ఈ అకారం 'స్పర్శమ్'(**హల్లులు**) అనబడే ('క'మొదలు 'మ'వరకూ ఉన్న ఇరవైయైదు) అక్షరాలవలనను, '**ఊష్మములు**' అనబడే (శషసహ అనబడేనాలుగు) అక్షరాలచేతనూ బయటపడే అనేకములుగా ఎన్నో రూపాలుగలవిగను అగుచున్నది] అని అకారం మిగతా అక్షరాలన్నింటికీ మూలకారణమైయున్నది అని ఉపనిషత్తులోనే స్పష్టంగా చూపబడింది. "యద్వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాన్తే చ ప్రతిష్ఠితః। తస్య ప్రకృతిలీనస్య యః పరస్స మహేశ్వరః॥" (తై.నా. 10.24) [వేదం ఆరంభంలోనూ చివరనూ పలకబడేదై, తనకి మూలకారణమైన అకారంలో ఒదిగిన ఓంకారానికి ఎవడు అర్థమో అతడే సర్వేశ్వరుడు] అని నారాయణవల్లికూడా దీన్నే చూపింది. దీనివలననే మరొక ఉపనిషత్తులోకూడా "అ ఇతి బ్రహ్మ" [బహ్వృచ] [వాక్కులకి మూలకారణమైన అకారమే అర్థాలకి మూలకారణమైన బ్రహ్మము అగుచున్నది] అని పఠిస్తున్నది. దీన్నే తిరువళ్ళువరుకూడా తమ తిరుక్కురళనే ప్రసిద్ధతమిళగ్రంథంలో మొదటి పాశురంలో "అకరముదల్ ఎళుత్తెల్లామ్ ఆదిబగవన్ ముతఱ్ఱే ఉలకు'-'అకారమనే మొదటి అక్షరమే అన్నీ. ఆదిభగవానుడే మొదటివాడుగా గలది లోకం' అని పాడేరు. ఈ విధంగా అన్ని అక్షరాలకీ మూలకారణమైయుండే అతిశయంతో సర్వజగత్కారణుడైన

**సామాసికః-సమాససమూహః, తస్య మధ్యే ద్వన్ద్వసమాసోఽహమ్; స హ్యుభయపదార్థప్రధానత్వేనోత్కృష్టః। కలాముహూర్తాదిమయోఽక్షయః కాలోఽహమేవ। సర్వస్య స్రష్టా హిరణ్యగర్భశ్చతుర్ముఖోఽహమ్।33।**

మృత్యుస్సర్వహరశ్చాహం, ఉద్భవశ్చ భవిష్యతామ్।
కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా॥ 34

పూర్వోత్తరాన్యపదార్థప్రధానేభ్యోఽవ్యయీభావతత్పురుషబహువ్రీహిభ్యో ద్వంద్వస్యోత్కర్షమాహ-**స హ్యుభయే**తి। అక్షయశబ్దేన *కలా ముహూర్తాః కాష్ఠాశ్చ(నా), *కలాముహూర్తాదిమయశ్చ కాలః(వి.పు.4.1.84)ఇతి శ్రుతి-స్మృత్యాదిబహువిధవికారరూపలోకక్షయహేతుభూతానన్తావచ్ఛేదే సత్యపి స్వరూపతోఽనాద్యనన్తత్వం వివక్షిత మిత్యభిప్రాయేణాహ-**కలే**తి। *అనాదిర్భగవాన్కాలో నాన్తోఽస్యద్విజ విద్యతే(వి.పు.1.2.26), *కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృత్తో నాన్తో న చాదిర్న చ మేఽస్తి మధ్య ఇత్యాదిభిరిదం కాలాధిష్ఠాతృత్వం వ్యక్తమ్। ధాతృశబ్దరూఢ్యా విశ్వతోముఖత్వవిశేషణేన చ హిరణ్యగర్భ ఏవాత్రోచ్యత ఇత్యభిప్రాయేణాహ-**సర్వస్యే**తి।

సర్వేశ్వరుడు “**అక్షరాలలో అకారము నేనే**” అంటున్నాడు. (**ద్వంద్వస్సామాసికస్య చ**) సమాసాల సమూహాలలో ద్వంద్వసమాసం నేనే. నిర్ధారణార్థానికి అంగంగా ఎన్నో వస్తువులు సిద్ధించాలిగనుక “**సామాసికస్య**” అనే పదంలో ప్రత్యయం సమూహార్థంలో వచ్చినట్టుగా తీసికొని “సమాససమూహం” అని అర్థం చెప్పబడింది. సమాసాల్లో “ఉపనది” (నదికి దగ్గరలో) మొదలైనవాటిలో వచ్చే అవ్యయీభావసమాసం (ఉప మొదలైన) మొదటి పదంతాలూకు అర్థాన్ని ముఖ్యంగాగలది. దీన్నే “**పూర్వపదార్థప్రధానం అవ్యయీభావసమాసమ్**” అని వైయాకరణులు చెప్తారు. “**రాజపురుషః**” (రాజుగారి మనిషి) మొదలైనవాటిలో వచ్చే తత్పురుషసమాసం రెండవపదంతాలూకు అర్థాన్నీ, “**కల్యాణగుణగణః**” (కల్యాణగుణములు గలవాడు)వంటి వాటిలో వచ్చే బహువ్రీహి సమాసం మొదటిపదంతాలూకు అర్థాన్నీ- రెండింటి లోనూ భిన్నభిన్నమైన పదంతాలూకు అర్థాన్ని ముఖ్యమైనదిగా గలవి. దీన్నే “**ఉత్తరపదార్థప్రధానం తత్పురుషసమాసమ్**” “**అన్యపదార్థప్రధానం బహువ్రీహిసమాసమ్**” అని వైయాకరణులు చెప్పుతుంటారు. “**రామలక్ష్మణౌ**” (రాముడు లక్ష్మణుడు) మొదలైన స్థలాల్లో వచ్చే ద్వంద్వసమాసం రెండుపదాల అర్థమూ ముఖ్యంగా గలదే. దీన్నే “**ఉభయపదార్థప్రధానమ్**” అని వైయాకరణుల వాక్యం. ఈ విధంగా రెండుపదాల అర్థాలకీ ముఖ్యత్వాన్ని కలిగియుండటమనే అతిశయం ఈ సమాసానికి ఉన్నది. దీన్నే చెప్పుతూ “సమాసాల్లో నేను ద్వంద్వసమాసం” అని వైయాకరణుల ప్రయోగాన్ని ముఖ్యంగా తననుగా చెప్పుతున్నాడు కృష్ణపరమాత్మ. (**అహమేవాక్షయః కాలః**) నాశంలేని కాలం నేనే అవుతున్నాను. “**కలాముహూర్తాః కాష్ఠాశ్చ అహోరాత్రాశ్చ సర్వశః**”(తై.నా. 1.8) **కలాముహూర్తాదిమయశ్చ కాలః**”(వి.పు. 4.1.84) అని శ్రుతిస్మృతులలో చెప్పబడిన కల, ముహూర్తం, కాష్ఠ, పగలు, రాత్రి మొదలైన లోకక్షయహేతువులైన పలు అవయవాలను గలదిగా నున్నప్పటికీ కాలమనేది స్వరూపంలో ఆది,అంతం లేనిదిగనుక “**అక్షయః**” (నాశం లేనిది) అని విశేషించబడుతున్నది. “**అనాదిర్భగవాన్ కాలః నాన్తోఽస్య ద్విజ విద్యతే**” (వి.పు. 1.2.26) (బ్రాహ్మణా! అతిశయంగల కాలం ఆది, అంతము లేనిది) “**కాలోఽస్మి లోకక్షయకృత్ ప్రవృత్తః నాన్తో న చాదిర్న చ మేఽస్తి మధ్యమ్**” (లోకానికి నాశాన్ని కలిగించటానికి ఏర్పడినకాలంగా నేను అవుతున్నాను. కాలవిశిష్టుడనైన నాకు అంతంగాని, ఆదిగాని మధ్యగాని లేవు) అని సర్వేశ్వరుడు కాలాన్ని అధిష్ఠించియున్నాడని, కాలానికి ఆదిమధ్యాంతాలు లేవనీ చూపబడింది. దీనివలననే, 'నాశంలేని కాలాన్ని అవుతున్నాను నేను' అని అంటున్నాడు కృష్ణపరమాత్మ. (**ధాతాఽహం విశ్వతోముఖః**) నాలుగు వేదాలనీ పఠించటానికి తగినట్లుగా నాలుగు దిక్కుల్లోనూ -నాలుగు ముఖాలు గలవాడు గనుక “చతుర్ముఖుడు” అని పేరుపొందినవాడై, అండంలోనున్న వస్తువులను సృష్టించేవాడుగనుక 'ధాతా' అనబడే హిరణ్యగర్భుడను (బ్రహ్మ) నేనే. ధాతృశబ్దం అమరం మొదలైన నిఘంటువులలో బ్రహ్మనిచెప్పే పేరుగా చెప్పబడిందిగనుక “**విశ్వతోముఖః**” అనే శబ్దం నాలుగుదిక్కుల్లోనూ ముఖాలుగల చతుర్ముఖుడిని చెప్పేదిగా గ్రహించబడింది. కర్మఫలాన్నిచ్చేవాడు సర్వేశ్వరుడేగనుకనూ, ఇది సర్వేశ్వరవిభూతిని చెప్పే ప్రకరణం గనుకనూ ధాతృశబ్దానికి “కర్మఫలవిధాత” అని కొందరు అర్థం చెప్పటం కుదరదు. “**ధాతాఽహమ్**” అన్న దీనివలనా, “**రుద్రాణాం శఙ్కరశ్చాస్మి**”(23) అన్నదానివలనా, త్రిమూర్తులలో మిగతా ఇద్దరుమూర్తులు తన విభూతులేనని చూపించేదన్నమాట. మధ్యస్థితిలోనుండే సంగకాలపు పెద్దలుకూడా “**ఐన్దలై**

**భా॥ సర్వప్రాణహరో మృత్యుశ్చాహమ్। ఉత్పత్స్యమానానాముద్భవాఖ్యం కర్మచాహమ్। శ్రీరహం నారీణాం; కీర్తిశ్చాహం; వాక్చాహం; స్మృతిశ్చాహం; మేధా చాహం; ధృతిశ్చాహం; క్షమా చాహమ్॥ 34॥**

ధాతృశబ్దేనైవాణ్డాన్తర్వర్తిసమస్తవిధాతృత్వలక్షణ ఇత్కర్షస్సిద్ధ ఇతి ప్రదర్శనాయ **సర్వస్య స్రష్టే**త్యుక్తమ్। ఏతేన కర్మఫలవిధాతృత్వేన వ్యాఖ్యాన్తరం నిరస్తమ్। విశ్వతః ఇతి దిక్చతుష్టయమాత్రమిహ వివక్షితమితి జ్ఞాపనాయోక్తం **చతుర్ముఖ** ఇతి। వేదచతుష్టయప్రవర్తనాదికం చానేన సూచితమ్ ॥ 33 ॥

34.తా.చం.॥ కర్మానురూపదండనకాలావచ్ఛేదాధికృతయోర్యమకాలాఖ్యపురుషయోరుక్తత్వా-ద్యమాదేశకారిప్రాణహరణాధికృతపురుషవిశేష ఇహ *మృత్యుస్సర్వహరః ఇత్యుచ్యతేతి జ్ఞాపనాయ **సర్వప్రాణ-హర** ఇత్యుక్తమ్। ప్రలయే సర్వసంహర్తేశ్వర ఇహ మృత్యురితి కైశ్చిదుక్తం మన్దం, *భూతానామన్త ఏవ చేత్యుక్తత్వాత్। ఉద్భవసహపాఠాదత్ర మృత్యుశబ్దో మరణపర ఇతి కేచిత్। ఉద్భవశబ్దస్స్వరసత ఉత్పత్తిక్రియాపరః। ఉద్భవస్థానాది నిమిత్తోపాదానాదికం చాత్ర పృథగేవ నిర్దిష్టమితి క్రియాపరత్వమేవోచితమిత్యభిప్రాయేణ **ఉద్భవాఖ్యం కర్మే**త్యుక్తమ్। కీర్త్యాదయో నేహ గుణవిశేషా వివక్షితాః; తేషాం పురుషేష్వపి చోద్భూతత్వేన నారీణామితి

యుయరియ అణఙ్గుడై అరున్దిఅల్ మైన్దుడై ఒరువనుమ్ మడఙ్గలుమ్ నీ” [అయిదు శిరస్సులుగలవాడును, ఇంద్రాదిదేవతలకంటే గొప్పవాడును, భయాన్ని కలిగించేవాడు, దుర్ఘటమైన బలాన్ని శక్తిని గల రుద్రుడును, అతడు చేసే సృష్టికార్యాన్నికూడా నువ్వే (నీఅధీనమైనదే) అనిన్నీ, “పూవనుమ్ నాన్ర్ముమ్ నీ” (పుష్పంలో పుట్టిన బ్రహ్మ, అతడు చేసే సృష్టిన్నీ నువ్వే (నీ అధీనమే)] అనే శ్రియఃపతిని గురించిన మొదటి పాటలో దీన్నే ఘోషించేరు. “శివనాయ్ అయనానాయ్ – శివుడివై, చతుర్ముఖబ్రహ్మవై” (తి.వా.మొ. 6.9.1), “అయనై అరనై – అజుడినీ(బ్రహ్మనీ), హరు(శివు)డినీ”(తి.వా.మొ. 10.10.11) అన్నారు ఆళ్వారుకూడా. వీటన్నింటికీ కారణంగా ఉపనిత్తులలోనూ “బ్రహ్మా నారాయణః శివశ్చ నారాయణః”(నారాయణోపనిషత్తు)(చతుర్ముఖబ్రహ్మకూడా నారాయణుడే, శివుడునూ నారాయణుడే), “స బ్రహ్మా స శివః”(తై.నా. 11) (ఆ నారాయణుడే బ్రహ్మ, శివుడును అగుచున్నాడు) అని పఠించబడింది. 33.

34. ప్రతిపదార్థం: సర్వహరః = అందరి ప్రాణమును అపహరించు, మృత్యుఃచ అహం = మృత్యువును నేనే. భవిష్యతాం = సృష్టించబడబోవు వస్తువులకు ఉద్భవః చ = ఉత్పత్తియనే క్రియకూడా అహం = నేనే; నారీణాం = స్త్రీలలో శ్రీః = (శ్రేష్ఠతను పొందిన) శ్రీదేవియు, కీర్తిః = కీర్తిదేవియు, వాక్ = వాగ్దేవియు స్మృతిః = స్మృతిదేవియు, మేధా = మేధాదేవియు, ధృతిః = ధృతిదేవియు, క్షమా చ = క్షమాదేవియుకూడ అహమ్ = నేనే.

వ్యా. (మృత్యుస్సర్వహరశ్చాహమ్) అన్నింటి ప్రాణములను తీసికొని పోవు మృత్యువుయు నేనే. 29వ శ్లోకంలో “యమస్సంయమతామహం” అని కర్మానుగుణంగా దండనని ఇచ్చే ధర్మరాజనే యముడు చెప్పబడ్డాడు. 30వ శ్లోకంలో “కాలః కలయతామహం”అని ఒక్కొక్కడికీ ఎల్లప్పుడూ మరణంవస్తుంది అని నిశ్చయించి మరణాన్ని కలిగించే కాలుడు చెప్పబడ్డాడు. ఇతడు యముడి పనివారిలో ఒకడు. ఈవిధంగా ఇద్దరినిగురించి చెప్పేయటంవలన “సర్వహరః మృత్యుః” అని ఇక్కడ చెప్పబడినవాడు యముడి మరొక పనివాడై, అన్నింటి ప్రాణాలనీ తీసికొనిపోయే వాడనే గ్రహించాలి. “ప్రళయకాలంలో అందరినీ నశింపజేసే ఈశ్వరుడు ఇక్కడ మృత్యువు అనబడుతున్నాడు” అని కొందరు వ్యాఖ్యానంచెయ్యటం అస్వారస్యం. 20వ శ్లోకంలో తాను సర్వసంహారకారణమవటాన్ని చెప్పేడుగదా! తరువాత ‘ఉద్భవః’ అని ఉత్పత్తిని చెప్పబోతున్నందువలన ఇక్కడ దాన్ననుసరించి చెప్పబడే మృత్యుశబ్దం మరణాన్ని చెప్తుందంటారు కొందరు. ‘సర్వహరః’ అని విశేషణప్రయోగం అప్పుడు అవసరంలేనిదవుతుంది. కనుక యమభటుడైన మృత్యువుని అర్థంగా గ్రహించటమే తగినది. (ఉద్భవశ్చ భవిష్యతామ్) సృష్టించబడుతున్న వస్తువులకు ఉత్పత్తి అనే క్రియకూడా నేనే. ఉద్భవశబ్దం ఉత్పత్తిరూపమైన క్రియని స్వరసంగా చెప్తుంది. ఉత్పత్తిస్థానం మొదలైనవి, నిమిత్త, ఉపాదాన మొదలైన కారణాలుకూడా 32, 39 శ్లోకాల్లో చెప్పబడుతున్నందువలన, ఇక్కడ ‘ఉద్భవ’శబ్దం ఉత్పత్తిక్రియని చెప్పటమే ఉచితం. (నారీణాం శ్రీః కీర్తిః వాక్ స్మృతిః మేధా ధృతిః క్షమా చ

విశేష(ణ)యోగాత్ న చ నారీశబ్దోऽత్ర స్త్రీలిఙ్గపదార్థమాత్రపరః, ముఖ్యబాధాభావాత్। అతో నారీవిశేషనిర్ధారణమేవ క్రియతే। తత్ర చ శ్రియ ఏవ సర్వనారీభ్యోతిశయితత్వాత్త్సైవ ప్రథమం వక్తవ్యా; *కీర్తిశ్శ్రీరితి(తు) పాఠక్రమోऽర్థక్రమేణ బాధ్యత ఇత్యభిప్రాయేణ **శ్రీరహం కీర్తిశ్చాహ**మిత్యుక్తమ్। ఏతాశ్చ భగవదసాధారణశక్తయః। అన్యత్ర తు తత్తదభిమానవిశేషాత్తత్తచ్ఛబ్దః ॥ 34 ॥

---

**అహమ్**) స్త్రీలలో ఐశ్వర్యానికి అధిదేవతలైన శ్రీదేవి, కీర్తి, వాక్కు, స్మృతి, మంచి మేధ అని చెప్పబడే జ్ఞానం, ధైర్యం, ఓర్పు అనేవాటికి వరుసగా అధిదేవతలైన కీర్తిదేవి, వాగ్దేవి, స్మృతిదేవి, మేధాదేవి, ధృతిదేవి, క్షమాదేవినీ నేనే. "కీర్తి" మొదలైనవాటిని ఆయా గుణాలుగనే తీసుకొనవచ్చునను గదా! అంటే, ఈ గుణాలు పురుషులలోకూడా కనబడుతున్నాయిగనుక, ఇక్కడ గుణాలని అర్థాలుగా తీసుకొంటే, '**నారీణాం**' అని విశేషించియుండటం కుదరదు. ఇక్కడ **నారీణాం** అనేశబ్దానికి స్త్రీలింగమైయుండే అర్థాల్లోనని అర్థంచెప్పుకొని, కీర్తి, మొదలైన గుణాలనే చెప్పున్నట్లు చెప్పవచ్చుగదా! అంటే నారీశబ్దానికి స్త్రీలే ముఖ్యార్థం. సంపద మొదలైనవాటికి అధిదేవతలుగా శ్రీదేవి, క్షమాదేవి, వాగ్దేవి మొదలైన స్త్రీదేవతలను శాస్త్రాలు చెప్తున్నాయి. ఈ విధంగా 'స్త్రీలలో' అని ముఖ్యార్థాన్నే గ్రహించటానికి అవకాశమున్నప్పుడు "స్త్రీలింగమున్న వస్తువులలో" అన్న అముఖ్యార్థాన్ని తీసికొనటం ఉచితంకాదు. ఇక్కడ శ్రీః, క్షమా అని శ్రీభూమిదేవులను ఎత్తుకొనియుండటం వలన కీర్తి మొదలైన శబ్దాలచేత పరమపదంలో ఆయాగుణాలకు అభిమానినులై ప్రకాశిస్తున్న పరమపురుషపత్నులు చెప్పబడుతున్నారని తెలుస్తున్నది. "**దేవి! త్వామనునీళయాసహ మహీదేవ్యస్సహస్రం తథా**"(శ్రీగుణరత్న. 26) అని శ్రీపరాశరభట్టరువారుకూడా పరమపదంలో శ్రీదేవికి పరికరాలుగా లెక్కలేనంతమంది దేవిమారులున్నట్టు ఎత్తుకున్నారు గదా! వీరందరికీ శ్రీదేవియే నాయకి అన్నది శ్రీసూక్తంలో "**ఈశ్వరీం సర్వభూతానాం**"అని వేదంలోనే పఠించబడినందువలననూ, శ్రీరామాయణం, శ్రీవిష్ణుపురాణం మొదలైన ఉపబృంహణాల్లోకూడా ఇది ప్రసిద్ధంకావటంవలననూ,ఇక్కడ "**కీర్తిః శ్రీః**" అని పఠించబడినప్పటికీ, అర్థక్రమంతో పాఠక్రమాన్ని మార్చి, శ్రీదేవిని మొదటప్రయోగించేరు శ్రీభాష్యకారులు. "**తస్య భార్యాసు తిసృషు హ్రీశ్రీకీర్త్యుపమాసు చ**" (రా.బా. 15.21) అని దశరథుడి పత్నులు ముగ్గురికీ హ్రీః, శ్రీః కీర్తిః అనే ముగ్గురు దేవిలనూ ఉపమానంగా వాల్మీకి చెప్పేరు. శ్రీభూనీళాదేవులు అని చేర్చి, చెప్పబడేవారును, పురుషసూక్తంలో నీళాసూక్తంలో విష్ణుపత్నులుగా చెప్పబడేవారైన దేవిమారులు ముగ్గురూ వాల్మీకిచేత హ్రీ, శ్రీ, కీర్తి శబ్దాలతో చెప్పబడుతున్నారు అని తీసుకొనటం తగియున్నది. '**హ్రీః శ్రీః**' అనే పదాలు పురుషసూక్తంలో "**హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ**" అని చెప్పబడిన భూమిదేవినీ, లక్ష్మీదేవినీమాత్రమే చెప్తున్నవి అన్నది తేలినది. "**ఘృతవతీ ఆధిపత్యః పయస్వతీ**" అని నెయ్యి, పాలు, ఆధిపత్యం మొదలైనవాటిని కలిగించేదిగానూ, "**ధ్రువా దిశామ్**" అని పురుషకారం చేసేవారిలో స్థిరమైనయామెగాను, "**అఘోరా**"" అని అతిశీతలత్వలక్షణంగలదిగానూ, నీళాసూక్తంలో వివిధములైన కీర్తులు గలదిగను చూపబడిన నీళాదేవియే వాల్మీకిచేత కీర్తిశబ్దంతో చెప్పబడినదని సులభంగా తెలుసుకొనవచ్చు. కృష్ణావతారంలో నప్పిన్నపిరాట్టిగా అవతరించిన ఈ నీళాదేవికే ప్రాధ్యాన్యంగనుక, కృష్ణుడు ఆమెని కీర్తిశబ్దంచేత మొదటచెప్తున్నాడనికూడా తీసికొనవచ్చు. శ్రీభూమిదేవులకంటెను ఈ నీళాదేవికున్న బహువిధగుణవిశేషాన్ని దృష్టిలోనుంచుకొని నమ్మాళ్వారుకూడా "**కుழకర్కోవలర్ మడప్పావైయుమ్ మణ్మకళుమ్ తిరువుమ్** – వేణువునుగలగోపాలకులంలోని గుణవతియైన నప్పిన్నపిరాట్టి, భూమిపిరాట్టి, పెరియపిరాట్టిన్నీ" (తిరు.విరు. 3), "**పిన్నైకొల్ నిలమామకళ్కొల్ తిరుమళ్కొల్ పిఱన్దిట్టాళ్** – నప్పిన్నపిరాట్టిగానో, భూమిపిరాట్టిగనో, పెరియపిరాట్టిగనో ఈవిధంగా అవతరించింది" (తి.వా.మొ. 6.5.10) అని ఈమెను ముగ్గురిలో మొదట చెప్పేరుగదా! వాగ్దేవి అనే ఆమె హయగ్రీవపెరుమాళ్ళ పత్ని అని ఇతిహాసపురాణప్రసిద్ధం. బ్రహ్మయొక్క పత్నియైన సరస్వతికూడా ఈమె అంశమే. ఈ విషయాలు విష్ణుచిత్తవిజయంలో మొదటి అధ్యాయం రెండవ భాగంలో వివరించబడింది. "**క్షమయా పృథ్వీసమః**"(రా.బా. 1.18) అని వాల్మీకిచేత ఓరిమికి ఉదాహరణంగా కీర్తించబడి, లోకంలో, శాస్త్రాల్లో క్షమాదేవిఅనే పిలువబడే భూదేవియే చివరన ఎత్తుకొనబడే క్షమాదేవి అన్నది స్పష్టం. 34

**బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛన్దసామహమ్।
మాసానాం మార్గశీర్షోఽహమృతూనాం కుసుమాకరః ॥ 35**

**భా॥ సామ్నాం బృహత్సామాహమ్। ఛన్దసాం గాయత్ర్యహమ్। కుసుమాకరః- వసన్తః॥ 35॥**

35.తా.చం.॥ సామసు బృహత్సామ ఉత్కృష్టత్వం శ్రుత్యైవ సిద్ధం *బృహచ్చ వా ఇదమగ్రే రథన్తరం చ ఆస్తాం వాక్చ వైతన్మనశ్చాస్తాం వాగ్వై రథన్తరం మనో బృహత్తద్బృహత్పూర్వం ససృజానం రథన్తరమత్యమన్యత తద్రథన్తరం గర్భమధత్త(ఐ.బా.4.19.6) ఇతి। గాయత్ర్యాశ్ఛన్దసాం మాతృత్వేనోత్కర్షః శ్రుతిషు ఛన్దోవిచిత్యాం చ ప్రపఞ్చితః। తథా **బహ్వృచోపనిషది** *అగ్రం వై ఛన్దసాం గాయత్రీ ఇతి। మాసేషు మార్గశీర్షస్యాతిశయః వర్షగర్భాధానకాలత్వాన్మాసాధిదేవేషు కేశవాదిషు ద్వాదశసు ప్రథమస్య కేశవస్యమాసత్వాదృతువర్గారంభ-కాలత్వాచ్చ ।కుసుమాకరశబ్దేనైవ వసన్తస్య ప్రత్యక్షసిద్ధస్సర్వప్రాణిసుఖహేతురతిశయో ద్యోతితః। వసన్తే వసన్తే జ్యోతిషా యజేత, (ఆ.శ్రౌ) వసన్తే దీక్షయేద్విప్రం గ్రీష్మే రాజన్యమేవ చ ఇత్యాదిభిశ్చ ॥ 35

35. ప్రతిపదార్థం:**తథా**= ఆవిధంగానే **సామ్నాం**= సామలలో **బృహత్సామ** = బృహత్సామ అనే సామను నేనే **ఛన్దసాం** = ఛందస్సులలో **గాయత్రీ అహం** = గాయత్రీఛందస్సు నేనే. **మాసానాం** = మాసాలలో **మార్గశీర్షః అహం** = నేను మార్గశీర్షమాసమును. **ఋతూనాం** = ఋతువులలో **కుసుమాకరః** = వసంతఋతువును నేనే.

వ్యా. (**బృహత్సామ తథా సామ్నాం**) సామములలో బృహత్సామను నేనే. "**బృహచ్చ వా ఇదమగ్రే రథన్తరంచ ఆస్తాం వాక్చ వైతన్మనశ్చాస్తాం వాగ్వై రథన్తరం మనో బృహత్। తద్బృహత్పూర్వం ససృజానం రథన్తర-మత్యమన్యతే, తద్రథన్తరం గర్భమధత్త**"(ఐతరేయ బ్రాహ్మణం. 4. 19. 6) (ఆదికాలంలో బృహత్సామమూ, రథన్తర సామమూ ఉండెను వాక్కును, మనసును ఉండెను. రథన్తరసామము వాక్కునకు అభిమానిగను, బృహత్సామము మనసుకు అభిమానిగను ఉండెను. మొదట సృష్టిచేయతలంచిన బృహత్సామము రథన్తరమును సృష్టించతలచినది. అది రథంతరమును గర్భముగా ధరించెను) అని సామలలో బృహత్సామకు శ్రేష్ఠత వేదాల్లోనే చెప్పబడింది. (**గాయత్రీ ఛన్దసాం అహం**) గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతీ, పఙ్క్తి, త్రిష్టుప్, జగతీ అనే ఛందస్సులలో నేను గాయత్రీఛందస్సును అగుచున్నాను. "**(గాయత్రీ) ఛన్దసాం మాతః**"(తై.నా. 26) (ఛందస్సులన్నింటికిని గాయత్రీఛందస్సు తల్లి) అని ఉపనిషత్తులలో, ఛందశ్శాస్త్రాలలో గాయత్రికి మిగతా ఛందస్సులకంటెను అతిశయం చెప్పబడింది. బహ్వృచోపనిషత్తులోకూడా "**అగ్రం వై ఛన్దసాం గాయత్రీ**"(ఛందస్సులలో గాయత్రీఛందస్సు మొదటి స్థానాన్ని పొందింది) అని ఈ విషయం చెప్పబడింది (**మాసానాం మార్గశీర్షః అహం**) మాసాలలో మార్గశీర్షమాసం నేనే. వర్షంలో గర్భాధానం జరిగేమాసం గనుకను, విత్తనాలు మొలిచేమాసం గనుకనూ, దేవతలకి బ్రాహ్మ-ముహూర్తమై సత్వగుణం నిండుగానున్న కాలం గనుకను, మాసానికి అధిదేవతలైన కేశవాదులలో మొదటివాడైన కేశవుడి మాసంగనుకను, ఋతువులలో మొదటిదైన హేమంతఋతువు ఆరంభమయే మాసం గనుకను మాసాల్లో మార్గశీర్షమాసానికి వైశిష్ట్యం ప్రసిద్ధం. అందువలననే "**మార్గళిత్తిజ్గళ్**" అంటూ ఆండాళ్ తిరుప్పావైని ఆరంభించింది. మార్గశీర్షమాసానికి ఇంకా మరికొన్ని విశిష్టతలు ప్రత్యక్షసిద్ధం. (**ఋతూనాం కుసుమాకరః**) ఋతువులలో పూవులను పూచే వసంతం నేనే. "**కుసుమాకరః**"(పువ్వులకు స్థానమైనది)అనే శబ్దంచేతనే అన్నిప్రాణులకూ సుఖాన్ని కలిగించే పూవులతో నిండియుండటమనే ప్రత్యక్షమైన గొప్పదనం వసంతఋతువుకి తెలుపబడుతున్నది. "**వసన్తే వసన్తే జ్యోతిషా యజేత**" (ఆపస్తంబ శ్రౌ.సూ.) (ప్రతివసంతఋతువులోనూ జ్యోతిర్యాగాన్ని చేయవలెను), "**వసన్తే దీక్షయేద్విప్రం గ్రీష్మే రాజన్యమేవ చ**" (వసన్తంలో బ్రాహ్మణులకు, గ్రీష్మంలో రాజులకు యాగదీక్షను ఇయ్యవలెను) అని వసంతం గొప్పదనం శాస్త్రాల్లో చూపబడింది. "**చైత్రః శ్రీమానయం మాసః పుణ్యః పుష్పితకాననః।**" (రా.అ. 3. 4) అని వాల్మీకికూడా అడవి పూలనుపూచే గొప్పదనం పుణ్యం చాలా ఎక్కువ అని వసంతఋతువుయొక్క మొదటిమాసమైన చైత్రమాసాన్ని గొప్పగా చెప్పేరు. 35.

**ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్ ।**
**జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్ ॥ 36**

**భా॥ ఛలం కుర్వతాం ఛలాస్పదేష్వక్షాదిలక్షణం ద్యూతమహమ్। జేతౄణాం జయోఽస్మి।**

36.తా.చం.॥ *ఛలయతామిత్యత్ర *తత్కరోతి(అష్టా.వా.3.1.25)ఇతి ణిజిత్యభిప్రాయేణ-**ఛలం కుర్వతా**మిత్యుక్తమ్। అక్షసంచారాదిమాత్రేణ జయపరాజయారోపాదిహ ఛలత్వవాచోయుక్తిరిత్యభిప్రాయేణ **అక్షాదిలక్షణ**మిత్యుక్తమ్। *తేజస్తేజస్వినామిత్యాదివత్ దీవ్యతాం ద్యూతమహమిత్యనభిధానాత్ *ఛలయతామితి ఛలకరణమాత్రవచనాచ్చ ఛలస్థానాన్తరేభ్యః క్రయవిక్రయఋణదాయసంవిత్సంగరాదిభ్యో ద్యూతస్యాతిశయితత్వం వివక్షితమిత్యభిప్రాయేణ **ఛలాస్పదేష్వి**త్యుక్తమ్। వఞ్చనాస్పదేష్విత్యర్థః। అక్షాదీత్యాది శబ్దేన సజీవనిర్జీవసమస్తద్యూతవర్గసంగ్రహః। యద్వా నిర్జీవమాత్రగ్రహణాయ **అక్షాదిలక్షణ**మిత్యుక్తమ్। తస్య చాతిశయితత్వమనాయాసేన ధర్మావిరోధేనాభ్యుపగమాదేవ సమస్తధనహరణాదేశ్శక్యత్వాత్। తేజస్విసత్త్వవ-చ్ఛబ్దయోః పూర్వోత్తరయోస్తేజస్సత్త్వాభ్యామవరుద్ధత్వాత్తత్ర జయవ్యవసాయ(శబ్ద)యోరన్వయానౌచిత్యా-త్తదుచితౌ జేతృవ్యవసాయిశబ్దౌ పూర్వాపరచ్ఛాయయాఽర్థాక్షిప్తావిత్యభిప్రాయేణ **జేతౄణాం వ్యవసాయినా**మితి

36.ప్రతిపదార్థం: **ఛలయతాం** = వంచనచేయువారి వంచనక్రియలకు స్థానమైనవాటిలో, **ద్యూతం అస్మి** = జూదమును నేనే అగుచున్నాను; **తేజస్వినాం** = తేజస్సుగలవారి, **తేజః అహం** = తేజస్సు నేనే. **జయః అస్మి** = (జయించువారి) జయము నేనే అగుచున్నాను. **వ్యవసాయః అస్మి** = (దృఢత్వముగలవారి) దృఢత్వము నేనే అగుచున్నాను **సత్త్వవతాం** = విశాలమైన మనసుగలవారి **సత్త్వం అహమ్** = స్వభావము నేనే.

వ్యా. (**ద్యూతం ఛలయతాం అస్మి**) వంచనచేసేవారి వంచనకార్యాలకు స్థానమైనవాటిలో జూదం నేనే. (**ఛలయతాం**) "**తత్కరోతి**"(అష్టా.వా,3. 2. 25) అనే వ్యాకరణవిధిప్రకారం "**ణిచ్**" వచ్చినందువలన "వంచన చేసేవారి" అనిఅర్థం వస్తున్నది."వంచనక్రియలకి స్థానమైనవాటిలో" అన్నదాన్నికూడా చేర్చుకొనాలి. "**తేజస్తేజస్వినాం**" మొదలైనవాటిలోవలె "**దీవ్యతాం ద్యూతమ్**" (జూదం ఆడేవారి జూదక్రియ) అని చెప్పటంలేదుగనుక, జూదంవలెనే వంచనక్రియలకి స్థానమైన క్రయవిక్రయాలు. అప్పు తీసుకొనటం, అప్పులివ్వటం, "తెలివైనవారెవరు?" అని నిర్ణయించే పోటీలు పెట్టటం, మొదలైనవాటిలో బాగా పెద్దదైన జూదం నేనే అనే అర్థం చెప్పాలి. జూదంఆడటం కష్టంలేనిది. క్షత్రియులు మొదలైన కొంతమందికి జూదం ఆడటం అనుమతించబడిందిగనుక, ధర్మానికీ వ్యతిరేకం కాకుండా రెండు పక్షాలవారి ఒప్పందంద్వారా అన్నింటినీ లాగుకొనేందుకు మార్గాన్నిచ్చేది. కనుక జూదం వెనుక చెప్పిన మిగతావాటికంటే, గొప్పది. భాష్యంలో "**అక్షాదిలక్షణం**" (గవ్వలు మొదలైనవాటిని పరికరాలుగాగల) అని జూదానికి విశేషణం ప్రయోగించబడింది. గవ్వలను త్రిప్పి వెయ్యటంద్వారామాత్రమే జయాపజయాలు కలిగించటంచేత వంచన అన్న అర్థంగల ఛలశబ్దం దీనికిసరిపోతున్నది. "**అక్షాది**"అనే ఆదిశబ్దంచేత సజీవద్యూతం, నిర్జీవద్యూతం అనే అన్నిరకాల జూదాలూ వస్తాయి. లేదా నిర్జీవద్యూతాన్ని మాత్రమే అక్షాదిలక్షణానికి అర్థంగా చెప్పవచ్చు." అని తాత్పర్యచంద్రికలో ఉన్నది. ప్రాణమున్న ఎద్దులు, గుఱ్ఱం మొదలైనవాటితో ఆడే గుఱ్ఱప్పందేల వంటివి సజీవద్యూతం అనీ, గవ్వలు మొదలైన ప్రాణాలులేని వస్తువులతో పందెంకాయటంవంటివాటిని నిర్జీవద్యూతమనీ అనటం వాడుక. ఆయాసం ఏమాత్రమూ లేనిదికనుక సజీవద్యూతంకంటే నిర్జీవద్యూతమే గొప్పదని భావించి "**అక్షాది లక్షణం**" అని దాన్నే భాష్యకారులు చెప్తున్నారన్నమాట. (**తేజస్ తేజస్వినాం అహం**) తేజస్సున్నవారి తేజస్సుకూడా నేనే. తేజస్సంటే పరాభిభవనసామర్థ్యం (ఇతరులను జయించగల బలం) (**జయోఽస్మి**) జయించేవారి జయమూ నేనే. (**వ్యవసాయోఽస్మి**) నిశ్చయంగలవారి నిశ్చయమూ నేనే. ముందువెనుకల్లో తేజస్సుగలవారూ, సత్త్వంగలవారూ "**తేజస్వినాం**", "**సత్త్వవతాం**" అని ఎత్తుకొనబడటంవలన మధ్యనున్న జయాన్ని, నిశ్చయాన్నీ వాటితో కలిపి చెప్పటం కుదరదుగనుక, "జయించేవారి జయము", "దృఢనిశ్చయం గలవారి దృఢనిశ్చయమూ" అని అర్థబలంచేత ముందు వెనుకలవాటివలె తెచ్చిపెట్టుకొని అర్థం చెప్పబడింది. (**సత్త్వం సత్త్వవతాం అహం**) విశాలహృదయంగలవారి అటువంటి

**వ్యవసాయినాం వ్యవసాయోఽస్మి సత్త్వవతాం సత్త్వం-మహామనస్త్వమ్ ॥ 36 ॥**

**వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాణ్డవానాం ధనఞ్జయః ।**
**మునీనామప్యహం వ్యాసః కవీనాముశనా కవిః॥ 37**

**భా॥ వసుదేవసూనుత్వమత్ర విభూతిః, అర్థాన్తరాభావాదేవ। పాణ్డవానాం ధనఞ్జయః-అర్జునో**

చోక్తమ్। *ద్రవ్యాసువ్యవసాయేషు సత్త్వమస్త్రీ తు జన్తుషు(నామ.3.నా) ఇత్యాదిభిస్సత్త్వశబ్దస్యానేకార్థసిద్ధేర్వ్యవ-సాయస్య చోక్తత్వాత్సత్త్వవచ్ఛబ్దప్రసిద్ధ్యనురోధేనార్థవిశేషం దర్శయతి-**సత్త్వం మహామనస్త్వ**మితి। ఏతేన పరాభిభవసామర్థ్యలక్షణాత్తేజసోఽపి సత్త్వస్యాత్ర భేద ఉక్తః ॥ 36 ॥

37.తా.చం.॥ *వృష్ణీనాం వాసుదేవోస్మీత్యత్రాపి రామవత్సాక్షాత్స్వావతారత్వాదాహ-**వసుదేవ-సూనుత్వమత్ర విభూతి**రితి। అర్థాన్తరాభావాదేవేత్యేవకారేణ రామప్రసఙ్గే హేతోః ప్రాగేవోక్తత్వం సూచితమ్। నను వసుదేవసూనుత్వమితి కేయం విభూతిః? నహి సూనుత్వమాత్రేణాతిశయః, అతిప్రసఙ్గాత్। నచ వసుదేవా-ఖ్యపితృవిశేషసూనుత్వేన, తస్యాప్యనేసాధారణత్వేన నిర్ధారణాయోగాత్। నచ వాసుదేవశబ్దప్రసిద్ధిమాత్రేణ, తావన్మాత్రస్య అతిశయం ప్రత్యప్రయోజకత్వాత్। నచేహ వసుదేవసూనుత్వముపదేశ్యమ్, అర్జునస్య సంప్రతి-పన్నత్వాదేవ; అతస్సాక్షాదవతారత్వం నోచితమ్। అత ఏవ వృష్ణీనామహమస్మీతి నోక్తమిత్యత్రోచ్యతే। వాసుదేవ-శబ్దోఽత్ర లక్షణయా వసుదేవగృహే చతుర్భుజతయావతారప్రభృతి అతిమానుషగుణవిగ్రహపరాక్రమాదిరూప

ఉదారతకూడా నేనే. "సత్త్వం- గొప్పమనసుగలిగి యుండటం నేనే" అని అర్థం చెప్పేరు వాదికేసరిజీయరువారు. "**ద్రవ్యాసు వ్యవసాయేషు సత్త్వమస్త్రీ తు జన్తుషు**"(అమరకోశం.3.3.213) "**సత్త్వోస్త్రీ జన్తుషు క్లీ తు వ్యవసాయే పరాక్రమే। ఆత్మభావే పిశాచాదౌ ద్రవ్యే సత్తా స్వభావయోః**" (వైజయన్తీ.ద్వ్యక్షర.నానాలింగ.93) అని నిఘంటువుల్లో సత్త్వశబ్దానికి అనేకార్థాలు చెప్పబడ్డాయి. "వ్యవసాయం" (దృఢత్వం)ఇదివరకే ఎత్తుకొనబడింది. కనుక ఇక్కడ సత్త్వశబ్దానికి మనస్సుయొక్క గొప్పతనాన్ని అర్థంగా చెప్పటం ఉచితం. 36.

37.ప్రతిపదార్థం:**వృష్ణీనాం** = వృష్ణికులానికి చెందిన యాదవులలో **వాసుదేవః అస్మి** = వాసుదేవుడ నగుచున్నాను, **పాణ్డవానాం** = పాండవులలో **ధనఞ్జయః** = అర్జునుడనగుచున్నాను **మునీనాం అపి** = మునివరులలో **అహం వ్యాసః** = నేను వ్యాసుడనగుచున్నాను **కవీనాం** = కవులలో **ఉశనా కవిః** = శుక్రాచార్యులైన కవిని అగుచున్నాను.

వ్యా. (**వృష్ణీనాం వాసుదేవోఽస్మి**) వృష్ణికులానికి చెందిన యాదవులలో వాసుదేవుడను నేనే. "**రామ-శ్శస్త్రభృతామహమ్**"(31) అన్న రాముడివలె వాసుదేవుడనే ఇతడుకూడా సాక్షాదవతారముగనుక, అక్కడ వింటిని ధరించియున్న లక్షణాన్ని విభూతిగా తీసికొన్నట్లే, ఇక్కడకూడా వసుదేవుడి కుమారుడనే అతిశయాన్ని విభూతిగా తీసికొనవలెను. ఇక్కడ ఈక్రింది ఆక్షేపం రావచ్చును- 'వసుదేవుడి కుమారుడుగానుండుట' అన్నది విభూతి(సంపద) ఎలా అవుతుంది? ఒకరికి కుమారుడుగా ఉండటం ఐశ్వర్యమయితే, ప్రతివాడికీ కుమారుడుగా ఉండే అందరికీ ఈ అతిశయం చెప్పాల్సివస్తుంది. గొప్పదనమున్న వసుదేవుడి కుమారుడు అన్నది ఐశ్వర్యమే అవుతుందంటే, వసుదేవుడికి బలరాముడు మొదలైన ఇంకా మిగిలిన కుమారులున్నారుగనుక, ఇది కృష్ణుడికే చెందిన అతిశయం కాలేదు. "వాసుదేవుడు" అన్న శబ్దం కృష్ణుడికే ప్రసిద్ధిపొందిందే అంటే, ఈ ప్రసిద్ధిమాత్రం అతిశయానికి అంగం కాలేదు. పైగా, అర్జునుడికి ఇదివరకే తెలిసిన వసుదేవసూనుత్వాన్ని ఇక్కడ ఉపదేశించవలసిన ఆవశ్యకతా లేదు. కనుక, "ఈ కృష్ణావతారం సాక్షాదవతారంకాదు, ఒక చేతనుడిని ఆవేశించిన అంశావతారమే" అని తీసికొంటే ఇదే విభూతి అనే అర్థం తగినదౌతుంది. "వృష్ణివంశజుల్లో నేను" అని చెప్పకుండా"వాసుదేవుడు" అని ప్రథమపురుషలో చెప్పటం దీన్ని దృఢపరుస్తున్నది అని ఆ ఆక్షేపం. దీనికి సమాధానం- ఇక్కడ **వాసుదేవ**శబ్దం లక్షణచేత కృష్ణుడి తిరుమేనిని చెప్తున్నది. వసుదేవుడి ఇంట్లో చతుర్భుజాలతో అవతరించినప్పటినుంచీ, అతిమానుషమైన గుణాలనీ పరాక్రమచేష్టలనీ గోపాలకులకి చూపించి తన అతిశయాన్ని ప్రకాశింపజేయటమే

**ऽహమ్। మునయః–మననేనాత్మయాథాత్మ్యదర్శినః, తేషాం వ్యాసోऽహమ్। కవయః– విపశ్చితః॥37॥**

మాగోపాలం ప్రసిద్ధమతిశయం లక్షయతి। తస్య చార్జునం ప్రత్యభిధానం దృష్టాన్తార్థమ్। సర్వనామ్నో యుష్మ(దస్మ)చ్ఛబ్దాదపి సాక్షాన్నామ్నోऽత్యాసన్నత్వాదిభిరతిశయోऽత్ర వివక్షితః। ధర్మే యుధిష్ఠిరస్య సర్వాతిశాయిత్వాత్, బలే చ భీమసేనస్య, ఆభిరూప్యాదిషు చ మాద్రీసుతయోః, అర్జున ఇతి ప్రసిద్ధనామధేయేన విశదీకరణమ్। తేన స్వాభిముఖమర్జునం ప్రతి త్వమితి నిర్దేశాభావాత్ కిం ధనంజయాఖ్యోऽన్య ఇతి శఙ్కావ్యుదాసః। నహ్యత్ర పారోక్ష్యప్రసఙ్గః, అపరోక్షస్యైవ సర్వస్యాత్ర సర్వదర్శినా వచనాదితి। ఋషిత్వం హ్యదృష్టవిశేషాదతీన్ద్రియార్థ-దర్శిత్వమ్; తచ్చ ప్రాయశః ప్రాగేవోక్తమ్; అతో మునీనామిత్యనేన తదతిరిక్తో నిర్వచనబలాత్ *ఏతమేవ విదిత్వా మునిర్భవతి(బృ.6.4.22)ఇతి శ్రుత్యనుసారాచ్చ వివక్షిత ఇత్యభిప్రాయేణాహ-**మునయో మననేనాత్మయాథాత్మ్యదర్శిన** ఇతి। తథావిధశ్చ భగవతో వ్యాసస్యాతిశయస్తద్వాక్యైరేవ సిద్ధః-*ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్య పునఃపునః। ఇదమేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణస్సదా॥(గా.పూ.222.1)ఇత్యాదిభిః; *తపోవిశిష్టాదపి వై వసిష్ఠాన్మునిసత్తమాత్। మన్యే శ్రేష్ఠతమం త్వాऽద్య రహస్యజ్ఞానవేదనాత్॥ (భా.ఆ.1.96)ఇతి చ। అయమపి కశ్చిద్విభవావతారో గణ్యతే *వేదవిద్భగవాన్ కల్కీ పాతాలశయనః ప్రభుః (అహి.5.56) ఇతి। కవీనామితి న నిబన్ధృత్వం వివక్షితం, తథా సతి వాల్మీకిప్రభృతేస్సర్వాతిశాయిత్వాత్; అతః క్రాన్తదర్శీ కవిరితి వివక్షిత ఇత్యభిప్రాయేణాహ-**కవయో విపశ్చిత** ఇతి। ఉశనసో విపశ్చిత్సు వైలక్షణ్యం నీతినిపుణత్వాదిభిః।

ఇక్కడ విభూతిగా చెప్పబడుతున్నది. "నేను', 'నువ్వు' అని చెప్పటంకంటే వాసుదేవుడు ధనంజయుడు అని చెప్పటంచేత అతిశయాలు బాగాతెలుస్తూంటాయిగనుక ప్రథమపురుషలో చెప్పటంలో దోషమేమీ లేదు. (**పాణ్డవానాం ధనఞ్జయః**) పాండవులలో అర్జునుడు నేనే. ధర్మంలో యుధిష్ఠిరుడు, బలంలో భీముడు, సౌందర్యాదులలో నకులసహదేవులు చాలా గొప్పదనం గలవాళ్ళయినా, శౌర్యవీర్యపరాక్రమాదులలో విలువిద్యలో, అందంలో, కృష్ణుడి స్నేహితుడుగా ఉండటం, జితేంద్రియత్వం, మొదలైన అతిశ్రేష్ఠములైన అతిశయాలు గలవాడుగనుక అర్జునుడిని తనవిభూతిగా చెప్తున్నాడు కృష్ణపరమాత్మ. (**మునీనామప్యహం వ్యాసః**) మననంచేత ఆత్మపరమాత్మలని యథావస్థితంగా తెలిసికొనిన మునివరులలో నేను వ్యాసులవారిని. 25,26వ శ్లోకాల్లో మహర్షులు, దేవర్షులు ఎత్తుకొనబడ్డారు. ఋషిపదం తపోబలంచేత ఇంద్రియాలకందని విషయాలను దర్శించినవారిని చెప్తుంది. మననశీలులు మునులు అనబడుతారుగనుక ఇక్కడ ఈ అర్థాన్ని తీసుకొనటం జరిగింది. "**ఏతమేవవిదిత్వా మునిర్భవతి**"(బృహ. 6. 4. 22) (ఈ పరమాత్మను తెలిసికొని ముని అగుచున్నాడు) అనే ఉపనిషద్వాక్యంకూడా ఈ అర్థాన్నే చూపుతున్నది. వ్యాసులవారు ఆత్మపరమాత్మల స్వరూపాన్ని యథావస్థితంగా తెలిసినవారన్నది "**ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్య చ పునఃపునః। ఇదమేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణస్సదా॥**" (గారుడ. పూర్వ. 222. 1)(అన్ని శాస్త్రాలనూ పరిశీలించి మళ్ళీమళ్ళీ విచారంచేసి తరువాత "నారాయణుడొక్కడే సర్వదా ధ్యానింపదగినవాడు" అనేదే స్పష్టమైన అర్థం), "**తపోవిశిష్టాదపి వై వసిష్ఠాన్మునిసత్తమాత్। మన్యేశ్రేష్ఠతమం త్వాద్య రహస్యజ్ఞానవేదనాత్॥**" (భార. ఆది. 1. 96) (తపస్సులో శ్రేష్ఠులైన మునివరులలో నాయకమణియైన వసిష్ఠులకంటెను ఆత్మపరమాత్మరహస్యజ్ఞానంగలవారుగనుక మీరు ఈనాడు శ్రేష్ఠతములుగా నున్నారు) మొదలైన పలుస్థలాల్లో స్పష్టంగానున్నది. వీరు ఒక ఆవేశావతారమన్నది "**వేదవిద్భగవాన్ కల్కీ పాతాళశయనః ప్రభుః**" (అహిర్బు. సం. 5. 56) అని అహిర్బుధ్న్యసంహితలో అవతారాలను చెప్తున్నపుడు "**వేదవిద్భగవాన్**" అని వేదవ్యాసులవారిని చెప్పటంవలన తెలుస్తున్నది. కనుకనే వీరు ఇక్కడ మునివరులలో శ్రేష్ఠతములుగనూ, భగవద్విభూతిగను చెప్పబడుతున్నారు. (**కవీనాం ఉశనా కవిః**) కవులలో నేను ఉశనస్ అనబడే శుక్రాచార్యుడను అగుచున్నాను. ఇక్కడ కవులు అని కావ్యం రాసేవారిని చెప్తున్నట్లు తీసుకొంటే, వాల్మీకి మొదలైనవారినే వారిలో శ్రేష్ఠతములుగా చెప్పవలసింది. అట్లుకాకుండా, "**క్రాన్తదర్శీ కవిః**" అనే ప్రయోగాన్ననుసరించి దేనినైనా పూర్తిగా దర్శించినవారిని కవి అని అంటారని చెప్పుకోవాలి. అటువంటి కవులలో శుక్రాచార్యులకి విశిష్టత "శుక్రనీతి" మొదలైనవాటిలో

**దణ్డో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్।**
**మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్॥ 38**

**భా॥ నియమాతిక్రమణే దణ్డం కుర్వతాం దణ్డోఽహమ్। విజిగీషూణాం జయోపాయభూతా**

ప్రసిద్ధం హ్యేతత్ న కశ్చిన్నోపనయతే పుమానన్యత్ర భార్గవాత్। (ఏష నః) శేషసంప్రతిపత్తిస్తు బుద్ధిమత్స్వవతిష్ఠతే॥ (భా.ఆ.)ఇత్యాదిషు॥ 37 ॥

38.తా.చం.॥ **నియమాతిక్రమణ** ఇతి దణ్డయోగ్యత్వకథనమ్, అదణ్డ్యవిషయదణ్డస్యాతిశయేన నరకహేతుత్వాత్। నీతిరస్మి నీతిమతామితి వక్తవ్యం, జిగీషతామిత్యనేన తు కీదృశోఽన్వయ ఇత్యత్రాహ- **విజిగీషూణాం జయోపాయభూతా నీతి**రితి। బుద్ధివ్యాపారవిశేషో వివక్షితః। లోకవిదితస్య వాఙ్నియమనరూపస్య మౌనస్య గుహ్యత్వాభావాన్న నిర్ధారణముచితమ్; మౌనశబ్దస్యాత్మవిద్యాదివిషయత్వే తు ప్రసిద్ధిత్యాగస్స్యాత్; నచ గుహ్యధర్మత్వం మౌనస్య, యేన సత్త్వం సత్త్వవతామితివత్స్యాదిత్యత్రాహ-**గుహ్యానాం సంబన్ధిషు గోపనేషు మౌనమస్మీ**తి। గుహ్యానాం గోపనీయత్వం మౌనస్య చాషట్కర్ణమన్త్రణాదపి గోపనోపాయత్వం సంప్రతిపన్నమ్; తతశ్చాత్ర సంబన్ధమాత్రే షష్ఠీ గోప్యగోపకభావరూపవిశేషే విశ్రాన్తా। *భూతానామస్మి చేతనేతి(22) చైతన్యమాత్రస్య పూర్వముక్తత్వాత్, అత్ర *జ్ఞానం జ్ఞానవతామితి పురుషార్థోపయికాతిశయితజ్ఞానవిశేషో

అన్నివిధాలైన నీతులనూ బాగా పరిశీలించినతరువాతనే ప్రకటించటంనుండి తెలుస్తున్నది. "**న కశ్చిన్నోపనయతే పుమనన్యత్ర భార్గవాత్। శేషసంప్రతిపత్తిస్తుబుద్ధిమత్స్వవతిష్ఠతే॥**" (భార. ఆది. )భృగుపుత్రులైన శుక్రాచార్యులుతప్ప వేరెవరినీ ఏ మనిషీ ఆచార్యుడుగా వరించుట లేదు. జ్ఞానులందరూ "వారికి దాసుడను" అనే భావనే దృఢంగా ఉన్నది) అని వారి శ్రేష్ఠత చెప్పబడింది. 37

38.ప్రతిపదార్థం:**దమయతాం** = (హద్దులను మీరినవారిని) దండించేవారి **దణ్డః అస్మి** = దండన అగుచున్నాను. **జిగీషతాం** = జయించవలెననికోరుతున్నవారి **నీతిః అస్మి** = (జయించటానికి పరికరమైన) నీతినగుచున్నాను **గుహ్యానాం చ** = దాచిపెట్టటానికున్న ఉపాయాలలో **మౌనం ఏవ అస్మి** = మౌనముగా అగుచున్నాను. **జ్ఞానవతాం** = జ్ఞానంగలవారి **జ్ఞానం** = జ్ఞానం **అహమ్** = నేనే.

వ్యా. (**దణ్డో దమయతామస్మి**) శాస్త్రముల పరిమితిని అతిక్రమించటంవలన దండించదగినవారిని దండించేవారి దండనను నేనే. '**దమయతామ్**' అన్నదానికి "దండించేవారు" అనే అర్థమైనప్పటికీ, దండింపబడదగని వారిని దండించటం క్రూరనరకానికే కారణమౌతుందిగనుక "శాస్త్రపరిమితులని అతిక్రమించటంచేత దండించదగిన వారిని దండించేవారు' అని విశేషించి అర్థం తీసుకొనబడింది. (**నీతిరస్మి జిగీషతాం**) శత్రువులను జయించాలని అనుకొనినవారి జయించటానికి ఉపకరించే నీతి(ఉపాయం) నేనే. "**నీతిర్నీతిమతామస్మి**" (నీతిగలవారి నీతి నేనే) అని చెప్పకుండా "**నీతిరస్మి జిగీషతాం**" అని చెప్పటంవలన ఈ విధంగా అర్థం గ్రహించబడింది. ఇక్కడ నీతి అన్నది బుద్ధితాలూకు వ్యాపారాన్ని చెప్పుతున్నది. (**మౌనం చైవాస్మి గుహ్యానాం**) దాచిపెట్టటానికి ఉన్న ఉపాయాల్లో నేను మౌనమగుచున్నాను. "**గుహ్యం**" అన్నపదానికి రహస్యం అనే అర్థమైనా, మాటాడకుండకపోవుట అనే మౌనం రహస్యాల్లో ఒకటికాదుగనుక, "రహస్యాల్లో నేను మౌనం అవుతున్నాను"అని అర్థం చెప్పటం సాధ్యంకాదు. **మౌన**శబ్దం అతిరహస్యమైనాత్మవిద్యని చెప్పుతున్నదని అర్థం చెప్పాలని చూస్తే, లోకంలోనో, శాస్త్రాల్లోనో అటువంటి ప్రసిద్ధి లేదు. కనుక, గుహ్యశబ్దానికి రహస్యాలతో సంబంధముండి, వాటిని దాచిపెట్టే(కప్పి ఉంచే)ఉపాయాలు అర్థంగా తీసుకొనబడ్డాయి. ఇద్దరికే తెలిసి, మూడోవాడికి తెలియనిదిగా రహస్యాలని దాచేటప్పుడు వాటిని **అషట్కర్ణం** (ఆరుచెవులలో పడని, రహస్యాలు) అని చెప్పటం ఉన్నది. అటువంటి రహస్యాలూ, ఆ ఇద్దరివల్లనే బహిరంగం కావటానికి అవకాశముంటుంది. కనుక కప్పియుంచే(దాచియుంచే) ఉపాయాల్లో అషట్కర్ణంగా ఉంచే దీనికంటెను గొప్పది- రహస్యాన్ని ఒక్కడే తనలో ఉంచుకొనటం మౌనమైనదే కావాలి. అందువలననే "దాచిపెట్టే ఉపాయాల్లో శ్రేష్ఠతమమైన మౌనం నేను" అని చెప్తున్నాడు. (**జ్ఞానం జ్ఞానవతా మహం**) జ్ఞానమున్నవారి జ్ఞానం నేనే. "**భూతానామస్మి**

**నీతిరస్మి గుహ్యానాం సంబన్ధిషు గోపనేషు మౌనమస్మి జ్ఞానవతాం జ్ఞానం చాహమ్॥ 38 ॥**

*యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున!*
*న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్॥ 39*

**భా॥ సర్వభూతానాం సర్వావస్థావస్థితానాం తత్తదవస్థాబీజభూతం ప్రతీయమానమప్రతీయ-**

ऽభిమతః, తజ్జ్ఞానమజ్ఞానమతోऽన్యదుక్తమ్(వి.పు.6.5.87) ఇతివత్ ॥38 ॥

39.తా.చం.॥ *సర్వభూతానాం బీజమితి న ప్రధానమాత్రముచ్యతే, తస్యసాక్షాత్సర్వభూతబీజత్వా-భావాత్; నాపి వ్రీహ్యాదిలక్షణం బీజం, తస్య సర్వభూతశబ్దసంగృహీతేషు జఙ్గమేష్వన్వయాత్; తతశ్చావిశేషేణ తత్తత్కార్యావస్థద్రవ్యాపేక్షయా తత్తత్కారణావస్థోపాదానద్రవ్యమాత్రమిహ వివక్షితమిత్యభిప్రాయేణాహ-**సర్వావస్థే**తి। ఏతేన ప్రాకృతనైమిత్తికసృష్ట్యాదేః *అహమాదిశ్చ(20) ఇత్యాదినోక్తత్వాదిహ నిత్యసృష్టిహేతుభూత-తత్తద్ద్రవ్యశరీరకత్వేన తద్ధేతుత్వమపి ప్రదర్శితమ్। *యచ్చాపీత్యనేనాభిప్రేతమాహ-**ప్రతీయమానమప్రతీయ-మానం చే**తి। అప్రతయమానం- అనుమానాదివేద్యమిత్యర్థః। *న తదస్తీత్యాదౌస్వవ్యతిరిక్తాసత్త్వాదివిధిపరత్వ-

చేతనా"(22) అన్నప్పుడు జీవరాసులలో సామాన్యమైన జ్ఞానం ఇదివరకే చెప్పబడిందిగనుక, ఇక్కడ జ్ఞానమని శ్రేష్ఠమైన పురుషార్థమునకు అంగమైన విశేషజ్ఞానాన్ని చెప్పుతున్నట్లు గ్రహించాలి. **"సంజ్ఞాయతే యేన తదస్తదోషం, శుద్ధం పరం నిర్మలమేకరూపమ్। సందృశ్యతే వాప్యధిగమ్యతే వా, తత్ జ్ఞానమజ్ఞానమతోన్యదుక్తమ్॥"** (వి.పు. 6.5.87) (ఏ జ్ఞానంవలన దోషంలేనిదీ, శుద్ధమైనదీ, చాల పరిశుభ్రమైనదీ, ఎప్పుడూ ఒకేవిధంగా ఉండేదీ అయిన ఆ పరవస్తువు తెలియబడుతున్నదో, చూడబడుతున్నదో, పొందబడుతున్నదో, అదియే జ్ఞానము. దానికంటె వేరైనది అజ్ఞానము) అని పరాశరమహర్షిచూపిన మోక్షోపాయమైన జ్ఞానమే ఇక్కడ జ్ఞానశబ్దంచేత చెప్పబడుతున్నది. 38.

39.ప్రతిపదార్థం: *అర్జున!* = అర్జునా! *సర్వభూతానాం* = అన్ని వస్తువులకును *యత్ బీజం* = (అక్కడక్కడ) ఏది ఉపాదానకారణంగా ఉన్నదో *తత్ అపి చ అహం* = అదికూడ నేనే. *చరాచరం భూతం* = చరాచరములైన వస్తువులలో *మయా వినా* = (అంతర్యామియైన) నన్నువదలి *యత్ స్యాత్* = ఏది ఉన్నదో అని చూస్తే *తత్ న అస్తి* = అటువంటివస్తువు ఏదీ లేదు.

వ్యా. (**యచ్చాపి సర్వభూతానాం బీజం తత్ అహమ్**) అన్నిదశలలోనూ ఉన్న అన్ని వస్తువులకీ ఆయా దశలలో ఉపాదానకారణంగా ప్రత్యక్షంచేతగాని, అనుమానశబ్దాలచేతగాని తెలియబడే వస్తువంటూ ఏది ఉన్నదో, అది నేనే. 'అన్నివస్తువులకీ ఉపాదానకారణం' అని ఇక్కడ మూలప్రకృతిని చెప్పాలిగదా! అంటే, లోకంలోనున్న వస్తువులన్నింటికీ మూలప్రకృతి ప్రత్యక్షంగా ఉపాదానకారణం కాలేదుగనుక, ఈ అర్థం కుదరదు. బీజం అని ధాన్యాదివిత్తనాలని అర్థంగాచెప్తే బాగుంటుందనిచూస్తే, **సర్వభూతశబ్దం**చేత ఎత్తుకొనబడే జంగమ వస్తువులకి అవి ఉపాదానకారణం కాలేదుగనుక, ఈ అర్థమూ కుదరదు. కనుక, ఆయా కార్యదశలలోనున్న ద్రవ్యాలన్నింటికీ ఆయా కారణదశలో ఉండే ద్రవ్యాలే బీజశబ్దంచేత చెప్పబడుతున్నవి అని తీసికొనటమే తగినది. "**అహం ఆదిశ్చ**"(20) అనేశ్లోకంలో ప్రాకృతప్రళయంలోనూ, నైమిత్తికప్రళయంలోనూ చెయ్యబడే సృష్టులు చెప్పబడు తున్నాయి గనుక, ఇక్కడ నిత్యసృష్టికి కారణమని చెప్పున్నట్లు గ్రహించాలి. "**యచ్చాపి**" అనే రెండు పదాలచేతను ప్రత్యక్షంవలనను, అనుమానాదులవలననూ తెలియబడే రెండురకాలైన ఉపాదానద్రవ్యాలునూ చూపబడుతున్నాయి. (**చరాచరం భూతం మయ వినా యత్ స్యాత్ తత్ న అస్తి**) జంగమాలు స్థావరాలూ అయిన వస్తువులలో నన్ను వదలి ఏదేనా ఒక పదార్థం ఉన్నదా అని చూస్తే, అటువంటివస్తువే లేదు. **సర్వభూతశబ్దం** చేత శ్లోకప్రారంభంలో ఎత్తుకొనబడినవే **చరాచరం భూతం** అనే శబ్దాలచేత శ్లోకం చివరన ఎత్తుకొనబడుతున్నాయి. ఇట్లా, ఎన్నో వస్తువులనూ, వాటికి ఉపాదానకారణాలనూ, ఉపక్రమంలోనూ ఉపసంహారంలోనూకూడా ఎత్తుకొనిన కృష్ణుడు

**మానం చ యత్, తదహమేవ। భూతజాతంమయా ఆత్మతయాఽవస్థితేన వినా యత్స్యాత్, న తదస్తి। *అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః (20) ఇతి ప్రక్రమాత్ "*నతదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్' ఇత్యత్రాప్యాత్మతయాఽవస్థానమేవ వివక్షితమ్। సర్వం వస్తుజాతం సర్వావస్థం మయా ఆత్మభూతేన యుక్తం స్యాదిత్యర్థః। అనేన సర్వస్యాస్య సామానాధికరణ్యనిర్దేశస్యాత్మతయా-ఽవస్థితిరేవ హేతురితి (ప్రకటితం)ప్రకటయతి।। 39 ।।**

నాన్తోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరన్తప ।
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా ॥ 40

**భా।। మమ దివ్యానాం– కల్యాణీనాం విభూతీనామన్తో నాస్తి; ఏష తు విభూతేర్విస్తారో మయా**

---

భ్రమవ్యుదాసాయావినాభావార్థతోక్తిః। ఉపక్రమవిరోధ్యుపసంహారో నోదేతుమలమిత్యభిప్రాయేణాహ-**భూత-జాత**మితి। ఆత్మతయాఽవస్థితేన అవినభావముపపాదయతి-**అహమాత్మే**తి। వ్యతిరేకోక్తిఫలితమన్వయవిశేషం దర్శయతి-**సర్వ**మితి। ఉపక్రమోపసంహారయోరవినాభావకథనస్య భగవదభిప్రేతం ప్రయోజనమాహ-**అనేనే**తి। క్వచిత్క్వచిద్ద్రవ్యవ్యతిరిక్తైస్సామానాధికరణ్యమపి తదాశ్రయద్రవ్యస్య భగవచ్ఛరీరత్వాదితి ప్రాగేవ ప్రపఞ్చిత-మస్మాభిః ॥ 39 ॥

40.తా.చం.।। *ప్రాధాన్యతః(9) ఇత్యుపక్రమ్య ప్రపఞ్చితమర్థమనుక్తానామవశ్యవక్తవ్యప్రధాన-విభూతీనాం సంగ్రహాభిప్రాయేణోపసంహరతి- *యద్యదితి శ్లోకేన । విభూతిశబ్దస్య ప్రాకరణికమర్థమనుసంధా-

---

మధ్యన "న తదస్తి వినా యత్స్యాన్మయా" అనే వాక్యఖండంతో "నాకంటే వేరైన వస్తువే లేదు" అని చెప్తున్నాడని అర్థం చెప్పటం కుదరదు. కనుక, 'అంతర్యామిగా ఉండే నేను లేనివస్తువే లేదు" అని చెప్తున్నట్లే చెప్పుకొనాలి. ఈ ప్రకరణారంభంలోనూ "అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః"(20) అని నేను సమస్తానికీ అంతరాత్మగా ఉండటాన్ని చెప్పటం, ఈవిధంగా అర్థం చెప్పుకొనటానికి తగియుంటుంది అని చూపుతోంది. కనుక, 'అన్నిదశలలో ఉన్న అన్ని పదార్థాలూ అంతర్యామియైన నాతో చేరియున్నవే' అనే దీనికి అర్థం చెప్పుకొనవలెను. ఈవిధంగా ప్రకరణోపక్రమంలోనూ, ఉపసంహారంలోనూకూడా లోకానికీ తనకీ శరీరశరీరిభావాన్ని చూపటంవలన, మధ్యని ఎన్నో అర్థాలతో తనని ఒకేవిభక్తితో చెప్పటం తానుసమస్తానికీ అంతర్యామిగా ఉండటమే కారణమని ప్రకటిస్తున్నాడు కృష్ణపరమాత్మ. ద్రవ్యంకాని అద్రవ్యములతో తనను ఏకవిభక్తిలో చెప్పేసందర్భాల్లో వాటికి ఆశ్రయమైన ద్రవ్యాలు పరమపురుషుడికి శరీమైయుండటాన్ని చూపుతూ అవికూడా అతడికి ప్రకారమైయున్నవే గనుక ఏకవిభక్తికాలు అయినవని గ్రహించవలెను. (అర్జున) స్వచ్ఛమైన మనసుగలవాడా! "సితమనసం తమవేహి విష్ణుభక్తమ్" (వి.పు. 3.7.20) (తెల్లని స్వచ్ఛమైన మనసుగలవాడిని విష్ణుభక్తుడిగా తెలిసికొనుము) అని చెప్పినప్రకారం నువ్వు తెల్లనిమనసు గలవాడవు గనుక విష్ణుభక్తుడవైన నీకు ఈ దుర్లభమైన విషయాలు నాచేత చెప్పబడినవి. 39

40.ప్రతిపదార్థం: పరన్తప = శత్రువులను తపింపజేసేవాడా! మమ = నా(యొక్క) దివ్యానాం = మంగళకరములైన విభూతీనాం = ఐశ్వర్యములకు అన్తః =హద్దు న అస్తి = లేదు. ఏషః = ఇంతవరకును నేను చెప్పిన విభూతేః విస్తరః తు = ఐశ్వర్యముల వివరములైతే మయా = నాచేత ఉద్దేశతః ప్రోక్తః = కొంతవరకు విభజించి విభూతులను (ఐశ్వర్యాలను) చెప్పటంద్వారా సంగ్రహంగా చెప్పబడినవి.

వ్యా. తన ఐశ్వర్యాలకి హద్దు లేదనీ, ఇంతవరకు చెప్పినది సంగ్రహంగా చెప్పినదేనని చెప్పి, ఇదివరకే 19వ శ్లోకంలో చెప్పినదాన్ని తలుచుకొంటున్నాడు. (మమ దివ్యానాం విభూతీనాం అన్తః నాస్తి) నా మంగళకరమైన ఐశ్వర్యాలకి హద్దులేదు. (దివ్యానాం) ఇక్కడ ప్రాకృతమైన ఐశ్వర్యాలెన్నింటినో చెప్పటంవలన "దివ్యానాం" అన్నదానికి

**కైశ్చిదుపాధిభిః సంక్షేపతః ప్రోక్తః॥ 40 ॥**

**యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।**
**తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవమ్॥ 41**

**భా॥ యద్యద్విభూతిమత్- ఈశితవ్యసంపన్నం భూతజాతం శ్రీమత్-కాన్తిమత్, ధనధాన్యసమృద్ధం వా ఊర్జితం-కల్యాణారమ్భేషూద్యుక్తమ్; తత్తన్మమ తేజోంశసంభవమిత్యవగచ్ఛ।**

యోక్తమ్-**ఈశితవ్యసంపన్నమి**తి। సత్త్వశబ్దోఽత్ర జన్తుపరః। వీప్సాభిప్రాయవ్యఞ్జనాయ జాతశబ్దః। విభూతిమచ్ఛ్రీమచ్ఛబ్దయోః పౌనరుక్త్యం పరిహరతి-**క్రాన్తిమ**దితి। నియన్తవ్యవిశేషవివక్షయా వా గోబలీవర్దన్యాయాత్పునరుక్తిపరిహార ఇత్యభిప్రాయేణాహ-**ధనధాన్యసమృద్ధం వే**తి। ఊర్జితమిత్యుత్కృష్టత్వాది-సామాన్యవివక్షాయామితరపాఠవైయర్థ్యాత్ విశిష్టమర్థమాహ-**కల్యాణే**తి। ఊర్జాశబ్దో హ్యదీనత్వేన సన్నాహశీలత్వ-పరః। విభూతిమదిత్యాది బలాదిమతాం ప్రదర్శనమ్। మమ తేజోంశసంభవమిత్యుక్తే విగ్రహగతతేజోద్రవ్యైక-

'పరమపదంలోనున్న అప్రాకృతమైన" అని అర్థం చెప్పటమూ కుదరదు. కనుక, "మంగళకరమైన విభూతులు (ఐశ్వర్యములు)" అని అర్థం తీసుకొనబడింది."**విభూతీరాత్మనశ్శుభాః**"(19) (నా మంగళకరమైన ఐశ్వర్యాలు" అని ఆరంభంలోనూ, శుభమైన విభూతులనేగదా చెప్పబడింది. అలా అయితే, ఇంతవరకూ నువ్వు చెప్పినది ఎలా కుదురుతుంది? అంటే (**ఏష తు విభూతేర్విస్తరః మయా ఉద్దేశతః ప్రోక్తః**) ఇంతవరకూ నేను చెప్పిన విభూతుల విస్తారమో అంటే, నేను కొంతవరకు వాటిని విభజించి చెప్పటంద్వారా సంగ్రహంగా చెప్పబడింది. (**పరన్తప**)నువ్వు నీ శత్రువులను తపింపచేసే స్వభావంకూడా నావిభూతులలో ఒకటి. దానికే హద్దుల్లేనపుడు, అనంతమైన నావిభూతులకి హద్దులు లేకపోవటమనేదాన్ని నువ్వు సులభంగా తెలిసికొనవచ్చని భావం. 40

, 41.ప్రతిపదార్థం:***యత్ యత్ సత్త్వం*** = ఏయే జీవరాశి ***విభూతిమత్*** = తనచేత నియమించబడే విభూతులను(సంపదలను) గలదిగాఉన్నదో, ***శ్రీమత్*** = ప్రకాశంగలదిగా ఉన్నదో, ***ఊర్జితం ఏవ వా*** = మంగళకరమైన కార్యములను ఆరంభించుటలో ఊనికగలదై తెలుస్తున్నదో, ***తత్ తత్*** = వాటన్నింటినీ ***త్వం*** = నువ్వు ***మమ*** = (అనంతమైన శక్తిగల)నాయొక్క ***తేజోంశసంభవం ఏవ అవగచ్ఛ*** = నియమనశక్తిలో ఒక భాగంవలన కలిగేది అనే తెలిసికొనుము.

వ్యా. "ప్రాధాన్యాత్"(19) (ముఖ్యమైన విభూతులను) అని ఆరంభించి ఇంతవరకూ చెప్పబడిన విభూతులు, ఇంతవరకూ చెప్పబడనివాటినీ, ఇంకా తప్పక చెప్పబడవలసినవీ అయిన ఇతరముఖ్యవిభూతులెన్నింటినో, ఎత్తిచూపినట్లే అవుతుందని చెప్పి ఈ ప్రకరణాన్ని పూర్తిచేస్తున్నాడు. ( **యత్ యత్ సత్త్వం**) ఏయే జీవరాశులు. ఇక్కడ విభూతులనుగలదిగా చెప్పటంవలన సత్త్వశబ్దానికి జీవరాశి అని అర్థం చెప్పటమే తగియుంటుంది. (**విభూతిమత్**) తనచేత నియమించబడే విభూతులను(సంపదలను) గలదిగా తెలుస్తున్నదో, (**శ్రీమత్**) ఏవేవి ప్రకాశంగలవై తెలుస్తున్నాయో. "**విభూతిమత్**" అనే పదంలో సంపదలను చెప్పియున్నందువలన ఇక్కడ "**శ్రీ**"శబ్దానికి సంపదలను అర్థంగా చెప్పకుండా, "ప్రకాశం" అర్థంగా తీసికొనబడింది. గోబలీవర్దన్యాయంతో విభూతిశబ్దంచేత ప్రాణమున్న పశువుల సంపదనీ, శ్రీశబ్దంచేత ప్రాణాలని ధనధాన్యాదిసంపదలనూ చెప్తున్నట్టుగా చెప్పవచ్చు. కనుక విభూతి శ్రీశబ్దాలకి పునరుక్తి లేదు. (**ఊర్జితమేవ వా**) ఏయే జీవరాశులు మంగళకరమైన కార్యాలను ఆరంభించటంలో ఊనికగలిగియున్నట్లు తెలుస్తున్నదో. "**ఊర్జితమ్**" అన్నదానికి సామాన్యంగా "గొప్పతనం గలది" అని అర్థంచెప్పితే, "**విభూతిమత్, శ్రీమత్**" అని ఒక్కొక్కరకమైన గొప్పదనంగలవాటిని చెప్పే పదాలు అవసరం లేదని అర్థంవస్తుందిగనుక ఇట్లా అర్థం తీసుకొనబడింది. "**ఊర్జా**"శబ్దం అలుపుపొందని, కలుషితంకాని ప్రయత్నంగలిగియుండటాన్ని చెప్తున్నదిగదా! ఇక్కడ మూడింటిని చెప్పటం బలం మొదలైనవాటినిగల మిగతా జీవరాసులకి ఉపలక్షణం. (**తత్ తత్**) ఆయా జీవరాసులను. (**త్వం**)నువ్వు (**మమ తేజోంశసంభవం ఏవ అవగచ్ఛ**) అలుపెరుగని శక్తిగల నాయొక్క నియమనశక్తి

**తేజః-పరాభిభవనసామర్థ్యమ్, మమాచిన్త్యశక్తేర్నియమనశక్త్యేకదేశసంభవమిత్యర్థః ॥41 ॥**

**అథవా బహునైతేన కిం జ్ఞానేన తవార్జున ।**
**విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్ 42**

**ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు విభూతివిస్తరయోగోనామ దశమోऽధ్యాయః ॥10 ॥**

---

దేశోపాదానత్వం ప్రతీయేతేతి తన్నిరాసాయ ప్రకృతోపయికం తేజశ్శబ్దార్థమాహ-తేజః పరాభిభవనసామర్థ్యమితి। కోయమత్రాభిభవో నామ? తత్ర చ కథమంశసద్భావః? ఇత్యత్రాహ-**మమేతి**। అచిన్త్యశక్తేరిత్యనేన చిన్తాయోగ్యాంశ నిష్కర్షాయ మమేత్యస్యాభిప్రాయో వివృతః। తేన సర్వగోచరత్వాభఙ్గురత్వాఘటితఘటనత్వాది- సిద్ధిః। యథా శైలాన్దోలనదోహలినశ్చణ్డమారుతస్య తృణప్రేరణాదికం వేగలేశమాత్రభవమ్, తద్వదిహేతి భావః। తేజసోऽంశస్సంభవో యస్య తత్తేజోంశసంభవమ్ ॥ 41 ॥

42.తా.చం.॥ ఏవం *ప్రాధాన్యతః(19) ఇత్యుపక్రాన్తముపసంహృతమ్; అథ సంక్షేపేణ ప్రధానా-ప్రధానసమస్తవిభూతిసంగ్రహమాహ- *అథవేతి శ్లోకేన। ఉచ్యమానేనేతి। ఏతచ్ఛబ్ద ఉక్త్యవసానరాహిత్యపర

---

యొక్క ఒక భాగంవలన వచ్చినదని తెలిసికొనుము. ఇక్కడ తేజశ్శబ్దం పరమాత్మయొక్క దివ్యమంగళవిగ్రహకాంతి అనే తేజస్సుని చెప్తున్నదని అర్థం తీసుకొంటే, దాని ఒకభాగంనుండి జీవరాసులు పుడుతున్నాయని చెప్పటం స్వరస మైనది కాదు కనుక, ఇక్కడ తేజశ్శబ్దం పరాభిభవనసామర్థ్యం అనే నియమనశక్తి అనే ఆత్మగుణాన్ని చెప్తున్నదని గ్రహించటమే తగినది. "**తేజసోऽంశః సంభవః యస్య తత్ తేజోంశసంభవమ్**" అనే వ్యుత్పత్తిచేత ఈ శబ్దం "ఆయా తేజస్సుయొక్క ఒక భాగాన్ని కారణంగా గలది" అని అర్థం వస్తోంది. దీన్నే "**యస్యాయుతాంశాంశే విశ్వశక్తిరియం స్థితా।**"(వి.పు. 1.9.53) (ఎవని శక్తియొక్క కొన్ని వేలభాగములలో ఒక భాగంలో ఈ లోకమనే శక్తి స్థిరముగా నిలచియున్నదో) అని శ్రీవిష్ణుపురాణంలో పరాశరమహర్షి సాదించేరు. దీనన్ననుసరించి "**మమ**" అనే పదం "తలుచుకొనటానికికూడా సాధ్యంకాని శక్తిగల" అని అర్థంగలదైంది. ఈ శక్తిఅనేది ఉభయవిభూతులనీ విషయంగా గలదనిన్నీ, నిరాటంకమైనదనిన్నీ, అసాధ్యమైనదాన్ని సాధ్యంచెయ్యగలదనిన్నీ, "**పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ**"(శ్వే. 6.8) (ఈ పరమాత్మకు చాల గొప్పది, పలువిధాలైనదీ, స్వభావసిద్ధమైనది అయిన శక్తి అని వినబడుతున్నది) ఇత్యాది ప్రమాణాల్లో ఉద్ఘోషించబడింది. కొండనే మోసికొన పోవగలిగిన చండమారుతానికి ఒక గడ్డిపోచని కొట్టి వెళ్ళటం దాని శక్తిలో ఒక స్వల్పాతిస్వల్పమైనభాగంతో సాధ్యమనిచెప్పినట్లు అచింత్యమైన శక్తిగల తన శక్తియొక్క ఒక స్వల్పమైన భాగాన్నే సమస్తపదార్థాలూ కారణంగాగలవని కృష్ణపరమాత్మ చెప్పినట్లైంది. 41.

42.ప్రతిపదార్థం: **అర్జున** = అర్జునా! **అథవా** = లేక **బహునా ఏతేన జ్ఞానేన** = పలువిధాలుగా చెప్పబడిన ఈ జ్ఞానంచేతనే **తవ కిం** = నీకు ఏమి ప్రయోజనం? **అహం** = నేను, **ఇదం కృత్స్నం జగత్** = ఈ పూర్తిలోకాన్ని **ఏకాంశేన** = (నా శక్తియొక్క)ఒక చిన్న భాగంచేత **విష్టభ్యస్థితః** = ధరించియున్నాను.

వ్యా. "**ప్రాధాన్యతః**" (19) అని ముఖ్యమైనవిభూతులను చెప్పేదిగా ఆరంభించిన ప్రకరణాన్ని వెనుకటి శ్లోకంతో నింపుతున్నాడు. ఈ శ్లోకంలో ముఖ్యమైనవి, అముఖ్యమైనవి అనే భేదమైనవి అనే తేడా లేకుండా విభూతులు అన్నింటినీ, సంగ్రహంగా చెప్తున్నాడు. (**అథవా**)వెనుకటి వాక్యంలోచెప్పిన ప్రకరణభేదాన్ని చూపుతున్నది. (**బహునా ఏతేన జ్ఞానేన తవ కిం**)ఇంతవరకు నేను చెప్పిన ముఖ్యవిభూతులను గురించిన జ్ఞానంవలన నీకేమి ప్రయోజనం? ఎంతచెప్పినా, నా ముఖ్యవిభూతుల ఎల్లలను తెలిసికొనుటమనే ప్రయోజనము నీకు సిద్ధించదని

***భా॥ బహునైతేనోచ్యమానేన జ్ఞానేన కిం ప్రయోజనమ్। ఇదం చిదచిదాత్మకం కృత్స్నం జగత్కార్యావస్థం కారణావస్థం స్థూలం సూక్ష్మం చ స్వరూపసద్భావే, స్థితౌ, ప్రవృత్తిభేదే చ యథా మత్సఙ్కల్పం నాతివర్తేత; తథా మమ మహిమ్నోయుతాంశేన విష్టభ్యాహమవస్థితః। యథోక్తం భగవతా పరాశరేణ- “యస్యాయుతాంశాంశే విశ్వశక్తిరియం స్థితా।”(వి.పు.1.9.53)ఇతి॥ 42 ॥***

ఇతి భావః। విభూతిపర్యవసానజ్ఞానరూపం ప్రయోజనం న సిద్ధ్యేదిత్యభిప్రాయేణాహ- **కిం ప్రయోజన**మితి। ఇదమిత్యనేన తత్తత్ప్రమాణప్రతిపన్నవైచిత్ర్యం సూచితమిత్యభిప్రాయేణ- **చిదచిదాత్మక**మిత్యుక్తమ్। కార్యేత్యాదినా కృత్స్నశబ్దాభిప్రేతవివరణమ్। స్థూలం సూక్ష్మం చేతి, కార్యకారణావస్థయోర్యథాక్రమమన్వయః। స్వరూపేత్యాదినా విష్టమ్భనప్రయోజనకథనమ్। అనిత్యేషు స్వరూపసద్భావ ఉత్పత్తిః; నిత్యేషు త్వసద్వ్యతిరేకః। నిత్యానాం స్వరూపమపి హి భగవతోనిత్యేచ్ఛాసిద్ధమ్। ఇదం చ ప్రాగేవ ప్రపఞ్చితమ్। అత్ర స్వరూపైకదేశావతారాది-రూపాంశవ్యుదాసాయ నియమనప్రకరణబలాచ్చ **మమ మహిమ్న** ఇత్యుక్తమ్। అత్ర మహిమశబ్దేన ప్రకృతం నియమసామర్థ్యమేవ వివక్షితమ్। అత ఏవ తేజోంశసంభవమిత్యనేనైకార్థ్యమ్ । ఏకశబ్దోఽత్రాతిక్షుద్రత్వపర ఇత్యభిప్రాయేణోక్తమ్-అచ్యుతాయుతాంశేనేతి। స్తమ్భనమత్ర స్వైరాన్నివారణమ్; స్వవశీకరణరూపమధిష్ఠానం వా । ఏకాంశేనేత్యత్ర స్వోక్తమర్థం సంవాదయతి-యథోక్తమితి। విశ్వశక్తిః- విశ్వమేవ శక్తిః, తత్తత్కార్యోపయుక్త-

భావం. ‘**ఏతత్**’ అనే శబ్దం‘ఏవో కొంత చెప్పినా, ఏదో చెప్పటమే అగునుగాని పూర్తిగా చెప్పుట సాధ్యముగాదు” అని చూపుతున్నది. ఇక ఉత్తరార్ధంచేత ముఖ్యావిముఖ్యవిభాగంలేకుండా లోకంలోని దశలలోనున్న అన్ని వస్తువులును- నా మహత్త్వంలోని కొన్నిచినుకులవలన సత్తా, స్థితిప్రవృత్తులను పొంది, నా సంకల్పాన్ని మీరలేకుండా ఉండే విభూతులే అని చూపుతున్నాడు. (**ఇదం కృత్స్నం జగత్**) “**ఇదం**” అని ఆయా ప్రమాణాలవలన తెలిసే విచిత్రమైన అర్థాలను తెలపటంవలన, బద్ధ,ముక్త,నిత్యరూపమైన త్రివిధచేతనవర్గమూ శుద్ధసత్త్వప్రకృతి, కాలరూపమైన త్రివిధాచేతనములు, వీటితోనున్న ఉభయవిభూతులను చూపుతున్నది. “**కృత్స్నం జగత్**”అని కారణావస్థలో సూక్ష్మంగానూ, కార్యావస్థలో స్థూలముగానూ ఉండే లోకాన్నంతటినీ చూపుతున్నది. (**అహం ఏకాంశేన విష్టభ్య స్థితః**) వెనుక చెప్పిన లోకమంతటినీ సత్తాస్థితిప్రవృత్తినివృత్తులలో నా సంకల్పాన్ని దాటటానికి అవకాశమే లేనివిధంగా నా శక్తియొక్క కొన్ని వేలభాగాలలో ఒకభాగంచేత వీటిని నేను ధరించియున్నాను. ధరించినిలవటానికి ప్రయోజనం, లోకమంతటికీ సత్తాస్థితిప్రవృత్తినివృత్త్యాదులను పొందించుటమే అని భావం. అనిత్యమైన వస్తువులకు సత్త అంటే- వాటి ఉత్పత్తి. నిత్యమైన వస్తువులకు సత్త అంటే అసత్తుకంటే (లేని వస్తువులకంటెను) భిన్నంగా ఉండటం. నిత్యమైన వస్తువుల స్వరూపం సర్వేశ్వరుడి నిత్యేచ్ఛచేత సిద్ధిస్తున్నదని ఇదివరకే తెలుపబడింది. ‘**ఏకాంశేన**’ అనే పదం- వెనుకటి శ్లోకంలో “**తేజోంశ సమ్భవమ్**” అన్నప్పుడు చెప్పినట్లుగనే “నా నియమనశక్తి అనే మహత్త్వంతాలూకు చిన్నచినుకులవలన” అని అర్థం వస్తున్నది. **విష్టభ్య** అన్నదానిచేత ఆ వస్తువులు స్వతంత్రంగా ప్రవర్తించటమో లేక నివర్తించటమో చెయ్యలేనివిధంగా వాటిని ధరించి నిలవటం చూపబడుతున్నది. లేదా, తన వశంలో వాటిని ఉంచుకొనటం అనే అధిష్ఠానాన్ని చెప్పేది అనికూడా చెప్పవచ్చు. వెనుకటి శ్లోకంలో “**తేజోంశసంభవం**” అనిన్నీ ఇక్కడ “**ఏకాంశేన విష్టభ్య స్థితః**” అనిన్నీ చెప్పటాన్నే పరాశరముని-వరులు “**యస్యాయుతాయుతాంశాంశే విశ్వశక్తిరియం స్థితా**”(వి.పు. 1.9.53) (ఎవని శక్తియొక్క కొన్నివేలభాగాలలో ఒకభాగంచేత ఈ లోకమనే శక్తి ధరించబడుతున్నదో) అని శ్రీవిష్ణుపురాణంలో కటాక్షించేరు. ఆ శ్లోకాన్నీ, గీతలోని ఈ శ్లోకాన్నీ దృష్టిలో ఉంచుకొనే, పరమాచార్యులు యామునులు తమ స్తోత్రరత్నంలో “**కస్యాయుతాయుతశతైకకలాంశకాంశే విశ్వం విచిత్ర చిదచిత్ప్రవిభాగవృత్తమ్**” (స్తో.ర.12) (విచిత్రమైన చేతనాచేతనవిభాగమున్న ఈ లోకం ఎవని శక్తియొక్క కొన్నివేలభాగాలలో ఒక భాగంచేతధరించబడి నిలచియున్నదో) అని ప్రశ్నించుకొని

***॥ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శ్రీమద్గీతాభాష్యే దశమోధ్యాయః ॥ 10 ॥***

విశేషణభూతం విశ్వమిత్యర్థః । తేజోంశసంభవమిత్యనన్తరమభిధానాత్ ఏకాంశేనేత్యస్యాప్యంశశబ్దః తద్విషయత్వమేవ న్యాయ్యమితి భావః ॥ 42 ॥

ఇతి శ్రీమద్గీతాభాష్యటీకాయాం తాత్పర్యచంద్రికాయాం దశమోధ్యాయః ॥ 10 ॥

పరతత్త్వనిర్ణయం చేసేరు. (అర్జున) నీ తెల్లనిమనసుగలవాడైన వైష్ణవుడవు గనుక నీకు ఈ పరమసారమైన అర్థాన్ని చెప్పేను అని భావం. 42

శ్రీకృష్ణస్వామిదాసునిచేత సులభమైన తమిళంలో రచించబడి శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు శ్రీనివాసాచార్య రామానుజ దాసుడిచేత తెలుగులో అనువదించబడిన గీతార్థవివరణంలో పదియవ అధ్యాయం సంపూర్ణమైనది.

# గీతాశ్లోకార్థసంగ్రహం

## పదియవ అధ్యాయం.

| శ్లో. | అర్థం |
|---|---|
| 1-3 | తనను దేవాదిదేవుడుగా అనుసంధించటంవలన, భక్తి కలగటానికి ఆటంకాలైన పాపాలు తొలగి, భక్తికలుగుతుంది అని కృష్ణుడు అర్జునుడికి నిరూపించటం. |
| 4-8. | తన ఐశ్వర్యం, కల్యాణగుణాలు అనేవాటిని అనుసంధించటంవలన కలిగే భక్తి వృద్ధిచెందును అని కృష్ణపరమాత్మ అర్జునుడికి నిరూపించటం. |
| 9-11. | భక్తియొక్క పరాకాష్టను పొందిన స్వయంప్రయోజనభక్తినిష్ఠుడి మహత్త్వాన్ని తెలుపటం. |
| 12-18. | కృష్ణుడి కల్యాణగుణచేర్తినీ, ఐశ్వర్యమహత్త్వాన్నీ సంగ్రహంగా వినిన అర్జునుడు దాని విస్తారాన్ని వినాలనేకోరి, దానిని కృష్ణపరమాత్మ చెప్పటం. |
| 12-15. | కృష్ణుడు వెనుకటి శ్లోకాలలో  సంగ్రహంగా చెప్పిన అర్థాల్లో తనకున్న నమ్మికనూ, ఆ నమ్మికవలన దానిలో అసూయ లేకుండా ఉండటాన్నీ అర్జునుడు చూపటం. |
| 16-18. | విభూతులని విస్తారంగా చెప్పవలెనని అర్జునుడు కృష్ణుడిని ప్రార్థించటం. |
| 19. | కృష్ణుడు తన విభూతులను ఒక్కొక్కటిగా విస్తారంగా వర్ణించటం, ప్రశ్నించటం సాధ్యంకాదుగనుక ముఖ్యమైనవాటిని సంగ్రహంగా విభజించి చెప్పటమని ప్రతిజ్ఞ చేయటం. |
| 20. | శ్లోకపూర్వార్ధంలో తనని తనవిభూతియైన ఇతరపదార్థాలతోబాటు తరువాతనున్న శ్లోకాల్లో ఏకవిభక్తికాలుగా చెప్పటానికి కారణం- అవి తనకి శరీరంగా, తాను వాటికి ఆత్మగా, ఉండటాన్ని చూపి, ఉత్తరార్ధంతో సమస్తాన్నీ సృష్టించి, రక్షిస్తూ సంహరించేవాడుగాఉండటం వంటి కల్యాణ గుణాలే యోగశబ్దంచేత చెప్పబడుతున్నవనిన్నీ,  తరువాతి శ్లోకాల్లో తనను ఇతరవస్తువులతో ఏకవిభక్తికాలుగా ప్రయోగించటానికి  అవన్నీ కార్యవస్తువులుగా, తాను వాటికి కారణంగానూ ఉండటం మరియొక హేతువనీ కృష్ణుడు చూపటం. |
| 21-*39 | పలువస్తువులతో కృష్ణుడు  తనను ఏకవిభక్తికుడుగా చూపటం. |
| 39*. | తనను అనేకానేకవస్తువులతో ఏకవిభక్తికాలుగాచెప్పటానికి తాను సమస్తానికీ అంతర్యామిగా ఉండటమే కారణం అని నిగమనం చేయటం. |
| 40. | తన విభూతులకు హద్దులు లేవుగనుక వాటిని కొంతమాత్రమే చెప్పేనని చెప్పటం. |
| 41. | ఇంతవరకూ చెప్పబడిన విభూతులు- చెప్పబడనివాటినీ, ఇంకా చెప్పితీరవలసినవీ అయిన ఇతరముఖ్యవిభూతులకు ఉపలక్షణమని చెప్పి ప్రకరణాన్ని పూర్తిచేయటం. |
| 42. | ముఖ్యమైనవి, అముఖ్యమైనవీ, అనే భేదం లేకుండా చూచినప్పుడు, లోకమంతా తన సంకల్పంలో ఒక స్వల్పాతిస్వల్పమైన అంశంచేతనే ధరించబడే విభూతియేనని చెప్పి అధ్యాయాన్ని పూర్తిచేయటం. |

**పదియవ అధ్యాయంలోని గీతాశ్లోకాల అర్థసంగ్రహం పూర్తియైనది**